రత్నాంగి—నేనేమీ చెప్పలేను. నాకు మతిపోయింది. ఏంచేసినా, తమరూ, గురుదేవులూ, చిట్టిపిరన్నగారూ—(అర్ధోక్తి)

విజయాదిత్యుడు—ముందు, అన్నయ్యగారికి నేనేమిటీ చెప్పడం?

అందరూ సారంగధరుడుకేసి చూస్తారు.

సారంగధరుడు—దీని కింత ఆలోచన యెందుకు బుల్లిబాబయ్యా? తండ్రీకొడుకులకు ఏక కాలంలో వివాహం అశాస్త్రీయమనీ, లోకమున్నూ హర్షించదనీ తమకు తెలవందా? కాక; వివాహం విషయమై బాబయ్య గారికే గాని, నాకిప్పుడు తొందరలేదు. ఈసంగతి వారితో విన్నవించి, వుపయోగించవలసిందని పటాలు కూడా వారికే సమర్పించండి.

విజయాదిత్యుడు —(రత్నాంగి కేసి చూస్తాడు)

రత్నాంగి —(సారంగధరుడికేసి చూస్తుంది)

సారంగధరుడు —(రత్నాంగితో) తమరు నామనవి ఆలకించండి. ఇక యువరాజుని సాగనంపాలసిందే.

రత్నాంగి —(విజయాదిత్యుడితో) ఇక నాకు ఆశలేదు. అబ్బాయి కేదేనా తోచకపోవాలి; గుండె రాల్చే ఆపద రాకుండా జాగ్రత్తపడవలసిందే. కనక, యీ మాటలే వారితో విన్నవించండి. ఏదైనా మీ నామాట వినకపోయివుంటే, చెరకాను జల్లే లయము చూచేనా నాకు కావలసిన ఫలితం దక్కదు.

సుబుద్ధి — అమ్మగారు సెలవిచ్చింది బాగుంది, అలా చేయించండి మహాప్రభూ!

విజయాదిత్యుడు — అన్యమనస్కంగా దిక్కులు చూస్తూ సంయమన్యరహితులై వున్నారు. వారికదేమీ తలకెక్కదు.

అందరూ లేస్తారు.

రత్నాంగి—మహారాజా! ఒక్క మనవి.

విజయాదిత్యుడు—ఏమి సెలవు?

రత్నాంగి—అబ్బాయి నాకేక సంతానం. ఇప్పటిమట్టుకి వారికీ అంతే. అతనేనా, లేక లేక—ఎన్నో వ్రతాలు చెయ్యగా—ఎన్నో తీర్థక్షేత్రాలు సేవించగా—ఎందరో సాధువులను కొలవగా పుట్టుకవచ్చాడు. అతను చెప్పినట్టు వివాహానికేమంత తొందరలేదు. ఇక వున్నవల్లా నాకొక్కటే కోరిక. (చేతులు జోడించుకుని) నాయన, మహారాజా కడుపున పుట్టాడు. జ్యేష్ఠుడున్నూ అతనే అవుతాడు; కనక నాయనకి రాజ్యాధిపత్యం అయినా తప్పిపోకుండా—(అర్థోక్తి)

సారంగధరుడు —(చిరునగి చూస్తూ) బుల్లిబాబయ్యా, సెలవు. (గిర్రున తిరిగి లోపలికి వెళ్ళిపోతాడు)

రత్నాంగీ, విజయాదిత్యుడూ, సుబుద్ధీ చకితులై అతను వెళ్ళిన దిక్కుగా చూస్తారు.

విజయాదిత్యుడు — వదినా! ఇంతకింత అయింది కదా! నేను వెళ్ళొస్తా. నా మాట మరువకు కాని. (సుబుద్ధితో) వెంటనే మీరింటికి వెళ్ళిపోయి, సంగతంతా విన్నవించి, నీ పాటు మేష్టారికి ఒక్కసారి మా నాయన గారి నక్కడికి రమ్మని సెలవిమ్మంటే.

రత్నాంగి—(సుబుద్ధితో) మీరూ దయ చెయ్యండి నాయనా!

సుబుద్ధి—చిత్తం మహాప్రభూ! చిత్తం అమ్మా!

విజయాదిత్యుడు—వదినా! మరి సెలవు.

రత్నాంగి—చిత్తం, సెలవు.

సుబుద్ధి—అమ్మా! సెలవు.

రత్నాంగి—మంచిది నాయనా!

ముందు విజయాదిత్యుడూ, పటాలు పుచ్చుకుని, శరనాథ, పరిచారికా, మొగం వంచుకుని వెన్నంట సుబుద్ధి వెడతారు. రత్నాంగి కాళ్ళీడ్చుకుంటూ సారంగధరుడు వెళ్ళిన వేపుకి వెడుతుంది.

నా లు గో రం గం

జక్కులదీవి రాజోద్యానంలో, ప్రకాశమాన మైన నీరెండ, వృక్షాగ్రాలకు బంగరుపూత పూస్తోంది. ప్రతీలతా, ప్రతీపాదా, ప్రతీచెట్టూ ఆకురాల్చి చిగిరిస్తూ కొన్నీ, గుబురుగా ఆకుతొడిగి కొన్నీ మొగ్గతొడిగి కొన్నీ, వికసించి కొన్నీ, పిందెలు వేల్చి కొన్నీ, మహోల్లాసం కలిగిస్తున్నాయి. విశాల మైన కొలనిలో, అసంఖ్యా లైన యెఱ్ఱకలువపూల మధ్యనూ, తెల్లతామర పువ్వుల మధ్యనూ, అయిదారు రాజహంసలు విహరిస్తున్నాయి. ఉత్తరపు గట్టున, తెల్లని నెమిలి పురివిప్పి పారవశ్యంతో నాట్యం చేస్తోంది. దక్షిణపు గట్టున, పాతిక ముప్ఫయి పావురాలు, యెగురుతూ దుముకుతూ

గుబాళిస్తున్నాయి. ఏటిగట్టున, వొక లేడిపిల్ల, గడ్డిపరక నెమరువేస్తున్న తల్లి మొగంలోకి వొకమాటు మొగం పెడుతూ, యింకో మాటు అటూ యిటూ చెంగుచెంగున దూకుతూ, మరోమాటు తల్లి పొదుగులో మూతిపెడుతూ, ఆడుకుంటోంది. కొంచెం దూరాన, ఏదో చెట్టు కొమ్మల్లో కచేరీ చేసి, గండుకోయిల స్వరకల్పన చేస్తోంది. చాటున వుండి మన్మధుడు రతీదేవికి వింజామరలు వేస్తున్నట్టు, పిల్లగాలి, తెరలు తెరలుగా విసురుతోంది. సంపంగి పువ్వుల పరిమళమూ, పొగడపువ్వుల సువాసనా, గులాబీపువ్వుల సౌరభంతో మిశ్రితం అయి మత్తెక్కిస్తోంది.

ఇలాంటి సమయాన, ఇలాంటి పూలతోటలో, కొలని పడమటి గట్టున, నీటవారగా వున్న అశోకవృక్షం కింద, చిత్రాంగి వుయ్యాలలో కూచుని వుంది. వెనక నుంచుని, ఆమె దాది అయిన చిలక మెల్లిగా వుయ్యాలా వూపుతోంది. పక్కనే వున్న పాలరాతి తిన్నెమీద కూచుని, రుక్కు అనే చెలికత్తె, విరపిచ్చిన గులాబీ మొగ్గలూ, విచ్చబారిన చెట్టుసంపంగి పువ్వులూ మధ్యమధ్య చేరుస్తూ బొండుమల్లె మొగ్గలు దండగుచ్చుతోంది. ముగ్గురూ హాయిగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

చిలక—అమ్మాయి విడిచిన అర్ధచంద్ర బాణం తగిలి ముందరి కాళ్లు రెండూ యెగిరిపోయాయి. దాంతో పులి కుప్పగా కూలిపోయింది; కాని తోక నేలకేసి కొట్టుకుంటూ, వెనకటి కాళ్లమీద లేవబోయి తూలిపడిపోతూ, అది చేసిన అల్లరి అంతా యింతా కాదు. దాని పెడబొబ్బలతో అరణ్యం అంతా దద్దరిల్లిపోయింది. వింట మరో బాణం సంధించినా, వొకమాటు ఆక్లాంతమూ ఆగిన్నీ, దాని అల్లరి చూసి ముచ్చటపడుతూ వొక్కక్షణం వూరుకున్నారమ్మాయి. ఈ సందుబాట్లో సారంగధరులవారి బాణం రివ్వున వచ్చి గుండెల్లో గుచ్చుకుని, ప్రాణాలు తీసింది.

చిత్రాంగి—పులిరోషం ఆవేళ చూసినట్టెప్పుడూ చూడలేదు. ఎన్నో మాట్లనుకున్న ముచ్చట ఆవేళ తీరింది.

రుక్కు—ముచ్చట అంటే—(అర్థోక్తి)

చిలక—ఒక వేపున చెవులు గింగురు మనిపోవడమూ, మరో వేపున కళ్లు జిగాల్—జిగాల్ మనిపోవడమూ, యింకో వేపున హృదయం ఆనందముగ్ధ మయిపోవడమూ—శరీరం గగుర్పొడిస్తే యింతకంటే ముచ్చట యేముంది! అయితే మాత్రం యిది కోరుకుంటే తటస్థపడే సన్నివేశమా?

చిత్రాంగి—లేచిన వేళ మంచిది కనక, ఆ వేళ అలా సమకూడింది: కాని యెంతకూ! చివరికి—(అర్థోక్తి)

చిలక—అదికూడా జరిగివుంటేనా?

రుక్కు—నిజమే. దాని ప్రాణాలు పోవడం కూడా అహల్యచేతులో అయితేనే—(అర్థోక్తి)

చిత్రాంగీ చిలకా నవ్వుకుంటారు.

రుక్కు—ఎందు కమ్మా అలా నవ్వుకుంటారూ? ముఖ్యమైన సంగతి నేను గ్రహించలే దనుకున్నారు కామోసు! తరవాత, మోకం మాడదంటే మాదని—(అర్థోక్తి)

చిత్రాంగి—(చప్పట్లు కొడుతూ కిలకిలా నవ్వుతుంది.)

చిలక—(ఒక్కమాటు చిత్రాంగితో కూడా నవ్వి, రుక్కుతో)మాదంటే మాటేమిటే?

రుక్కు—అవునూ. ఊమ్మడిగా కొట్టిన పులి—(అర్థోక్తి)

చిలక—ఊమ్మడిగా కొట్టడం యేమిటే?

చిత్రాంగి—(కళ్లూ మొగమూ తిప్పుకుంటూ) ఉమ్మడట. ఉమ్మడే. అంత స్పష్టంగా కనపడుతూ వుంటే—(అర్థోక్తి)

చిలక—కనపడితే మాత్రం కనగలిగివుండవద్దూ?

చిత్రాంగి—మహా బాగా చెప్పావు.

చిలక—లోకంలో యిలాంటివాళ్లే యెక్కువ. వాళ్లకి బుద్ధి తక్కువగా వుండదు; కాని నైశిత్యం లేక అది మొద్దుబారి వుంటుంది. వాళ్లే సంగతీ స్వయంగా బోధపరుచుకోలేరు. అయితే, యెవరేనా వివరించి చెబితే మాత్రం "వో—హో! అదా?" అంటూ తల యెగరవేసుకుంటారు.

జాతా పంతూ లేకుండా పోయేవాళ్లు కూడా తీస్తారు.

చిత్రాంగి—వాళ్లలో కొందరు, తెలిసివుండేన్నీ అక్రమజ్ఞానానికి పూను కుంటారు. చూశావు కాదూ, సుబుద్ధి అయ్యవారు రావేళ యింత గడుసు రాకడ వచ్చారో నూ?

చిలక—అవునవును. బాబోయ్! ఆయన ధర్మశాస్త్రపాండిత్యం అంతా అమావాస్యలలో వాలకబోసేశా గయ్యనారు.

రుక్కు—నాకు బుద్ధి వుంటున్నా సంతోషమే, లేదన్నా సంతోషమే కాని నాకేమన్నా లేమిటి!

చిత్రాంగి—ఏమన్నా లేమిటి, యేమన్నా అనగలరు. నముర్నా కొనుర్నా, వెనకా ముందూ—(అర్థోక్తి)

చిలక—సారంగధరులవారె పులిని కొట్టారుట. అంచేత అది తమదేట.

రుక్కు—కాదనడం యెలాగా?

చిత్రాంగి—(చిలకకేసి చురుగ్గా చూస్తుంది)

చిలక—ఇది మరీ బాగుంది. ఒకమాటు తుమ్మెడిగా కొట్టా రంటావు, మరోమాటు పులి వారిదే అంటావు, శాబాసునే! కొన్నాళ్లు సుబుద్ధి అయ్యవారి శుశ్రూష చెయ్యి, నీబుద్ధి యింకా వికసిస్తుంది.

చిత్రాంగి—(చప్పట్లు కొడుతూ) సెబాస్! సెబాస్! నువ్వు మహా బాగా చెప్పావు.

రుక్కు—ఏమమ్మా! నేనన్నదాంట్లో తప్పేం వుందో—(అర్థోక్తి)

చిత్రాంగి—అనడములో వున్నదే తప్పు. అడిగే దేమిటీ?

రుక్కు—ఎలాగమ్మా?

చిలక—ఇలాగమ్మా! పులి కదలలేని స్థితిలో వుంది; కనక, సులువుగా నా ఒక్క బాణంతో—(అర్థోక్తి)

రుక్కు—బరిమీద వుండగా వారు పులిని కొట్టలే రంటావా?

చిలక—ఒక్క బాణంతో కూలగొట్టిన అమ్మాయి మరోబాణంతో దాన్ని చంపలేకపోదు రంటావా?

చిత్రాంగి—ఒక్క క్షణం దాటిపోయింది; కాని, లేకపోతే నేను

కలియబడ్డ కంఠంతో జాలి కుడిడేలు తీసివుంచును.

చిలక—అవునవును. నదీ నిజమే. సామర్థ్యానికి సాయం సాహసం కూడా వుంటే అదేమంత ఘన కార్యం?

చిత్రాంగి—సామర్థ్యం అంటూ వుంటే, అంటుపట్టేను గాని నదే పుట్టుకుని సాహసం.

చిలక—పుట్టుకేం? ఒకవైపున నేనూ మరో వైపున బాబయ్యా ధనుస్సులు యెక్కుపెట్టుకుని వుండిన్నీ, అమ్మాయే పూర్తిచేస్తారని వూరుకున్నాం. దాని రోషం చూడ్డంకోసం అమ్మాయీ వూరుకున్నారు; గాని లేకపోతేనా? ఇంతకీ సారంగధరులవారేనా, తమ దారిని తాము వచ్చి వున్నారు: కనక. పడిపోయిన్నీ ఘూర్ణిల్లుతూనే వుండిన పులి కనపడేటప్పటికి, యోధసామాన్యమైన వుత్సాహంతో బాణం విడిచారేమో గాని, జరిగింది తెలుసుకుని వుంటే వారా పని చెయ్యకేపోదురు.

చిత్రాంగి— తరవాతేనా, సుబుద్ధి అయ్యవారే కజ్జాక సిద్ధపడ్డారు: గాని యిదంతా గమనించి వారూరుకునే వున్నారు కాదుటే?

చిలక— కాకపోతే "పులి తమదే అని తమ నిశ్చయం అయితే, మేము వెళ్ళిపోతాం, తమరే పట్టించుకువెళ్ళండి" అని బాబయ్య అన్నప్పుడు, ఏమాత్రం సందుండినా వారు విడిచి వెళ్ళిపోయి వుందురా?

చిత్రాంగి—మరే. కాని బాబయ్య అప్పుడలా అంటారనుకోలేదు సుమా నేను.

చిలక—బాబయ్య కాక మరొకరయితే అలా అనలేకాపోదురు. సారంగధరులవారు కాక మరొకరయితే అలా వెళ్ళిపోయీ వుందరు.

రుక్కు—ఈవుత్తిత్తి మాటలకేం గానీ. చివరి కేమయిందో చెబుదూ.

చిత్రాంగి—దానికి వుత్తిత్తిమాటలు కావు, గట్టిమాట కావాలిట చెప్పవే.

చిలక—అప్పుడు కావడానికీ, యిప్పుడు చెప్పడానికీ యేం వుంది? సారంగధరులవారి బాణం పులిహృదయంమీద నాటుకోగా, వారి రూపం అమ్మాయి హృదయంమీద నాటుకుంది. (ఉయ్యాలా ఆపి, ముందుకి

వంగి, చిత్రాంగి మొగంమీద ముసుగు పెట్టి) కాదూ తల్లీ?

చిత్రాంగి—(ఆనందం అణచుకుంటూనూ, మురిపెం నటిస్తూనూ) ఫో!

రుక్కు—ఆమాటంటే అందుకోసం యెందుకమ్మా? సారంగధరులవారి విషయంలో మాత్రం అలా జరిగివుండకూడదా? అబ్బో! అప్పణ్ణుంచీ వారెంత నలిగిపోతున్నారో పాపం!

చిత్రాంగి—ఇప్పట్నుంచీ యిక నువ్వెంత నలిగిపోతావో, పాపం, వారి అవసరం వూహించుకుంటూ గూడా? అయితే, యీసంగతి తెలిస్తే, యెప్పటికేనా నీకు మంచి బహుమతి చెయ్యకపోరులే.

రుక్కు—ఎప్పుడో యేం. దేవుడు మేలు చేస్తే వొక్క నెలలోనే వారివల్ల బహుమతి పుచ్చుకుంటాను నేను.

చిలక—నువ్వు చెప్పింది బాగానే వుంది. ఏమంటే! మూడేళ్ళ కిందట పాసకాంగ్రెస్లో జరిగిన సంగతి వారి హృదయం ఆక్రమించుకుని వుంటే, సాళ్వరాజు యెన్ని పటాలు తెప్పించినా, అమ్మాయిని తప్ప మరొక రాజపుత్రిని వరించరు వారు. వరించనే లేరు.

చిత్రాంగి—కాగడాల మీద కారణాలు కల్పించి, సుబుద్ధి అయ్యవారు ముందరి కాళ్ళకి బంధాలు వెయ్యబట్టి కాని, లేకపోతే, బాబయ్య అంత ప్రేమతో ఆహ్వానించినందుకు, ఆవేళ భోజనానికి మన గుడారానికి వచ్చి వుండకపోదురూ వారు!

చిలక—అవును తల్లీ, తప్పకుండా వచ్చివుందురు. బాబయ్య పిలిచినప్పుడు వారి మొగం యెంతో కలకల్లాడింది. "రాలేను" అని చెప్పినప్పుడు వారంతో బాధపడ్డట్టు స్పష్టంగా కనపడింది. బాబయ్యకి అలా చెప్పి, వారు సుబుద్ధి అయ్యవారిని చూసిన చూపులో ఎంతో అసంతృప్తిన్నీ కనపడింది. అలా కాక, నిజంగా వారు వచ్చే వుంటేనా?

రుక్కు—వారు వచ్చేవుండి, నేనున్నూ అప్పుడక్కడ వుండే వుంటేనా? నిమిషంలో రెండు పూలదండలు కట్టి —(లేచివెళ్ళి, పూలదండ చిత్రాంగి మెడలో వేసి, ఆమె గడ్డం పుణుకుతూ) ఇప్పుడమ్మాయి కీదండ నేను

చెయ్యడానికి [illegible]!

చిత్రాంగి—(సిగ్గుపడి తల వంచుకొంటుంది)

చిలక—చూసినవాడికి నాకే యిలా వుంది, పూసినదాన్ని నేనెంత మురి పడిపోతానో ఆల్చడు!

చిత్రాంగి—కుటీరానికి వచ్చాక, బాబయ్యగారు రాత్రి నాకిమ్మన్నారో చూశావు, కాదూ?

చిలక—అప్పుడెవరా అమ్మా!

రుక్కు—అయితే, సుబుద్ధి అయ్యగారు తప్పుచేకుండా వుండాలే—(అర్ధోక్తి)

చిలక—నాటకంలో ప్రల్లవకుగా అయింది. నిజంగా నా తప్పు చేకుండా వుండకే పోతే, సారంగధరులవారు మన గుడారానికి రావడమూ—(అర్ధోక్తి)

రుక్కు—గాంధర్వవివాహం—(అర్ధోక్తి)

చిత్రాంగి—(రోషం అభినయిస్తూ) ఛో, సిగ్గు లేదూ నీకూ?

చిలక—అలాంటప్పుడు రుక్కమ్మకి తప్పకుండా సిగ్గుపడవలసి వస్తే, ఆలా వుండకపోతే దాని బుగ్గలు చిదిమి చేతిలో పెట్టి వుందును నేను. దాని కేం గానీ, అప్పుడలా జరిగే వుంటే, సత్యాకృష్ణుల యమునావిహారం లాగ, అమ్మాయిగారూ సారంగధరులవారూ మహోల్లాసంతో యిప్పుడు గోదావరీవిహారం చేస్తూ వుండకపోదురా?

చిత్రాంగి— నువ్వు గోదావరీవిహారం అంటే జ్ఞాపకం వచ్చింది, యేదీ, ఆకథ మళ్లీ చెప్పవే,

రుక్కు—(చిలకతో) ఆదేం కథే?

చిలక—కథ కాదు; గాని కథ కంటే చమత్కారమైనది. నన్నయ భట్టారకులవారెంచేతో వూరుకున్నారు; గాని, వారే కనక అది వర్ణించి వుంటే, భారతం కంటేనూ యెంతో రసవంతం అయి వుండును.

చిత్రాంగి—నిజమే. దాల్లో కవితావస్తు వెంతేనా వుంది.

రుక్కు—ఇద్దరూ కలిసి నన్నూరించేస్తున్నారు; గాని, జరిగిందేమిటో మాత్రం వొకరూ చెప్పరు.

చిత్రాంగి—చెబుతుంది, చెబుతుంది. ఇప్పటికే చాలా వూగిపోయావు, పాపం. నాలుగోది యిక విను.

చిలక—ఒక నాడు, సారంగధరులవారూ సుబుద్ధి అయ్యవారూ యెంకాల్లో పట్టపగలు కొండకి వెళ్లి వుంటే, నాలుగ్ఝాళ్ళ పొద్దువేళ తిరిగి వస్తున్నారుట.

రుక్కు—సరే.

చిలక—వారి పడవ వాయువేగ మనోవేగాలతో యెగిరివచ్చేస్తోందట.

రుక్కు—ఊఁహూఁ

చిలక—సరిగా అసమయాన, రెండుమూడు వందల డింగీలలో, వూరివాళ్ళక్కడ నవవిహారం చేస్తున్నారుట.

చిత్రాంగి—(కళ్లు మూసుకుని) హాయిహాయి.

రుక్కు—(చిత్రాంగిని చూస్తూ) మన కొలనిలో అలా విహరిస్తూనే వున్నారు కదా—(అర్థోక్తి)

చిత్రాంగి—(కళ్ళు మూసుకునే వుండి) డింగీల్లో పాటలు కెరటాల మీద వూగిపోతూ, అన్ని డింగీలమధ్య విహరిస్తే—ఏమే చిలకా! ఇక నిద్రాహారా లెందుకే?

చిలక—నిజమే తల్లీ! ఒక డింగీలోనుంచి సంగీతం వినవస్తూ వుంటుంది. ఇంకో డింగీలోనుంచి కేరింతాలు వినబడుతూ వుంటాయి. మరో డింగీలోనుంచి—(అర్థోక్తి)

రుక్కు—మధ్య నీకేరింతా లేమిటే చాలించు.

చిలక—ఆగేవేం?

రుక్కు—కాకేమే?

చిలక—ఏం రుక్కూవే?

రుక్కు—ఉన్న దేమిటే?

చిలక—(చిత్రాంగి కేసి చూస్తూ) సంగీతమూ అవీ వినిపిస్తూ వుంటా యని చెప్పలేదుటమ్మా?

రుక్కు—ఎన్ని వినపడితే యేం లాభమమ్మా?

చిలక—సరేపోయింది.

రుక్కు—కనక బ్రతికాను. నేను కనక సరిపోయింది. కాని మరెవరైనా నీమాటలు వింటే మతిపోయిం దని నవ్విపోదురు.

చిలక—ఎందుకు నవ్వుతారూ?

రుక్కు—ఎందుకా? ఎన్నో డింగీల మధ్య సముద్రతరంగాలమీద నొక డింగీటు. ఆడింగీలో వొక్కొక్కగా నొక్క పడుచుట.

చిత్రాంగి—ఓహో! ఎంత చక్కగా తీశావూ సారస్యం?

చిలక—నోసి నీయిల్లు బంగారంగాను, చిత్తచోర వైన వగలాడు సరసన లేకుండా నొక పడుచుకి నదీవిహారం యేమిటే?

రుక్కు—అదే నే ననేది. అమ్మాయిగా రలా చెప్పారా మరి?

చిత్రాంగి—చాలా గొప్ప ప్రశ్న. అచ్చంగా సుబుద్ధి అయ్య గారికే తగిన దాసవు నువ్వు.

చిలక—ఇంకా సందేహమా? అయితేనూ, యేమే? వెంట వుండతగ్గ వగలాడు దొరకందే అమ్మాయి రాజమహేంద్రపురంలో నదీవిహారం చెయ్యడం యెలా తటస్థపడుతుందే?

చిత్రాంగి—నిలవత్తిసి అలా అడుగు.

రుక్కు—ఎలా అడిగితే మాత్రం, నాకేమి భయమా! పైగా, నిలవత్తిసి అడగడంవల్లనే యెవరెవరి ముచ్చట్లూ వెల్లడి అయాయి, మంచిదే కదూ!

చిత్రాంగి—మంచిదే కదా? నీసందేహం తీరింది కదా?

రుక్కు—అవు!

చిత్రాంగి—మరి నీబహుమతీ నీకు వస్తుంది కదా?

రుక్కు—తప్పకుండానూ.

చిత్రాంగి—(చిలకతో) రుక్కు మనస్సు కుదుటబడింది, యిక చెప్పవే పాపం!

చిలక—వినవే రుక్కూ!

రుక్కు—పలకవే చిలకా!

చిలక—ఆడింగీల మధ్య వొక మదపుటేనుగు విహరిస్తోందిట. పరధ్యా

నంగా వున్న మావటీడు, యువరాజాలుంగారి పడవ హఠాత్తుగా గుర్తించి, అదిలించగానే, సహగొండ వెంటనే అయేసరికి, తప్పుకోడంలో గభీ మని వొక డింగీమీద పడిందిట.

రుక్కు—ఆ—య్యో!

చిత్రాంగి—కు—య్యో!

చిలక—అది చూసి తక్కిన డింగీలు నీలాగే అయ్యో అన్నాయిట; కాని మొ—య్యో మంటూ వెంటనే ఆడింగీ బోల్తాకొట్టిందిట.

రుక్కు—నువ్వు కవిత్వం కడుతున్నావుట.

చిలక—నువ్వు వ్యాఖ్యానం చేస్తున్నావుట.

చిత్రాంగి—సెబాస్! సెబాస్!

చిలకా, రుక్కూ వొక్క క్షణం చిత్రాంగి కేసి చూస్తారు.

చిలక—ఆపాళంగా, ఆడింగీలోనుంచి వొక యువకుడూ, వొక యువతీ, వొక వృద్ధాంగనా—(అర్థోక్తి)

రుక్కు—(చకిత అయి) వృద్ధాంగనా!

చిలక—అవును. పళ్లూడిపోయి—తల నెరిసిపోయి—నడుము వంగి పోయి—కాటి కాళ్లు చాచుకుని—

చిత్రాం—చెవులు దిబ్బడేసి—కళ్లు పొరలు కమ్మి—

రుక్కు—సెలగో సెలగ!

చిలక—అయితే, ఆ మెకి జంటగా వొక వృద్ధపురుషుడు లేడుసుమా!

చిత్రాంగీ రుక్కూ కిలకిల్లాడుతారు.

రుక్కు—శని గాడు లాగ వాళ్లకూడా అమునీలిపిను గెందుకో?

చిత్రాంగి—తానేడ్చి వాళ్లనేడ్పించడానికి. (చిలకతో) అవునా?

చిలక—అవును తల్లీ! సరిగా అందుకే. దేవుడు ఆదే కట్టికుడిపాడు చివరికి.

చిత్రాంగి—తరవాయి చెప్పు.

చిలక—వెంటనే, సారంగధరుల వారూ, సుబుద్ధి అయ్యావారూ ఉన్న వారున్నట్టు గోదావరిలో వురికారుట.

రుక్కు—(కిలిక్కుపడి) ఏమిటీ?

చిత్రాంగి—దీనికే నువ్వింత ఆశ్చర్యపడిపోతున్నావు, (చిలకతో, తల వూపుతుంటూ) ఆవేళా!.....కదెమ్మ కొండమీదా!.....అది చెప్పవే.

చిలక—చెబుతాను తల్లీ, చెబుతాను. సారంగధరులవారొక నాడు, వేటలో యెండపడి, క్షుధార్తులూ తృష్ణోపహతులూ అయి, కదెమ్మ కొండ మీద వొక చెట్టుకిందికి చేరుకున్నారుట.

రుక్కు—ఊహూ.

చిలక—వెంట సుబుద్ధి అయ్యవారున్నా—(అర్థోక్తి)

రుక్కు—చెప్పనక్కర్లేదు, వున్నారుట.

చిత్రాంగి—మహా బాగా అన్నావు. ఎన్నటికయినా, శనిగాడయినా విడిచిపెడతాడు; కాని—(అర్థోక్తి)

చిలక—వార్తలను బట్టి చూస్తే వారికీ వారికీ అభిప్రాయాలు తరుచు భేదిస్తూనే వుంటాయిట. అయినా, యెలాంటప్పుడున్నూ వారికి పొరపొచ్చాలు రావుట. వారెన్నడూ విడిచివుండరుట.

చిత్రాంగి—అయ్యవారు విడిచిపెట్టరుట. అలా చెప్పు.

చిలక—అవునమ్మటే. మహామంత్రి కుమారులు గదా, వారు. మహారాజ కుమారులను విడిచివుండడం ధర్మమా! కాని—(అర్థోక్తి)

చిత్రాంగి—కాని—అన్నావు చాలు. ఇక, కానియ్యి.

చిలక—ఇద్దరూ కూచుని వున్నారుట. సారంగధరుల వారి వేటజట్టులో చేరాలని యెన్నాళ్లనుంచో వొక కోయదొర కనిపెట్టుకుని వున్నాడుట. ఆతగాడు సమయం దొరక్కపోతుందా అని కూడా కూడా తిరుగుతూ వుండి, స్థితిగతులన్నీ కనిపెట్టి, వారు కూచునీ కూచోడంతోటే కమలా ఫలాలూ, నారింజపళ్లూ పుట్టతేనే, సారపప్పూ—(అర్థోక్తి)

రుక్కు—భలే కోయదొర. వాటివల్ల ఆకలీ తీరుతుంది. దాహమూ కడుతుంది. సేద తీరి—(అర్థోక్తి)

చిత్రాంగి—పుష్టీ బలమూ యేర్పడి, మళ్లీ వేటాడ్డానికి వుత్సాహో

ప్రాసాలు కూడా కలుగుతాయి.

చిలక—ఇంకా సందేహమా తల్లీ! అప్పుడు యువరాజులుంగారు ప్రభువారని కటాక్షించి, కనుంగాఫలం వొలిచి వొక్క తొన నోట వుంచుకునేటప్పటికి—(అర్ధోక్తి)

రుక్కు—(చకితై అయి) ఒక్క తొన నోట వుంచుకునేటప్పటికి!—ఏమిటే తరవాతా?

చిత్రాంగి—(కళ్లు మూసుకుని పారవశ్యంతో) కళ్లకి కట్టినట్టు కనప డుతోంది దా దృశ్యం.

చిలక—ఒక్క తొన నోట వుంచుకునేటప్పటికి, నాలుగైదేళ్లకోయపిల్ల వొకతె బెదురుతూ బెదురుతూ పక్కకి వచ్చి నుంచుని, పళ్లను విడిచి ప్రభువునీ, ప్రభువుని విడిచి పళ్లనీ మిడుతూ మిడుతూ చూస్తూ నుంచుందిట.

రుక్కు—నుంచుని?

చిత్రాంగి—నుంచుందిట, అంతే.

చిలక—అది చూసి, సారంగధరులవారు రుబ్బైటుగా లేచి వెళ్లి, బుజ్జగిస్తూ తీసుకువచ్చి పక్కని కూచోబెట్టుకుని, తృప్తిపడే దాకా తొనలూ తేనే యిచ్చి—(అర్ధోక్తి)

రుక్కు—ఏమి దయార్ద్రహృదయులమ్మా వారు! ఏమి ధర్మాత్ములు తల్లీ వారు! వారి మొగం చూస్తే పాపాలు పోతాయి మామ్మా!

చిత్రాంగి—(మొగం చిట్లించుకుంటూ) సుబుద్ధి అయ్యవారి మొగం చూస్తేనో?

రుక్కు—వారేం చేశారే చిలకా?

చిత్రాంగి—స్తోత్రాలమీద యెవరో రాళ్లు వేస్తారుటా? ఇచ్చేవాళ్ల మనస్సు విరిచేస్తారుటా? అంతే కాదటే?

చిలక—అంతే తల్లీ, అంతే, (రుక్కుతో) మురిసిపోతూ కూచుని—(అర్ధోక్తి)

చిత్రాంగి—ఉండు. (రెండు చేతులా చెవులు మూసుకుని) ఇక చెప్పు.

చిలక—మురిసిపోతూ కూచుని, ప్రభు పిచ్చిన తేనే, తొనలూ ఆరగిస్తూ వున్న కోయిల్లని ఛా ఛా అంటూ అదిలించి, పోక నారింపండు మీద పడేసి, ఛో ఛో అని గదిమారుట.

రుక్కు—(చెవులు మూసుకుని) శివశివా!

చిత్రాంగి—(చెవులు మూసుకునే వుండి) ఏం, అయిందా!

చిలక అయిందన్నట్టు తల వూపుతుంది. చిత్రాంగి చేతులు తీసేసుకుంటుంది.

చిలక—అప్పుడు, యువరాజులుంగారు, ముంగోపంతో ఆ య్యవారిని వారించి, తృప్తిపడేదాకా దానికి తేనే తొనలూ అందించి, చివరి కొక నారింజపండూ వొక కమలాఫలమూ ఆచిన్ని చేతుల్లో వుంచి, యెగురుతూ దుముకుతూ అది గుడిసెకేసి వెళ్లిపోయాక సావకాశంగా తా మారగించారుట.

రుక్కు—అప్పటి దాకా కంఠం ఆరిపోతూ వుండినా—(అర్థోక్తి)

చిత్రాంగి—అలాంటప్పుడు బాధ కనపడుతుందిటే వెర్రిదానా! చిన్నారి బొజ్జమీద ఫలరసమూ తేనె చినుకులూ చిందించుకుంటూ ఆపిల్ల అవి ఆరగిస్తూ వుంటే, వారి కెంత ఆహ్లాదంగా వుందో: అలాంటి దివ్యానుభూతే కలక్కపోతే మనస్ఫూర్తిగా యెవరేనా దానధర్మాలు చెయ్యగలరటే

చిలక—కాదా తల్లీ!

రుక్కు—తరవాతా!

చిలక—సుబుద్ధి అయ్యవారు—(అర్థోక్తి)

చిత్రాంగి—(విసుగ్గా) వెంటనే ఆపేరు చెప్పకే, కాస్సేపుండవే. (కళ్లు మూసుకుంటుంది)

ముగ్గురూ వొక్కక్షణం మౌనంగా వుంటారు.

చిత్రాంగి—(కళ్లు తెరిచి) ఇక అకథ చెప్పు.

చిలక—(చిత్రాంగితో) మంచిదమ్మా! (రుక్కుతో) ఎందాకా చెప్పానే!

రుక్కు—సారంగధరులవారూ, సుబుద్ధి అయ్యవారూ ఉన్నవా రున్నట్టుగా నేలలో పూరి కారుట.

చిలక— ఊరికారుట, మరి. ఇలా పూరికి, పెద్ద పెద్ద బారలు వేసుకుంటూ పెళ్లిపందిలో, అప్పిల్ల సారంగధరులవారి చేతికి—(అర్ధోక్తి)

రుక్కు—(గుండెలమీద చెయ్యి వేసుకుంటూ) అమ్మయ్యో!

చిత్రాంగి—దేవుడు లేడు? పుణ్యపాపా లుండక పోతాయా మరి?

చిలక—ఎందుకు పోతాయి తల్లీ!

రుక్కు—కూరకపోడానికి వళ్లూ అవస్త్ర?

చిత్రాంగి—అవును గదా! తరవాత యేం జరిగిందో విను.

రుక్కు—చెప్పకుండానే తెలుస్తోంది కాదూ? అప్పిల్ల సారంగధరుల వారి చేతిక పోర్లగా, ఆముసలమ్మ—(అర్ధోక్తి)

చిలక—కాదు కాదు, అకోతి—(అర్ధోక్తి)

చిత్రాంగి—అది కాదు. ఆకోతిపిల్ల?

ముగ్గురూ కిలకిలా నవ్వుతారు.

రుక్కు—ఆకోతిపిల్ల సుబుద్ధి అయ్యవారిని పట్టుకుందిట. అంతేనా?

చిలక— పట్టుకోవడం కాదుట, వారి చేతులూ కాళ్లూ ఆడకుండా తూటి కాడలా అల్లుకుపోయిందిట.

రుక్కు—భేష్! భేష్! చాలా బాగా జరిగింది.

చిలక—(చిత్రాంగితో) రుక్కమ్మ గురుభక్తి చిత్తగించారా అమ్మా?

చిత్రాంగి—ఇప్పుడేం పుంది మాడ్డానికి, దాని బహుమతి దాని చేతిబడ్డాక మాడాలి, (రుక్కుతో) అవునా?

రుక్కు—మీగు నాబహుమతి నాకు నిశ్చయపరచినప్పుడు, నేనయ్య వారి కాళ్లూ, చేతులూ—(అర్ధోక్తి)

చిలక—నువ్వు కూడా అల్లుకుపోతావా యేమిటే?

చిత్రాంగి కిలకిలనవ్వుతుంది.

రుక్కు—అల్లుకునే పోతానో మరేమైనా చేస్తానో, అక్కడికి వెళ్లడం జరగనిస్తూ.

చిలక— ఏం జరక్కా?

చిత్రాంగి—అవును. ఏం జరక్కా? చాళుక్యసామ్రాజ్యంలో జక్కులదేవి మండలేశ్వరుల కున్న గౌరవమర్యాదలు మరెవరి కున్నాయీ? వాటికి సాఫల్యం కలక్కపోవడానికి వల్లా?

చిలక—తప్పకుండా సాఫల్యం కలుగుతుంది. కలిగితీరుతుంది. కనక, మన కుల దేవత, సావిత్రీఅమ్మవారి కొక్కమాటు మొక్కుకోండమ్మా!

చిలక పుర్యాలా ఆపుతుంది. చిత్రాంగి, దిగి, అంజలిబంధం నుదుటి కానించుకుని, శిరస్సు వంచుకుని మొక్కుతుంది. చిలక కూడా అలాగే మొక్కుతుంది.

రుక్కు—(అలాగే మొక్కుతూ) అమ్మవారా, తల్లీ, మేము రాజమహేంద్రపురం వెళ్లేలాగ అనుగ్రహించు. అక్కడ వారి చేతులూ కాళ్లూ—(ఈమాటలు పైకొకరంగా మెల్లిగా పలుకుతూ, తరవాతి మాటలు స్పష్టం కాకుండా గొణుగుతుంది)

చిత్రాంగి—(మళ్లీ పుర్యాలాలో కూచుని) ఆపిల్లా?......వారి చేతికే?......ఇక ఆకథ చెప్పవే.

రుక్కు—అవునవును. ఆపిల్ల వారి చేతికి దొరికిందన్నావు. అయితే, తనని పట్టుకున్నవారు యువరాజులుంగా రని అది తెలుసుకుందా?

చిలక—ఏం, తెలుసుకోకా? నిక్షేపంలా తెలుసుకుంది. కనకనే వారి సందిట నిలువునా కరిగిపోయిందిట.

రుక్కు—(ఆత్రంగా) కొంపతీసి "కంఠాశ్లేషప్రణయిని"—(అర్ధోక్తి)

చిత్రాంగి—(చిరునవ్వు నవ్వుతుంది).

చిలక—కాలేదు; కాని కలవకాడ లాగ జారిపోతుం దేమో అని వారే ఆమెని అదిమి పట్టుకున్నారుట. దాంతో ఆమె మరీ యిదయి పోయిందిట.

చిత్రాంగి—పూర్వజన్మలో యేదో గొప్ప నోము నోచుకుం దది. లేకపోతే, తానెక్కడ వారి సందిట—(అర్ధోక్తి)

రుక్కు—(చిత్రాంగితో) అయితే ఆమె కులం యేమిటో!

చిత్రాంగి—అది వేశ్య.

చిలకా రుక్కూ మొగమొగాలు చూసుకుంటారు

చిలక—ఇంతలో మావటివాడు ఏనుగును తీసుకువచ్చాడుట. వెంటనే వారామెను యేనుగుమీద కూర్చోపెట్టారుట; కాని గడగడ లాడిపోతూ ఆమె మళ్లీ వడిలో పడిపోయేటట్టుంటేగా, వారు కూడా ఏనుగెక్కారుట.

రుక్కు—హాయిహాయి! యువరాజుంగారితో కలిసి గజారోహణం. ఎంత అదృష్టవంతురాలూ ఆమె!

చిత్రాంగి—అదృష్టవంతురాలేం? పాపం! తరవాత యేం జరిగిందో యెరుగుదువా! (చిలకతో) చెప్పవే.

చిలక—తనకే వచ్చిన విపత్తువల్లనో, యువరాజుంగారి సాన్నిధ్యం సహించలేకో ఆమె వణికిపోయిందిట. అది చూసి వారు "భయపడకమ్మా చెల్లీ—(అర్థోక్తి)

రుక్కు—(రెండు చేతులూ పైకెత్తి నమస్కరిస్తూ) గోవిందా—గోవింద.

చిత్రాంగి—(కళ్లు తుడ్చుకుంటూ) లేకపోతే ఏమనుకున్నావు మరి! వయసు వచ్చిన ఆడపిల్లని వారు కన్నెత్తి చూడరుట. ప్రాణాపాయం వస్తుందని ఆమెని పట్టుకుని వుంటారు; గాని, తరవాత, అలా చేసినందుకు వారెంత యిదయిపోయారో పాపం!

రుక్కు—రాజపుత్రులలో అంతటి శీలనైశిత్యం వుండటం అరుదు. సారంగధరులవారి చరిత్ర అతిలోకరమణీయంగా వుంది.

చిత్రాంగి—నిజంగా, ఆడదానికి, ఎంతటి పుణ్యం చేసుకుంటే అలాంటి పెనిమిటి దొరికేను? అలాంటి పురుషుణ్ణి చెట్టపట్టని స్త్రీ చచ్చేం, బతికేం? ఏమే చిలకా!

చిలక—అవును తల్లీ, అవును.

రుక్కు—వారికి కాబోయే యిల్లాలు—(అర్థోక్తి)

చిత్రాంగి—నాకోసం ప్రాణాలు పోగొట్టుకునేది కాంపోతే ఆ చిలకా అపహరించావా!

చిలక—కాదమ్మా కాదు.

రుక్కు—సరే. తరవాత ఏం జరిగిందే చిలకా!

చిత్రాంగి—ఏం జరిగిందా! (కళ్ళు మూసుకుని నాటకీయం నటిస్తూ) వాడికి తోడపుట్టిన పక్షులు లేవు. అధవా ఉంటే వెళ్ళలేనా ఉండేనా!

చిలక—తరవాత నా రామచిలుక కోటకి తీసుకువెళ్ళి, మహారాణికి చూపించి పసుపూ కుంకుమా చీరా రైకా—(అర్థోక్తి)

రుక్కు—(చేతులు జోడించుకుని) మా తండ్రే! మా నాయనే! మంచి ముహూర్తాన కొమాళ్ళ తండ్రివై—(అర్థోక్తి)

రుక్కు యిలా అంటూండగా వొకదాసి వస్తుంది. "ఎందుకూ?" అన్నట్టుండరూ ఆమెకేసి చూస్తారు.

దాసి—అమ్మా! అమ్మా బాబయ్యా చంద్ర కాంతికుంచింపంతో వున్నారు. రమ్మని ఆజ్ఞ అయింది.

చిత్రాంగి—(ఉయ్యాలా దిగి) ఏం చేస్తున్నారూ?

దాసి—(దిక్కులు చూస్తూ వూరుకుంటుంది)

చిలక—మాట్లాడ వేమే?

దాసి—ఏదో దిగాలుపడి—(అర్థోక్తి)

చిత్రాంగి—(ఆత్రంగా) ఆ?

దాసి—రాజమహేంద్రపురంనుంచి చక్రవర్తిగారి మంత్రి వచ్చారుట. వారేదో అప్రియవార్త—(అర్థోక్తి)

చిత్రాంగి—(బెంబేలుపడి, చిలకతో) అదేమిటే? (వెనక్కి వాటుగా చిలకమీద వాలుతుంది)

చిలక—(చిత్రాంగిని పొదివిపట్టుకుని) లేదమ్మా లేదు. నిన్నగాక మొన్న చిత్రపటంకోసం పంపిన సార్వభౌములు, ఇవాళ పనిపట్టి మంత్రినే పంపా

రంటే. ప్రయత్నిస్తే జయ ముంటుంది; కాని అప్రయత్నంగా యెలా అవుతుందీ? ఇది యేమో చూసి, యేమో అనుకుని, మనతో యేదో చెప్పబోయి, తికమక అయి యిట్లా నోరుజారి వుంటుం దంతే. అమ్మో బాబయ్యా యెంతేసి దిగులుపడతారూ! మెల్లిగా వెళ్లి అదేదో తెలుసుకుందాం అడుగు వెయ్యండి తల్లీ!

దాసి ముందు బయలుదేరుతుంది. తరవాత, చిలక, చిత్రాంగిని పట్టుకుని మెల్లిగా నడిపిస్తుంది. చిత్రాంగి చీరకొంగు నేలమీద జీరాడుతూ వుండగా, అది పట్టుకుని రుక్కు వెనకాల బయలు దేరుతుంది.

అయిదో రంగం

ఒక్కలదీవి నగరంలో మహారుద్రయ్య విడిది. మర్నాటి రాత్రి, భోజనానంతరం. చిత్రాంగి గురువు పేరుభట్టూ, మహారుద్రయ్యా అభిముఖులై కూచుని వుంటారు. వారి పక్కగా, నాలుగు గజాల దూరాన చిలక.

పేరుభట్టు—ఈ ఆచారం మా ప్రభువుల వంశంలో అనుశ్రుతంగా వస్తున్నది; కాని కొత్తది కాదు.

మహారుద్రయ్య—అనుశ్రుతంగానా! అయితే, ప్రతితరంలోనూ, స్త్రీలంపటులే—(అర్ధోక్తి)

పేరుభట్టు—వృద్ధులను పెళ్ళిచేసుకోవలసివచ్చినప్పుడు ఆడబడుచులకు మాత్రమే మా ప్రభువంశంలో యిది ఆచరణీయం. తక్కినవారికి పనిలేదు.

మహారుద్రయ్య—మన ప్రభువంశంలో వృద్ధపురుషులు—(అర్ధోక్తి)

పేరుభట్లు—"వార్ధకే మునివృత్తీనాం" అని కాళిదాసుగారన్నట్టు వయస్సు మళ్ళగానే మాప్రభువంశీయులు వానప్రస్థాశ్రమం స్వీకరిస్తారు. కనక, నేటివరకూ అలాంటిబాధ సంభవించలేదు.

మహారుద్రయ్య—పోనీ, యిటీవలి ఆచారమేమైనా ఆరంభించి వున్నారా?

పేరుభట్లు—ఆదిలో, మూలపురుషుల పెద్దకొమార్తెగా రాణించి, వంశాని కంతకీ యిది సంప్రదాయంగా వుండాలని శాసించారు.

మహారుద్రయ్య—అలాగా?

పేరుభట్లు—చిత్తం———పదహారు తరాలకు పూర్వం, మళ్ళీ మా ప్రభువు పితామహులవారి మేనత్తగారు, ఇలాగే పద్ధెనిమిది సంవత్సరాల వయస్సున, యాభై ఆరేళ్ళ రేనాటిప్రభువును పెళ్ళిచేసుకోవలసివచ్చింది. అప్పుడు, వారున్నూ యీవ్రతం ఆచరించి, దీనిప్రభావంవల్ల కడుపెడు పిల్లలను కనుక్కొని, ముప్ఫయి నాలుగేళ్ళు సకలవైభోగాలూ అనుభవించి, భర్తగారి యెడలవుండుకున్న భక్త్యనురాగాలవల్లా, ముఖ్యంగా, యీవ్రత నియమంవల్లా చివరికి సహగమనం—(అర్ధోక్తి)

మహారుద్రయ్య—వద్దు, వద్దు, అమాట యిప్పుడెందుకులెండి. అయితే, దీనికి నియమాలు?

పేరుభట్లు—ప్రతీదినమూ సాయంత్రం నాలుగ్గడియల పొద్దువేళ పూజా ప్రారంభం. జామున్నర రాత్రి దాకా పూజా, అప్పుడు క్షీరాన్నం మహానైవేద్యమూనూ.

మహారుద్రయ్య—ఆ—య్యా.

పేరుభట్లు—మళ్ళీ అరుణోదయాత్పూర్వమే పూజ ప్రారంభం అయి వుండాలి. జామున్నర పొద్దెక్కాక అతిరసాలతో మహానైవేద్యం. తరవాత మరో రెండు గడియల సేపు—అంటే, వ్రతకల్పంలో మూడధ్యాయాలు పారాయణ చేసుకోవాలి.

మహారుద్రయ్య—ఆ—య్యా.

పేరుభట్టు—సాయంత్రం సూర్యాస్తమయానికి పూర్వమూ, ఉదయం సూర్యోదయానంతరమూ తామరపువ్వులతోటీ, ఉభయవేళలా చీకట్లో కలవపువ్వులతోటీ పూజ.

మహారుద్రయ్య—కాలనియమం చాలా నిక్కచ్చిగా వుందే!

పేరుభట్టు—అవును. అయితే, కుంకుమకు మాత్రం కాలనియమం లేదు. తక్కిన పుష్పాలున్నా కుంకుమతో పాటే. ఇకవున్న దల్లా యేమిటంటే? ఉభయవేళలా సహస్రనామపూజ చెయ్యాలి. అందులో అయిదు వందలు కుంకుమపూజా, అయిదు వందలు పుష్పపూజానూ.

మహారుద్రయ్య—బాగుంది.

పేరుభట్టు—ఈవ్రతం అవిచ్ఛిన్నంగా ఆరుమాసా లాచరించాల.

మహారుద్రయ్య—ఆరుమాసాలా?

పేరుభట్టు—చిత్తం, ఆరుమాసాలు. అయితే, ఆరుమాసా లన్నది స్థూలనియమం. చిత్తగించారూ! పూజాదినాలు నూటయెనభై కావాలి.

మహారుద్రయ్య—ఏడు మాసాల అని సెలవివ్వండి.

పేరుభట్టు—అన్నమాటే. ఇక పూజాదినాలలో రాత్రి నివేదితక్షీరాన్నం మాత్రమే ఆహారం. పగలు సుష్టుగా భోజనం చెయ్యవచ్చు.

మహారుద్రయ్య—ఏకభుక్తం అని సెలవిస్తురూ.

పేరుభట్టు—అవును. పూజ చేసుకోడానికి వీలులేని దినాలలో రాత్రిన్నీ నిరాహారం. పగలు క్షౌరలవణవర్జ్యం.

మహారుద్రయ్య—అబ్బా!

పేరుభట్టు—రాత్రీ పగలూ కూడా స్థండిలశయనమే: కాని చాప కూడా పనికిరాదు. శీతోదకమే కాని స్నానానికి వుష్ణోదకమున్నా వల్ల కాదు.

మహారుద్రయ్య—ఇది మరీ దారుణంగా వుంది.

పేరుభట్టు—మరి వుద్దిష్టఫలం?

మహారుద్రయ్య—(తల పంకిస్తూ) సరే సరే.

పేరుభట్టు—కర్కటక విలాస. సాయంత్రం. వధూవరు లిద్దరూ మంగళ స్నానాలు చేసుకుని, ఒకరి మొదట ఒకరు సుందరంగా శుభాభారం తూగాలి.

మహారుద్రయ్య—ఓహో!

పేరుభట్టు—అవును.....తూగి, అనంతరం, వారి పురోహితులవారికి మీరూ, మీ పురోహితులవారికి వారూ వాయనదానదక్షిణగా—(అర్ధోక్తి)

మహారుద్రయ్య—ఏమి వాయనం?

పేరుభట్టు—పూజాదినా లెన్నో వధువు అన్ని గుప్పెడుస్తూ, వరు డన్ని కొబ్బరిబొండాలూనూ.

మహారుద్రయ్య—బాగుంది.

పేరుభట్టు—సూర్యాస్తమయానికి పూర్వమే వివాహం—(అర్ధోక్తి)

మహారుద్రయ్య—మళ్లీనా!

పేరుభట్టు—అవును. అదే వివాహం. అప్పుడే దాంపత్యసిద్ధిన్నీ.

మహారుద్రయ్య—(ఆలోచించి ఆలోచించి తల పంకించి) సరే, తర వాయి సెలవిప్పించండి.

పేరుభట్టు—తరవాత, ఆర్ద్రతే—(నానుస్తాడు)

మహారుద్రయ్య—ఆర్ద్రతేనా?

పేరుభట్టు—తప్పదు.....ఆవేళ, యేమాసం అయేది, యేతిథి అయేది యేవారం అయేది, నక్షత్రమున్నూ యేదయేది ఆర్ద్రతే కావాలి. ఏమంటే? అదిన్నీ వుద్యాపనాంగమే, చిత్తగించారూ?

మహారుద్రయ్య—అనుమానాలూ తప్పదూ, ఆరు నెలలు చాలదూ?

పేరుభట్టు—పక్షాంతరాలకు పీలుంటే వారాలు చాలదా అనిపిస్తుంది. ఆరుదినాలు మాత్రం తక్కువా అనిన్నీ అనిపిస్తుంది. సహజంగా, వయస్సు మళ్లాక వివాహం అనేటప్పటికే వచ్చే వూహాలే యివి. కనక పనికిరావు. ఇంతకీ. (వొత్తుసాదులు స్ఫుటంగా వుచ్చరిస్తూ, వుపదేశ ముద్రతో) "షాణ్మాసికస్థండిలసావిత్రీగౌరీవ్రతం" అని పేరే కదా!

మహారుద్రయ్య—(ఆలోచించి) సరే, తరవాయి సెలవిప్పించండి.

పేరుభట్టు — చిత్తం చిత్తం, ఈ అనుమానాలూ — అంటే సూత్రధారణం ప్రయోగాల చక్రవర్తిగా రాణిని తాకరాదు. సన్నిధకే రాగూడదు.

మహారుద్రయ్య — (నిర్విణ్ణుడై) ఆ!

చిలక — (ఓరకంట చూస్తూ తల పంకిస్తుంది)

పేరుభట్టు — (గంభీరంగా చూస్తూ తల పంకిస్తాడు)

మహారుద్రయ్య — సరే, మరేమిటి, సెలవిప్పించండి.

పేరుభట్టు — చిత్తం చిత్తం. ఇంకొ — క్కటి మాత్రమే వుండిపోయింది. (ఆగిఆగి) సాయంత్రం, పుత్రప్రయత్నాలు ప్రారంభం అయింది మొదలు, మళ్లీ, వుదయం పూజ ముగిసి, పారణ చేసి, విశ్రమించి, లేచేదాకా, పురుష మాత్రులు — పురుషశిశువులు సమేతా — పొరపాటిగ అయినా చూడగూడదు మా అమ్మగారిని.

మహారుద్రయ్య — (మళ్లీ నిర్విణ్ణుడై) ఆ! ఆ!

చిలక — "(మాకే మానుకున్నా వయ్యోయ్ ? " అన్నట్టు మళ్లీ తల పంకిస్తుంది)

మహారుద్రయ్య — (ఆలోచిస్తాడు)

పేరుభట్టు — ఉన్న నియమా లివీ. నేను మనవిచేసుకోవలసిందీ యింతే. మరి తమ కేమయినా సందేహాలు......?

మహారుద్రయ్య — మరి భర్తగారు ?

పేరుభట్టు — (మహారుద్రయ్య కళ్లలోకి గంభీరంగా చూస్తూ) పురుషులే కాదూ !

చిలక — (ఒక్కసారిగా వచ్చబోయి నోటికి చెయ్యి అడ్డుపెట్టుకుని, మొగం పక్కకి తిప్పేసుకుంటుంది)

మహారుద్రయ్య — (నిట్టూరుస్తూ మొగం వంచుకుంటాడు)

ఒక్క క్షణం ముగ్గురూ మౌనం.

మహారుద్రయ్య — పోనీ, పగలు మాట్లాడవచ్చునా ?

పేరుభట్టు — అభ్యంతరమా ? ఎంతమాటా ? అయితే, చిత్తగించారూ ? తాకకూడ దన్న నిషేధం......? జ్ఞాపకం......!

మహారుద్రయ్యా— ఉండవుండి.

పేరుభట్టు—వెనక, గవెనకే అవతల వారికయా, యువకుల వోక్యంగా వుండి, దాంపత్యస్మరణ అయినా లేకుండా—(తెలిసిందా అన్నట్టు తల పంకించి) నావకాశంగా. ఏకాంతంలో సంగతులన్నీ మాట్లాడుకోవచ్చు.

మహారుద్రయ్యా—పెళ్లి చేసుకున్నందుకు—(అర్థోక్తి)

పేరుభట్టు—"పెళ్లి చేసుకోబోతున్నందుకు"—అని సెలవివ్వండి. ఏమంటే? ఉద్వాసన సమయంలో ప్రార్థనాదికం అంతా ముగించి, మొక్కులన్నీ చెల్లించి, అపచారాలూ విన్నవించుకుని, వివాహం చేసుకోవాలని కనుజ్ఞ యివ్వమని అమ్మవారిని ప్రార్థించి, అది పొందితే కాని మా అమ్మ విషయమై పెళ్లి అని ఉచ్చరించడం నిషేధం.

మహారుద్రయ్యా—అయ్యో!

పేరుభట్టు—అయితే, సార్వభౌముల మట్టుకు సార్వభౌములు ఏమన్నా అనుకోవచ్చు, అభ్యంతరం లేదు. వివాహానికి కావలసిన ప్రయత్నాలన్నీ సాగించుకోవచ్చు. ఆవిషయమై తమ బుద్ధివిభవం అంతా చూపించవచ్చు. మా అమ్మకి మాత్రం ఆమాట వినపడకూడదు. ఆమే అది అనుకోరు.

మహారుద్రయ్యా—చి—త్రం.

పేరుభట్టు—తరవాత నంటారూ? చక్రవర్తుల అంతరువు—ఆవైభవాలు మావంటివాళ్లకి వూహలకి కూడా అందవు. తమ రెరగనిదా యిది?

మహారుద్రయ్యా—చిత్రం.

పేరుభట్టు—చిత్తగించారూ? ఇటూ వైదికకర్మ. అటూ శక్తిపూజ. కత్తుల మీద పరీక్ష అన్నమాట, తమకి తెలవందా?

మహారుద్రయ్యా—చిత్రం.

పేరుభట్టు—సత్యవంతులవారిని బతికించుకున్న సావిత్రీఅమ్మవారి పూజ. ఆపెదీక్ష యెంత కఠినమో తుద కామె పొందిన ఫలితం యెంతటిదో తమకి మనవిచేసుకోవాలా?

మహారుద్రయ్యా—అక్కర్లే దక్కర్లేదు.

సేరుఫట్టు—కనక, కులదేవతలు, లోకైకధీర మాజానుగా అవకాశం దయచేసినందుకు సంతోషించవలసిందే.

మహారుద్రయ్య—కాదూ మరి!

సేరుఫట్టు—(చిలక కేసి చూస్తాడు)

చిలక—(చేతులు జోడించుకుని మహారుద్రయ్యతో) నామనవి—(నాన్చేస్తుంది)

మహారుద్రయ్య—(చిలక కేసీ సేరుఫట్టు కేసీ చూస్తాడు)

సేరుఫట్టు—దీని పేరు చిలక. నాలుగేళ్ళ వయస్సు వచ్చిననాటి మొదలు, మా రాజపుత్రిని, అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసిన దాది యిది. ఆమెకి నృత్యమూ, కళా విద్యా పారీణత మొదలు ఇతిశ్రీగా నేర్పిందిదే.

మహారుద్రయ్య—చాలా గొప్పసంగతి.

సేరుఫట్టు—మరి దాని విన్నపాలు చిత్తగించండి.

మహారుద్రయ్య—అవశ్యమూనూ.

చిలక—(చేతులు దోయిలించుకుని వంగి) మా అమ్మ ఉత్కళసార్వభౌముల వంశానికి ఇల్లాలయ్యేటట్లు కాబోతున్నందుకు మాకందరికీ పరమ సంతోషం.

మహారుద్రయ్య—మాకున్నూ.

చిలక—మీ మతాచారం తెలిసి మా అమ్మ వుపాసించగోరుతున్నారు.

మహారుద్రయ్య—నేను ధన్యుణ్ణి.

చిలక—వ్రతోద్దేశమూ, వ్రతనియమాలూ, విధినిషేధాలూ సాకల్యంగా తమరు చిత్తగించాలి.

మహారుద్రయ్య—(సేరుఫట్టుని చూపిస్తూ) గురుదేవులు ఇక తెలుసుకోవలసింది లేదనే సెలవిప్పించారు.

చిలక—కాబట్టి, సకలమూ సార్వభౌములతో విన్నవించి, యీ వ్యవహారం పొత్తుపరచడం తమ చేతిలో వుంది.

మహారుద్రయ్య—సార్వభౌములకు శుకానువాదంగా సకలమూ మనవి చేసుకుంటాను. నాకు చేతనయినంతా కూడా చేస్తాను. ఇక తరవాతి

సంగతా? (రాజమహేంద్రపురం కేసి అంజలిబంధంతో నిర్దేశిస్తూ) సకలమూ ఆ మార్తాండదేవులవారి అనుగ్రహం.

చిలక—శేషశాస్త్రి మళ్లీ తను పరిముఖంగానే వింటా అని నా అమ్మ నిరీక్షించుకుంటున్నారు.

మహారుద్రయ్య—ఇంతకంటే నాకు మన్నన మరేముంది! అలాగే అని వారికి నా సేవలు విన్నవించు.

పేరుభట్టు—చిత్రం చిత్రం. మరి మాకు సెలవు.

మహారుద్రయ్య—నాకున్నూ సెలవిప్పించండి. నేను రేపు ఉదయమే కన్యాదాతల—(అర్ధోక్తి)

పేరుభట్టు—తథాస్తు.

చిలక—ముమ్మాటికీనీ.

మహారుద్రయ్య—తమ ఉభయుల ధోరణీ నా ప్రయత్నాలకు మంచి దోహదంగా వుంది. చాలా సంతోషం.

పేరుభట్టూ, మహారుద్రయ్యా లేచి నుంచుంటారు.

పేరుభట్టు—నమో మహద్భ్యః.

మహారుద్రయ్య—నమో గురుభ్యః.

చిలక—(మహారుద్రయ్యని వుద్దేశించి వంగి చేతులతో భూమి తాకి కళ్ల కద్దుకుంటుంది)

పేరుభట్టూ చిలకా వెళ్లిపోతారు. మహారుద్రయ్య వీధి గుమ్మందాకా సాగనంపుతాడు.

ఆ రో రం గం

రత్నాంగి నగరిలో వొక హాలు. రత్నాంగీ మహామంత్రి చిట్టివీరన్నా, విజయాదిత్యుడూ యెదురెదురుగా నుంచుని వుంటారు.—రత్నాంగి పక్కన, రెండు గజాలలో గారి.

చిట్టివీరన్న—నేను సాహసించి అడిగితేనే ప్రభువు నాతో యీ విషయమై ప్రస్తావిస్తున్నారు. ఈసందర్భంలో నేను దూరంగా వుండటమే వారి అభీష్టంగా కనపడుతోంది.

రత్నాంగి—మీరు ప్రోత్సహించరు కాదూ? ధర్మం కాదని వారి కోరికను పూర్వపక్షం చేసెయ్యడానికే చూస్తారు కాదూ?

చిట్టివీరన్న—దీనికి సాయం, మహారుద్రయ్యగారు, ఇది తమ జీవిత సాఫల్యం అన్నంత శ్రద్ధతో చూసుకుంటున్నారు.

విజయాదిత్యుడు—అయితే, యీసందర్భంలో, అన్నగారి ముచ్చట బలీయం అంటారా, మీరు, మహారుద్రయ్యగారి ప్రోద్బలం యెక్కువ అంటారా?

చిట్టివీరన్న—రెండూనూ.

రత్నాంగి—కనకనే యింత పట్టుదల.

విజయాదిత్యుడు—(ఒక్కమాటు రత్నాంగికేసి చూసి, ఆవేశంతో, చిట్టివీరన్నతో) ఇక మనమేనా పట్టుపట్టలేము? ధర్మపక్షం మనది కదా, మన మెందుకు జంకాలి? (చేత్తో నిషేధిస్తూ దృఢస్వరంతో) ఇది జరగడానికి వల్లకాదు.

రత్నాంగి—ఫలితం?

విజయాదిత్యుడు—(చిట్టివీరన్నకేసి చూస్తాడు)

చిట్టివీరన్న—(రత్నాంగికేసి చూస్తాడు)

రత్నాంగి—పోనీ. ఏ కారణంవల్లనైనా మహారాజు గారు నా సహించకపోతా రను కోండి. మరి అబ్బాయి ఆమెని స్వీకరిస్తాడా?

చిట్టివీరన్న—(విజయాదిత్యుడితో) చిత్తగించాలా! నా అనుమా నమూ అదే.

విజయాదిత్యుడు—ఇంతగా రాణికోసం ప్రయత్నిస్తూ వుండడమేనా అందుకు కారణం!

చిట్టివీరన్న—చిత్తం అంతే.

రత్నాంగి—అది యేమంటే తక్కువదా తండ్రీ!

విజయాదిత్యుడు—అయితే, కోడలుగ కోరుతున్న ఆ సాని—(అర్థోక్తి)

రత్నాంగి—తమరు మళ్లీ మొదటికి వస్తున్నారు.

విజయాదిత్యుడు—అది నిజమే వదినా! అయితే, నాదృఢదీక్ష యేమి టంటే! చక్కలదీవి రాజపుత్రికను అబ్బాయి పెళ్ళాడే కాదు, అన్నయ్య గారు కూడా వదులుకోవలసిందే. ఆమె యేమయినా అయిపో నివ్వండి యిది జరిగి తీరాలి.

చిట్టివీరన్న—భట్టారకుల నాటి పట్టుదల కూడా యిదే.

రత్నాంగి—సరే, మనం పట్టుపట్టి అది సాధిస్తా మనే అనుకోండి. అందువల్ల కుటుంబంలో కల్లోలాలు పుట్టవూ!

విజయాదిత్యుడు—ఇంతకంటే ఆదే నయం. (చిట్టివీరన్న కేసి చూస్తాడు)

చిట్టివీరన్న—"నందో రాజా భవిష్యతి" అన్నట్టు కాలమే నా అభిప్రా యమున్నూ.

రత్నాంగి—(నిరాశతో) ఏమో, యేం చేస్తారో చివరకి. ఏది యెలా జరిగినా, యిక, నానాయన వుల్లాసంగా వుండడం తటస్థపడదు, నాబతు కెలాగా చట్టుబండలే అయిపోయింది.

చిట్టివీరన్న—అమ్మా! తమ రంతమాట సెలవిప్పించవద్దు.

విజయాదిత్యుడు—ఎలాంటి వదినగారి కెలాంటి యాతన సంభవించిందో చూశారా? వారికి రావలసిందేనా యిది?

రత్నాంగి—ఒక్క కొడుకు. అతని అభ్యుదయం చూడ్డానికి పెట్టి పుట్టలేదే తండ్రీ! (కళ్లల్లో నీళ్లు పెట్టుకుంటుంది)

గౌరి—(చటాలున వచ్చి రత్నాంగి కళ్లు తుడుస్తూ) వద్దు తల్లీ, వద్దు.

చిట్టివీరన్న—అమ్మా! తమరే యిలా అయితే యిక మేమేమి చెయ్యగలమా?

విజయాదిత్యుడు—తమరిక లోపలికి దయచెయ్యండి వదినా! గౌరీ!

గౌరి—చిత్తం మహాప్రభూ! (చెయ్యి పట్టుకుని రత్నాంగిని గదికేసి తిప్పి) అమ్మా! (నడిపిస్తుంది)

రత్నాంగి—(నాలుగడుగులు వేసి మొగం వెనక్కి తిప్పుకుని) మరిది గారూ! చిట్టివీరన్నగారూ? భారం అంతా—

దుఃఖం ముంచుకు రాగా, రత్నాంగి, మరి మాట్లాడలేక, తన కళ్లు తనే తుడుచుకుంటూ గౌరి ఆసరాతో లోపలికి వెళ్లిపోతుంది. గుమ్మం దాటి వెళ్లిందాకా విజయాదిత్యుడూ చిట్టివీరన్నా ఆమెకేసి చూస్తారు.

విజయాదిత్యుడు—ఇది అన్నయ్యగారికి శ్రేయస్కరమా? ఆమహాయిల్లాలు ఇలా కుమిలిపోతూ వుండగా, వారు, తమ నవోఢతో సుఖాన వుండగలరా?

చిట్టివీరన్న—అది సరే కాని ప్రభూ! మహారాణీకి నేనేమి సేవ చేసినట్టూ? యువరాజులుంగారి శ్రేయస్సు ఏమి సాధించగలిగానూ? తప్పుదారి మళ్లించలేని నేను ప్రభువుకి చేసిన సేవ మాత్రం యేమిటీ?

విజయాదిత్యుడు—(తల పంకించి) అవును, అన్నయ్యగారి మనస్సు మళ్లించగలిగితేనే మన ప్రజ్ఞ. నిజానికి, మీవల్ల ప్రయత్నలోపం లేదు; కానీ—(మెరుపు కొట్టినట్టయి) పోనీ, యిక్కడి ప్రయత్నాలిలా వుండగా, మనం జక్కులదేవివారితో మంతనాలు సాగిస్తే

చిట్టివీరన్న—(ఆలోచనలో పడతాడు)

విజయాదిత్యుడు—ఉన్నట్టుండగా అబ్బాయినే జక్కులదేవి పంపించేస్తే?

చిట్టివీరన్న—(నిరాశగా) వారిని పంపగలమా మనం?

విజయాదిత్యుడు—(మిడుతూ నిడుతూ చూస్తాడు)

చిట్టివీరన్న—జక్కులదీవివారు అన్నయ్యగారితోనే కూడితే!

విజయాదిత్యుడు—(నిరుత్సాహపడిపోయి) సరే నడవండి, భట్టారకుల వారితో ఆలోచింతాం.

ఇద్దరూ బయలుదేరతారు.

చిట్టివీరన్న—భట్టారకులవారిది చావుబతుకుల సంరంభంగా భావించు కుంటున్నారు.

విజయాదిత్యుడు—ధర్మాన్ని పురస్కరించుకుని మాట్లాడుతున్నారు; కనక, వారి పట్టుదల అలా వుండడమే వుచితంగా వుంది.

చిట్టివీరన్న—నిన్నటిదాకా చరచరా సాగిపోతూ వచ్చింది భారత రచన. ఇవాళ యెంత ప్రయత్నించినా వొక్క పద్యమేనా నడవలేదు. ఏంకనిపెట్టుకుని వుందో అని నారాయణభట్టుగారు గడగడలాడిపోతున్నారు.

విజయాదిత్యుడు—ఇదేదో అటోఇటో తేలేదాకా సాగడం కష్టమేమరి.

చిట్టివీరన్న—సామ్రాజ్యం అంతటిలోనూ వొక్క భట్టారకులవారి యెడల మాత్రమే మహారాజులుంగారు పరమవిధేయులు. ఇదొక్కటే మన కుండుకున్న ఆశాలేశం. కనక, దయచెయ్యండి.

ఇద్దరూ వెళ్లిపోతారు.

ఏ డో రం గం

రత్నాంగి నగరిలో సారంగధరుడి వాసగృహం. జామున్నరపొద్దెక్కింది. విప్పివుండిన ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం వొడిలో వుంచుకుని, సారంగధరుడు పడకకుర్చీలో వాలి వున్నాడు. ఎదట మరో కుర్చీలో సుబుద్ధి కూచుని వున్నాడు.

సారంగధరుడు—నావిషయమై మీ రందరూ యింతగా ప్రయత్నించడం యేమీ బాగా లేదు.

సుబుద్ధి—ప్రయత్నించకుండా వుండడం మాకు సాధ్యమా ప్రభూ?

సారంగధరుడు—ఎందుకు కాదూ? ఇది యెంత రసాభాసవిషయమో మీరు యోచించడం లేదు. ఉన్న చిక్కల్లా యిది.

సుబుద్ధి—తమరు—(అర్ధోక్తి)

సారంగధరుడు—నావిషయమై నాకే ఆందోళన లేదే, మీకేలా?

సుబుద్ధి—ధర్మం కోసం—(అర్ధోక్తి)

సారంగధరుడు—సార్వభౌములను యెదిరించడం మీకు ధర్మమా, నాబయ్యగారితో పోటీపడడం నాకు ధర్మమా?

సుబుద్ధి—తమ విషయమై తరవాత మనవిచేసుకుంటాను. దేశంలో వున్న ప్రజ యావన్మందీ అక్రమం అని ఘోషపెడుతూ వుంటే సార్వభౌములు అది గమనించవద్దా ప్రభూ?

సారంగధరుడు—జనుల అందరి అభిప్రాయాలూ మీరు తెలుసుకుని వచ్చారా?

సుబుద్ధి—(మిడుతూ మిడుతూ చూస్తాడు)

సారంగధరుడు—ఇక్కడి పరిస్థితు లన్నీ జనుల కందరికీ యథాతథంగా తెలిసివున్నా యని మీరు చెప్పగలరా?

సుబుద్ధి—(నవ్వుతూ ఊరుకుంటాడు)

సారంగధరుడు—ఇదే కాక: ధర్మం ధర్మం అని మీరు ఇలా నిక్కచ్చిగా మాట్లాడుతున్నారే, సార్వభౌముల పక్షంగా వున్న కారణా కేవలం తెలిసే మీరు ధర్మనిర్ణయం చేశారా?

సుబుద్ధి—ఇరువుర హృదయాలు వెతికితే మేము తూగలేము; కాని ప్రత్యక్షధర్మాలు మేము అనుష్ఠించితీరాలి. మేము స్వామి ద్రోహం చెయ్యలేము.

సారంగధరుడు—అయితే, మీ స్వామి యెవరండీ?

సుబుద్ధి—రాజరాజనరేంద్రులవారే.

సారంగధరుడు—వారి ప్రయత్నాలకు ప్రతిఘటించడం స్వామిద్రోహం కాదో?

సుబుద్ధి—అంటే, వివరంగా మనవిచేసుకుంటాను.

సారంగధరుడు—కానివ్వండి.

సుబుద్ధి—సార్వభౌములవారు ఇప్పుడు ఒక వ్యామోహంలో పడినారని — (అర్ధోక్తి)

సారంగధరుడు—చాలు. ఆమాటతో మీ ప్రుద్దేశమూ కారణమూ బోధపడ్డాయి. సార్వభౌములవారి విషయమై మీరందరూ, కేవలమూ, భ్రాంతులయి, పలకు మించిన పని చేస్తున్నారు. నేనిది అంగీకరించలేను. కనక, మాటిమాటికీ నాకీవిషయం జ్ఞాపకం చేస్తూవుండకండి. ఏకాగ్ర చిత్తంతో నేను భారతం చదువుకుంటూ వుండగా మీరు నన్ను కలత పెట్టారు. అంచేత నేనిలా మనవిచేసుకోవలసివచ్చింది, అన్యథా భావించకండి. ఇంతకంటే మరొకపని లేకపోతే క్షమించి మీరిప్పటికి దయచెయ్యండి. (ప్రత్యుత్తరం కోసం చూడకుండా భారతం చేత్తో పుచ్చుకుంటాడు)

సుబుద్ధి—(ఒక్క క్షణం నిర్విణ్ణుడయి వుండి) ప్రభూ!

సారంగధరుడు—(సుబుద్ధికేసి చూస్తాడు)

సుబుద్ధి—(లేస్తూ) సెలవిప్పించండి.

సారంగధరుడు—సెలవు.

సుబుద్ధి——(ఆశ్చర్యపడుచున్నట్లు చెప్పపోతాడు.)

నారంగధరుడు——(భాగవతం మారుస్తూ) "ఇట్లు జరాక్రాంతుండైన యయాతి నందనుల నెల్ల బిలిపించి నాకు విషయసుఖతృప్తి లేకున్నయది గావున మీయందు నొక్కరుండు నా ముదిమి గొని తన జవ్వనంబు నాకిచ్చునది యనిన విని యదు తుర్వసు ద్రుహ్యానులు తిరస్కరించిరి.

ఆ. వె. తిరిగి జరయును రుజయును దైవవశంబున
వయ్యనేను నాకు సంప్రాప్తము
గాక యెవ్వరికిని కలుగదు యీ జర నే
కొందు నయ్య పుట్టి యున్నది మేలు.

క. నరులకు గల కామము లైనను
సుఖములు భోగములు దాయు ఘనపుత్రయయ్యా
బుధులెవరు మరి యీ జరా
పరిభూతి నభీష్టభోగ బాహ్యుండు కాడే.

అని మెచ్చకుండిపోయినట్లు పలికి యదుమూర్తి యదువంశంబునవారు రాజ్యంబున కయోగ్యులుగాను, తుర్వసువంశంబునవారు ధర్మాధర్మవివేకశూన్యులై మ్లేచ్ఛదేశాధిపతులకు రాజులుగా, ద్రుహ్యువంశంబునవారు సముద్రపర్యంతాద్యంబైన దేశంబులకు రాజులుగా జరాసంధుని వంటి యనువంశంబునవారు ఇదియునంతయు నాటికి జవ్వనంబునను పంచత్వంబున తగువారునుంగా శాపం బిచ్చి——"

ముదిమి ముదిరినా యయాతిమహారాజులుంగారికి విషయసుఖతృప్తి కాలేదుట. ఎంచేతా? నూతనప్రాయసౌభాగ్యం! అయినప్పణ్ణుంచీ వారు స్త్రీలతో సుఖించినవారేనె! తగినాత సౌందర్యరాశి దేవయానీదేవమ్మగారు యాచితంగా లభించి వుండడంవల్లనైనా వారి విషయసుఖాశ తీరిపోయి వుండవలసిందే! త్రిభువనసుందరి శర్మిష్ఠాదేవమ్మగారితోనున్నా వారు సుఖించి వుండినారే? ఏం, దేనిచేత తృప్తి కలగలేదూ? (ఆలోచించి) ఆ, అదీ హేతువు. శర్మిష్ఠాదేవమ్మగారితో వారు రహస్యంగా ప్రవర్తించవలసివచ్చింది. అంచేత, అక్కడ, వారి శృంగారవిలాసాలకు చాలినంత

ఉపకారమూ వినియోగమూ కూడా లేకపోయాయి. తద్వారా, విషయసుఖ తృప్తి కాకుండానే వారికి జరాభారం ముంచుకువచ్చేసింది. దీనికి తోడు వారికి నిగ్రహశక్తి చాలకపోయింది. దీంతో చేతి కందివచ్చిన కొడుకులు కూడా వారికి ఉపకరణాలకంటే నికృష్టులు అయిపోయారు.

"అనలంబు ప్రీతిం గొందుక వానిఁ బూరుం బిలిచి యడిగిన వాఁడు సంప్రీతి కోరినయట్లు చేసిన నవయౌవనుఁడై యయాతి యక్షీణసుఖంబులు సహస్ర వర్షంబు లనుభవించి తృప్తుండై పూరు యౌవనంబు వానికి నిచ్చి తన జరాభారంబు తాన తాల్చి—"

పూరుని యౌవనబలంతో ఆతణ్ణి కన్న తల్లితోనే—(కళ్లు మూసుకొని లోపలికిపోతాడు)

అప్పుడు గౌరి వస్తుంది.

గౌరి—అమ్మగారి సెల వయింది బాబూ!

సారంగధరుడు—తొందరగా రావాలా! (ఇలా అడుగుతూనే లేచి నుంచుంటాడు)

గౌరి—వర్షన అయింది. తమకోసం కనిపెట్టుకుని వున్నారు బాబూ!

సారంగధరుడు—అయ్యో!

సారంగధరుడు గౌరి దగ్గరగా ముందుకి అడుగు వేస్తాడు. గౌరి అతను కప్పుకున్న శాలువ తీసివేసి కుర్చీపీటమీద వుంచుతుంది. తరవాత, ముందు సారంగధరుడూ వెనక గౌరీ వెళ్ళిపోతారు.

ఎనిమిదో రంగం

రాజభవనం ఎగువ. కింద సభాశాలా, పైని రాజు నిత్యనివాసమూనూ. సజ్జన సమాగమాలు తరుచు అక్కడే జరుగుతూ వుంటాయి. సారంగధరుడికి కూడా నిండు వయస్సు వచ్చినప్పట్నుంచీ అతను నివాసమేర్పాటు చేసుకున్నాడు. వార్త వచ్చినప్పుడూ, తనకి బుద్ధిపుట్టినప్పుడూ అతను రత్నాంగిని నగరికి వెళుతూ వుంటాడు. రత్నాంగినీ అప్పుడప్పుడు అక్కడికి రావడం కూడా కద్దు.

ఇప్పటికి జామున్నర పొద్దుంది. అది కొలువుతీరి వుండవలసిన సమయం అయినా, అయిదారు దినాలనుంచి అతను కిందికి రావడం లేదు. రాచ కార్యాలు అష్టప్రధానుల ద్వారా అక్కడే పరిష్కారం అయిపోతున్నాయి.

తరుచు రాజసభకి వెళ్లేవాళ్లు అంతా చాలా నిరుత్సాహంగా వున్నారు. దేశదేశాలనుంచీ వచ్చిన కళాకుశలులు, ఎటూ సాహసించలేక, ముళ్లమీద వున్నట్టు నగరంలో పడివున్నారు.

నృత్యగీతాదివినోదాలకు లోపం లేకపోగా రాజభవని యథాపూర్వంగానే వుంది; కాని నగరం అంతా రాజు లేనట్టు బావురుమంటూ వుంది. కోట వస్తే, మంత్రులకూ విజయాదిత్యుడికీ సారంగధరుడికీ సన్నయభట్టుకీ రత్నాంగికీ తప్ప తక్కిన అందరికీ రాజదర్శనం అసంభవంగా వుంది. మహాప్రభువు మాత్రం అష్టగడియలూ సన్నిధినే వుంటున్నాడు. ఒక్క భోజనానికి మాత్రమే అత నింటికి వెడతాడు.

గది అంతా అగరువత్తుల పరిమళం గుబాళిస్తోంది. పాముకూసం వంటి జరీ చెంగావి పంచె కట్టుకుని, తెల్లని పట్టు అంగీ తొడుక్కుని, రాజా గిరజాలు చక్కగా సవరించుకుని వున్నాడు. తాంబూలరక్తిమాలైన పెదవులు, తెలుపు ఎక్కువగా కలిసిన కోరమీసాలకు వింత సోయగం ఘటిస్తున్నాయి. వజ్రాల కమ్మల ధగధగలూ, కొనకాడ పచ్చ నిగనిగలూ, చెక్కులమీద ప్రతిఫలిస్తూ మెరుపుతీగలు పరుపుతున్నాయి. మోకాలి

మీదికి చాపుకుని వున్న కుడిచేతి రత్నాంగుళీయకం కళ్లుకుట్టేటంత మిలమిల మెరుస్తోంది. ఇలాంటి వేషంతో, ఆయన, బాలీసుకు ఆనుకుని రత్నకంబళీ మీద కూచుని వున్నాడు. వెనక గోడకి నిలువునా నిలువుటద్దం వుంది. రాజు ముందర నగిషీ పెట్టె; దానిమీద, చంద్రముఖీ ఛాయాచిత్రం సభా పర్వమూ వున్నాయి.

ఎదట, కొంచెం కుడిగా నన్నయభట్టూ, కొంచెం ఎడమగా ప్రధాన మంత్రి చిట్టిపిగన్నా కూచునివున్నారు. వసారాలోనుంచి కవుభట్టుల కోలాహలం ప్రస్ఫుటంగా వినవస్తోంది.

నన్నయభట్టు—యువరాజులుంగారి ప్రణయగాథ అలా వుంచుదాం. పోగా, చిత్రపటాల నిమిత్తం మనం రాయబారులను పంపేటప్పటికి గాని, అవి వచ్చాక గాని, మనం కొంతవరకూ వాటిని పరిశీలించినప్పటికి గాని తమకు వివాహసంకల్పం లేదు.

రాజరాజు—సెలవిప్పించండి.

నన్నయభట్టు—వచ్చిన చిత్రా లన్నీ మనం యువరాజులుంగారి నిమిత్తమే వుద్దేశించాము.

రాజరాజు—సెలవిప్పించండి.

నన్నయభట్టు—అవి పంపినవారున్నూ యువరాజులుంగారి నిమిత్తమే వుద్దేశించారు.

రాజరాజు—సెలవిప్పించండి.

నన్నయభట్టు—అచిత్రాలకు చెందిన రాజపుత్రికల కందరికీ అబ్బాయిగారంటేనే యిష్టం.

రాజరాజు—అది వివాదాస్పద మైన విషయం. అయినా, తమ సెల వేమిటో కానివ్వండి.

నన్నయభట్టు—మాట అనేసి కానివ్వ మంటే కాదు. ఇందులో వివా

దకు ఆస్పదం యేమిటో సెలవిప్పించండి. అమ్మాయిగారంటే యిష్టం లేని సుందర చిత్రం యిక్కడికెవరు పంపగలరూ?

రాజరాజు—(నచ్చలేదన్నట్టు మాత్ర నిలచి తల అడ్డంగా వూపుతాడు)

నన్నయభట్టు—మనవి చేసుకుంటాను. ఒక రాజపుత్రికకు స్వయంవరం ప్రకటించారనుకుందాము. అది తెలిసి యెందరో రాజపుత్రులు, యెంతెంతో వ్యయప్రయాసల కోర్చి సభకు దయచేస్తారు కదా?

రాజరాజు—(కనుబొమ్మ పైకెగరవేసుకుని తల పంకిస్తాడు)

నన్నయభట్టు—ఆరాజపుత్రిక యెడల యిష్టం లేని రాజకొమార్లు అక్కడికి రావడం సంభవమేనా?

రాజరాజు—కనక?

నన్నయభట్టు—కనక, అనురాగంవల్ల కావచ్చు, భక్తివల్ల కావచ్చు. పదవీవ్యామోహంవల్ల కావచ్చు: కాని యెటయినా, ఆరాజపుత్రికల కందరికీ, అమ్మాయిగారి యెడల సఖ్యభావం యేర్పడివుంది. వారందరూ అమ్మాయిగారిని అవలంబనం చేసుకుని పవిత్రనియమాలు సాధనచేసుకుంటున్నారు.

రాజరాజు—మన అమ్మాయి తిరస్కరిస్తే ఆరాజపుత్రికలు మరి పెళ్ళే చేసుకోరంటారా తమరు?

నన్నయభట్టు—శ్రీకృష్ణులవారు తిరస్కరిస్తే రుక్మిణీదేవమ్మగారు మరొకర్ని వివాహం చేసుకుని వుండుదురో! నలసార్వభౌములు తిరస్కరిస్తే దమయంతీదేవమ్మగారున్నూ మరొకర్ని వరించివుందురో?

రాజరాజు—(చూస్తూ వూరుకుంటాడు)

నన్నయభట్టు—సత్యవంతులవారిని ప్రేమించి, చివరికి, సావిత్రీదేవమ్మగారేం చేశారో మనకి తెలవందా! సాల్వప్రభుబద్ధానురాగలైన అంబగారి విషయం చివరికి యెలా పర్యవసించిందో మనం యెరగనిదా?

రాజరాజు—(చూస్తూ వూరుకుంటాడు)

నన్నయభట్టు—అంటే, ఆడ శీలనైశిత్యాన్నిబట్టి వుంటుంది. అంచేత, ఏది యేమయినా, ఆరాజపుత్రిక లందరూ, యేలినవారికి కోడలువావివా

రాజరాజు—(దొరికిపోయినట్టు తల యెగరవేసుకుంటూ) అలాగే కాగట్టుంది. అయితే, అనాది తెప్పనీ, పనికిరా పనీ. జ్యోతిర్జ్ఞానం ఆనే దే గ్రంథంలో వుంది!

చిట్టివీరన్న—(మొగ్గుపోట్టిన నట్టయి మొదట రాజుకేసీ, తరవాత నన్నయభట్టుకేసీ చూస్తాడు)

నన్నయభట్టు—నాకేం దృష్టపడే ఆత్మప్రత్యయం కలగనప్పుడు గదా గ్రంథపరిశీలన!

రాజరాజు—అవును.

నన్నయభట్టు—అయితే, మళ్లీ వొక్క మాటు తమ హృదయం విప్పి చిత్తగించుకోండి.

చిట్టివీరన్న—(అదే మాట అన్నట్టు తల పంకిస్తాడు.)

రాజరాజు—(మొగం పక్కకి తిప్పుకుంటాడు)

నన్నయభట్టు—(అనునయపూర్వకంగా) మహాప్రభూ! అర్థాలు తియ్యడమే పనిగా పెట్టుకుంటే యేది యేమయినా చెయ్యవచ్చు. పదస్థులైనవారు మాట్లాడితే వూతం వుండాలి. కిరీటమాంధాతలమీద, ప్రజలు, ఆనందముగ్ధులైన అలసదృష్టులు ప్రసరింపచెయ్యాలి; గాని తిరస్కారలిప్తాలైన నిశితదృక్కులు గుప్పించగూడదు.

చిట్టివీరన్న—(రాజుకేసి చూసి తల పంకిస్తూ అదే మాట అన్నట్టు చెయ్యి వూపుతాడు)

రాజరాజు—(మొగం పక్కకి తిప్పుకునే వుంటాడు)

నన్నయభట్టు—ఇంతకీ: నేను వావి అన్నప్పుడు తమరు వావి మాత్రమే అనుకోరాదు. యువరాజులుంగారు మనసారా వొక సుందరిని వరించి, మన కాసంగతి స్పష్టపరిచేదాకా, మొత్తాని కారాజపుత్రిక లందరూ తమకు కోడళ్లే.

రాజరాజు—(అవ్యవధానంగా) పోనీ, తరవాత! (మంత్రికేసి సగర్వంగా చూస్తాడు)

చిట్టివీరన్న—(నన్నయభట్టుకేసి దెబ్బతిన్నట్టు చూస్తాడు.)

నన్నయభట్టు—తమను తెరవాలు - క్షేపెట్టి చేసి?

రాజరాజు—ఇప్పుడు మాత్రం ఆ భారతాన్ని మీరు అన్వయించు కోరాదా!

చిట్టిసీనన్న—(కొంచెం విసుగు కనపరుస్తూ తల అడ్డంగా వూపుతాడు)

నన్నయభట్టు—(చూసి చూసి. కొంచెం తీవ్రంగా) ఇప్పుడది అన్వయించను కనక.

రాజరాజు—(వెటకారంగా మందహాసం చేసి) మహాకవీ! ధర్మశాస్త్రాలు తమరు క్షుణ్ణంగానే తెలుసు, సందేహం లేదు. అయితే, తమరు సూక్ష్మవిచారణ చెయ్యాలి: గాని శక్తిగల విశ్వాసాలకు ప్రాధాన్యం యివ్వకూడదు.

నన్నయభట్టు—తమకా సందేహం వద్దు, నేను సూక్ష్మవిచారణ చేసే మాట్లాడుతున్నాను.

రాజరాజు—లేదు. ఎంతమాత్రమూ లేదు. తమరిప్పుడు కవితావేశంతో వున్నారు. అందుచేత భ్రాంతులై మాట్లాడుతున్నారు.

చిట్టిసీనన్న—(చకితుడై) భ్రాంతా? (రాజుకేసీ నన్నయకేసీ చురుగ్గా చూస్తాడు)

నన్నయభట్టు—(ఆశ్చర్యకంతో) మహాప్రభూ! నాకా భ్రాంతి!

రాజరాజు—(ఒత్తిపలుకుతూ) అక్షరాలానూ. కాకేమీ?

నన్నయభట్టు—(తల పంకించి, దృఢస్వరంతో) భ్రాంతి—తమదీ. నాది కాదు. నేనిప్పుడు కవితావేశంతో వున్నానంటే సత్యమే. అయితే, అది నాకు లజ్జావహమైనది కాదు. గర్వకారణమే. కవితావేశం వుంటే మనిషి, అంతర్ముఖు డవుతాడు. కవితావేశం వచ్చినప్పుడు, మాయావృతమైన యీ చరాచరజగత్తులో, అపరచ్ఛిన్నమైన సత్యమే గోచరిస్తుంది. కవితావేశం వచ్చినప్పుడు ద్వంద్వచింత నశిస్తుంది. ఇక ధర్మనిర్ణయం చేసే టప్పుడే కనక కవితావేశం వస్తే—అంతకంటే కావలసిం దేమిటి? కవితావేశంవల్ల మాటలు పొంకంగా పడతాయే; గాని, విషయమే తారుమా

రయిపోను. ఇక భ్రాంతి కలిగించె మోహావేశంతో వున్నప్పటికే మహాప్రభూ !

చిట్టివీరన్న—(నన్నయకేసీ రాజుకేసీ కంగారుగా చూస్తాడు)

రాజరాజు—(ఔదాసీన్యం కనపరుస్తూ) తమరు పెద్దలు, శ్రోత్రి, —మహాకవులున్నూ. కాని, యిప్పటి పరిస్థితుల్లో నా యీ ప్రవృత్తికి కారణం మోహావేశమో మరొకటో తమకు విన్నవించుకోవడంవల్ల ప్రయోజనం లేదు. కాని, అబ్బాయికి, చూపేమని, చిత్రపటాలు పంపించినప్పుడు, రాజపుత్రికా కూతురు విషయమై ఆలోచించవలసిన పని లేకనే పీతే లేకనే నేను వర్తమానించాను. తమరిది గమనించారా !

నన్నయభట్టు—చక్కగా గమనించాను. నేనే కాదు, అబ్బాయిగారి వివాహం కోసం యేలినవారు చేసి, చేస్తూ వున్న ప్రయత్నాలు తెలిసినవారందరూ కూడా చక్కగా గమనించే వున్నారు. అంచేతనే నేనీవిషయం తమతో యింతదూరం చనవిచేసుకోవలసివచ్చింది.

రాజరాజు—(ఆశ్చర్యం నటిస్తూ) అదేమిటండీ ?

నన్నయభట్టు—(వ్యథస్వరంతో) జక్కులదేవి రాజపుత్రికను ఉపేక్షించటమే శుద్ధతప్పు, తమరిది గమనించారా!

చిట్టివీరన్న—(ఉత్సాహం నటిస్తాడు)

రాజరాజు—(తలపంకించి చూస్తూ వూరుకుంటాడు)

నన్నయభట్టు—జక్కులదేవి రాజపుత్రిక చిత్రపటంతో సాటు, తక్కిన రాజపుత్రికల చిత్రపటాలున్నూ. తమరే పునరాలోచించుకోవచ్చు నని అబ్బాయిగారు తిప్పి పంపించివేశారు, తమరిది గమనించారా ?

చిట్టివీరన్న—(చకితుడై చూస్తాడు)

రాజరాజు—(మొగం పక్కకి తిప్పుకుంటాడు)

నన్నయభట్టు—నిర్దేశక జాయమాన చక్రాంకితంతో, మహారుద్రయ్యగారు వా అనుష్ఠానం కాలాతిపాతం అయిపోతుందా రక్షించినప్పుడు, మహారుద్రయ్యగారూ—నేనూ—(వొత్తి)తమరూ కూడా—యీ జక్కులదేవి రాజపుత్రిక అబ్బాయిగారికి తగునురా తగరా అనే చర్చించుకుంటూ

వుండేవాడు; కాని. ఆమె [illegible]మకు తెనుగురా [illegible] కాదు, తమ రిది గమనించారా!

రాజరాజు—(ఒక్క క్షణం నీరవుడై వుండి, తరువాత చిట్టివీరన్నతో) [illegible] పురస్కరించుకుని ప్రారంభమైన ప్రసంగం దారితప్పి మూడోమార్గంగా పోతోంది.

చిట్టివీరన్న—(తల అడ్డంగా వూపుతూ) కాదు—భట్టారకులవారి ప్లానుకు వి[illegible]లు కాలేదు, మహాప్రభూ!

రాజరాజు—(తిరస్కారభావంతో) అలాగా!

నన్నయభట్టు—నేనిప్పుడు విషయమూహిస్తే కావలసిన కారణం యేమి కలిగిందని మహాప్రభూ? ఇది క్లిష్టమైన విషయం కాదే! సమస్తకీ—అందని దిన్నీ కాదే? ధర్మం అంగీకరించడం వేరూ, ఆచరించడం వేరూ కావచ్చు గాని—(అర్ధోక్తి)

రాజరాజు—(దారిదొరికిందన్నట్టు ధైర్యంగా) మీరు ఇప్పుడు కొంచెం రాజనీతిదృష్ట్యా పరిశీలించండి మహాకవీ!

చిట్టివీరన్న—(ఉలిక్కిపడి) రాజనీతి దృష్టి!

రాజరాజు—(కచ్చితంగా) అవును.

నన్నయభట్టు—(నిక్కచ్చిగా) రాజనీతి కిక్కడ ప్రసక్తి యేమిటి మహాప్రభూ?

రాజరాజు—[illegible]నూ—ఉన్నదే అదీ.

నన్నయభట్టు—కించిత్తూ లేదు. ఇక్కడ లేనిదే అదీ.

రాజరాజు—(మిడుతూ మిడుతూ చూస్తాడు)

నన్నయభట్టు—ఏలినవారి కిది కేవలమూ సాంసారిక విషయం.

రాజరాజు—తమ రంత సూక్ష్మవిచారణను పూనుకుంటే, నా సంసారంలో, మళ్లీ యిది నా సొంత విషయం.

నన్నయభట్టు—సరిగా సెలవిప్పించారు తమరు, తమ సొంత విషయమే నేను మనవిచేసుకుంటున్నదన్నీ.

రాజరాజు—(ప్రత్యుత్తరం తోచక చూస్తూ వూరుకుంటాడు)

నన్నయభట్టు—ఏకపత్నీవ్రతులలో లోకైక ప్రతిమహారాజులుం గారు. పడితోపెట్టిన పాదుకన్న కారణాన, కోపంగా భావించి, కోరి వచ్చిన గంగాదేవమ్మగారిని తిరస్కరించి వున్నారు, శ్రీకం......!

రాజరాజు—సెలవిప్పించండి.

నన్నయభట్టు—అక్కడ తమ్మే కోరి వచ్చిన యువతిని తిరస్కరించటం— ఇక్కడ తమరు ఫలకోసం తామే ప్రద్దేశించిన యువతిని సంగ్రహించబూనటం—శేషం—(అర్ధోక్తి)

రాజరాజు—దాని కిక్కడ సారోక్తే లేదు. ఇలాంటి పాళ్ళంకలు పెంపు చేయాలంటే—(అర్ధోక్తి)

నన్నయభట్టు—(తల వంకిస్తూ) పాళ్ళంకలు!

రాజరాజు—మహాత్ములకీనీ, ఎందుకక్కడూ? సీతాస్వయంవరానికి దేవ రెవరో రాచకొమాళ్లు వచ్చారు. అందరూ ఆమెని కోరి—గాఢంగా కామించే వచ్చారు. ఆమెని తలుచుకుని సుఖస్వప్నాలు కనుక్కుంటూనే వచ్చారు. తమరు ప్రతిపాదించిన ధర్మసూత్రాన్ని పురస్కరించుకుని చూస్తే, సీతామ్మవారు, ఎవరిమట్టుకి వారికే పర స్త్రీ అయిపోలేదూ?

చిట్టివీరన్న—(నిర్విణ్ణుడవుతాడు)

నన్నయభట్టు—(హృదయం దూసుకుపోయినట్టు బాధ నటించి, చివరికి చురచుర చూస్తూ, నిక్కచ్చిగా) మహాప్రభూ! యుక్తులకు స్థానాస్థానాలున్నాయి. అధికారానికిన్నీ పరిమితి వుంది. ఎటు చూసినా ధర్మానికి ప్రాతికూల్యం వహించటం శ్రేయస్కరం కాదు. కన్యావరణంలో కొడుకుతో పోటీపడటం—(అర్ధోక్తి)

చిట్టివీరన్న—(నన్నయతో) నేను మనవిచేసుకుంటాను. తమరు— ఒక్కమాట—(రాజుతో) మహాప్రభూ! తమ రిప్పుడు చాలా దూరం ఆలోచించవలసివుంది.

రాజరాజు—(చిట్టివీరన్నతో) ఎంత దూరం ఆలోచించాలో (పెట్టి గుద్దుతూ) అంతదూరమూ ఆలోచించే నేనీ పనికి పూనుకున్నాను. కనక, యికనైనా చర్వితచర్వణం కట్టిపెడితే బాగుంటుంది.

చిట్టివీరన్న—(నన్నయకేసి చూస్తూ) చర్వితచర్వణం—

నన్నయభట్టు—(ఉద్రేకం అణచుకుంటూ రాజుతో) చి—త్—తం... కట్టిపెడతాను......మహాప్రభూ!... ...కట్టిపెట్టేస్తాను. నేను చేసేది చర్వితచర్వణం అని తమరు నిక్కచ్చిగా సెలవిచ్చేటప్పుడు, ఇక చెప్పవలసిం దేమి వుందీ? (తర్జనితో టొంకాయిస్తూ) కానీ, కల్లోలాలు చెలరేగే సూచనలు—(అర్ధోక్తి)

రాజరాజు—కల్లోలాలా!

నన్నయభట్టు—అవును, కల్లోలాలే. అవేశా......! బురుజుమీదా...? చిత్రపటాలు పరిశీలించినప్పుడు......? జక్కులదేవి రాజపుత్రిక విషయమై నేను మనవిచేసిన వన్నీ—(అర్ధోక్తి)

రాజరాజు—(వికటంగా మందహాసం చేసి) అదా? ఇంకా తమరి దే మననం చేసుకుంటున్నారా? (దృఢస్వరంతో) మహాకవీ! అప్పుడే అది అప్రస్తుత—అసందర్భప్రశంస. మళ్లీ అవిషయం తవ్వి తలకెత్తుకోవడం మరీ అనుచితం.

నన్నయభట్టు—చి—త్తం.

రాజరాజు—ఈపాటికి తమరు ప్రకృతిస్థులయి వుండవలసింది.

నన్నయభట్టు—చి—త్తం.

రాజరాజు—ఏతావతా, రామభద్రరాజు తన కొమార్తెను నాకిచ్చి పెళ్లిచెయ్యడానికి సర్వమూ సన్నద్ధం చేసుకుని వున్నాడు.

నన్నయభట్టు—(ఉలిక్కిపడి చిట్టివీరన్నకేసి చూస్తాడు)

చిట్టివీరన్న—ఇది కొత్తసంగతి. మహాప్రభూ! వ్యవహారం చాలా రహస్యంగా జరిగినట్టుంది.

రాజరాజు—రహస్యాని కేం వచ్చిందీ? రామభద్రరాజు స్వయంగానే—యిష్టాపూర్తిగానే యీవిషయం తెలియపరిచాడు. అతని కూతురున్నూ త్రికరణయా అంగీకరించివుంది.

చిట్టివీరన్న—జక్కులదేవి మండలేశ్వరులే కోరి వర్తమానించినట్టా?

రాజరాజు—(మొదట గజిబిజపడి అటూ యిటూ చూసి, తరవా

దివున్ని తెప్పిస్తానని చెప్పును. మహాలక్ష్మయ్యగారు వెళ్ళిపొంచకపోతే అతని విస్తే యిక్కడికే వచ్చిపడేది.

చిట్టిపిరన్న—మహాలక్ష్మయ్యగారు వెళ్ళాక రాంజీ పెళ్ళిచూడానికి వచ్చి వుండాలి.

రాజరాజు—(తాను అన్నట్లు చిట్టిపిరన్నను చేత్తో నిషేధిస్తూ నన్నయభట్టుతో) కానీ, అవసరం వస్తే, తమరు మరొక ప్రస్తావన చెయ్యటం మంచిది.

చిట్టిపిరన్న—(నన్నయ కేసి చూసి, యిక లాభం లేదన్నట్లు నిరుత్సాహం కనపరుస్తాడు)

నన్నయభట్టు—ఈవిషయం యిలా పరిష్కారం అయింది, యిక మరొక విషయం......ఏదో వారి విషయమై మాట్లాడా లనుకుంటూ కాలని నేనిక్కడికి రాలేదు. ధర్మానికి గ్లాని సంభవించినప్పుడు—(అర్థోక్తి)

రాజరాజు—ధర్మానికిప్పు డేమీ గ్లాని సంభవించలేదు. ధర్మనిర్ణయంలో అభిప్రాయభేదం మాత్రం వచ్చింది.

నన్నయభట్టూ, చిట్టిపిరన్నా నిర్విణ్ణులై వొకరికేసి వొకరు చూసుకుంటారు.

నన్నయభట్టు—(రాజుతో) అభిప్రాయభేదమా!

రాజరాజు—అవు, నంతే.

నన్నయభట్టు—చాలా వింతగా వుంది. కోడలుగా స్వీకరించదలచిన కన్యను భార్యగా పరిగ్రహిస్తూ "అభిప్రాయభేదం మాత్రమే" అనటం చాలా సాహసమైన మాట.

రాజరాజు—(పక్కకి చూస్తూ పిసుగ్గా) కోడలు! కోడలు! ఒకటే ధోరణి. (చురుగ్గా చూస్తూ, కచ్చితంగా నన్నయతో) అయితే, నేను తమరు చెప్పినట్లల్లా విని పడివుండవలసిందేనా? ధర్మనిర్ణయంలో నా స్వబుద్ధి వినియోగించుకోనే కూడదా?

నన్నయభట్టు—ఆప్రశ్న యిక్కడ సంగతంగా లేదు. ఏమంటే? ఇది

తమ సొంత విషయం. పైగా, తంత్రా సంబంధం కూడానూ. ఇక చెప్పడం యేముంది!

రాజరాజు—(ముదలకింపుగా) "చెప్పడం యేముంది!" అనే నేనూ అడుగుతున్నాను.

చిట్టివీరన్న—(నన్నయ కేసి చూస్తూ పెదవి విరుస్తాడు)

నన్నయభట్టు—(తల పంకించి) ఎందుకా?

రాజరాజు—అవు, ఎందుకూ!

నన్నయభట్టు—(అధికారదర్పంతో) నేను కులబ్రాహ్మణ్ణి కనక.

రాజరాజు—(తల పంకించి చూసి వూరుకుంటాడు)

నన్నయభట్టు—కులబ్రాహ్మణపదవి వినోదం కోసం సృష్టించబడ్డది కాదు కనక.

రాజరాజు—(మళ్లీ తల పంకించి వూరుకుంటాడు)

నన్నయభట్టు—ప్రాణికోటి అంతా ప్రభువుకి వశవర్తి అయితే, ప్రభువు కులబ్రాహ్మణుడి వశవర్తి అయి వుండి తీరాలి కనక.

చిట్టివీరన్న—(ఆమోదపడుతూ అంజలిబంధంతో) మహాకవీ! మహాకవీ! మహాప్రభూ! మహాప్రభూ!

రాజరాజు—(అది గమనించుకోకుండా నన్నయతో) ఆగత్యం లేనిదే తమరు వ్యగ్రులవుతున్నారు. తమ పదవి కలుషితం కానేలేదు.

నన్నయభట్టు—(దృఢస్వరంతో) అయితే, తమ రీవయస్సున మళ్లీ వొక నవోఢను వివాహం చేసుకోడానికి సంకల్పించుకోడమూ, విశేషించి జక్కులదీవి రాజపుత్రిక చిత్రాంగీదేవమ్మగారి యెడల అనురక్తులు కావడమూ కేవలమూ ధర్మబాహ్యాలని నేను నిష్కర్షగా నిర్ణయిస్తున్నాను. తమరు దీన్ని జవదాటడానికి వల్లకాదని ఖచితంగా విధిస్తున్నాను.

చిట్టివీరన్న—(దోసిలి వొగ్గి రాజుతో ఆత్రంగా) మహాప్రభూ! నామనవి—నామనవి—(అర్ధోక్తి)

రాజరాజు—(మీ రుండండి అన్నట్టు పళ్లు బిగించి, చూడకుండానే చిట్టివీరన్నను చేత్తో నిషేధించి, నన్నయతో రోషంగా) తమ ధర్మనిర్ణయం

శుష్కతపస్వి. తమరి మాటకి మించిన ఆజ్ఞ. కనక. నేను నిస్సంకోచంగా నిరాకరిస్తున్నాను.

నన్నయభట్టు—(చిరునవ్వు నవ్వుతూ) అదే మాట. అదీ తేలవలసిన పర్యవసానం. ఇంత ఘనీభవించిపోయిన తరవాత అది సగౌరవంగా యెందుకు కుండిపోవాలి ?

రాజరాజు—ఘనీభవిస్తే యేమిటండీ! అసహ్యంకాని నాకు రహస్యం యేముందీ ?

నన్నయభట్టు—తమరు పగవ్వవలసిందే. నేను కాదనడం లేదు. అయితే, ధర్మనిష్ఠం అయి వున్నంతసేపే ఆనియమిత్వానికి చెల్లుబడి. ధర్మం తప్పితే, వజ్రాయుధమైనా దాన్నేమీ చెయ్యలేదు. సోమా, గడ్డిపరకే చాలు దాన్ని కూలగొట్టడానికి. నహుషసహస్రాక్షుల గతి యేమైనదో మనం యెరగనిదా? ధర్మం తప్పి చరించడం కాకొట్టుకు సానకలిగాయా ?

రాజరాజు—(చూస్తూ వూరుకుంటాడు)

నన్నయభట్టు—నిజానికి, నిన్నటిదాకా, ధర్మదేవతకు చక్రవర్తిసామ్రాజ్యమే ఆటపట్టు; కాని,యివాళ, అక్కడే అధర్మదేవతకు పాదప్రహారం జరిగింది. ఇది లజ్జావహమైన పరిణామం. తలిదాక కూడా నుక్కు మూసుకుపోడం అవివేకం. తమరు మహాభారతం తమపేర ఆంధ్రీకరించమని ఆజ్ఞాపించినప్పుడు తాము ధర్మరక్షకులుగా వుండడంవల్లనే అంగీకరించి నేనందుకు పూనుకున్నాను: గాని తమ ధనకనకవస్తువాహనాదులు ఆశించి కాదు. పాండవుల ధర్మేతిహాసం వారి సంతతివారి ప్రేరేపణవల్లనే ఆంధ్రీకరించబడడం చాలా గొప్ప సంగతి అనీ ఆ ఆంధ్రీకరణం నాకు వ్యాసమహర్షి పదవి సమకూరుస్తుందనీ నేనుప్పొంగిపోయాను; కాని, యివాళ, యిలాగ, వైదికధర్మం కాలరాసేసిన తమపేరుమీదగా అపంచమవేదం ఇంకా ఆంధ్రీకరించడం చాలా అనుచితమైన పని. ఇంకా అది సాగిస్తే నాజన్మ కలుషితం అయిపోతుంది. కనక, యింతటితో నే నది కట్టిపెట్టేస్తున్నాను. ఈవిధంగా, నాపదవికి కూడా, యిప్పుడే స్వస్తివాచనం అయిపోయింది; కనక, (గభీమని లేచి) యిదే నేను వెళ్ళిపోతున్నాను.

నన్నయ చివాటున వెళ్లిపోతాడు. రాజు, చిట్టిపీరన్న మొదట, కనపడ్డంత సేపూ నన్నయ కేసి చూసి, తరవాత, వొకర్నొకరు గంభీరంగా చూసుకుంటారు.

చిట్టిపీరన్న—మహాప్రభూ! అంతా విషమిస్తోంది. తమ రిప్పటి కేనా దూరం ఆలోచించకపోతే యింకా చిక్కులు వస్తాయి. సెలవయితే, నేను వెళ్లి, కాళ్ళా వేళ్ళా పడి ప్రార్థించి భట్టారకుల వారిని తీసుకువస్తాను. వారిని న్యూనతేపరచడం యేమీ మంచిది కాదు. భారతరచన ఆగిపోవడమే అపాయకరం. అందులోనూ అరణ్యపర్వంలో విఘాతం రావడం యెంతమాత్రమూ శ్రేయస్కరం కాదు. తమరు త్వరపడాలి. లేకపోతే—(అర్థోక్తి)

రాజరాజు—(నిర్లక్ష్యంగా) ఏమిటి లేకపోతే! (తాపీగా) ఆత్రపడకండి. అంతటితో ఆగండి. మీ రేమీ భయపడనక్కర లేదు. అంతా సవ్యంగా జరుగుతుంది. ఏదీ మిగిలిపోదు, దేనికీ విఘాతమూ రాదు.

చిట్టిపీరన్న—తమ కీ నమ్మకం యేమిటో, యీ ధైర్యం యెలా కలుగుతోందో నాకేమీ బోధపడ్డం లేదు.

రాజరాజు—అంతా బోధపడుతుంది, కొంచెం వోపిక పట్టండి. ఒకానొక ప్రాజ్యసామ్రాజ్యానికి ప్రధానులు, మీ రే యిలా జెలపోవడం ప్రశంసాపాత్రం కాదు.

చిట్టిపీరన్న—భట్టారకుల వారు—(అర్థోక్తి)

రాజరాజు—వారు సర్వసమర్థులే. ఎవరూ కాదనడం లేదు; కాని వారి కావేశం యెక్కువ. వారి దినచర్యలో అనుక్షణమూ అది కనపడుతూనే వుంది. అది వారికి కవిత్వంవల్ల సంక్రమించిన దోషం. పరిశీలించి చూడండి, కవిత్వమూ ధార్మికత్వమూ వొకదాని కొకటి చుక్కెదురు. వాటి కెప్పుడూ పొత్తు కుదరదు. దురదృష్టవశాన, అవి రెండూ భట్టారకుల వారిలో పరమావధి పొందాయి; కాని మతత్యాము మైన వాటి వేగం వారు తాళుకోలేకపోయారు. అంచేతనే వారిప్పుడీలాగ మహోన్మాదప్రదర్శనం చేశారు.

చిట్టిపేరన్న—భట్టారకులవారు ఫిర్యాదిస్తున్నారు. తప్పని సరిగా నేను చేస్తు మహాప్రభూ!

రాజరాజు—అది మీ కలాగే కనపడుతుంది: కానీ, వారు కొద్దిదినాల్లోనే తమ తప్పు తెలుసుకుంటారు. పశ్చాత్తాపపడి, నన్ను పిఘులన్నూ యథాపూర్వంగా నిర్వర్తించుకుంటారు. కనక, తొందరపడి, వారు వారిపేరిమీదుగా జరుగుతున్న యేర్పాట్లు ఏమీ తగ్గించకండి.

నన్నయభట్టు—చిత్తం. నేను మనవిచేసుకోవలసింది మనవిచేసుకోక తప్పదు. కనక, విన్నవించుకుంటున్నాను. భట్టారకులవారి పెనుక ప్రభావించి నంతె నాలబత్తులు కారు మహాప్రభూ!

రాజరాజు—మనకి వారిపై మంచి కూ, మీ కలాగే అనుకుంటూ వుండండి కొద్దిదినాల్లోనే యీభట్టారకులవారు చిన్నరాణీగారిని ఆశీర్వదించి నన్ను ప్రశంసిస్తారు. చూస్తూ వుండండి.

చిట్టిపేరన్న—(నిరాశగా) ఇక తమ చిత్తం. నాకిప్పటికి సెలవిప్పించండి.

రాజరాజు—వెళ్లిరండి,

చిట్టిపేరన్న వెళ్లిపోతాడు.

రాజరాజు—(వెనక్కి చూస్తూ) మహేంద్రయ్యగారూ!

మహేంద్రయ్య—("చిత్తం చిత్తం" అంటూ వచ్చి ఎదట మండపంమీద కూచుంటాడు)

రాజరాజు—ఏమంటారు?

మహేంద్రయ్య—తిరుగుబాటు ప్రారంభం అయిందన్నమాట.

రాజరాజు—ప్రారంభమే అయితే, అణిగిపోయిందన్నమాటే.

మహేంద్రయ్య—అవును నవును. ఈపాటయినా అల్లరిచెయ్యగలిగి దాని కింకెవరికి గుండె లున్నాయి? అంతే మహాప్రభూ?

రాజరాజు—(నిష్ఠురపాటుతో, పక్కకి చూస్తూ) కానీ, భట్టారకులవా రింత స్వతంత్రులు టండీ? ఇంత నిర్భీకులు టండీ?

మహేంద్రయ్య—ప్రయోజనం?

రాజరాజు— ఇలా అనకండి. చూడండి. అంతఃపురంలో చంద్రు డుదయించబోతున్నాడు. నిజమే: కాని, తన్మూలంగా. నన్ను, రాజసభలో అస్తమించాడు, తెలుసా ?

మహారుద్రయ్య—నష్టం—(అర్థోక్తి)

రాజరాజు—మనదే. అంతా యింతా కూడా కాదు. మళ్ళీ, కూడదీసుకోవాలంటే చుక్కలు దుల్లుతాయి. అంత పాండిత్యం—అంత ప్రామాణికత్వం—అంతటి కవితాశక్తి—

మహారుద్రయ్య—(ఆత్రంగా) ఇంతా చేసి తమ [illegible] పశ్చాత్తాపం (అర్థోక్తి)

రాజరాజు—(అవలోకగా) అబ్బే! అదేమిటండీ! పశ్చాత్తాపం యేమిటండీ? ఏదైనా పని ప్రారంభించా మంటే ఇతిశ్రీగా నడిపించాలి, గాని—(సాలోచనగా పక్కకి చూస్తూ.) సరే. మహారాణీ, అబ్బాయీ, తమ్ముడూ, ప్రధానమంత్రిగారూ—ఇంతమంది నమ్మిన బంట్లున్నారు; కనక, భట్టారకులవారూ విడిచిపోరు, మళ్ళీ సమీకరణమూ జరక్కపోదు,—అయితే,—(మహారుద్రయ్యతో) జెట్టుసరీ సవరించుకోడానికి మాత్రం వీలులేదు, ఏమంటారు !

మహారుద్రయ్య—అమ్మమ్మా! అలా చేస్తే యిక మనం నమ్మేడికి మారతామా ?

రాజరాజు—మారం. (ఆలోచించి) ఈశుభకార్యం కానివ్వండి. తరవాత, సావకాశంగా, భట్టారకులవారి విషయం చక్కబెట్టుకుందాం.

మహారుద్రయ్య—అప్పుడైతే, అభ్యంతరమూ లేను, అది, అసాధ్యమూ కాదు చిత్తగించారూ ?

రాజరాజు—(పక్కకి చూస్తూ, జ్ఞాపకం చేసుకుంటూ) "నిండు మనంబు- నవ్యనవనీత-సమానము - పల్కు—దారుణాఖండల-శస్త్రతుల్యము జగన్నుత, విప్రులయందు—" (మహారుద్రయ్యతో) అచ్చంగా, యిది, భట్టారకులవారి ప్రవృత్తి. (మళ్ళీ పక్కకి చూస్తూ, సాలోచనగా) మనసులేని జక్కులదీపి రాజపుత్రికను స్వాధీనపరుచుకోగలిగిన వాళ్లం,

అమాయికు లైన భట్టారకులవారిని, మళ్లీ, మంచిమాట చేసుకోలేక—(మహారుద్రయ్యతో) పోతామా!

మహారుద్రయ్య—(ఆలోచన నటిస్తాడు)

రాజరాజు—(చూసిచూసి) ఏదో ఆలోచిస్తున్నారు మీరు.

మహారుద్రయ్య—చిత్తం, ఒక్క మనవి.

రాజరాజు—ఏమిటది?

మహారుద్రయ్య—ఇక్కడే కాదు, విలాసభవనంలో—(మాట మార్చేస్తాడు)

రాజరాజు—జడివాన కురిసి వెలిసినట్టుంది. పదండి.

ఇద్దరూ లేస్తారు.

మహారుద్రయ్య—(ద్వారంకేసి చూస్తూ (చిట్టీ!

చిట్టి వస్తుంది.

చిట్టి—ఏమి సెలవు?

మహారుద్రయ్య—(రాజుతో) పానీయం......!

రాజరాజు—అవశ్యమూనూ.

మహారుద్రయ్య—(చిట్టితో) వసారాలో వుంటామూ.

రాజు ముందు వెళ్లిపోతాడు.

చిట్టి—(మహారుద్రయ్యతో) తమకున్నూ —

మహారుద్రయ్య—స్వల్పంగా,

ఇలా అని, మహారుద్రయ్య, కుడిబుగ్గమీద వేలు పెట్టుకుని ఎడమచెయ్యిచాపి పతాకసూచించి వెళ్లిపోతాడు. తల పంకించి చిట్టికూడా వెళ్లిపోతుంది.

తొమ్మిదో రంగం

రాజరాజు సింహాసనమందిరం.

కోటలో వున్న భవనా లన్నిటిలోనూ అది దక్షిణపు చివర వుంది. రాజరాజు నగరికంటేనూ, రత్నాంగి నగరి కంటేనూ అది కొంచెం చిన్నది; కాని, అందులో వున్నన్ని గొప్పవస్తువులు మరెందులోనూ లేవు. చళుక్య సార్వభౌముల వైభవానికది ప్రదర్శనశాల అని చెప్పవచ్చు. రాజూ మహారుద్రయ్యా తప్ప, మరెవరూ అందులోకి వెళ్ళడానికి వల్లకాదు. ఏవొక రిద్దరో తప్ప భృత్యులున్నూ అక్కడికి వెళ్ళగూడదు. రాజు పరిచారికలకు మాత్రం యేమీ అడ్డులేదు. రాజు, అక్కడికెప్పుడు వెడతాడో యెందుకు వెడతాడో, వెళ్ళి యెంతసే పుంటాడో, యెవరికీ తెలవదు. దాని బాధ్యత అంతా మహారుద్రయ్యది.

గడియ కిందటే వచ్చి చిత్రాంగి అందులో విడిసింది. చిలకా రుక్కూ కాక, అరణపు దాసీలు ఆమె వెంట మరో పదమంది వచ్చారు. యాభై మంది భృత్యులున్నూ వచ్చారు. అయితే, రాజరాజు భృత్యులు సెలవుపొంది గుమ్మందాకా మాత్రమే వెళ్ళవచ్చు. పరిచారికలు కింది అంతస్తులోకి మాత్రం వెళ్ళవచ్చు. ఆక్కలదీవి పరిచారకులు కూడా కిందే వుండాలి. ఆక్కలదీవి పరిచారికలు మాత్రం పైనీ వుండవచ్చు. అయితే, పిలుస్తేగాని వెనకభాగంలోకి వెళ్లకూడదు. అక్కడి సర్వాధికారాలు చిత్రాంగి అనుమతికి లోబడి చిలకవి. చిలక తరవాత, రుక్కు, అంతటిది. ఆక్కలదీవి పరిచారికలు కొద్దిపాటి పారెవస్తువులు యథార్థంగా సద్దుతున్నారు. చిత్రాంగి, వెనక వసారాలో, బాలీసుకానుకుని రత్నకంబళి మీద కూచునివుంది. పక్కన కూచుని, చిలక, చిత్రాంగి ధరించివున్న నగలలో అసాధారణాలైన ఒక్కొక్కటే వొలిచి దంతపుబరిణలో

వుంచుతోంది. చిలక కూడా నిరుత్సాహంగానే వుంది. అప్పటికి నాలుగ్ఘడియల పొద్దు మాత్రమే వుంది.

చిత్రాంగి—అనుభవించడం తప్పనప్పుడు అనుకుంటే వచ్చిన తప్పేమిటి! అన్నింగా. నే నిప్ప పక్షిసారిక నయ్యే వున్నాను

చిలక—(మాట్లాడదు. నగలు, వొలుస్తూనే వుంటుంది)

చిత్రాంగి—ఆ పక్షిసారిక ప్రియుణ్ణి వెతుక్కుంటూ సంకేతస్థలానికి వెడుతుంది. నేను తిన్నగా ప్రియుడి యింటికే వచ్చేశాను. ఈ తేడా మాత్రం వుంది.

చిలక—(మాట్లాడదు. నగలు వొలుస్తూనే వుంటుంది)

చిత్రాంగి—అయితే, యీ సాహసానికి ఫలితం? ఈజన్మకి సాఫల్యం వుందా?

చిలక—(గడ్డం పట్టుకుని చిత్రాంగిని బతిమాలుతూ) వద్దు తల్లీ! గోడలికి చెవు లున్నాయి మామ్మా!

చిత్రాంగి—అక్కడి గోడలికి కూడా చెవు లున్నాయా మరి?

చిలక—(మాట్లాడదు. నగలు వొలుస్తూనే వుంటుంది)

చిత్రాంగి—సాఫల్యం మాట దేవు డెరుగును, అక్కడ కూడా యిలాంటి తపన వున్నట్టు తెలిస్తేనే గాని యీ బతుకు కడతేరడం యెలాగా?

చిలక—అవి సుఖసుఖాల తేలే విషయమా తల్లీ? వారు మహాగంభీరు లని విరు దాయె, ఈ సమయాన అది మరింత గంభీరం అయిపోయి వుండదూ? తమలో. తామయినా మథనపడడానికి వారి కవకాశం వుందో లేదో?

సుబుద్ధి అయ్యవారు—(అర్ఘో)

చిత్రాంగి—(చెవులు మూసుకుని) శివశివా! ఆ పేరెత్తకే. నా ఆశ కాయో పండో తేలిపోయేదాకా ఆభూతం నాకళ్ల బడకుండా చూడవే.

చిలక—వారు షష్టిగడియలూ సుబుద్ధి అయ్యవారిని విడిచివుండ రని వింటాం. కదా, యిక్కడ నే నేంచేతు నమ్మా?

చిత్రాంగి—(నిరాశతోటీ నిరసనతోటీ చేతులు దులుపుకుంటూ) శని......శని గాడు. ఆదిలోనే వక్రించాడు, వారిప్పటి కయినా గ్రహించు కోకపోతే యేమిటి దారి ?

తెరలో

“ చిలకా ! ”

చిలక—ఆ ! రావమ్మా.

రుక్కు వస్తుంది.

రుక్కు—మహారాజు దయచేశారు. దర్శనం—(అర్థోక్తి)

చిత్రాంగి—(రుక్కుతో దురుసుగా) వల్లకాదని చెప్పు. ఇంకా మించి పోలేదూ, యీ పూటికి దయచెయ్యమని చెప్పెయ్యి.

చిలక—(గడ్డం పట్టుకుని చిత్రాంగిని బతిమాలుతూ) మీరుండండి తల్లీ ! (రుక్కుతో) ఏమిటే !

రుక్కు—మహారాజూ సుబ్బరంగా మహాదయ్యగారూ వచ్చారు.

చిలక—వచ్చి ?

రుక్కు—మహారాజు మొగం కలకల్లాడిపోతోంది.

చిత్రాంగి—ఆ మొగాన నిప్పులు పొయ్యి, వెళ్లు.

చిలక—(చిత్రాంగి గడ్డం పట్టుకుని) మాఅమ్మ కాదూ ? ఇవాళ వాళ్లకెళ్లబడనివ్వను. మిమ్మల్ని చూడనివ్వను. ఇక్కడికీ రానివ్వను. సరా ?

చిత్రాంగి—(మొగం పక్కకి తిప్పుకుంటుంది)

చిలక—(రుక్కుతో,) ఎక్కడున్నారే ?

రుక్కు—కిందే వున్నారు.

చిత్రాంగి—మెట్లమీద కూడా అడుగుపెట్టడానికి వల్లకాదని చెప్పు.

చిలక—ఏం చేస్తున్నారే ?

రుక్కు—ఏమిటేమిటో ఆలోచనలు చేస్తున్నారు. ఇక్కడ సమకూర్చ వలసిన సంభారాలు—(అర్థోక్తి)

చిత్రాంగి—ఇక్కడికి కావలసిన సంభారం వొక్కటే. వెళ్లి తొరగా తంపమను. (చిలకతో) ఇంకా కూచుంటా వెందుకూ ?

చిలక-- ఇదిగో వెళుతున్నాను, (లేచి) పదవే.

చిలకా రుక్కూ వెళ్లిపోతారు.

చిత్రాంగి—పన్నిగడియ కాలేదు, ముసిలా డప్పుడే సిద్ధం......వాగత యింతకి వచ్చేసిందా?......ఆడదాని బతు కింత దిక్కుమాలి పోయిందా?......ధైర్యంగా నిలిచి ఆడది యెదురుకోగలిగితే మొగా డుక్కిరిబిక్కిరి అయిపోతాడు, నేనెందుకు బెలపోవాలి? నాతండ్రి తనకి సామంతుడు; కనక, యీ రాజా నన్నిక్కడికి రప్పించగలిగాడు. మరి, తానిప్పుడు నాకు భృత్యు డయిపోయి వుండడం గుర్తించుకున్నాడా? నేను తలుచుకుంటే ముకుదాన్ని పోసి యెలుగుబంటి నాడించినట్టు తన్నాడించ గలను తెలుసా? కాని, ఛీ! అదే బతుకూ? ముసిలాణ్ణి దద్దమ్మని చేసి యీసామ్రాజ్యం అంతా కొనగోట నిలపా లంటే క్షణం; కాని నాజన్మ కలుషితం అయిపోదూ?......పెట్టిపుట్టానా వారి కౌగిలి. లేదూ, మృత్యుక్రోడం. నాకుమూడోదారి పనికి రాదు. లేనూ లేదు. నాబతుకు బుగ్గిచేసి యీరాజేమి బావుకోగలడో చూస్తాను. వీలుతప్పి వచ్చేటట్టయితే ఈముసిలాణ్ణి సమూలంగా నాశనం చెయ్యకపోతే నేను చిత్రాంగిని కాను.

చిలక వస్తుంది.

చిత్రాంగి—ఏం, బుద్ధిగా వెళ్లాడా?

చిలక—కీలెరిగి వాత పెడితే వెళ్లక ఏం చేస్తాడు తల్లీ?

చిత్రాంగి—ఏం జరిగింది, నువ్వేమన్నావు?

చిలక—వ్రతం—(అర్థోక్తి)

చిత్రాంగి—(చిటికె వేస్తూ) సెభాష్!

చిలక—దాంతో నవనాడులూ కుంగిపోయాయి.

చిత్రాంగి—ఇక, రేపు, మిడసరి లగ్నంలో వస్తాడు, అంతే కాదూ?

చిలక—అంతే తల్లీ!

చిత్రాంగి—తలుపుచాటుండనే వుంది, అట్నుంచి నరుక్కువద్దాం... అయితే, వెళ్లిపోయాడా, కూచుని యింకా ఆలోచనలు—(అర్థోక్తి)

చిలక—వెళ్లారు, వెళ్లారు: అయితే, వెడుతూ వెడుతూ—(అర్ధోక్తి)

చిత్రాంగి—వెడుతూ వెడుతూ?

చిలక—ఒక్కమాట చెప్పారు.

చిత్రాంగి—ఏమనీ?

చిలక—భోజనం చేశాక, వొక్కమాటు మహారాణీ దర్శనం చేసుకు కమ్మన్నారు. అది చాలా అగత్యం ట. దానివల్ల చాలా మేళ్లున్నాయి ట.

చిత్రాంగి—(లేస్తూ) "ముసలమ్మా! నాముద్దులపెళ్లాన్ని చూసుకో" అని ఆమహాయిల్లాలిని వుడికించా లని కాబోలు ఈనవమన్మథులవారి తబలాటం. అయినా, ఆప్రయత్నంతోనే వచ్చాం కాదూ మనమూ? కథ అంతా సవ్యంగా నడిచినా, నాకు మొదట లభించేది అత్తయ్యగారి దర్శనమే. ఇప్పుడూ అదే లభిస్తోంది, లోటేమిటీ? కనక, భోజనం చేసుకుని దర్శనానికి వస్తున్నా మని అత్తయ్యగారికి వర్తమానించు.

చిలక—ముందొక్కమాటు లతామండపంలో కూచుని విశ్రమించి వద్దాము రండమ్మా!

చిత్రాంగి—పద.

ఇద్దరూ బయలుదేరతారు.

చిలక—(ఒక్క అడుగు వేశాక ఆగి వెనక్కి చూస్తూ) రుక్కూ!

రుక్కు—(వచ్చి) ఆ!

చిలక—అదిగో, బరిణ జాగ్రత్తచెయ్యి. మహారాణీకి పట్టుకువెళ్లవలసిన కానుకలు పళ్లేలలో సద్ది వుంచు. స్నానానికి సకలమూ సిద్ధం చేయించు. తామరపువ్వులు వచ్చినవి చాల వనీ, పొద్దు గుంకాటప్పటికి కలవపువ్వులు కూడా రావా లనీ గట్టిగా చెప్పి పంపు రాజుగారి మనుషులికి.

రుక్కు—వాళ్ల అరికాళ్లకింద మంటలు పెట్టేస్తాను, చెప్పాలా?

చిత్రాంగి—(వెనక్కి చూస్తూ) ఆమంటలు రాజుకి తగలాలి, తెలుసా!

రుక్కు—అవు నమ్మా!

అందరూ వెళ్లిపోతారు.

పదోరంగం

రాజరాజు నగరి యెదటి పూలతోట. సూర్యాస్తమయం కాబోతోంది. మహారుద్రయ్య వొక పాలరాతి అరుగుమీద కూచునీ, ఆతని నమ్మినబంటు మల్లప్ప. యెదట నుంచునీ వుంటాడు.

మహారుద్రయ్య—కొత్తరాణీగారు విడిశాక విలాసభవనం యెలా వుందిరా మల్లప్పా?

మల్లప్ప—దేవేంద్రభవనాన్ని మించిపోయింది బాబయ్యా!

మహారుద్రయ్య—మరి కొత్తరాణీగారు?

మల్లప్ప—రంభ—(అర్ధోక్తి)

మహారుద్రయ్య—అదేమిటిరా?

మల్లప్ప—(తప్పు తెలిసి భయపడ్డట్టు వంగి) ఏం బాబయ్యా!

మహారుద్రయ్య—విడిది దేవేంద్రభవనంలా వుంటే, విడిసినవారు శచీదేవమ్మగారిలా వుండేరుట్రా?

మల్లప్ప—శచీదేవమ్మగారి లెక్కేమిటి బాబయ్యా? దేవేంద్రులవారికే పనికివచ్చారు కారుగదా వారు?

మహారుద్రయ్య—(చకితుడై) వోరిపిడుగా! అట్టుపుట్టాణీలన్నీ కదిలించేశావురా.

మల్లప్ప—(లెంపలు వేసుకుంటూ) ఆదంతా తమ అనుగ్రహం బాబయ్యా! అపరాధిని దేవరా!

మహారుద్రయ్య—అక్షరే దక్షన్లేదు. అయితే, కొత్తరాణీగా రెలావున్నా రంటావూ?

మల్లప్ప—(క్రమాంతిగవులుగా కుడిచెయ్యి పైకెగరవేసుకుంటూ)
రంభ—ఊర్వశి—తిలోత్తమ—మేనక—(అర్థోక్తి)

మహారుద్రయ్య—ఆ, చాలు, ఆగు.

మల్లప్ప—చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—ఊర్లోకి అంగాటివాళ్ళు [illegible] చేస్తే—(అర్థోక్తి)

మల్లప్ప—జనం విరగబడిపోతున్నారు బాబయ్యా!

మహారుద్రయ్య—ఎందుకోసం!

మల్లప్ప—వారిని చూడ్డానికి—వారు కనబడకపోతే చూసినవారు చెబితే వినడానికి—తాము వెళ్ళి [illegible] వాళ్ళకి [illegible] త్తించడానికి—(అర్థోక్తి)

మహారుద్రయ్య—వాహ్!

మల్లప్ప—వారికి స్వాగతం చెప్పడానికి—వారిని సేవించుకోడానికి—(అర్థోక్తి)

మహారుద్రయ్య—భేష్!

మల్లప్ప—వారితో మాట్లాడ్డానికి—వారిని సంతోషపెట్టడానికి—వారి దయ సంపాదించుకోడానికి—(అర్థోక్తి)

మహారుద్రయ్య—ఓ—హో! కవీశ్వరుడివి అయిపోయావురా! తరతమ భేదాలన్నీ చూపించేశావురా!

మల్లప్ప—దాసుణ్ణి బాబయ్యా, తప్పైతే క్షమించాలి దేవరా!

మహారుద్రయ్య—అది తరవాత చూసుకుందాం, చూడూ. ఎవరెవరో వస్తారు. సరే, అయితే, యెక్కడికీ!

మల్లప్ప—ఆసమీపాన వున్న ప్రాకారాలమీదికి—లేక—బురుజుల మీదికి—లేక—ఆ ప్రాంతానికి—లేక—ఆ ఆవరణలోకి—లేక—ఆగుమ్మంలోకి—లేక—ఆభవనంలోకి—(ఆగి మహారుద్రయ్య కళ్ళలోకి గంభీరంగా చూస్తాడు)

మహారుద్రయ్య—భలే, భలే, చివరికి క్రమాలంకారం పూర్తిచేశావు... సరె,......అయితే, ఆవచ్చేవారెవరెవరో విడమర్చి చెప్పావా, చూతాం.

మల్లప్ప—చిత్తం బాబయ్యా! జక్కులదీవి మనుషులు రావచ్చు, ఇక్కడి మనుషులు రావచ్చు—(అర్థోక్తి)

మహారుద్రయ్య—కలిపికొంటున్నావురా.

మల్లప్ప—లేదు బాబయ్యా, లేదు, ఇక సునవిచేసుకుంటా నండి.

మహారుద్రయ్య—సరే కానియ్యి. (కళ్లు మూసుకొని చెవు లోరచేసుకుంటాడు)

మల్లప్ప—పెద్దరాణీగారి దాసీలు రావచ్చు. పెద్దరాణీగారే రావచ్చు, చిన్నరాణీగారు—(నాన్చేస్తాడు)

మహారుద్రయ్య—(కళ్లు మూసుకునే వుండి తల ఆడించుకుంటూ) బాగుంది.

మల్లప్ప—మహారాజులుంగారి దాసీలు రావచ్చు, చిన్నరాణీగారి దాసీలు రావచ్చు, మహారాజులుంగారు రావచ్చు, విజయాదిత్యులవారు—కూడా—(నసుకుతాడు)

మహారుద్రయ్య—(కళ్లు మూసుకునే వుండి తల యెగరవేసుకుంటూ) ఊఁ! కానియ్యి. రావచ్చు.

మల్లప్ప—తమరు రావచ్చు—(ఆగుతాడు)

మహారుద్రయ్య—(కళ్లు మూసుకునే వుండి తల యెగరవేసుకుంటూ) ఆహా! మన కడ్డేమిటీ? రావచ్చు.

మల్లప్ప—మరెగత్తె—సుబుద్ధి ఆయ్యవారు రావచ్చు, యువరాజులుంగారే—(అర్థోక్తి)

మహారుద్రయ్య—(మల్లప్పని చూస్తూ, చెయ్యి జాడించుకుంటూ మహోత్సాహంతో) అదిగదీ! అదిగదీ! అందుకున్నావ్ సమస్య.

మల్లప్ప—(చిటికె వేసి) చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—సరే, వస్తారు. వస్తే? ఏమిట్రా వస్తే?

మల్లప్ప—సెలవిప్పించండి దొరగారూ!

మహారుద్రయ్య—బాగా విను.

మల్లప్ప—వింటున్నాను దొరగారూ!

మహారుద్రయ్య—వింటున్నా నంటే చాలదు, ఎలా విన్నా లంటే—(అర్థోక్తి)

మల్లప్ప—బోధపడింది బాబయ్యా! సెలవిప్పించండి.

మహారుద్రయ్య—కారణాలు నీకక్కర్లేదు, కార్యాలే ప్రధానం.

మల్లప్ప—చిత్తం దేవరా!

మహారుద్రయ్య—కనక, అవచ్చినవారు-ఎవరూ?......ఎవరైనా సరే, ఏమి చూసినా, ఏమి చేసినా. ఏమి అన్నా—(ఆగి, తెలిసిందా అన్నట్టు ప్రశ్నార్థకంగా తల పంకిస్తాడు)

మల్లప్ప—చిత్తం చిత్తం, బోధపడుతోంది బాబయ్యా!

మహారుద్రయ్య—అచూడ్డంవల్లా, అచెయ్యడంవల్లా, ఆ అనడంవల్లా. ఏమి జరిగినా—(మళ్ళీ ప్రశ్నార్థకంగా తల పంకిస్తాడు)

మల్లప్ప—బోధపడుతోంది బాబయ్యా!

మహారుద్రయ్య—ఏమీ జరక్కపోయినా-(మళ్లీ ప్రశ్నార్థకంగా తల పంకిస్తాడు)

మల్లప్ప—బోధపడుతోంది బాబయ్యా!

మహారుద్రయ్య—ఇదంతా మనుష్యుల సంగతి.

మల్లప్ప—చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—ఇక, పిట్ట లెగురుతాయనుకో.

మల్లప్ప—(ఊగీసలాడుతూ, చిటికె వేస్తూ) బోధపడిపోయింది బాబయ్యా! బోధపడిపోయింది బాబయ్యా!

మహారుద్రయ్య—(గంభీరంగా చూస్తాడు)

మల్లప్ప—తమకి సందేహం అక్కర్లేదు దేవరా! అంతా తెలిసిపోయింది. ఇంతెందుకూ? చివరికి గాలి విసిరినా, వచ్చి విసరకపోయినా—(అర్థోక్తి)

మహారుద్రయ్య—ఒప్పుకున్నా. నువ్వు కనిపెట్టేశావ్.

మల్లప్ప—చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—ఇక తరవాత. ఏనిమిషాని కానిమిషం, నువ్వు బాగా శరకాయించాలి. పరిశీలించాలి. తెలుసుకోవాలి. నలుసయినా జారిపో

కుంటా—(అర్ధోక్తి)

మల్లప్ప—జ్ఞాపకం వుంచుకోవాలి దేవరా!

మహారుద్రయ్య—అదీ సంగతి. విన్నావా!

మల్లప్ప—చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—నువ్వు జ్ఞాపకం వుంచుకుంటావు. సరే. అయితే, వాళ్ళని, నువ్వు—(ఆగి, ప్రశ్నార్థకంగా చూస్తాడు)

మల్లప్ప—నే నెవర్నీ—ఏం చేసినా అడ్డుపెట్టగూడదండి. వారికేసి రెండుకళ్ళా చూసినే కూడదండి. నేను గమనిస్తున్నట్టు వారికి అనుమానం అయినా కలక్కూడదండి.

మహారుద్రయ్య—అదీ సంగతి. తెలిసిందా! సరే, ఆలా తెలుసుకుని?

మల్లప్ప—తమతో మనవిచేసుకోవాలండి.

మహారుద్రయ్య—మనవిచేసుకోవాలి. ఎప్పుడూ?

మల్లప్ప—ఎప్పటి కప్పుడే నండి.

మహారుద్రయ్య—సరే, యింకెవ రెవరితో మనవిచేసుకోవాలి?

మల్లప్ప—తమతోటే మనవిచేసుకోవాలండి. మరి ఫలాణ్ణండికేనా తెలవనివ్వకూడదండి.

మహారుద్రయ్య—నీకూడా నువ్వు చెప్పుకోగూడదన్నమాట.

మల్లప్ప—అవును బాబయ్యా! ఆజరిగే సంగతి—(తన హృదయంమీద తర్జని ఆన్చి) ఇక్కడ అచ్చుగుద్దుకోవడమూ, అది, తమకి చూపించుకోవడమూ—(అర్ధోక్తి)

మహారుద్రయ్య—నాకు చూపించి?

మల్లప్ప—చెరిపేసుకోడమే దొరగారూ!

మహారుద్రయ్య—ఆ, అదీ పద్ధతి. నీకు సర్వమూ తెలిసిపోయింది. అయితే, వొరే మల్లప్పా!

మల్లప్ప—సెలవిప్పించండి బాబయ్యా!

మహారుద్రయ్య—సరే, భవనం బైట జరిగే సంగతులు తెలిసిపోతాయనుకో. మరి లోపల జరిగేవి?

మల్లప్ప—కనిపెట్టేస్తాను బాబయ్యా!

మహారుద్రయ్య—ఎలాగరా?......సాధ్యమా!

మల్లప్ప—నామాట నమ్మండి ప్రభూ!

మహారుద్రయ్య—నువ్వు సాధ్యుడివే. నాకు తెలుసు. నీటిలో జాడలు తీస్తావ్ నువ్వు. అయినా, గడ్డిగా నమ్మేయ్యడం యెలాగరా?

మల్లప్ప—(నలు వైపులా చూసి) అటయితే, మరిగత్తె—(నసుగుతాడు)

మహారుద్రయ్య—సందేహించకు. చూడూ. ఇవతల నువ్వు శ్రద్ధగానే పనిచేస్తావనుకో. లోపల జరిగే సంగతులు నువ్వు తప్పకుండా కనిపెట్టేస్తావే అనుకో, అయినా, నేను గాని, మరివొకళ్లుగాని, అందుకోసం ప్రయత్నించం గదా? అలాంటప్పుడు, నీకున్న ఆధారాలేమిటో తెలిస్తే గాని—అవి బలీయాలే అని నాకు నమ్మకం కలిగితే గాని, అవతల, నేను నిశ్చింతగా వుండగలనా?

మల్లప్ప—అవును బాబయ్యా, అవును, (వంగి, కొంచెం వింపాదిగా) అక్కడవున్న రెండు పూటల్లోనూ జక్కులదీవి దానీపిల్ల వొకత్తె—కొంచెం—మచ్చిక అయింది స్వామీ! (ఇలా అని భయపడుతూ నోటికి చెయ్యి అడ్డుపెట్టుకుంటాడు)

మహారుద్రయ్య—(ఉత్సాహకరంగా) అలా చెప్పు. అదీ నీధైర్యం! బాగుంది. అయితే యేదీ? మచ్చిక అయింది. తరవాతా?

మల్లప్ప—వచ్చాటప్పుడు, దానిపాలకీతో కూడా పట్టించానండి నాగుర్రం!

మహారుద్రయ్య—నువ్వు దాని పాలకీలో కూచుంటే మాత్రం నిన్నడ్డు పెట్టగలవా దెవడూ? అదీ పద్ధతి. అయితే, తరవాతా?

మల్లప్ప—ఊరికి నావోల్లో కూచోవాలన్నంత సరదాపడిపోయిందండి పిల్ల!

మహారుద్రయ్య—బాగు బాగు.

మల్లప్ప—అది నాచేతిలో కీలుబొమ్మ అయిపోయివుంది బాబయ్యా! లోపలి సంగతులు దానిద్వారా లాగేస్తాను, నమ్మండి దేవరా!

మహారుద్రయ్య—కోటలో సాగా వేశావు, బాగయ్యే దానికి నీకు అసాధ్యం యేముందీ యిక? కాని, గత్యాగత్యా, దారితప్పి, దానియెదట నువ్వే చిక్కితే — వయిపోతా వనుకో—(అర్థోక్తి)

మల్లప్ప—(గర్వంతో, యెముకొమ్ము విరుమకుని) ఎంతమాట సెలవిచ్చారు దొరగారూ! లేకుంటే మల్లప్ప చెప్పడే నా సందేహించారా బాబయ్యా? నే నెంతెంతలేని పనులు చక్కబెట్టుకొచ్చానో—యెంతెంత వాళ్ళని బోల్తాకొట్టించానో—(అర్థోక్తి)

మహారుద్రయ్య—అదంతా నాకు చెప్పాలిట్రా? కాని, అవస్థ వొక దానికీ యింకొకదానికీ. అందుచేత—(అర్థోక్తి)

మల్లప్ప—మాటతప్పితే, నిలబెట్టి చర్మం వొలిపించెయ్యండి ప్రభూ!

మహారుద్రయ్య—జ్ఞాపకం వుంచుకో. భద్రంగా మసులుకో.

మల్లప్ప—చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—సాతికయేళ్లయింది నువ్వు నాదగ్గరకి వచ్చి. అప్పణ్ణుంచి యిప్పటిదాకా నువ్వు చేసిన సేవ అంతా వొక యెత్తూ, యీ ఆరుమాసాల్లోనూ చెయ్యవలసిందీ చేసేదీ వొక యెత్తూనూ.

మల్లప్ప—చిత్తం, బోధపడింది దేవరా?

మహారుద్రయ్య—మరి పిల్లకోసం, యేమనా ,డబ్బు—!

మల్లప్ప—దమ్మిడీ అయినా అక్కర్లేదండి. డబ్బిచ్చి—(అర్థోక్తి)

మహారుద్రయ్య—ఒకవేళ—అయితే?

మల్లప్ప—కాదంటే నమ్మండి దొరగారూ!

మహారుద్రయ్య—నీ నమ్మకాన్ని బట్టి కాకపోనూ వచ్చు, నానమ్మకాన్ని బట్టి కానూవచ్చు. కనక, (చిన్నమూట అందిస్తూ) ఇది దగ్గిర వుంచుకో.

మల్లప్ప—(అందుకుని కళ్లకద్దుకుని) చిత్తం బాబయ్యా!

మహారుద్రయ్య—అవి అయిదువందల వరహాలు.

మల్లప్ప—చాలు బాబయ్యా, చాలు.

మహారుద్రయ్య—చాలకపోతే, అడుగుతూ వుండు, సందేహించకు.

మల్లప్ప—చిత్తంచిత్తం.

మహారుద్రయ్య—సరే, అయితే, దాని నిజస్వరూపం యేమిట్రా ?

మల్లప్ప—తెలుసు దొరగారూ, తెలుసునండి.

మహారుద్రయ్య—ఏమిటి ?

మల్లప్ప—ఒకవిధంగా—(గొరుమీటుతూ) సెనగపప్పండి.

మహారుద్రయ్య—మరోవిధంగా ?

మల్లప్ప—(ఒత్తి) అగ్గి బాబయ్యా !

మహారుద్రయ్య—మరచిపోకు. వొళ్లు తెలిసి మసులుకో.

మల్లప్ప—చిత్తం చిత్తం.

మహారుద్రయ్య—చూడూ. ఇప్పుడు నీ మెడమీద వున్నది యేమిటో తెలుసా ?

మల్లప్ప—కొబ్బరిపుచ్చె బాబయ్యా !

మహారుద్రయ్య—ఆ, ఇక వెళ్లిపో.

మల్లప్ప మహారుద్రయ్య పాదాలంటి కళ్ల కద్దుకుని చిత్రాంగి మేడకేసి వెడతాడు. మహారుద్రయ్య రాజరాజు నగరికేసి వెడతాడు.

ప ద కొ ం డో ర ం గ ం

రత్నాంగి నగరు. రమారమా అది రాత్రి భోజనాల వేళ. దక్షిణపు వసారాలో రత్నాంగీ, విజయాదిత్యుడూ బాలీసుల ఆనుకుని వొకరికొకరు ఎదురెదురుగా కూచుని వున్నారు. రాజపురోహితుడు, రుద్రంభట్టు విజయాదిత్యుడికి వొక పక్కగా, వొక బాలీసుకి ఆనుకుని ఎడంగా కూచుని వున్నాడు.

రంయి మని చల్లని గాలి కొడుతోంది. ఆ గాలికి విజయాదిత్యుడి శిర జాలూ, కొంచెం నరసివున్న రత్నాంగి ముంగురులూ కదులుతున్నాయి. ఊగుతుండే. ఒక్కొక్క దివ్వె, దక్షిణాభిముఖాలై వున్న రుద్రంభట్టుకి కొంచెంపుక్కరి ఒక్కరికి లిగిస్తోంది. ఒకదాసి వైనగోపంకలకూ చిలకలకూ పంజరాలలో జామిపళ్లుంచుతోంది. మరోగాసి దీపాలు ఎగసనత్రోస్తోంది. గౌరి, ద్వారం ఆనుకుని గుమ్మంలో నుంచుంది.

విజయాదిత్యుడు—(రుద్రంభట్టుతో) నేను మాటలు చూస్తే రెంటూ విశ్చయించుకోడానికి వీలు లేకుండా వుంది. పోనీ, యిది సెలవిప్పించండి. బాగా జ్ఞాపకంచేసుకోండి. ఆమె, కత్తికి పూలదండ వెయ్యడం, విసిరి కొట్టిన ట్టుంది, మురిసిపోతూ—(మాట తేల్చేస్తాడు)

రుద్రంభట్టు—మురిసేమా?

రత్నాంగి—తర్కంవద్దు. జరిగింది జరిగినట్టు సెలవిప్పించండి బాబయ్యా!

రుద్రంభట్టు—చిత్తం అమ్మా! జరిగిందే—యథావత్తుగానూ ర్యో వే మనవిచేసుకుంటాను. చిత్రాంగీదేవమ్మగారు, పరిచారిక తెచ్చి అందిచ్చిన ఆయొక్క పుష్పహారం స్వీకరించడమూ, మహారాజుంగారి కత్తికేసి సుతారంగా తిరగడమూ దానికి— పతిభావనతో టర్యేవే— చిత్తగించారూ! వెయ్యడమూ, అలాగ వెయ్యడంతోడట్టే—అదీ—యెడీ? ఆయొక్క పూలదండ, విచ్ఛిన్నం అయిపోవడమూనున్నూ—నేను విభ్రాంతుణ్ణయి—(అర్థోక్తి)

విజయాదిత్యుడు—తమ విభ్రాంతి సంగతి మన కిప్పు డక్కర్లేదు. ఆమె సంగతి సెలవిప్పించండి. ఆమె మొగాన అనిష్టం యేమయినా కనపడిందా?

రుద్రంభట్టు—అనిష్టం—(మాట నాన్చేస్తాడు)

విజయాదిత్యుడు—తమరు నా ప్రశ్న గమనించడంలేదు. వేసిన తరవాతగాని దండ తెగిపోలేదు, అవునా?

రుద్రంభట్టు—చిత్తం చిత్తం. నాకు కనపడ్డంతవరకూ—(అర్థోక్తి)

విజయాదిత్యుడు—ఆమె కర్తికి వెయ్యడానికి వెనకటి స్థితి లేనడును కున్నాను. వేస్తూ వుండినప్పటిదన్నీ సెలవిప్పించండి.

రుద్రంభట్టు—అదే విన్నవించుకుంటున్నాను మహాప్రభూ! (స్మృతి తప్పినయిన్నూ) చూపుల్లో కొంచెం నైశిత్యం కనపడింది. లజ్జ స్ఫుటంగా లేదు. సాధ్వసమున్నూ గోచరం కాలేదు. అలా అని అది అనిష్టత అను కుందా మంటే వీలులేకుండా వుంది. పుష్పహారం అందుకున్నాక, చేతులు నిశ్చలంగా లేవు. పైగా, పుష్పహారం యెత్తడంలో, యెడమజబ్బ అడ్డం రావడంవల్ల కళ్లల్లో యేలాంటి—(అర్ధోక్తి)

రత్నాంగి—(విసుగు మాటుచేసుకుంటూ) సరే బాబయ్యా, యేదో అయింది, దానికేం లెండి. తమకు భోజనం వేళ అతిక్రమిస్తూ వుంది. తమర్ని శ్రమపెట్టాము.

రుద్రంభట్టు—అమ్మ, అమ్మ! ఎంతమాట సెలవిప్పించారూ? అన్న దాతలు తమరే యింకా భోజనంచెయ్యలేదు కదా? ఇందులో నాకు వచ్చిన శ్రమ యేమిటి తల్లీ?

రత్నాంగి గౌరికేసి చూస్తుంది. వెంటనే గౌరి, సదక్షిణా కంగా ఫలతాంబూలాలు వున్న పళ్లెం తెచ్చి నుంచుంటుంది.

రత్నాంగి—(లేచి, ఆపళ్లెం పుచ్చుకుని వెళ్లి రుద్రంభట్టు కందించి పాదాభివందనం చేస్తుంది)

రుద్రంభట్టు—(లేచి, వొత్తుసాదులు స్ఫుటంగా వుచ్చరిస్తూ తాపీగా)

"యాః ఫలినీ ర్యా అఫలా అపుష్పా యా శ్చ పుష్పిణీః బృహస్పతిః ప్రసూతా స్తా నో ముంచం త్వగ్ం హసః

శ్లో. ఫలం మనోరథఫలం పుత్రపౌత్రప్రవర్ధనం,

యస్మా త్తస్మా చ్ఛివం మే స్యా దత శ్శాంతిం ప్రయచ్ఛ మే.

ఫలదానకాలోప్ర క్తసంపూర్ణసకలఫలావాప్తి రస్తు. మా అమ్మా! సెల విప్పించండి.

రత్నాంగి—చిత్తం బాబయ్యా!

రుద్రంభట్టు—(విజయాదిత్యుడికేసి తిరుగుతాడు.)

విజయాదిత్యుడు—(లేచి దోసిలి వొగ్గి నమ్రుడై) నమస్కరిస్తాడు.

రుద్రంభట్టు—రాజద్వారే రాజగృహే సర్వదా దిగ్విజయోస్తు దేవోత్తం పరిపూర్ణ మాయుష్య మస్తు. (కొంచెం వూగిసలాడుతూ) చిత్తం చిత్తం, సెలవు మహాప్రభూ!

విజయాదిత్యుడు—చిత్తం సెలవు.

రుద్రంభట్టు వెనక్కి వెనక్కి తగ్గుతూ వెళ్ళిపోతాడు. గౌరి పళ్ళెం పుచ్చుకుని అతని వెనకనే వెళ్ళి బండిలో అప్పగించి వచ్చేస్తుంది. విజయాదిత్యుడూ రత్నాంగీ యథాపూర్వంగా కూచుంటారు.

విజయాదిత్యుడు—సరిగా గుర్తించకపోవడం కొంత—భయం కొంత—వీటికి తోడు సహజమైన ఛాందసం—ఇన్ని కారణాలవల్ల రుద్రంభట్టుగారు జరిగింది జరిగినట్టు చెప్పలేకపోయారు.

రత్నాంగి—ఏది యేమయినా కావలసిన సంగతి తేలేపోయింది. సిగ్గువల్ల ఆమె చూసీచూడనట్టు వేసినా, యిష్టం లేక— విధిలేక విసిరికొట్టినా ఫలితం వొక్కటే. పూలదండ తెగిపోవడం శుభసూచన కాదు.

విజయాదిత్యుడు—అదీ సంగతి. పూలదండ విచ్ఛిన్నం అయిపోవడం—చిత్తగించారూ వదినా! తాను తెంపివేసే ఆమె కత్తికి పంపివేసిందా అని కూడా నా కనుమానం వుంది. ఏతావతా: ఆదిలోనే యీవ్యవహారం అశుభంగా ప్రారంభం అయింది, ఇక సవ్యంగా యెలా సాగుతుంది? ఇకనైనా అశుభాలు జరక్కుండా కాలం గడిస్తే అదే పదివేలు.

గౌరి—అమ్మా!

రత్నాంగి—ఆ!

గౌరి—ఋక్కులదీవి పరిచారికలు వచ్చి, దర్శనం కోరి వేచివున్నారమ్మా

రత్నాంగీ విజయాదిత్యుడూ గంభీరంగా చూసుకుంటారు.

రత్నాంగి—తీసుకురా.

గౌరి—పుచ్చుకోవమ్మా!

రుక్మిణీ, మరొకతెనూ తీసుకువచ్చి, గౌరి, రత్నాంగి యెదట "యిక్కడ నుంచుని మాట్లాడండి" అన్నట్టు స్థలనిర్దేశం చేస్తుంది. వాళ్ళిద్దరూ పసుపుకుంకుమలూ, నూతనవస్త్రాలూ, రత్నాభరణాలూ, ఫలాలూ, పుష్ప పళ్ళేలు రత్నాంగి యెదట సమీపంగా పెట్టి, ముందు రత్నాంగికీ, తరవాత విజయాదిత్యుడికీ పాదాభివందనం చేస్తారు. చేతులు కట్టుకునిన్నీ నుంచుంటారు.

రత్నాంగి—మీరాణీగారు క్షేమంగా వేంచేశారా?

రుక్మి—చిత్తం మహారాణీ! మాతల్లి చిత్రాంగీదేవమ్మగారు క్షేమంగా చేరినట్టు తమకు విన్నపాలుచేసుకుంటున్నారు. స్వల్పమైన యీ కానుకలు స్వీకరించవలసిందని వేడుకుంటున్నారు. మరిన్నీ, భోజనానంతరం దర్శనం చేసుకుంటున్నామని మనవిచేసుకుంటూ ఆజ్ఞ కోరుకుంటున్నారు.

రత్నాంగి—మంచిది. (పళ్ళే లొక్కమాటు తాకి) చాలా సంతోషం. కనిపెట్టుకుని వుంటామని విన్నవించు.

రుక్మి—చిత్తం మంచిదమ్మా!

రత్నాంగి—గౌరీ!

గౌరి—మంచిదమ్మా!

గౌరి తాంబూలా లిస్తుంది. అందుకుని, వాళ్ళు, మళ్ళీ పాదాభివందనం చేసి సెలవు అని విన్నవించి వెళ్ళిపోతారు.

రత్నాంగి—(విజయాదిత్యుడితో) ఏమి కావలసిన పిల్ల యేమయిందో, యెలా తెచ్చుకోవలసిన పిల్ల యెలా వచ్చిందో చిత్తగించారా? ఇది యిలా జరుగుతుం దని యెవరేనా అనుకున్నారా మరిదిగారూ?

విజయాదిత్యుడు—వదినా, గతం మరిచిపోండి. ఇక భవిష్యత్తు విషయమై ఆలోచించండి.

రత్నాంగి— వొకటే భవిష్యత్తు, మనస్సు మనస్సులో లేదండీ!

విజయాదిత్యుడు—పరిపరి విధాల ఆలోచనలు సాగుతున్నాయి: కాని వొక్కటీ నిలవడం లేదండీ వదినా!

గౌరి—అమ్మా!

రత్నాంగి—ఆ!

గౌరి—(ముందుకి వచ్చి) తమకి ఆకలి లేదుట, కనక, తమర్ని భోజనం చెయ్యవలసిం దని వర్తమానించారు అబ్బాయి.

రత్నాంగి—(విజయాదిత్యుడితో) విన్నారా?

విజయాదిత్యుడు— అదేమీ? (గౌరితో) అత నిప్పు డెక్కడున్నాడూ?

గౌరి—కింద, వుత్తరపు వసారాలో వున్నారుట బాబయ్యా!

విజయాదిత్యుడు—ఎవరెవ రున్నారూ?

గౌరి—ఒక్కరే వున్నారు. సుబుద్ధి అయ్యవా రిప్పుడే వెళ్లిపోయారుట.

రత్నాంగి—బుల్లిబాబయ్య పిలుస్తున్నా రని చెప్పి పంపు.

గౌరి—చిత్తం అమ్మా!

గౌరి గుమ్మందాకా వెళ్ళి, యీసంగతి చెప్పి, అక్కడ వున్న పరిచారికను పంపేసి ద్వారంలో నుంచుంటుంది.

రత్నాంగి—నాయనకి యిక నిద్రాహారా లుండ వన్న మాట.

విజయాదిత్యుడు—(నిట్టూర్పు విడిచి మొగం వంచుకుంటాడు)

రత్నాంగి—ఆజంజాటంలో పడిపోతే యిదంతా మరిచిపోవచ్చు ననుకుంటే, మరోపిల్ల అంటేనే కాదు, పెళ్ళి అనే మాటే వినిపించుకోడం లేదు నాయన.

గౌరి—బుల్లిబాబయ్య యిక్కడు న్నారు బాబూ!

రత్నాంగి—(గ్రీవాభంగంగా వెనక్కి చూస్తూ) నాయనా!

"నచ్చా నమ్మా" అంటూ సారంగధరుడు వస్తాడు.

రత్నాంగి—బుల్లిబాబయ్య సెల వయిందోయ్!

విజయాదిత్యుడు—ఇలా రావోయ్!

సారంగధరుడు—(చేతులు కట్టుకుని విజయాదిత్యుడి దగ్గరగా నుంచుని) ఏమి సెలవు బుల్లిబాబయ్యా?

విజయాదిత్యుడు—(కూచో మని తనకి దగ్గరగా నిర్దేశిస్తూ) భోజనం మానుకోడం యేమిటోయ్? దానివల్ల యేమిటీ ప్రయోజనం?

సారంగధరుడు—(మండెమీద కూచుని) మధ్యాహ్నం భోజనల ఉదాత్తం అయిందండీ.

విజయాదిత్యుడు—(రత్నాంగికేసి చూస్తాడు)

రత్నాంగి—మధ్యాహ్నం కంచం దగ్గిర కూచున్నాడు, లేచాడు. అంతే. నాలుగు మెతుకు లయినా పుచ్చుకోలేక పోయాడు.

విజయాదిత్యుడు—అవునా? ......అబ్బే! నువ్వు బంతిలో లేక పోతే అమ్మ భోజనం చేస్తారా?

సారంగధరుడు—(రత్నాంగికేసి ఆత్రంగా చూస్తాడు)

రత్నాంగి—పోనీ, బుల్లిబాబయ్య నీపూట ఇక్కడ వుండమన మంటావా నాయనా?

సారంగధరుడు—ఉండమనండీ అమ్మా! (విజయాదిత్యుడితో) ఉండండి బుల్లిబాబయ్యా!

విజయాదిత్యుడు—(రత్నాంగికేసి చూస్తాడు)

రత్నాంగి—దయచెయ్యండి. తప్పదు. తమరు లేకపోతే నాయన ఈపూట భోజనశాలకే రాడు.

విజయాదిత్యుడు—(సారంగధరుడికేసి చూస్తూ) సరే మరి!

రత్నాంగి—గౌరీ!

గౌరి—అమ్మా!

రత్నాంగి—ఈపూట భోజనా లిక్కడే అని చెప్పి. చెల్లెమ్మగారిని పిల్లల్ని తీసుకురా.

సారంగధరుడు—(ఉత్సాహం కనపరుస్తూ)

గౌరి—మంచిపనన్నా!

విజయాదిత్యుడు—నాకెందుకు వదినా!

సారంగధరుడు—రానివ్వండి బుల్లిబాబయ్యా! ఏకబంతియై పదిదినాలు కాకుస్తాం కండీ. (రత్నాంగితో) నేను వెళ్లి పిలుచుకువస్తానండీ అన్నా!

రత్నాంగి—అంతకంటేనా తండ్రీ?

విజయాదిత్యుడు—అందరమూ కలిసే వస్తాం వదినా!

రత్నాంగి—అలాగే చెయ్యండి. (గౌరితో) సంగతి రాజునరేంద్ర గారితో చెప్పి, నువ్వు కూడా వెళ్లు. చూడూ, చంద్రశేఖరం బాబుని నడిపించావుసుమా!

గౌరి—(చిరునవ్వుతో) నడవమంటే మాత్రం నడుస్తారా బాబయ్యా?

విజయాదిత్యుడు—గుర్రం కానా లనకుండా వస్తే నడిచినంత ఫలం.

సారంగధరుడు—ఆగుర్ర మయినా అదీ యిదీ పనికివస్తుందా, చింత పువ్వన్నె గుర్రమే కావాలి గదా?

రత్నాంగి—బాగా చెప్పావు. చిట్టితండ్రిని నిన్న పొద్దుట అనగా చూశాను. కళ్లు కాయలు కాసిపోయాయి; కాని నిద్రపోతున్నాడో ఏమో?

విజయాదిత్యుడు—అప్పుడే నిద్రా? చిన్నమ్మకీ అతనికీ ఇదావతారే ఆటసమయం. మహతీ పేచీలుపెట్టి ఆమెని కెక్కూ కెక్కూ మనిపిస్తూ వుంటూ డిప్పుడామెని. ఒక్కొక్కప్పుడు తల్లికూడా విసిగిపోతూ వుంటుం దతనితోటి.

రత్నాంగి—నిజంగా, అలాంటి పిల్లల్ని సద్దగలిగితేనే చాతుర్యం. చెల్లెమ్మగారి అదృష్టం చాలా గొప్పది.

విజయాదిత్యుడు—తమ అక్కాచెల్లెళ్ల చాతుర్యం అలాంటిదే వదినా

రత్నాంగి—మరి తమ అన్నాతమ్ముళ్లు గడసరితనమో?

విజయాదిత్యుడు—(చిరునవ్వుతో) చిత్తం చిత్తం తమకి పొద్దు పోతుంది, యిప్పుడే వస్తాం.

కిలకిలనవ్వుతూ అందరూ లేస్తారు.

ప న్నెం డో రం గం

రాజరాజు నగరు. జాముపొద్దువేళ. రాజరాజొక గదిలో కూచుని వున్నాడు. ఎదుట మహామంత్రి.

చిట్టిపేరన్న—సంస్థాన వైద్యు లంతా తలోమాటా చెబుతున్నారు. ఒకరిమాట వొకరికి నచ్చటం లేదు.

రాజరాజు—అయ్యో, అయితే. యెలాగా? అది తప్పుచికిత్సకు కారణం కావచ్చునే?

చిట్టిపేరన్న—అందుకే నేను భయపడుతున్నాను. ఎంత ప్రయత్నించినా వారికి సమీకరణం సాధ్యం కాకుండా వుంది.

రాజరాజు—గట్టిచిక్కే.

చిట్టిపేరన్న—చాలా గట్టిచిక్కు మహాప్రభూ! భట్టారకుల వారిమీద భక్తీ, గౌరవమూ, ఆదరమూ, విశ్వాసమూ వారందరికీ సమానంగానే వున్నాయి. వారి ఆస్వాస్థ్యానికి వారందరూ సమానంగానే చింతిస్తున్నారు. ఆ కారణంచేత అందరూ తీవ్రాలోచనలు చేసే మాట్లాడుతున్నారు. అంచేత యెవరి నిదానమూ కాదనడానికి వీలు కనపడ్డం లేదు.

రాజరాజు—వారందరూ అన్ని సముద్రాలూనున్నా. ఎలా అనగలమూ?

చిట్టిపేరన్న—నారాయణభట్టుగారు, వారి జబ్బుకంటే యీసన్నివేశం యెక్కువ అపాయకరంగా వుందని భయపడుతున్నారు.

రాజరాజు—సందేహమా? అయితే,—(ఆలోచన నటిస్తాడు)

చిట్టిపేరన్న—(ఎదురుచూస్తూ వుంటాడు)

రాజరాజు—చూడండీ.

చిట్టిపేరన్న—చిత్తం.

రాజరాజు—(పక్కకి చూస్తూ, భట్టారకులవారికివుచేల వారెవరుండు కున్న శక్తిని శంకించడం కాదుగానీ—(చిట్టివీరన్నతో) ఒకసర్వాగ్రహారం బహుమతి అని విశదం చెయ్యండి!

చిట్టివీరన్న—(ఉదాసీనంగా) చిత్తం మహాప్రభూ!

రాజరాజు—ఇప్పుడు చికిత్స ఎవరు నడుపుతున్నారు?

చిట్టివీరన్న—నరసింభట్టుగారు.

రాజరాజు—యెట్లాంచి త్రైసా గుణం—!

చిట్టివీరన్న—అది గుణం అనే వారి నమ్మకం: కాని, కోనప్పశాస్త్రులు గారూ, అన్నంభట్టుగారూ ఆమాట వొప్పుకోవడం లేదు.

రాజరాజు—పరాశరభట్టారకులు?

చిట్టివీరన్న—అనువూ, మినువూ చెప్పడం లేదు వారు. చూస్తూ, వింటూ, గమనిస్తూ, ఆలోచిస్తూ—(అర్థోక్తి)

రాజరాజు—అంతకంటే వారేం చెయ్యగలరూ! మాసుకవపూర్ణులున్నూ అయిన వృద్ధులను కాదనడానికి వారి కింకా ధైర్యం చాలదు, పాపం.

చిట్టివీరన్న—అలాగే కావచ్చు............

రాజరాజు—ఇంతికీ......? మీవుద్దేశం......?

చిట్టివీరన్న—మనవిచేసుకుంటాను. న్యూనతపరచడం నావుద్దేశం కాదు; గాని యీవృద్ధులవల్లా యేమీ కాదు. పరాశరభట్టారకులూ యేమీ చెయ్యలేరు. పోగా, నన్నయభట్టారకులవారి కిక వొక్కటే చికిత్స వుంది.

రాజరాజు—ఈవిషయమై మీ కంత నిష్కృష్టాభిప్రాయం వుంటే, ఆచికిత్స మీరే యెందుకు నడిపించకూడదూ?

చిట్టివీరన్న—నావల్ల కూడా కాదు, మహాప్రభూ!

రాజరాజు—ఏమీ మీదగ్గిర సాధనసామగ్రి తక్కువా, మీరు సాధారణులా? సంచిక ట్టే లేదు; కాని సంస్థానవైద్యులకంటే మీతక్కువ యేమిటండీ? రెండేళ్ల నాడు మహారాణీకి సన్నిపాతించినప్పుడు మీ వుపాయమే కదా దొడ్డెక్కించగలిగింది?

చిట్టివీరన్న—నేను మనవిచేసుకునేది ఔషధచికిత్స కాదు మహాప్రభూ!

రాజరాజు—మరేమిటి ?

చిట్టివీరన్న—మన్మోహినిగారి అనుగ్రహం దొరికితే దానికిపరమౌషధం.

రాజరాజు—(తల పంకించి వూరుకుంటాడు)

చిట్టివీరన్న—తమ దర్శనం దొరికితే దానికి తగ్గ చికిత్స.

రాజరాజు—అయితే, యిప్పటికీ అది నిషిద్ధం కాలేదే?

చిట్టివీరన్న—కాలేదంటే చాలదు మహాప్రభూ! తమరు దయార్ద్ర హృదయులు కావాలి.

రాజరాజు—(తల పంకించి వూరుకుంటాడు)

చిట్టివీరన్న—నిజానికి, భట్టాగారిగారు, అలా చివికిచివికి జీర్ణించిపో వలసినవారు కారు మహాప్రభూ!

రాజరాజు—అవును. అది యెరుగుదును. అయితే, అదుర్దశ, వారికి పరా పాదితం కాదు. స్వయంకృతం, తెలుసా ?

చిట్టివీరన్న—(అంజలిబంధంతో) చిత్తం మహాప్రభూ!

రాజరాజు—(మరుగ్గా) మరేమంటారండీ?

చిట్టివీరన్న—వారి భాగ్యం తమ చేతిలో వుందని.

రాజరాజు—తెనిగించి చెప్పండి.

చిట్టివీరన్న—ఆస్థానానికి రావలసిందని తమ కొక్కమాటు వర్తమానిస్తే —(అర్థోక్తి)

రాజరాజు—(మొగం పక్కకి తిప్పుకొని) అసంభవం. (వొత్తి) అది సాధ్యపడేది కాదు.

చిట్టివీరన్న—(మిడుతూ మిడుతూ చూస్తాడు.)

రాజరాజు—ఆదిలో, ఆస్థానమర్యాద లతిక్రమించినవారు వారే అని మీకే తెలుసు.

చిట్టివీరన్న—అది నేను కాదనలేను.

రాజరాజు—ఇదేగా చెప్పగలిగారండీ మరి!

చిట్టివీరన్న—కటాక్షించమని ప్రార్థించడం తప్పా మహాప్రభూ?

రాజరాజు—మీకప్పెట్టినవారు [illegible] వున్నారా. [illegible] [illegible] దయతలచవలెనా, కటాక్షించవలసినగానా, కదూ!

చిట్టివీరన్న— [illegible] [illegible] వచ్చేసునంటాను.

రాజరాజు—ఆ చెప్పండి.

చిట్టివీరన్న—అవేకే [illegible] రాజ్యానికి ఇప్పించి దేవుంచేయ్యాలో?

రాజరాజు—[illegible] మాటే మంటారు!

చిట్టివీరన్న—కటాక్షించవచ్చే. [illegible]!

రాజరాజు—[illegible] అక్కడ పశ్చాత్తాప పడేవారా [illegible]!

చిట్టివీరన్న—మూర్ఖాలోచన చేసి కొంత కటాక్షించవలెం. సరిక్రొత్త కటాక్షించడానికి ప్రతిబంధం కాదే!

రాజరాజు—విధాయకం అంటూ[illegible] కాదు?

చిట్టివీరన్న—అవకాశం అంటాను. ఒక రాతే దయో [illegible] ప్రార్థించగలనా!

రాజరాజు—(మొగం పక్కకి త్రిప్పుకొని. తల అడ్డంగా వూపి) వెళ్లేమండి.

చిట్టివీరన్న—(ఆలోచనగా చూస్తాడు)

రాజరాజు—వారు పశ్చాత్తాపపడవలసిందే.

చిట్టివీరన్న—ఒప్పుకొన్నాను మహాప్రభూ!

రాజరాజు—అది నా యెదుట జరగవలసిందే.

చిట్టివీరన్న—అదే ధర్మమే మహాప్రభూ!

రాజరాజు—తమకి తాను వారే యిక్కడికి రావలసిందే.

చిట్టివీరన్న—అవొక్క విషయమే—(ఆత్మోక్తి)

రాజరాజు—(దృఢంగా) జరిగి తీరాలి.

చిట్టివీరన్న (నిట్టూర్చి చూస్తూ వూరుకుంటాడు)

రాజరాజు—(పక్కకి చూస్తూ) పోనీ—నేనింకొక మెట్టు దిగుతాను. (చిట్టివీరన్నతో) వారు స్వయంగా దయచేస్తే నేను మనస్ఫూర్తిగా స్వాగతం నివేదించుకుంటాను. వెనకటి సంగతు లేమీ వుటంకరించను.

క్షత్రియమంత్రి ప్రక్కలోకం సంభవించినట్లు స్వప్నేణ కూడా కలగనివ్వను. మీ. సరా ?

చిట్టిపేరన్న—మహారాజులు కదా. తమ దస్త్రఖా చెయ్యడం యెలా సంభవిస్తుంది మహాప్రభూ ?

రాజరాజు—నా చెప్పు చెంపు కేలా వ్యర్థం అయిపోయినారో నేను స్మరించలేకపోతేను. నారెయొక్కల గల నా శక్తి యోగ్యమాత్రమూ కలుషితం కాలేదు. గౌరవ నమస్కారాలు తీసుకుంటాను.

చిట్టిపేరన్న—అది తమరు పరిపాలించే ప్రాంతం. అయితే, యింతటి స్థిరస్థాపయులు తాము—(అర్థోక్తి)

రాజరాజు—అంతే. ఇక నేనేమీ చెయ్యలేను.

చిట్టిపేరన్న—చెయ్యలేనంటూనే అనేకాలు చేయించారు తమరు, నేనెరగనా ! ఇంతకీ: వారు బ్రాహ్మణమంత్రులే అయితే, వారి సంగతి నేను స్మరించుకోవాలను గొప్పవంశస్థులూ, మహాకవులూ అయినా నేనేమీ కలగజేసుకోను; కాని యేలినవారికి అంకితంగా వారు అంగీకరిస్తూ వున్న మహాభారతం—వేము వంశచరిత్ర—(అర్థోక్తి)

రాజరాజు—ఆవిషయమై నేనెంత బాధపడుతున్నానో ?

చిట్టిపేరన్న—తెలుసు మహాప్రభూ. పూర్తిగా తెలుసు. కనకనే, తమ యెదుట మళ్లీ నేనీవిషయం ప్రస్తావించుకోగలిగాను. తమ కంటె తపన వున్నప్పుడు పట్టుదల కాస్త సడలించుకోకూడదా మహాప్రభూ ?

రాజరాజు—నేనే వెళ్ళి రమ్మనడానికీ, కావలసిందని వర్తమానం పంపడానికీ భేదం యేమయినా వుందిటండీ ?

చిట్టిపేరన్న—అమ్మా ! తమరే అక్కడికి వేంచెయ్యడమా ? ఎంతమాటా ?

రాజరాజు—(కొంచెం కోపంగా) అది కాదు. భేదం అడుగుతున్నాను.

చిట్టిపేరన్న—(యుక్తి తోచక చూసి చూసి) నేను గట్టిగా పట్టుదలవారిని పూనుకుంటున్నానని మహామంత్రివారు భావించకూడదు. వారిప్పుడు అస్వస్థులై మంచాన పడిపోయి వున్నారు. అనుష్ఠానాలన్నీ కట్టుబడిపోయాయి.

లేకపోతే, ప్రతిష్ఠాపిశాచా న్నుచ్చాటనం చేసి నాదనే తమసన్నిధికి నేను రాగలిగివుండను.

రాజరాజు—పదేపదే యిక మీరా విషయం యెత్తవద్దు.

చిట్టిపీరన్న—(నిరాశ కనపరుస్తూ) అయితే, భట్టారకులవారి కిక రక్షణ లేదన్నమాటే.

రాజరాజు—(పక్కకి చూస్తూ) ఉండావచ్చు; లేకపోనేవచ్చు; కాని సహనానికైనా అవధి వుంది.

చిట్టిపీరన్న—సహనంలో తాము అవధి దాటే వున్నారు. కాదనడానికి వీలులేదు. ఔదార్యంలో కూడా తమరు పారంగతత్వం కనపరిచారు: కాని వాటి కనుగుణంగా, శాస్త్ర పట్టుదల మాత్రం—(మాట నాన్చేస్తాడు)

రాజరాజు—పోనీ, వారు చేసిన ధర్మనిర్ణయం తప్పని వారిచేత అనిపించగలరా మీరు!

చిట్టిపీరన్న—వారిప్పు డున్న ఉన్మాదావస్థలోనా?

రాజరాజు—ఆమాట అన్నప్పుడు వారున్మాదావస్థలో లేరనా మీ వుద్దేశం?

చిట్టిపీరన్న—చర్చ వద్దని నామనవి. అది యిదివరకే కావలసినంతకంటే యెక్కువే అయిపోయింది. స్థితిగతు లిలా విషమించడాని కదే కారణం కూడానూ. అయితే, యీనడుమంత్రపుకల్లోలం సంభవించినట్టే తోచనివ్వనని తమ రిప్పుడిప్పుడే—(అర్ధోక్తి)

రాజరాజు—దాని కిక్కడ కాదు సమన్వయం. ఆసందర్భం వేరు. మీరు ముఖపిధానం చెయ్యాలని చూడకండి.

చిట్టిపీరన్న—అనుగ్రహించమని ప్రార్థించడం ముఖపిధానం చెయ్యడమా మహాప్రభూ? భట్టారకులవారు నాకు వియ్యంకులు కారు. సన్నిహితు లయినా కారు. భారతాంధ్రీకరణంవల్ల కూడా నాకు కలిగే ప్రయోజనం లేదు. పోగా, ఏలినవారి సేవలో నేను దీక్షితుణ్ణయి వున్నాను. తమకి అభ్యుదయం కోరడమూ, అది సాధించడమూ—ఇదే నావిధి. భట్టారకుల వారున్నూ తమ అభ్యుదయం ఆకాంక్షించేవారే. అయితే, హఠాత్తుగా

పొరపొచ్చాలు వచ్చాయి. వాటిని సవరించకపోతే నేనుండిన ప్రయోజనమేమున్నదీ!

రాజరాజు—(కొంచెం కరుగ్గా) దాని కిదా మార్గం?

చిట్టివీరన్న—(నిరుత్సాహపడిపోయి) సరే.

రాజరాజు—ఇందులో మీ తప్పనివారు లేరు. మీ ప్రయత్నం తప్పనీ నేను చెప్పటం లేదు.

చిట్టివీరన్న—శివశివా!

రాజరాజు—దోషం యేమిటో, తత్పరిహారం యేమిటో, దాశిన్ని—(అర్ధోక్తి)

చిట్టివీరన్న—ఇంకెందుకూ! నాకోరిక మన్నించకపోయినా, తమరు, అసాధారణదయాదాక్షిణ్యాలే కనపరిచారు. ఇది మాత్రం యేమంత తక్కువా? నాఆశలు భగ్నం కాలేదు; కనక, అక్కడకూడా మళ్లీ ప్రయత్నించి చూస్తాను. నేను కృతార్థుణ్ణి కాగల ననే నానమ్మకం.

రాజరాజు—మీ ప్రజ్ఞ అలాంటిదే. తప్పకుండా ప్రయత్నించండి. చూడండి: భట్టారకులవారికి మనస్థిమితం లేదని చెబుతున్నారు మీరు. అంచేత, మీరు తీసుకురావాలని ప్రయత్నించినప్పుడు వా రందు కనువైన స్థితిలో వుండకపోవచ్చు. అనువైనప్పుడు మాత్రం ఇక్కడి వేళ కాకపోయినా మీరు జంకనక్కర లేదు.

చిట్టివీరన్న—చిత్తం మహాప్రభూ!

రాజరాజు—వస్త్రాభరణాల విషయమై కూడా పట్టింపు అక్కరలేదు. ఎలా వున్నవా రలా బయలుదేరినా నిస్సంకోచంగా తీసుకురావచ్చు.

చిట్టివీరన్న—చిత్తం చిత్తం.

రాజరాజు—కులబ్రాహ్మణపదవిలో, మళ్లీ వారిని అక్షణంలోనే అభిషిక్తుల్ని చేస్తాను. జాంబూనదాంబరాభరణాలతో కర్పూరతాంబూలం సమర్పించుకుని, భారతాంధ్రీకరణం అనుగ్రహించమని వారిని మళ్లీ వేడుకుంటాను.

చిట్టివీరన్న—(దోసిలి వొగ్గి) మహాప్రసాదం, మహాప్రసాదం.

రాజరాజు—ఏమీ, మీకు తృప్తి అయినట్లేనా!

చిట్టిపేరన్న—అయింది, మహాప్రభూ, అయింది. నాకు పూర్తిగా ధైర్యమున్నూ కలిగింది.

రాజరాజు—మరి వెళ్లిరండి.

చిట్టిపేరన్న—సెలవు.

ఇద్దరూ లేస్తారు. చిట్టిపేరన్న వెళ్లిపోతాడు.

రాజరాజు—(లోపలికి చూస్తూ) ఎవరక్కడ?

"నేనున్నాను మహాప్రభూ" అంటూ చిట్టి వస్తుంది.

రాజరాజు—మహాపాత్రయ్యగారు—

చిట్టి—వారు...కొంత...వేచి......

రాజరాజు—రప్పించు.

చిట్టి—గారి......వచ్చి......

రాజరాజు—ఏమిటి సంగతి?

చిట్టి—మహారాణీ వర్తమానించారు.

రాజరాజు—రాత్రి దయచేస్తా మని.

చిట్టి—అవును మహాప్రభూ!

రాజరాజు—వారి కడ్డేమిటీ? ఏర్పాట్లు చేయించు.

రాజు ముందుకి అడుగు వేస్తాడు. చిట్టి తప్పుకుంటుంది. రాజు వెళ్లిపోతాడు.

చిట్టి—(ఒక్క క్షణం వుండి, లోపలికి చూస్తూ) అన్నా!

అన్నపూర్ణ—(వస్తూ) ఎందుకు చిన్నా?

చిట్టి—వినపడిందా?

అన్నపూర్ణ—కిన్నెరలు మోగినట్టు వినపడింది.

చిట్టి—కనక, నాలుగు ఘడియల రాత్రయేటప్పటికి సర్వమూ సజ్జితమై వుండాలి.

అన్నపూర్ణ—ఉంటుంది.

చిట్టి—శిశిరానికి నాదసకు సంగీతాలు. శోణంగానానికి శేవళాయి. మార్దంగికురాలు రంగనాయకి.

అన్నపూర్ణ—మొలిచినట్టా కనిపిస్తుంది కద.

చిట్టి—నృత్యానికి కిన్నెరసాని.

అన్నపూర్ణ—బంగారం ఘుమఘుమలాడిపోతుంది.

చిట్టి—సన్నిధిని వుండవలసిన వంతు నీదే నాదేనీ. తెలుసా ?

అన్నపూర్ణ—ఆహా !

చిట్టి—ముందు మల్లెనూనే, పన్నీరూ..... జ్ఞాపకం వుందా ?

అన్నపూర్ణ—(సాగతీసుకుంటూ) ఓ. హో !

చిట్టి—మరి పద.

అన్నపూర్ణ—(నృత్యం చేస్తూ) హూ. హూ !

ఇద్దరూ వెళ్ళిపోతారు.

పదమూడో రంగం

సూర్యోదయం రెండు గడియల పొద్దెక్కింది. నాయుడమ్మపు బురుజు సమీపంగా సిద్ధిపట్టాభి కోట మీద, గజరాజూ మహామంత్రయ్యా పచారు చేస్తున్నారు. ఇటూ అటూ వున్న రెండు బురుజులమీదా నలుగురు రైమగువ సేవకులు ఆజ్ఞలందుకొని వేచి వున్నారు.

మహామంత్రయ్య—మహారాణీ అనుకోవడమూ కదుపుతూనే వున్నారుట. సందర్భం అయినప్పుడల్లా తామున్నా, పోరుతూనే వున్నారుట; కాని "యిప్పుడు కాదు" అని తప్ప మరో మాట లేదంటారు తమ్ముడుగారు.

రాజరాజు—మరి అమ్మాయి?

మహారుద్రయ్య—నిన్న సాయంత్రం తమరు సెలవుచ్చాక మళ్ళీ యువ రాజులుంగారి దర్శనం చేసుకున్నాను.

రాజరాజు—దగ్గిర సుబుద్ధి అయ్యగారున్నారా!

మహారుద్రయ్య—లేరు. అమ్మాయి వాక్యాల పుస్తకాలతో వినో దిస్తున్నారు.

రాజరాజు—మంచి సమయం.

మహారుద్రయ్య—నిజమే. ఆయే కాంతాం [illegible] నేనూ తమలాగే అను కున్నాను; కాని గడియసేపు వుపోద్ఘాతం నడిపి, వారు సావధానులయి నట్టు గుర్తించి, మెల్లిగా అందించాను.

రాజరాజు—సంబరపడుతూ విన్నాడా!

మహారుద్రయ్య—సంబరం! నన్ను మాస్తేనే వారు ఏదో విధంగా అయి పోతారు కదా, నేను చెప్పినది—(అర్థోక్తి)

రాజరాజు—ఏమన్నాడో చెప్పండి.

మహారుద్రయ్య—"ఇప్పుడు తొందర ఏమిటి?" అనేసి వూరుకున్నారు తడుముకోకుండా.

రాజరాజు—(తల పంకిస్తూ) ఆ!

మహారుద్రయ్య—ఎన్ని మాట్లు ఎన్ని విధాల మార్చి అడిగినా అదే ముక్తాయింపు. మరో మాటే లేదు.

రాజరాజు—(తల పంకించి) ఆ!

మహారుద్రయ్య—మూడు గడియలు చెప్పినా పూర్తి కాని సంగతి మూడు ముక్కల్లో తేల్చేస్తారు. ఆ మితభాషిత నాకు నాటికంటే నాటి నాడు పెరిగిపోతోంది.

రాజరాజు—మితభాషిత వొకటే అయినా వొక దారి. నాలుక పెరు క్కున్నా అన్నమాట తిరక్కపోడం వొకటుంది కదా?

మహారుద్రయ్య—అదిన్నీ అసాధ్యంగానే వుంది మహాప్రభూ!

రాజరాజు—ఇలాంటివాడు భార్యకేమి వుల్లాసం కలిగించగలడండీ!

మహారుద్రయ్య—చిత్తం చిత్తం, ఎంతో కాలంగా నేను సంగతే యోచిస్తున్నాను. చివరికొక్క వుపాయం—(అర్ధోక్తి)

రాజరాజు—ఏమిటదీ ?

మహారుద్రయ్య—వారికంటే మితభాషిణి అయిన పిల్లను తెచ్చి పెళ్ళి చెయ్యడం.

రాజరాజు—ఏవో శాస్త్రాలు చెప్పినట్లుంది విధానాలు.

మహారుద్రయ్య—ఆదేమి మహాప్రభూ ?

రాజరాజు—వివాహమే వద్దంటున్నాను కదా !

మహారుద్రయ్య—అది ఆశాభంగంవల్ల కలిగిన నిర్వేదం. స్థిరంగా వుండి పోతుందా ? ఎప్పుడో పోకప్పుడు—(అర్ధోక్తి)

రాజరాజు—అది సరే. అలా అని సర్వమూ కాలానికి విడిచిపెట్టి మనం చూస్తూ వూరుకోవడం మంచిదా !

మహారుద్రయ్య—ఒక్క నాటికిన్నీ కాదు. మన ప్రయత్నంలో మనం వుండవలసిందే. తీవ్రంగానే ప్రయత్నించాలి కూడానూ.

రాజరాజు—ఉపాయం ?

మహారుద్రయ్య—ఒకటా, లక్షలు.

రాజరాజు—మరి అపాయాలు ? అవి మాత్రం పోకట్లా ? ఎక్కడ చూసినా, ఎటు చూసినా యెదిరింపే. ఎవర్ని చూసినా విరోధులే.

మహారుద్రయ్య—సంఖ్య గొప్పదే, కాదనను.

రాజరాజు—సత్తా మాత్రం తక్కువ టండీ ?

మహారుద్రయ్య—తమ రలా అధైర్యపడితే—(అర్ధోక్తి)

రాజరాజు—అదేమి టండీ, అధైర్యమూ జంకూ నేనెప్పుడూ యెరగనూ; కాని స్థితిగతులు పరిశీలించుకోవద్దూ ?

మహారుద్రయ్య—నామనవి అదే. మనం యెంతమాత్రమూ తొందర పడకూడదు. మనస్సు పాడుచేసుకోగూడదు.

రాజరాజు—మనస్సు పాడుకావడం యేమిటికి గానీ, అయినా చూడండీ. ఎటు వెళ్ళినా అడివీ ముళ్లూనూ.

మహారుద్రయ్య—సత్యమే.

రాజరాజు—ప్రపంచకం చూస్తూ మీసపుసేపోయినా సరే అని కోరి తెచ్చుకున్న ఒప్పులదీవి రాణీగారు కొన్నాళ్ళ కాస్తున్నారు గాయం. ఆదేదో వ్రతంట వ్రతం.

మహారుద్రయ్య—రాము క్షేమం కోసమే—(అర్ధోక్తి)

రాజరాజు—అది నా క్షేమం కోసమే. యయాతిమహారాజుగారి లాగ పునర్యౌవనం కోసం నేనేతంటాలు పడే అక్కర లేకుండా ఘోరనిష్ఠతో ఆమే తపస్సు చెయ్యడం సంతోషకారణమే; కాని యెవరికైనా అది తెలిసిపోయిందంటే, నా సంగతి యెంత రసాభాస అయిపోతుందో ఆలోచించండి.

మహారుద్రయ్య—ఇవన్నీ ఆలోచించే మొదట్నుంచీ నేను వ్రతం అంగీకరించవద్దంటున్నది. అయినా, వ్యవహారం యీలాగా ప్రారంభం అయిపోయింది కనక, మనం చాలా కట్టుదిట్టంగా వుండాలి మహాప్రభూ!

రాజరాజు—ఇప్పటికీ మీరలా సందేహిస్తూనే వుండటం ఆశ్చర్యంగానే వుంది. పోనీండి. ఆకష్టసుఖాలు తనకీ వున్నవే కనక, ఆవిషయమై, మన కంటే ఆమే జాగ్రత్తగా వుంటుంది సందేహం లేదు; కాని, మహారాణీ యెడమొగమూ పెడమొగమూనూ. మాటే తక్కువ. మాట్లాడితే మాత్రం సూటీపోటీలు. ఒక మాటకి పది అర్థాలూ యిరవై దెబ్బలూనూ.

మహారుద్రయ్య—(తల పంకించి వూరుకుంటాడు)

రాజరాజు—తమ్ముణ్ణి చూశారా? చిట్టివీరన్న గారెప్పుడూ అదే మొగ్గు కదా? భట్టారకులవారి ప్రతిఘటనే నయం, తాటాకు మంట లాగ గప్పుమని చల్లబడి వూరుకుంది; కాని వారి జబ్బు మనస్సు గుంజేస్తోంది. అబ్బాయి తిరగబడతాడని మన కెప్పుడూ అనుమానమే లేదు, కాని సుబుద్ధిఅయ్యవారు రతగాణ్ణి యెప్పుడెలా తిప్పేస్తారో?

మహారుద్రయ్య—మనం వూరుకున్నంత సేపే.

రాజరాజు—ఊరుకుంటేనే. పొచ్చుతగ్గులు వచ్చాయంటే, చివరికి

మనం నొక్కేస్తామనే అనుకోండి. అయినా. ప్రస్తుతం వానికి గండాలున్న తప్పదు కదా?

మహారుద్రయ్య—అలాంటిది సంభవించకుండా వుండాలని—ముఖ్యంగా. అబ్బాయిగారి వివాహం విషయమై, రాత్రింబగలూ నేను చేసే ఆలోచనలు భగవంతుడికే తెలవాలి. తరంగతరంగాలుగా వూహలు పుట్టుకువస్తున్నాయి. సరి ఉపాయాలు—(అర్ధోక్తి)

రాజరాజు—ఏదీ మీరు గొప్పదనుకుంటూ వున్న ఒక్క ఉపాయం యెలా వుంటుందో మాట్లాడండి.

మహారుద్రయ్య—త్రిలింగల నోనోకసుందరరాజపుత్రికతో అబ్బాయి గారికి ఏకాంతం సంఘటించడం.

రాజరాజు—అవునండోయ్! (పక్కగా చూస్తూ, తల పంకిస్తూ, సాలోచనగా) అది బాగున్నట్టుంది...... బాగానే వుంది...... (మహారుద్రయ్యతో) చాలా బాగుందండి.

మహారుద్రయ్య—(ఉత్సాహంగా) చిత్తం.

రాజరాజు—అయితే, అందుకు తగ్గ రాజపుత్రిక లెవరో చూడండి.

మహారుద్రయ్య—అరవై పటాలు వచ్చివున్నాయికదా!

రాజరాజు—వాటి సంగతి అలా వుంచండి. మనం చెబితే ఇష్టాపూర్తిగా అంగీకరించే రాజెవరంటారూ!

మహారుద్రయ్య—పైవారయితే యిది సాధ్యపడదు. మన. మండలేశ్వరులయితే—(అర్ధోక్తి)

రాజరాజు—పటాలు పంపినవారిలో కొందరు మండలేశ్వరులే, వారిలో మనమాట వినేవారెవరు?

మహారుద్రయ్య—ఒక్క మనవి

రాజరాజు—ఏమిటది?

మహారుద్రయ్య—ఎంచేతనో పోల్నాటి మండలేశ్వరుడు పటం పంపలేదు. మనం రాయబారులను పంపలేదా?

రాజరాజు—ఉన్న సుందరేశ్వరు లందరిలోనూ కొద్దిపాటివా డని మహారాణీ అభిప్రాయపడ్డారు. తమ్ముడూ అలాగే భావించాడు.

మహారుద్రయ్య—చాలా పొరపాటు జరిగిపోయింది. వారి కొమార్త త్రిభువనసుందరి అని ప్రఖ్యాతి పొందివున్నారు.

రాజరాజు—విన్నాను.

మహారుద్రయ్య—విలువిద్యలోనున్నూ ఆమె ప్రఖ్యాతి పొందివున్నారు.

రాజరాజు—అవునవును. అదీ విన్నాను. పైగా, పోల్నాటిసుందరేశ్వరుడైన విశ్వనాథభూపతికి మనం యెంతచెబితే అంత. వారికీ మనకీ తరతరాలుగా యెంతో కొంత బంధుత్వమున్నూ వున్నది. మనయెడల అతనికి గురుభావం కూడా వుంది, తెలుసా?

మహారుద్రయ్య—చిత్తం చిత్తం. తమకి శబ్దవేధ యేలినవారే నేర్పినట్లోకమాట వారు సెలవిచ్చివున్నారు.

రాజరాజు—కనక,—(క్షణం ఆలోచించి) ఆమె విలువిద్య సంగతి కూడా మీరు జ్ఞాపకం చేశారు: కనక, ఒక్కపని చెయ్యండి.

మహారుద్రయ్య—సెలవివ్వండి.

రాజరాజు—పల్లెసాల ప్రాంతాన పెంకాలు విజృంభించి జనులను బాధపెడుతున్నట్టూ, అది నివారణ చేయించవలసినట్టూ వుపాయాలు పన్ని విన్నపాలు తెప్పించండి. మనం సుబుద్ధి అయ్యావారిని జతచేసి అబ్బాయిని పంపుదాం. సరిగా, అదే వేళకి, చెలికత్తెలను మాత్రమే తోడిచ్చి, తాను దూరంగా వుంటూ తనకూతుర్ని అక్కడికి పంప మని అతనికి వర్తమానం—(అర్థోక్తి)

మహారుద్రయ్య—వారితో ముందు మాట్లాడకుండానే?

రాజరాజు—(ఆలోచించి) సరే, మీరు విన్నపాల ప్రయత్నం సాగించండి. ఈలోపున నేనతనతో మాట్లాడతాను, అంచెగుర్రాల యేర్పాటున్నూ చేసి, రావలసిం దని అతనికి వార్త పంపండి.

మహారుద్రయ్య—చిత్తం, యిది కార్యకారి కావచ్చు ననే నానమ్మకం మహాప్రభూ!

రాజరాజు—నాలుగు దినాలలో సంధానం కావాలి సుమండీ.

మహాసుబ్రయ్య—చిత్తం చిత్తం.

రాజరాజు—తరవాతి సంగతి తరవాత చూసుకుందాం, పద, మనం, విహారానికి వెళదామా?

మహాసుబ్రయ్య—చిత్తం, గుర్రాలు సిద్ధంగా వున్నాయి. పరివార మంతా కనిపెట్టుకుని వుంది, దయచెయ్యండి.

ఇద్దరూ వెళ్లిపోతారు.

పద్మాలు గోరంకం

పడమటి ప్రాకారానికి చేరి వున్న పూలతోట.

ఉదయం అయిదారు గడియల ప్రొద్దెక్కింది. పగటి పువ్వు లన్నీ చక్కగా వికసించి వున్నాయి. దక్షిణపు దిక్కునుంచి సంపంగె పువ్వుల పరిమళం రివ్వున దూసుకువస్తోంది. పక్కనే వున్న బొడ్డుమల్లె పొదల మీద, చిక్కని పాటలు పాడుతూ, కొదమతుమ్మెదలు చక్కగా నృత్యం చేస్తున్నాయి. ప్రకృతి అంతా ప్రసన్నగంభీరంగా వుంది.

సారంగధరుడు, దిగుడుబావి పిట్టగోడమీద కూచునీ, సుబుద్ధి, గోడ కానుకు నుంచునీ వున్నారు. నాలుగైదు గజాలలో వున్న పొగడచెట్టు కింద నుంచి, రెండు మూడు పావురాలు, ఉండుండి వచ్చి సారంగధరుడి దగ్గరగా గోడమీద వాలుతూ, అతను ఆదరించకపోగా చెట్టుకింది కెగిరి పోతూ, ఆటమటించిపోతున్నాయి. వారిద్దరూ చింతాక్రాంతులయివున్నారు.

సారంగధరుడు—మరి నామాట? వారేనా మరో నాలుగు కాలాలు బతికి వుండకపోతే నాగతి ఏమి కానూ?

సుబుద్ధి—అంతా అయోమయంగా వుంది. ఏమీ కనపడదు. ఏమీ తోచదు.

సారంగధరుడు—వ్యాసుల వారి రచన యెన్నిసార్లు చదివినా యేదో లోటున్నట్టే కనపడుతూ వుంటుంది. నన్నయభట్టారకుల వారి రచన చదివిన కొద్దీ నూత్నరసములు పుడుతున్నాయి. హృదయాని కాప్యాయనమున్నూ కలుగుతోంది. అటు సంస్కృతపదాలూ, యిటు తెనుగు జాతీయాలూ మిళితం కావడంవల్ల వారి భాష గంభీరమై, అయితిహాసానికి వ్రాసినట్టు సరిపోయింది. అలాంటి భాషలో గ్రంథం అంతా కాకపోయినా, అధమం, ప్రారంభమై కొంత నడిచివున్న ఆరణ్యపర్వ మయినా పూర్తి కాకపోతే యెలాగా?

సుబుద్ధి—ఒక్క ఆరణ్యపర్వమే అన్నమాటేమిటి, భారతం యావత్తూ వొక్క వూపున పూర్తిచెయ్యాలన్నంత ఆవేగం వుంది వారికి. వున్నా, దానికీ ఆవేగం తోడు కాగా, మహారాజులుంగారిమీద అలిగి తాము భారతరచన కట్టిపెట్టేసిన శపథం కూడా గుర్తించుకోలేని స్థితిలో వున్నారు. నిన్న మధ్యాహ్నం నేనక్కడే వుండగా "యీపాటికి యుద్ధపంచకం ముగిసి వుండకపోయేనా?" అని చీదమయ్యగారు అడిగి, అంతలో నారాయణభట్టుగారు రాగా "ఇంత జాప్యం అయితే యెలాగోయ్? సంపుటం విప్పూ, గంటం పుచ్చుకో" అంటూ నాలుగుమాట్లు తొందరపెట్టారు వారిని.

సారంగధరుడు—వారు చేసిన తపస్సెంతటిదో, వారిని ముసురుకున్న జాడ్యం యెటువంటిదో చూశారా?

సుబుద్ధి—అంతటి తపశ్శాలి కనకనే వారింకా ఆస్థితిలో నయినా వుండగలిగారు. ఉన్మత్తులైన సాధారణుల పరిస్థితులు మనం చూడ్డం లేదూ? "శారదరాత్రులు—శారదరాత్రులు" అని మననం చేసుకుంటూ, తరవాయి అందుకోడానికి వారుద్యుక్తు లవుతూ వుండడం చూడగా, అలాంటి స్థితిలో కూడా కవితాశక్తి వారికెంత వాచోవిధేయంగా వుండిందో,

ఆత్మప్రశస్త్యాన్ని ఇంతెంత తెరిపికొడుతూ వుండిందో కళ్లకి కట్టినట్లు కనప డింది నాకు.

సారంగధరుడు—(మాట రాక వూరుకుంటాడు)

సుబుద్ధి—ఇలాంటి స్థితిలో కూడా, ముందు వారే తమ సన్నిధికి రావా లనుకుంటే, మహారాజులుంగారే ఒక్కసారి వారి సన్నిధికి వేంచెయ్య కూడదూ ప్రభూ?

సారంగధరుడు—(ప్రకృతిస్థుడై) ఏమన్నావురా!

సుబుద్ధి—ఇలాంటి స్థితిలో కూడా ముందువారే తమ సన్నిధికి రావా లనుకుంటే మహారాజులుంగారే—(అర్ధోక్తి)

సారంగధరుడు—అది మంచిమాటే: కాని దేనికి? సంసారిపక్షంగా మనం ధర్మనిర్ణయం చేస్తే చెల్లుతుందా?

సుబుద్ధి—చెల్లకపోడాని కిందులో వుండకున్న విప్రతిపత్తి యేమిటి మహాప్రభూ?

సారంగధరుడు—అంతాను. కాని దేనిటో ఆలోచించండి మీరు.

సుబుద్ధి—(చూస్తూ వూరుకుంటాడు)

సారంగధరుడు—వారు మహారాజులు, వీరు మహాకవులు. వారి పట్టుదలకి వారికి కారణాలున్నాయి. వీరి పట్టుదలకి వీరికి హేతువు లున్నాయి. లోకసా మాన్యధర్మాల కుభయులూ అతీతులే కదా, యెవరు తీసిపోతారు? ఇది యోచించుకోకుండా మనం పేరాసలకు పోవడం మంచిదా?

సుబుద్ధి—(చకితుడయి వూరుకుంటాడు)

సారంగధరుడు—ఏం, నామాట మీకు విపరీతంగా కనపడుతోందా? బాబయ్యగారు తమ పట్టుదల కొంత సడలించుకున్నారు, మీ రెరగరా?

సుబుద్ధి—ఎరుగుదును.

సారంగధరుడు—బాబయ్యగారు కృతకృత్యులు. అయినా వారు పట్టు సడలించుకున్నారు. భట్టారకులవారు విఫలులు. అయినా వారు తమ పట్టు విడవరు. ఇది యోచించారా మీరు?

సుబుద్ధి—అదే యెరుగుదును. అదే యోచించాను. నామాటకేం, మానాయనగారెంత దూరం మనవిచెయ్యాలో అంతదూరమూ మనవి చేశారు. భవిష్యం తమకున్నా అనర్థకారే అని కూడా మనవిచేశారు.

సారంగధరుడు—అయ్యేవుంది కాదూ?

సుబుద్ధి—పావులూరి మల్లన్నగారీమాటే సెలవిచ్చారు. రెండు చేతులూ పట్టుకుని వారు భట్టారకులవారిని బతిమాలారు. చివరికి "మీపట్టుదలే మిగిలిపోతుం" దనీ "మీకోసమయినా మీరు భారతాంధ్రీకరణం సాగించడం చాలా అగత్య" మనీ "యీతరంతో వెళ్లిపోయే యీ వివాహం కోసం తరతరాలుగా వుండిపోవలసిన భారతం విడిచిపెట్టెయ్యడం ప్రాజ్ఞలక్షణం కా" దనీ కూడా వారు వేడుకున్నారు; అయినా భట్టారకులవారు వినిపించుకోలేదు.

సారంగధరుడు—(తల పంకించి ఆలోచిస్తూ వూరుకుంటాడు)

సుబుద్ధి—సమానభాగస్వాములు కావడంవల్ల, నారాయణభట్టుగారి ఆందోళన చెప్పడానికే సాధ్యం కానంతగా వుంది. "పోనీ, కులబ్రాహ్మణ పదవి ముట్టుకోకపోయినా సరే, భారతరచన మాత్రం సాగించండి" అని వారు కాళ్లావేళ్లా పడి ప్రార్థిస్తున్నారు. అయినా, లాభం లేకపోతోంది.

సారంగధరుడు—(నిరాశతో) ఎప్పటికయినా మనం భట్టారకులవారికే నచ్చచెప్పవలసివుంది. మరొక వుపాయం లేనేలేదు. గురుదేవులు బయలుదేరారని తెలిస్తే బాబయ్యగారు వంకదార దగ్గిరకే యెదురువెళ్లి పాదాభివందనం చేసి గుచ్చికౌగిలించుకుని తోడితెచ్చుకుంటారు. మనం సత్యం గుర్తించుకోవాలి. కుపితులై గురుదేవులు వెళ్లిపోయినప్పట్నుంచీ బాబయ్యగారుత్సాహదూరులై కనపడుతున్నారు. అది అలా సంభవించినందుకు వారు చాలా మథనపడిపోతున్నారని నేను భావిస్తున్నాను.

సుబుద్ధి—కానే వచ్చు, మహాప్రభూ! తాము కోరిన మహాగ్రంథం—జగత్ప్రసిద్ధమైన తమ వంశచరిత్ర పూర్తికాకపోతే వారు మాత్రం నిర్విచారులై వుండడం సంభవమా?

సారంగధరుడు—కనక, వారీపూట ఏమెలా ప్రయత్నం చూసి రండి.

సుబుద్ధి—మరిచాను, ఇంకొక్క సంగతి. పరాశరభట్టాచార్యులు, వశిష్ఠగడి యలూ నవ్య సుభట్టాచార్యులవారిని కనిపెట్టుకుని వుంటున్నారు. భట్టాచార్యులవారి శిష్యవర్గ వైద్యుల చికిత్సా తత్పరిణామమూ పరిశీలిస్తూ దారుణవ్యాధి వుండగా ఇంత దగ్గరగా కూర్చుని.

సారంగధరుడు—అవును.

సుబుద్ధి—నిన్న సాయంత్రం, మార్కండేయస్వామి సన్నిధిలో, నేను ప్రార్థించగా ప్రార్థించగా వారు చెప్పిందేమంటే? ఇంతమంది వచ్చి చెప్పినా—ప్రార్థించినా నన్ను సారథ్యాలు వినకపోవడం వుందే, అది, వారి సహజప్రవృత్తి లేనందువల్లనన్నారు వారు. ప్రయత్నం ఇలా చేస్తాం అనీ, ముందు దానివల్ల చూసుకోవాలనీ—(ఆగి…)

సారంగధరుడు—ధన్వంతరి అవతారం. పరాశరభట్టాచార్యులవారి మాట కొట్టివెయ్యడం కాదు, కానీ, అయినా, అందువల్లనే ప్రయత్నం వచ్చిపుంటుంది పెడదాం.....!

సుబుద్ధి—సరే...ముందు...చూసివస్తాను.

సారంగధరుడు—భోజనానంతరం మళ్లీ వొక్క మాటు మనం ప్రయత్నించిచూతాం.

సుబుద్ధి—చిత్తం, తమరు.....?

సారంగధరుడు—ఒక్క క్షణం యీతోటలో తిరిగి, బుల్లిబాబయ్య గారి దర్శనానికి వెడతాను. వెళ్లిన పని తొరగా అయితే మీరక్కడికే రావచ్చు. (గోడ దిగుతాడు)

సుబుద్ధి—చిత్తం. (రెండడుగులు వేసి ఆగి) కొనప్పశాస్త్రులవారిని కూడా తీసుకునే వెడతాను.

సారంగధరుడు—బాగుంది, అలా చెయ్యండి.

సుబుద్ధి వెళ్లిపోతాడు.

సారంగధరుడు—బాబయ్యగారే వెళ్లి దర్శనం చేసి ప్రార్థించినా ప్రయోజనం వుంటుందా? ఔషధానికీ, పట్టానలకీ యీదారుణవ్యాధి

కూడా తోడు కానా!......దీని కంతకీ ప్రకృష్ట కారణం జక్కులదేవి రాజపుత్రికా, సుబుద్ధి అయ్యవారా!......ఎవరైనా వొకటే.

సారంగధరుడు ముందుకి అడుగు వేస్తాడు రెండు మలుపులు తిరిగేటప్పటికి చిలక కనపడుతుంది. స్నానం చేసి, కేశపాశం జారుముడి వేసుకుని, పట్టుచీర ధరించివుండి, పువ్వులు కోస్తూ వుంటుంది చిలక. ఒకర్నొకరు చూసుకుని యిద్దరూ చకితులవుతారు. చిలక, వెంటనే దిటవు తెచ్చుకుని, పూలసజ్జ కింద వుంచి, సారంగధరుడికేసి తిరిగి వంగి రెండు చేతులతోనూ నేల అంటి కళ్ల కద్దుకుని, చేతులు కట్టుకుని నుంచుంటుంది.

సారంగధరుడు—(సందేహిస్తూనే) ఎవరు!

చిలక—(సవినయంగా) నేను జక్కులదేవి పరిచారికను మహాప్రభూ! నా పేరు చిలక.

సారంగధరుడు—(మళ్లీ చకితుడవుతాడు)

చిలక—మా అమ్మగారి పూజనిమిత్తం పువ్వులు కోద్దామని వచ్చాను మహాప్రభూ!

సారంగధరుడు—అయితే, నుంచుంటావేమి! ఇప్పటికే—(పొద్దు చూస్తూ) పొద్దెక్కిందే?

చిలక—దీనికి పొద్దెక్కడం అంటూ యేమిటి మహాప్రభూ? మా అమ్మ బ్రాహ్మముహూర్తానే ప్రారంభించి, జామున్నర పొద్దెక్కేదాకా పూజ చేస్తారు. నేను పువ్వులు పట్టుకు వెళ్లడాని కివాళ యిది మూడోమాటు.

సారంగధరుడు—అయితే, యింకా చాలామాట్లు పట్టుకు వెళ్లాలి కాబోల్నం?

చిలక—ఈపాటికి కావలసినన్ని తామరపువ్వులు వచ్చి వుంటాయి, యిక యివి పట్టుకువెళ్ల నక్కరలేదు మహాప్రభూ!

సారంగధరుడు—ఓహో, తామరపువ్వులున్నూ కావాలా?

చిలక—కావాలి మహాప్రభూ ! పొద్దు పొడిచింది మొదలూ, సాయంత్రం మళ్లీ పొద్దు గూకేదాకానూ తామరపువ్వులతో పూజ.

సారంగధరుడు—రాత్రి కూడా పూజ చేస్తారా వారు ?

చిలక—చేస్తారు మహాప్రభూ ! సూర్యాస్తమయం అయింది మొదలూ, తెల్లవారగట్ల సూర్యోదయం అయ్యేదాకానూ కలవపువ్వులతో—

సారంగధరుడు—మరి యీభిన్న జాతుల పుష్పాలను సమయం ?

చిలక—ఉభయ వేళలా తామరపువ్వులతోటీ, కలవపువ్వులతోటీ కలిపి చెయ్యవచ్చు యీపుష్పాలు. కుంకుమ కూడా—(అర్ధోక్తి)

సారంగధరుడు—ఓహో !

చిలక—అదీ అగత్యమే మహాప్రభూ ! కొంత సేపు ప్రత్యేకంగా కుంకుమతోనే పూజ.

సారంగధరుడు—కుంకుమా, కలవపువ్వులూ, వాటికి సాయం యివీ—రాత్రి చాలా పొద్దుపోతుం దేమో !

చిలక—జామున్నర రాత్రిదాకా పూజ జరుగుతూనే వుంటుంది మహాప్రభూ !

సారంగధరుడు—అంటే, తెల్లవారగట్ల జాము రాత్రివేళ అయినా లేవాలి. మళ్లీ రాత్రి రెండుజాములకు గాని భోజనాదికం—(అర్ధోక్తి)

చిలక—భోజనాదికం అంటే, రాత్రి నివేదిత క్షీరాన్నం వొకటే పుచ్చుకోవాలి మాఅమ్మ. అవసరం అయితే ఫలాలు మాత్రం (మాట తేల్చేస్తుంది)

సారంగధరుడు—శివశివా !

చిలక—రాత్రి అయినా, బడలికవల్ల పగలయినా, పైటకొంగు పరుచుకుని కటికినేలమీదనే పడక మహాప్రభూ !

సారంగధరుడు—(చెవులు మూసుకుని) శివా !......శివా !

చిలక—(సాకూతంగా చూస్తుంది)

సారంగధరుడు—(జ్ఞాపకం చేసుకుంటూ)

శ్లో. "అనన్యశయ్యావ్యవహారవర్తినమ్యాత్తె
స్వకేశపుష్పైరపి యా స్మ దూయతే,
అశేత సా బాహులతోపధాయినీ
నిషేదుషీ స్థండిల ఏవ కేవలే"

అని కాళిదాసుగారు వర్ణించిన పార్వతీఅమ్మవారి తపశ్చర్య జ్ఞాపకం వస్తోంది.

చిలక—పార్వతీఅమ్మవారిది తపస్సు, మాఅమ్మగారి వ్రతం. అంచేత, యిక్కడ పంచాగ్ని మధ్యం మొదలైనవి లేవు; గాని—(అర్ధోక్తి)

సారంగధరుడు—ఇది మాత్రం యేమంత తక్కువా? ఉభయ వేళలా స్నానం—(అర్ధోక్తి)

చిలక—వేడినీళ్లు పనికిరావు మహాప్రభూ, చన్నీళ్ళతోనే స్నానం.

సారంగధరుడు—శివా!.....చన్నీళ్ళతో స్నానమా? జాములకొద్దీ పూజా! ఏకభుక్తమా? ఏకొద్దిగడియలు మాత్రమో నిద్రా? అదయినాకటికి నేలమీదా! ఒక్క దినం—(అర్ధోక్తి)

చిలక—ఒక్క దిన మేమిటి మహాప్రభూ! "షాణ్మాసిక స్థండిల సావిత్రీ గౌరీవ్రతం" కదా యిది?

సారంగధరుడు—(చకితుడై) షాణ్మాసికమా?

చిలక—అవును, ఆరు మాసాలు మహాప్రభూ!

సారంగధరుడు—ఆరుమాసాలా యీ దీక్ష?

చిలక—అవును మహాప్రభూ!

సారంగధరుడు—ఇదేదో పెద్దదీక్షగా కనపడుతోంది.

చిలక—పెద్దదీక్ష కాకేం మహాప్రభూ! పెద్దకోరికతో పూనుకున్నప్పుడు సామాన్యదీక్ష యెలా పనికివస్తుంది మహాప్రభూ!

సారంగధరుడు—అయితే, యెప్పణ్ణుంచీ యిదీ?

చిలక—దీక్షాస్వీకారం అక్కడా, వ్రతారంభం యిక్కడానూ? అంటే వచ్చిన ఉత్తరక్షణమందే, అఖండగౌతమీపావనోదకం కోటిలింగాల

క్షేత్రంనుంచి గోపనమ్మవార్లచేత తెప్పించుకుని, స్నానం చేసి పూజా ప్రారంభం చేశారు మహారాజు.

సారంగధరుడు—(మళ్ళీ చకితుడవుతాడు)

చిలక—(బోధపడ్డది అన్నట్టు తల పంకిస్తుంది)

సారంగధరుడు—అయితే, వారికింత కఠోరవ్రతం వుపదేశించి నడిపిస్తున్న గురువెవరూ?

చిలక—గురు వేమిటి మహాప్రభూ! మా ప్రభువంశంలో ఆనుపూర్వకంగా వస్తున్న సంప్రదాయం యిది. పూజ సొంతంగానే చేసుకోవాలి. కాకపోయినా, సాయంత్రం పూజాప్రయత్నాలు ప్రారంభమయింది మొదలు ఉదయం పూజ ముగించుకుని, ప్రతికల్పంలో మూడధ్యాయాలచొప్పున పారాయణ చేసుకుని, అప్పుడు భోజనం చేసి, విశ్రమించి లేచేదాకా మా అమ్మని పురుషు లెవరూ—చంటిపిల్లలు కూడా చూడకూడదు గదా, యిక గురువుగారు దగ్గిర వుండడాని కెలాగ మహాప్రభూ?

సారంగధరుడు—(నిర్విణ్ణుడై) ఆ! ఆ!

చిలక—అవును మహాప్రభూ!

సారంగధరుడు—(చూసిచూసి) ఎంతెంత దీక్షాపరు లయినా వున్నారు జగత్తులో.

చిలక—అత్యంతక్లిష్టాలైన ఫలితా లుండేటప్పుడు, అంతంత దీక్షలు మాత్రం వుండవా మహాప్రభూ!

సారంగధరుడు—(తటాలున ఏదో అడగబోయి, అంతలో మానేసి, మార్చి) ఉండకేం! మునికన్యలున్నూ యిలాంటి దీక్ష పూనినట్టు కనబడదు. దీనివల్ల చతుర్వ్యూహుల దేవతలున్నూ వరదు లవుతారు.

చిలక—(సాకూతంగా చూస్తూ) మా అమ్మకి మున్నూ అదే మహాప్రభూ!

సారంగధరుడు—(ఆలోచనలో పడతాడు)

చిలక—(ఆలోచన పుట్టింది అన్నట్టు తల పంకిస్తుంది)

సారంగధరుడు—(చూసిచూసి) అయ్యో! నా మూలాన చాలా ఆలస్యం అయిందే, పాపం, తొరగా వెళ్ళు.

చిలక—సెలవు మహాప్రభూ!

యథాప్రకారంగా మళ్ళీ నమస్కరించి పూలసజ్జ అందుకుని, వెనక్కి తిరిగి చూస్తూ చిలక వెళ్ళిపోతుంది.

సారంగధరుడు—(జ్ఞాపకం చేసుకుంటూ) తెరలోపలి మనిషిని చూసినట్టు—స్వప్నంలో విన్నట్టు ఆదేమి వ్రతమూ! ఆదేమి దీక్షా? రాత్రికి రాత్రి అంతా కాక—ఉభయసంధ్యల్లోనూ కాక—పగలు కూడా చాలా భాగం. పురుషులెవరూ—పురుషశిశువులన్నా వారిని చూడకూడదుట. ఇక మిట్ట మధ్యాహ్నం మాత్రమే చూడవచ్చునా? ఆసమయాన కూడా నియమనిషేధాలేవయినా వుంటాయేమో? ఆరుమాసాలా యీదీక్ష? ఈకఠోరదీక్షలో భర్తకూడా పురుషుడికిందే—(నవ్వు ఆపుకుని) భర్తకూడా చూడకూడదా? క్షీరాన్నం వొకపూటే రాత్రి ధారకం. ఆపైని స్థండిలశయనం. ఇంకెక్కడి భర్త?......దీనికి ఫలం? మాట ఆపుకున్నాను నయమే, అడిగితే యెంత తప్పు!..........కాని, నిండు యౌవనమే! కొత్తపెళ్లికూతురే! ఇదంతా యేమిటి? చళుక్యసామ్రాజ్యాధీశ్వరి తపస్సు చేసి కాని పొందలేని ప్రాప్యమున్నూ మరొకటున్నదా? ఈవ్రతం బాబయ్యగారెలా అంగీకరించారూ? మహారుద్రయ్యగారున్నూ యెలా అంగీకరించారూ? వారిని చేపట్టిన్నీ నిరుత్సాహంగానే కనపడుతున్నారే బాబయ్యగారు, దాని కేదా కారణం? ఈవ్రతం రహస్యమా, బహిరంగమా?......(విసుగ్గా) నాకెందు కీగొడవ? నాయాతన కంతం లేదుగదా! కాకపోయినా నాదీక్ష మాత్రం తక్కువదా? యౌవనవ్యగ్ర అయి వుండిన్నీ వొకానొక అబల యింత కఠోరదీక్ష పాలించుకుంటున్నదే, పురుషుణ్ణిగదా, నేనెంతదీక్ష పాలించుకోవాలి?......(నాలుగడుగులు ముందుకి వేసి నాలుగు దిక్కులూ కలయచూస్తూ) ఈపూలతోట—యీమిసమిసలు—యీకుసుమసౌరభాలు—యీభ్రమరఝంకారాలు—ఈయౌవనోద్వేగం—యీచిత్తక్షోభ......నే నెక్కడికి పోతున్నానూ? ఏమయిపోతున్నానూ? (గుండెలు పిసుక్కుంటూ) ఇదిధర్మవికాసమా, దావానలజ్వాలా

విజృంభణమా? పాపికొండల సంఘటన యేమి? వాటి ఆశలూ ప్రతీక్షలూ యేమయిపోవాలి? నేటి యీవిలయాని కవధి యేమిటి?—(నిదానించి)— ఛీ! అప్పుడా దాస్యగ్రహం యేమిటి, యిప్పుడీ ఉద్వేగం యేమిటి? (తూలిపడుతూ వెళ్లి పక్కగా వున్న తిన్నెమీద కూచుని, జలదరించు కుంటూ) శ్శివోహం...శ్శివోహం...శ్శివోహమ్మ్.....(కళ్లు మూసుకుంటాడు)

పదిహేనో రంగం

చిత్రాంగి నగరు.

సాయంత్రం యేడెనిమిది గడియల పొద్దువేళ. పూలతోటలోకి చూస్తూ ఉత్తరపు వసారాలో, కిటికీదగ్గిర నుంచుని వుంటుందిచిలక. నెమిలి వన్నె పావురంతో ఆడుకుంటూ, గోడకి ఆనుకుని ఉత్తరాభిముఖంగా రత్నకంబళీమీద కూచుని వుంటుంది చిత్రాంగి.

చిత్రాంగి—(గునుస్తూ పావురంతో) నీకు బొజ్జ నిండింది. యిక వొక్క క్షణ మయినా యింటిపట్టున వుండవు. మళ్లీ దీపాలు పెట్టాకే నీదర్శనం. రాజమహేంద్రపురం నీళ్లు నీకు బాగా వొంటబట్టాయి. నాపూసే అక్కర్లేకపోతోంది నీకు. మీఅమ్మని చూడూ, వొక్క క్షణ మయినా నన్ను విడిచి వుంటోందా?

చిలక—(వెనక్కి చూస్తూ) దాని వయస్సు మళ్లిపోయింది కదా, యిక యెక్కడికి వెడుతుంది తల్లీ?

చిత్రాంగి—(పావురంతో) మరి నాకు? నేనూ నీలాగే నవయౌవనంలో వున్నాను కదా, నన్ను విడిచివెడుతూ వుంటావా? నేనక్కర్లే దూ

నీకూ? మొన్నటిదాకా సన్న్యాసిగా చేసిన వెళ్ళి యోగులున్నాం? ఇన్నేళ్లవరు మాట్లాడకూడా యెలాగా?

చిలక—(వెనక్కి చూస్తూ) ఎవరో దీన్నే వచ్చి మాట్లాడిస్తున్నవా లేకుంటే ఇకనే మాట్లాడిసింది కేమో? "యెవరో!"

చిత్రాంగి—(పావురంతో) అవునా? అలా చేశావా! ... నువ్వంతే నాసవ్వు కావాలా! నీకు క్రొత్తవాళ్ళు ఎవ్వరూ. నీవడిగే వాడేము యింది.

చిలక—(వెనక్కి చూస్తూ) ఆకూ ఇంక యెవరో పాకూపుంగా వుంటోందో చూద్దాం లేమా తల్లీ?

చిత్రాంగి—(పావురంతో) అవునవును. నీకూ ఇంతలో యేమిటో క్రొత్త మాధుర్యం పుట్టి నన్ను ఘుష్కాలని చేసేస్తోంది. అది నాని నేర్పవూ!

చిలక—(వెనక్కి చూస్తూ) మీకసు నేర్పడానికే అది బాగా సాధన చేసుకుంటోంది, తొందరపడకండి తల్లీ!

చిత్రాంగి—(పావురంతో) నిన్న కాక మొన్న పుట్టావు, యిరవై యేళ్లు నిండిన నాకు గురువుగారి వయిపోతావు. అన్నానా?—(ముద్దు పెట్టుకుని నవ్వుతూ) అవునా? (దాని కళ్లల్లోకి గంభీరంగా చూసి రొమ్ముకి అదుముకుని) ఎటు చూసినా నువ్వేనయ్యం. వారి నగరికి వెడుతున్నావుట. వారి లాలనభాగ్యం అనుభవిస్తున్నావుట. వారి పావురంతో ఇరకట్టుకున్నావుట ఏం? కట్టుకున్నావా?

చిలక—(చేతులు చాపుకుని చిత్రాంగికేసి వస్తూ అత్రంగా) ఏమమ్మా, సారంగధరులు—సారంగధరులు—(ఆగ్రోక్తి)

చిత్రాంగి—(ఆశ్చర్యంగా) ఏమిటీ? (పావురం విడిచిపెట్టేసి లేచి) దయచేస్తున్నారా?

చిలక—(కిటికీకేసి చూపిస్తూ) తొరగా—తొరగా—(పొదివిపట్టుకుని చిత్రాంగిని కిటికీ దగ్గిరికి తీసుకువెడుతుంది)

చిత్రాంగి—(పొంగిపోతూ కిటికీలోనుంచి చూసి. మళ్లీ అంతలో కుంగి పోతూ తటాలున వెనక్కి వస్తుతూ) శివశివా! ఏమ్మాటకని విడిచిపెట్ట లేదు కదే! (గోడకి చేరబడుతుంది)

చిలక—(చిత్రాంగిని పట్టుకుని లాలనగా) అది పోనీండి తల్లీ, మూడేళ్లకి మళ్లీ యువాళ దర్శనం, వొక్కమాటు కళ్లనిండా చూసుకోండి అమ్మా!

ఇద్దరూ వెళ్ళి కిటికీదగ్గిర పరాసగా నుంచుంటారు. చిలక, మందహాసం చేస్తూ చిత్రాంగికేసీ కిటికీకేసీ విడిచివిడిచి చూస్తూ వుంటుంది. చిత్రాంగి మొగం వికసిస్తుంది.

చిలక—అనడిక చూడండి తల్లీ! మనస్సు చెదిరిపోవడం లేదూ?

చిత్రాంగి—(అవునన్నట్టు చిలకకేసి మురుస్తూ చూసి మళ్లీ కిటికీలోకి చూస్తుంది)

చిలక—ఆచెట్టు చాటయినట్టుంది, యిలా రండి తల్లీ యిక్కడికి బాగా కనపడుతున్నారు.

ఇద్దరూ స్థానాలు మారతారు.

చిత్రాంగి—అధనుర్బాణా లేమిటే! అవెందుకే?

చిలక—నేను చెప్పాలా అమ్మా? ప్రేమోన్మాదంతో కుమిలిపోతూ వున్న వొకానొక త్రిభువనసుందరికి మళ్లీ సాక్షాత్కరించేటప్పుడు మన్మథుడు తన శరశరాసనాలు విడిచి వస్తాడా?

చిత్రాంగి—(మురిసిపోయి, నునుసిగ్గుతో చిలక బుగ్గమీద ఇట్టే అని, మళ్లీ కిటికీలోకి చూస్తుంది)

చిలక—పూవుటీరం అడ్డం వచ్చినట్టుంది, యిలారండి అమ్మా!

మళ్లీ యిద్దరూ మారతారు.

చిత్రాంగి—ఇలా చూస్తున్నారు, కదూ?

చిలక—అవును తల్లీ? (కిటికీలోకి చూస్తూ చప్పట్లు కొడుతుంది)

చిత్రాంగి—(చిలక చేతులు పట్టుకొని) కని. కనిగా నున్నావు, వింటాడే, నాకు చెప్పు. సువా!

చిలక—ఇంక చూస్తూనే వున్నాను, చూడండే పల్లీ!

చిత్రాంగి—(చూస్తుంది)

చిలక—కొంచెం వికసించిన తామరపువ్వులాగ ఎంత మనోహరంగా వుందో ఆ మొగం!......అయితేనూ, (చిత్రాంగిని బుజం తట్టి గంభీరంగా చూస్తూ) చంద్రకిరణాలకి తామరపువ్వు వికసించడం యెక్కడైనా కద్దా పల్లీ!

చిత్రాంగి—(చిలక బుగ్గమీద పొడుస్తుంది)

చిలక—అదుగో. అదిగో, వోరచూపులు చూస్తున్నారు, చూడండి.

చిత్రాంగి—సొజంగి పువ్వులకోసమే ఆచూపు, మనకోసమా? అదిగో, అది తుసిమి చేతి కచ్చు స్వాయాగ్రహం తీసుకుపోతోంది.

చిలక—అవునవును. (ఆత్రంగా) కాదు కాదు.

చిత్రాంగి—కాదు, నిజమే, మళ్లీ ఆగారు. మళ్లీ చూస్తున్నారు.

చిలక—(ఆత్రంగా) అయ్యవారు కూడా చూస్తున్నారు, (కిటికీకి, తానొక వేపుకి తప్పుకుంటూ, చిత్రాంగిని రెండో వేపు తోస్తూ) తప్పుకోండి, తప్పుకోండి.

ఇద్దరూ వొక్క క్షణం యెడంగా వున్నాక, చిలక తొంగి చూస్తుంది.

చిలక—మళ్లీ బయలుదేరారు, రండి.

ఇద్దరూ చూస్తారు

చిత్రాంగి—ఆనడకలో యెంత భేదం వుందో చూడూ. ఆమూర్తి మంతంలోకూడా యెంత వారకనపడుతోందో—మదగజమూ, గుంటనక్క—(అర్థోక్తి)

చిలక—అంతే అంతే, ఉండుండి మదగజానికి హఠాత్తుగా రోషం వస్తుంది. అప్పుడు గుంటనక్క వొక్క కాలికిందికేనా చాలదు.

చిత్రాంగి—ఎప్పటి మాటా?

చిలక—అది తెలిస్తే మనకీ ఆందోళన: కాని (చిత్రాంగి గడ్డం పుణుకుతూ) యీ కోరిక నెరవేరుతుంది తల్లీ! బెంగవద్దు నాకూనా!

చిత్రాంగి (చిలక రెండుచేతులూ పట్టుకుని) నేను చేసుకున్న పాపం కాకపోతే, ధార్యాగ్రహం బిడ్డలతండ్రి అయి కులకడ మేమిటి, గృహ రాజు బ్రహ్మచారిగానే వుండిపోవడం యేమిటి?

చిలక—(చూస్తూ వూరుకుంటుంది)

చిత్రాంగి—నామీదే ప్రీతి పుట్టలే దనుకోనా, ఆడ వంటేనే వారి కింకా అర్థం కాలే దనుకోనా? పోనీ, అది సిగ్గంటావా, నిర్లిప్తత అంటావా?

చిలక—నిర్లిప్తులు కావడానికి వారేం ఋషులా తల్లీ! మొగ రాజుకి సిగ్గంటే మాత్రం యేమిటీ?

చిత్రాంగి—మరి యిదంతా యేమి టంటావూ?

చిలక—నిగ్రహమూ, దానికంటే యెక్కువగా గాంభీర్యమూ వారికి సహజా లయి వుంటాయి. ఆపైని, తండ్రిగారి దౌర్జన్యం—(అర్ధోక్తి)

చిత్రాంగి—తండ్రి. (పక్కకి చూస్తూ, రోషంగా) తండ్రిట తండ్రి, యముడు.

తెరలో

చిలకా!

చిలక—(తొంగిచూసి చూస్తూ) ఆ, రావమ్మా, ..

వగర్చుకుంటూ రుక్కు వస్తుంది.

చిత్రాంగి—(ఆదుర్దాగా) ఆవగర్పేమిటే? ఏం జరిగిందే!

చిలక—(రుక్కుతో) పరుగుపరుగున వచ్చావా? ఏదేనా విడ్డూరం—(అర్ధోక్తి)

రుక్కు—విడ్డూరమే, కాకేం?

చిత్రాంగి—ఆపత్తా?

రుక్కు—ఆపత్తు కాదమ్మా సంపత్తే.

చిలక—అయితే, ముందు ముక్తాయి చెయ్యి, తరువాత సావకాశంగా వివరాలు చెప్పవచ్చు.

రుక్కు—మహారాజు...... పోతూ...... పుండలేశ్వరుల కొమార్తకూ...... సారంగధరులవారికీ ...... వేటసమయం ...... సంధానం—(ఆర్ద్రోక్తి)

చిత్రాంగి—(నిర్విణ్ణ అయి చిలకకేసి చూస్తూ) ఆ!

చిలక—సరే, సంధానం కల్పించావు. తరవాతా?

రుక్కు—అయిద్దరూ పందివేటలో............ తారసిల్లి......కలియబడి......పుమ్మడిగా పందిని పొడిచి......చివరికి......చెల్లాయిలాటంటే—(ఆర్ద్రోక్తి)

చిత్రాంగి—(గుండెలమీద చెయ్యి వేసుకుని చిలకతో) అమ్మయ్యో!

చిలక— మరే మనుకున్నారు తల్లీ?

రుక్కు—అన్నయ్యగారూ అంటూ......(ఆర్ద్రోక్తి)

చిత్రాంగి—బతికాం. ఇక చాలు. (రుక్కు భుజాలు తట్టుతూ) వెళ్లి శ్రమతీర్చుకో పాపం.

రుక్కు వెళ్లిపోతుంది.

చిలక—ఇది గొప్ప శుభసూచన.

చిత్రాంగి—మరి పర్యవసానం?

చిలక—(చిత్రాంగి గడ్డం పట్టుకుని బతిమాలుతూ) తొందరపడకండి తల్లీ! నేను కనక బతికి వుంటే, యీగడువులోపల మీయిద్దర్నీ కలిపితీర తాను మాఅమ్మా!

తెరలో.

చిలకా!

చిలక—(గుమ్మంకేసి చూస్తూ) ఆ, రావచ్చు.

కొంచెం వగర్పుతో రుక్కు మళ్లీ వస్తుంది.

రుక్కు—(వస్తూనే) మహారాణీ పరిచారిక......గౌరి......వచ్చి (ఆర్ద్రోక్తి)

చిత్రాంగి—(ఆశ్చర్యంతో) గౌరా! (చిలకతో) ఏమిటే!

చిలక—(రుక్కుతో) ఒక్కర్తేనా!

రుక్కు—మరో నలుగుర్ని... వెంటపెట్టుకుని.....పెద్ద కానుకలు —(అర్థోక్తి)

చిత్రాంగి—(చిలకతో) కానుకలా!

చిలక—నిలాగు కూర్చోండి తల్లీ! (చిత్రాంగిని తీసుకెళ్ళి సింహాసనీమీద కూర్చోపెడుతూ రుక్కుతో) తీసుకురావే.

చిత్రాంగి బాలీసుకి చేరబడి కూచుంటుంది. రుక్కు, గౌరినీ మరో నలుగురు పరిచారికలనూ తీసుకువస్తుంది. వచ్చినవాళ్ళందరూ పసుపు కుంకుమలూ, ఫలపుష్పాలూ, నూతనవస్త్రాలూ వుంచిన పళ్ళేలు చిత్రాంగి సమీపంగా వుంచి చేతులతో నేలఅంటి కళ్ళకద్దుకుని చేతులుకట్టుకుని నుంచుంటారు.

గౌరి—(చిత్రాంగితో) ఒక గొప్పపనివాడు తన నేర్పంతా చూపిస్తూ ఆరు పట్టుచీరలు నేసి తెచ్చి మహారాణీవారికి సమర్పించుకున్నాడు. (అంజలి బంధంతో పళ్ళెంలో వున్న చీరలు చూపిస్తూ) వాటిలో యివి మేలిరకం. శుభాశీస్సులతో సంవత్సరాది కానుకగా తమకు పంపించారమ్మా మాఅమ్మ.

చిలక—మహాప్రసాదం

చిత్రాంగి—మహాప్రసాదంగా శిరసావహించానని వారితో విన్నవించు. (ఆచీరల్లో వొకటి చేత పుచ్చుకుని) కళ్ళకద్దుకుని ధరించుకుంటాననిన్నీ విన్నవించు. మరిన్నీ, యిప్పుడే దర్శనం చేసుకుని పాదసేవ చేసుకుంటానని కూడా మనవిచెయ్యి.

గౌరి—(అంజలిబంధంతో) చిత్తం అమ్మా!

చిత్రాంగి—చిలకా!

చిలక—చిత్తం అమ్మా!

సుకన్య పళ్లెంతో తాంబూలాలు తెస్తుంది. చిలక అవి వాళ్ళిద్దరికీ మహారాణి దాసీలు తెస్తుంది.

గౌరి—(మోదుకోలుతో) సెలవిప్పించండి అమ్మా!

చిత్రాంగి—మంచిది.

గౌరి, తక్కిన వాళ్ళూ మళ్ళీ యథాప్రకారంగా నమస్కారాలు చేసి, వెనక్కి వెనక్కి తగ్గుతూ వెళ్ళిపోతారు.

చిలక—(సుకన్యతో) పర్యాసం చేసుకుంటూ వాళ్ళు తెచ్చిన కానుకలనీ, ప్రసాదాలనీ పంపి మహారాణీకి వర్తమానం పంపు.

సుకన్య—మంచిదమ్మా. (వెళ్ళిపోతుంది)

చిత్రాంగి—(చిలకతో) మహారాణీ వుద్దేశం యేమిటంటావే? మన సంగతి గుర్తించివుంటారా వారు?

చిలక—అలా అనుకోడానికి వీలులేదు తల్లీ! ఎవర్నీ ద్వేషించకపోవడమూ, భర్తగారిని త్రికరణాలా అనుసరించడమూ వారి ప్రవృత్తి. జన్మాల దీవిలో వున్నప్పుడే వారిని గురించి మనం యెన్ని కథలు వినలేదూ?

చిత్రాంగి—(చూసిచూసి డగ్గుత్తికతో) నేను పాపాత్మురాలిని.

చిలక—(చిత్రాంగిని పట్టుకుని లాలిస్తూ) అలా అనుకోవద్దు తల్లీ!

చిత్రాంగి—(రెండుచేతులతోనూ మొగం కప్పుకుని దుఃఖిస్తూ) ఎప్పటికయినా ఆమహాయిల్లాలికి కోడల్ని కాగలనో లేనో!

చిలక—(చిత్రాంగి చేతులు తప్పించి తన చెంగుతో ఆమె కళ్లు తుడుస్తూ) దుఃఖించవద్దు. మీకోరిక తప్పకుండా నెరవేరుతుంది. మహారాణీ మిమ్మల్ని కన్నకూతురు కంటేనూ యెక్కువగా చూసుకుంటారు, నామాట నమ్మండి.

చిత్రాంగి—నీమాట నమ్ముకునే నేను బతికి వున్నాను. "అత్తయ్యగారూ" అని నోరారా పిలుస్తూ వారి పాదా లెప్పుడు సేవించుకుంటానో—(తానూ కూడా తనకళ్లు తుడుచుకుంటుంది)

చిలక—ఈవసంతంలోనే మహారాణీ అగ్నిష్ఠ పుడుతుంది. తప్పకుండా పుడుతుంది. ధైర్యంగా వుండండి అమ్మా!

చిత్రాంగి—(తెస్తుంది)

చిలక—చీర ధరించండి. మహారాణీ ఆశీర్వచనాలు కూడా సంపాదించుకుని వద్దాము.

చిత్రాంగి—మరి పోల్నాటి రాజపుత్రిక కథ వినవద్దూ!

చిలక—విందువుగాని, విందువుగాని. ప్రొద్దువేళ కావస్తోంది, మనం మహారాణీ సన్నిధికి త్వరగా వెళ్ళాలి. అక్కడ స్నానం చేస్తూ వినవచ్చు సావకాశంగా.

చిత్రాంగి—అయితే, వారికెవరో కొను ఇచ్చిన చీర కట్టుకుంటా.

చిత్రాంగి సందుక లోపలికి వెడుతుంది. పరియేరి వొక చీరా రైకా పుచ్చుకొని చిలక తనవెంట వెడుతుంది.

పదహారోరంగం

రాజరాజు నగరు.

జాముపొద్దున్నర పొద్దుంది. రాజరాజు బాలీసుకి ఆనుకునీ, ఎదట, మహారుద్రయ్య, మంచెమీద కూచునీ వున్నారు.

రాజరాజు—అప్పటి మాట మా సుకుందాం, యోగ్యా క్షేమిమా ముందే తగ్గించకండి మీరు. ఈయెడమొగాలూ పెడమొగాలూ మధ్యకంటే, మహారణ్యాలలో క్రూరమృగాల మధ్య వుండడమే వుల్లాసంగా వుంటుంది నాకు.

మహారుద్రయ్య—నామనవి ఏమిటంటే—(అర్థోక్తి)

రాజరాజు—జక్కులదేవి రాణీగారు తరఫుగా సమ్మతిస్తున్నామంటే కాదూ మీరు చెప్పబోయేదీ?

మహారుద్రయ్య—అవును మహాప్రభూ!

రాజరాజు—వచ్చి ప్రయోజనం? ఆవిడగారు మొహం కనబడీ కనబడనట్లు తలుపుచాటున నుంచుని వుండడమూ—అదేనా, యే నాలుగు దినాలకొకనాటో గాని అనుగ్రహించకపోవడమూ, అప్పటికయినా. యేమడిగినా అక్షరం కదలీకపోకుండా నోట గొణక్కోవడమూ, దానిమీద దాదీ అంకుసని, చిలవలూ పలవలూ పెంచి ఆసంగతి నాకు చెప్పడమూ—ఇదే కాదూ సౌభాగ్యం!

మహారుద్రయ్య—అందుకు ప్రతీనియమమూ ఉల్లంఘించలేకపోవడమే—(అర్థోక్తి).

రాజరాజు—ఏకాంతమైతే ప్రతీ. ఏమంటే యేం చెడిపోతుందో అని మనకీ భయమే. పోనీ, అలాగే కానివ్వండి! ఇక మనం ఏళ్లోవుంటే వారికిం దేమిటి, అడివిలో వుంటే లేకపోలం దేమిటట!

మహారుద్రయ్య—మన పక్షంగా చూస్తే అంతే కావచ్చు; గాని వారి పక్షంగా చూస్తే—(అర్థోక్తి)

రాజరాజు—అబ్బా! మీధోరణే మీదండీ. పోనీ, పంధ్రం దినాలలో కాదు, నాలుగైదు దినాలలో తిరిగివస్తాం, సరా?

మహారుద్రయ్య—చిత్తం చిత్తం, నాకు సంతుష్టి అయింది. అలా యేర్పాట్లు చేయిస్తాను.

రాజరాజు—చిట్టెని రప్పించండి.

మహారుద్రయ్య—చిత్తం. (ద్వారపాలికకేసి చూస్తూ) చిట్టి.

రాజరాజు—మల్లప్ప కట్టుదిట్టంగా వుండగలడు కాదూ?

మహారుద్రయ్య—సందేహమేం? నీటిలో కూడా వాడు జాడలు తియ్యగలడు మహాప్రభూ!

చిట్టి వస్తుంది.

రాజరాజు—చిట్టీ!

చిట్టి—సెలవిప్పించండి మహాప్రభూ!

రాజరాజు—జక్కులదేవి గారింకా విస్మయమై నువ్వతిజాగ్రత్తగా వుండాలి. వారి సేవలో యేమాత్రం లోటు వచ్చినా మాట దక్కదు సుమా.

చిట్టి—చిత్తం, జాగ్రత్తగానే సేవించుకుంటాను మహాప్రభూ!

రాజరాజు—అంచెగుర్రాలు తెల్లగా వుంచనే వుంటాయి కనక, మన్యం నుంచి కూడా తామరపువ్వులూ కలువపువ్వులూ వస్తూ వుంటాయి. అలా అని యిక్కడ యేర్పాట్లు తగ్గించడానికి వీలులేదు సుమా.

చిట్టి—చిత్తం చిత్తం.

రాజరాజు—పెద్దరాణీగారి విషయంలోకూడా నువ్వెంత శ్రద్ధగానే వుండాలి, జ్ఞాపకం......!

చిట్టి—ఉంది మహాప్రభూ! వారినీ భక్తిశ్రద్ధలతో సేవించుకుంటూ వుంటాను.

రాజరాజు—కన్నెరికానీ, శేషశాయీ, రంగనాయకా......!

చిట్టి—వచ్చి సిద్ధంగా వున్నారు మహాప్రభూ!

ద్వారపాలిక—(రాజుతో) మహామంత్రిగారు—(అర్ధోక్తి)

రాజరాజు—రప్పించు. (చిట్టితో) దర్శనానికి వస్తున్నానని మహారాణీకి వర్తమానించు.

చిట్టి—చిత్తం (వెళ్లిపోతుంది)

మహారుద్రయ్య—మనం తిరిగి యెప్పుడు వస్తామో అది చిట్టిపీరన్నగారికి—(అర్ధోక్తి)

రాజరాజు—ఎందుకూ చెప్పడం! మనొకరికి మాత్రం యెందుకు తెలియనివ్వాలి?

మహారుద్రయ్య—అదీ కావలసింది, చిత్తం చిత్తం.

చిట్టిపీరన్న వచ్చి, రాజు అంగుళిప్రదేశం చెయ్యగా, ఎదట మండెమీద కూచుంటాడు.

రాజరాజు—(చిట్టిపీరన్నతో) నిన్న మనం అనుకున్న వన్నీ అలా చేయించారా?

చిట్టెవీరన్న—అవన్నీ పరిష్కారం అయిపోయాయి మహాప్రభూ!

రాజరాజు—నారాయణభట్టు గారు కనిపించారా?

చిట్టెవీరన్న—చిత్తం, వారి దర్శనం చేసుకునే వస్తున్నాను.

ద్వారపాలిక—తమ్ముడుగారూ, అబ్బాయిగారూ—(అర్థోక్తి)

రాజరాజు—తోడితే,

చిట్టెవీరన్న—వేములవాడ భీమకవిగారు దయచేసి వున్నారు మహాప్రభూ!

రాజరాజు—సంగతేమిటో తెలిసిందా?

చిట్టెవీరన్న—వారింకా యీ ప్రాంతానే సంచారం సాగిస్తున్నారు. ఇంతలో, నాలుగు దినాలకింద భట్టారకులవారి వ్యాధి ప్రకోపించినట్టు తెలిసి, వారిని చూస్తామనీ, ఏలినవారి దర్శనం కూడా—(అర్థోక్తి)

రాజరాజు—చాలా సంతోషం. ప్రయాణపు తొందరలో వుండిపోయానని వారికి విన్నవించండి. వారికి ఆస్థానమర్యాద లన్నీ సరిగా జరిపిస్తూ వుండండి మీరు. నేను తిరిగి రాగానే దర్శనం చేసుకుంటాము.

చిట్టెవీరన్న—చిత్తం.

రాజరాజు—విడిది...

చిట్టెవీరన్న—భట్టారకులవారి కోరిక చొప్పున వారి భవనంలోనే విడియించాను. పాలకీ, పరివారమూ కూడా యేర్పాటు చేయించాను మహాప్రభూ!

రాజరాజు—ఉద్ధృతం తగ్గి, భట్టారకులవారు భీమకవిగారితో సరిగా మాట్లాడుతున్నా రన్నమాటే కదూ?

చిట్టెవీరన్న—నీరసం తప్ప వారికిప్పు డేమీ బాధలు లేవు మహాప్రభూ! ఉన్మాదలక్షణాలు కూడా దినాని కేగడియో రెండుగడియలో తప్ప—(అర్థోక్తి)

రాజరాజు—భీమకవిగారి సాన్నిధ్యం వారికి స్వాస్థ్యం కలిగించవచ్చు. నా వుద్దేశం కవిగారికి విన్నవించండి.

చిట్టెవీరన్న—నారాయణభట్టుగారున్నూ యీమాటే సెలవిచ్చారు. తమ సెలవున్నూ విన్నవించి కవిగారిని మళ్లీ ప్రార్థిస్తాను నేను.

రాజరాజు——నా అభిప్రాయం....(ప్రశ్నార్థకంగా చూస్తాడు)

చిట్టివీరన్న——బోధపడింది మహాప్రభూ!

మహాసుద్రయ్య——(చిట్టివీరన్నతో) భీమకవిగారి సాన్నిధ్యంవల్ల, భట్టారకులవారికి, స్వాస్థ్యం కలగడమే కాక, శపథానికి సంబంధించిన పట్టు దల——(అర్థోక్తి)

చిట్టివీరన్న......తెలిసింది.

విజయాదిత్యుడూ సారంగధరుడూ వస్తారు. రాజు వాళ్ళి ద్దర్నీ తనకి దగ్గరగా కూచోబెట్టుకుంటాడు.

రాజరాజు——(చిట్టివీరన్నతో) నేను వచ్చేలోపున తొందర లేమయినా వస్తే తమ్ముడు సవరిస్తాడూ. (విజయాదిత్యుడికేసి చూస్తాడు)

విజయాదిత్యుడు——చిత్తం.

చిట్టివీరన్న——(విజయాదిత్యుడికేసి చూస్తూ) చిత్తం.

రాజరాజు——(సారంగధరుడితో) నాయనా!

సారంగధరుడు——చిత్తం, బాబయ్యా!

రాజరాజు——భట్టారకులవారిని మరిచిపోవద్దు సుమా.

సారంగధరుడు——మరిచిపోను బాబయ్యా, త్రికాలాలయందూ వారిని సేవించుకుంటూ వుంటాను.

రాజరాజు——నీ సేవలే వారికి జీవగర్ర. వారి స్వాస్థ్యమే నీకు రక్షకం.

సారంగధరుడు——అది యెరుగుదును బాబయ్యా. అప్రమత్తుణ్ణయి వుంటాను.

రాజరాజు——చూడూ, వేములవాడ భీమకవిగారు దయచేసి వున్నారుట. సేవించుకుంటూ వుండూ.

సారంగధరుడు——చిత్తం, సేవించుకుంటాను బాబయ్యా!

చిట్టివీరన్న——(సారంగధరుడితో) భట్టారకులవారి భవనంలోనే వారి విడిది యేర్పాటయి వుంది, ప్రభూ!

సారంగధరుడు——మరీ సంతోషం.

రాజరాజు—(విజయాదిత్యుడితో) బాబ్బాయీ నువ్వూ వెంటనే వొక మాటు వెళ్లి కవిగారి దర్శనం చేసుకోండి.

విజయాదిత్యుడు—చిత్తం అన్నయ్యా!

రాజరాజు—(ఇంకేమిటి అన్నట్టు చిట్టివీరన్న కేసి చూస్తాడు)

చిట్టివీరన్న—భీమవరంలో తటాకనిర్మాణమూ, ద్రాక్షారామసప్తగోదావరిలో కల్యాణమంటపనిర్మాణమూ పూర్తి అయినట్టు వార్తలు వచ్చాయి మహాప్రభూ! పావులూరి మల్లన్నగారిని వెళ్లి పరీక్షణ చేసేటట్టు ఏర్పాట్లు చేశాను.

రాజరాజు—ప్రతిష్ఠ యేర్పాట్లున్నూ సాగించండి.

చిట్టి వస్తుంది.

చిట్టివీరన్న—పున్నమి వెళ్లిన పంచమినాడు మంచి ముహూర్తం వుందంటున్నారు సిద్ధాంతులు.

రాజరాజు—(మహారుద్రయ్యకేసి చూస్తూ) పున్నమి వెళ్లిన పంచమి—?

మహారుద్రయ్య—వ్యవధి చాలు మహాప్రభూ!

రాజరాజు—(చిట్టివీరన్న కేసి చూస్తాడు)

చిట్టివీరన్న—చిత్తం, ఆముహూర్తమే స్థిరపరిస్తాను.

రాజరాజు—(చిట్టికేసి చూస్తాడు)

చిట్టి—వేంచెయ్యవచ్చు మహాప్రభూ!

రాజరాజు చిట్టివీరన్న కేసీ, నారంగధరుడి కేసీ, విజయాదిత్యుడి కేసీ వరసగా చూస్తాడు. లేచి నమ్రులై "సెలవు" అని చెప్పి వారు వెళ్ళిపోతారు.

రాజరాజు—(చిట్టితో) అన్నపూర్ణ వెళ్లిన పని—?

చిట్టి—అయింది మహాప్రభూ!

రాజరాజు—(మహారుద్రయ్యతో) రాత్రి నిలవడం యెక్కడా?

మహారుద్రయ్య—మహానంది కొండకింద యిసకతిప్పమీద గుడారాలు వేయించాను. ప్రభూ!

రాజరాజు—పట్టిసం కొండమీద భద్రకాళీ అమ్మవారిని సేవించుకునే వెడతాం కాదూ?

మహారుద్రయ్య—అదిన్నీ యేర్పాటు చేయించాను మహాప్రభూ!

రాజరాజు—(చిట్టికేసి చూస్తాడు)

చిట్టి—పాలకీ సిద్ధంగా వుంది మహాప్రభూ!

రాజరాజు—మహారాణీ దర్శనాని కివాళే నడిచే వెడతాను.

చిట్టి—చిత్తం.

రాజరాజు—నువ్వు పానీయం సిద్ధపరిచి వుండు.

చిట్టి—చిత్తం. (వెళ్లిపోతుంది)

రాజరాజు—(మహారుద్రయ్యతో) పోలవరం వార్త వెళ్లిందా?

మహారుద్రయ్య—ఇలా పోలవరం వార్త వెళ్లింది, అలా దేవీపట్నం నుంచి విన్నపం వచ్చింది, యేమి చెయ్యడానికీ—(అర్థోక్తి)

రాజరాజు— చెయ్యడాని కేం వుందీ, యీజమిలిప్రస్తావల అనుభవం మన కిక అవశ్యంభావే కదా, కానివ్వండీ.

మహారుద్రయ్య—(చిరునవ్వుతో) చిత్తం, వెళ్లిఆయేర్పాటు చేయిస్తాను.

రాజరాజు చిట్టి వెళ్లిన వేపుకీ, మహారుద్రయ్య మరో వేపుకీ వెళ్లిపోతారు.

పదిహేడో రంగం

రత్నాంగి నగరిలో సారంగధరుడి వాసగృహం. అప్పటికి జామున్నర పొద్దుంది. ఆంధ్రమహాభారతం ఆదిపర్వం చదువుకుంటూ, సారంగధరుడు పడకకుర్చీలో వాలి వుంటాడు.

సారంగధరుఁడు—"ఏను దాశరాజు కూఁతురఁ, దండ్రి నియోగంబున నిక్కార్యంబు ధర్మార్థంబు సేయుచుండుదు ననిన దాని యభినవరూప సౌందర్యంబులు దొల్లియు విని యెఱింగినవాఁడై యక్కోమలిం గామించి దాశరాజు కడకుం జని తన యభిప్రాయం బెఱింగించిన నతండును సంత సిల్లి శంతను నత్యంతభక్తిం బూజించి యిట్లనియె.

పుట్టినప్పుడె కన్యకఁ బోలునట్టి
వరున కిచ్చుట యిది లోకవర్తనంబు
వసుమతీనాథ నీయట్టి వరున కిచ్చి
ధన్యులమె గామె యిక్కన్య గద్ద పేర్మి.

అయినను నాడెందంబునం గలదానిం జెప్పెద నిక్కన్యక నీకు ధర్మపత్ని గా చేయునట్టి యిష్టంబు గలదేని నావేడినదాని నిమ్మనిన శంతనుండు దాని నీనగునేని యిచ్చెదఁ గానినాఁ డీనేర ననఁ నేది చెప్పు మనిన దాశరా జిట్లనియె.

భూపాల నీకు నిక్కోమలియందు బుట్టిన సుతుడు
నీపరోక్షంబున రాజు గావలె నెమ్మి నిట్లిగ
నోపుదే యనిన శంతనుఁడు గాంగేయు యువరాజుఁ దలఁచి
యాపలుకు దక్కఁగ నొండు వేఁడుము యిచ్చెద ననిన.

నాకొండెద్దియు నిష్టంబు లే దనిన విని యద్దాశరాజుచేతం బ్రతిహత మనోరథుండయి క్రమ్మరి వచ్చి శంతనుండు చింతాక్రాంతుం డయి సత్యవతిన్ దలంచుచు వీతకార్యావసరుండయి యున్న నొక్కనాఁడు గాంగేయుండు తండ్రి పాలికి వచ్చి యిట్లనియె.

భవదభిరక్షితక్షితికి బాధ యొనర్పఁగ నోపునట్టి శా
త్రవనివహంబు లేదు వసుధాప్రజ కెల్ల ననంతసంతతో
త్సవముల రాజు లెల్ల ననిశంబు విధేయులు నీకు నిట్టు మా
నవవృషభేంద్ర యేలొకొ మనఃపరితాపము బొంది యుండఁగన్.

అనిన విని పెద్దయుం బ్రొద్దు చింతించి శంతనుండు గొడుకున కిట్లనియె.

వినవయ్య యేక పుత్రుఁడు
ననపత్యుఁడు నొక్క కూప యను ధర్మవులన్
విని నీకుఁ గొడుకు పుత్రుల
ననఘా! పదియుంగ నిష్ట మయినది నాకున్.
జనవినుత ! యగ్నిహోత్రం
బును సంతానమును వేదములు మూఁడు దెగి గా
జన దుత్తమవంశజులకు
ననిరి మహాధర్మనిపుణు లైన మునీంద్రుల్.
నీవస్త్రశస్త్రవిద్యా
కోవిదుఁడవు రణములందు క్రూరుఁడ వరిని
ద్రావణ సాహసికుఁడవు
గావున నీయునికి నమ్మఁగా నోప నెడన్.
బహుపుత్త్రార్థంబు యత్నంబు సేయవలయు వివాహంబయ్యెద—"

అడవిలో, నదిలో, రేవుపడవ నడిపే పల్లెపిల్లను చూశాటప్పటికి మనస్సు చెదిరిపోయింది. నగరిలో, దేవాంశవల్లజన్మించిన దేవవ్రతులవారిని చూశాటప్పటికి "ఉంటాడో వూడిపోతాడో" అని అపనమ్మకం కలిగిపోయింది. మహాధర్మనిపుణులైన మునీంద్రులు, ఇలాంటి సంఘటన త్రికాలాలలోనూ ఎప్పుడయినా రావచ్చు నని వూహించి, అది గొప్ప ధర్మసందేహం అయిపోగా, గోష్ఠిజరిపి తీవ్రపరిశోధనలు చేసి చివరికి మళ్లీ పెళ్లిచేసుకోవలసిన ఘట్టంగా స్థిరపరిచి ఆజ్ఞాపించివుంచారు. శంతనుమహారాజులుంగారికి, ఇది, విధాయకం అయిపోయింది.

ఔచిత్యం అక్కరలేదూ?......పోనీ, నిజంగా బహుపుత్రత్వమే ప్రధాన మయితే మరొక సుందరి పనికిరాదూ?......తరిచిచూడగా, యీ సంప్రదాయం వుత్తరోత్తరాభివృద్ధిగానే కనపడుతోంది. అక్కడ, యయాతి మహారాజులుంగారు, కొడుకు యౌవనం స్వీకరించి, ఆకొడుకును కన్న తల్లితోనే చిరకాలం క్రీడించారు. ఇక్కడ, శంతనుమహారాజులుంగారు పెళ్లియీడు వచ్చి వున్న యేకపుత్రుడికి శాశ్వతబ్రహ్మచర్యం అంటగట్టి

వారి పరమసుఖంగానే కొత్తపెళ్ళికూతుర్ని సంతోషింపజేస్తున్నారు. సరి, యిప్పుడు, నాయనగారు, మరో అడుగే ముందుకి వేశారు.

ఇది వంశాచారం అయిపోయిం దన్నమాట.........ఇది కాదు ......మన వంశచరిత్రలో నూటికి యిది మనకే సమన్వయిస్తోంది, మరో ఘట్టం గుర్తుచేసుకుందాం. (కొన్ని పుటలు తిరగవేసి)

" యాదవకులవిభుఁడగు శూరుఁ డను వాని
        తాత్మజాతల యందుఁ బెద్ద
దాని నసుముఖి ధవళాక్షి వసుదేవు
        చెలియలిఁ బృథ యను చెలువఁ బ్రీతి
ఘన మేనమామ నందనుఁ డపుత్రకుఁ డైన
        యాకుంతిభోజున కర్థితోడఁ
గూఁతుగా నిచ్చినఁ గోమలి యాతని
        యింటఁ దానుండి యనేక విప్ర
వరుల కతిథిజనులకు నవారితముగఁ
        దండ్రిపని నిష్టమృష్టాన్నదాన మొనరఁ
జేయుచున్న దుర్వాసుఁ డన్సిద్ధమునియు
        వచ్చె నతిథియై భోజనవాంఛఁ జేసి.

కుంతియు నమ్మునివరు కోరిన యాహారంబు పెట్టిన సంతుష్టుండై యమ్ముని వరుం డిట్లనియె నీమంత్రంబున నీ వెవ్వాని నొక్క వేల్పు నారాధించి తవ్వేల్పు నీకోరినయట్టి పుత్రకుల నిచ్చు నని యాపద్ధర్మంబుగా నొక్క దివ్యమంత్రంబుఁ బ్రసాదించి చనిన—"

ఎక్కడి కెక్కడికీ సంబంధం? కుంతీఅమ్మవారు భక్తిశ్రద్ధలతో సపర్యలు చెయ్యడమూ ధర్మంగానే వుంది. దుర్వాసులు ఆసేవలకు సంతుష్టులై ఆమెకి మంత్రోపదేశం చెయ్యడమూ వుచితంగానే వుంది, కాని యిదేమి వరమూ?.........కోరిన దేవతలు దిగి రావడమూ, కోరిన కొడుకుల నివ్వడమూనా..........ఈవింతవరాని కగత్యంయేమి వచ్చిందీ? ఇది కుంతీ అమ్మవారి కోరిక కాదే? ఆమె వరమే కోరుకోలేదే? దుర్వాసు లయినా

యోగదృష్టితో పరిశీలించి ఆమె యిలా ప్రవర్తిస్తున్నట్టు గమనించ లేదే? వారికి, అతిథులుగా, పరిశీలనకు వచ్చిన ఆశ్చర్యమయినా కలగలేదే! పైగా, కోరిన "భర్త" లభించడానికయినా కాదే యీ వరము? ఇది భర్తవల్ల కాక, పైవారివల్ల సంతానం కనమని ఆమెని ఆశీర్వదించినట్టయిందే? కాకు వచ్చినన్ని యింకా పెళ్ళి కాని కన్యకు యిలాంటి వరం దయ చెయ్యడం, శీలభంగం చేసుకో మని ఆమెని పురికొల్పడం కాదూ! దీని వల్లనే, ఆమె అప్పటికప్పుడే శీలభంగం చేసుకోనే చేసుకున్నదే?..... పోనీ, కుంతీఅమ్మవారి ప్రవృత్తి "సులభంగా శీలభంగం చేసుకునే మనిషి" అని గుర్తించడానికి కనువుగా వుండేదా? అదే నిజ మయితే దుర్వాసు డామె సేవలు తిరస్కరించవలెనే?

... ... ఆపద్ధర్మంగా గమనించేటట్టు యీవరం. ఏమిటీ ఆపద? కుంతీ అమ్మవారి కిప్పుడీ వరం అనుగ్రహించకపోతే తరవాత సంతానం కలగదా? ... ... యమాదులవల్ల ధర్మరాజాదుల జననం ఆపద గడపబెట్టడాని కయితే, పోని, భాస్కరులవారివల్ల కర్ణులవారి జననం యెందుకోసం అయినట్టూ? ... ... (విసుగ్గా) ఏమిటీ యీ ధోరణి యివాళ? క్షుభిత మయిపోయిన మనస్సు కుదుటపడుతుందా అని భారతం విప్పితే యిలాంటి సందేహపరంపర కలుగుతోం దేమీ? దీనివల్ల మనస్సు మరింత కలిగిపోవడం లేదూ?—(భారతం మూసేసి గుమ్మంకేసి చూస్తూ) ఎవరక్కడ?

ఒక పరిచారిక వస్తుంది.

పరిచారిక—నేనున్నాను బాబయ్యా!

సారంగధరుడు—గౌరిని పిలు.

పరిచారిక—చిత్తం బాబయ్యా!

పరిచారిక వెళ్ళిపోతుంది. సారంగధరుడు, భారతం, పక్కగా వున్న పీటమీద వుంచేసి ఆలోచిస్తూ వుంటాడు. ఇంతలో గౌరి వస్తుంది.

గౌరి—ఎందుకు బాబూ?

సారంగధరుడు—అమ్మగారి దర్శనం అవుతుందా?

గౌరి—తొందరగా కావాలా బాబూ!

సారంగధరుడు—వీలయితేనే.

గౌరి—ఇప్పుడు వీలు కాదు.

సారంగధరుడు—అలాగా?

గౌరి—చుక్కలదీవి రాణీగారు దయచేసివున్నారు బాబూ!

సారంగధరుడు—ఓహో, వారు దయచేసి వున్నారా?

గౌరి—బాబయ్య వేటకి వేంచేసినప్పట్నుంచీ, దినదినమూ, దయచేస్తూనే వున్నారు వారు. దయచెయ్యడమే కాదు, అమ్మగారిని విడిచి, పోపట్టాన తమ నగరికి వేంచెయ్యలేకుండా వున్నారు కూడానూ.

సారంగధరుడు—అంత ఐకమత్యంగా వుంటున్నారూ వారిద్దరూను? చాలా బాగుంది. పోనీ, నేను బుల్లిబాబయ్యగారి దర్శనానికి వెడతాను, నువ్వు అమ్మగారి సన్నిధికి వెళ్లు.

గౌరి—మంచిది బాబూ!

గౌరి బయలుదేరుతుంది.

సారంగధరుడు—చూడూ. అమ్మగారి దర్శనానికీ—(అర్ధోక్తి)

గౌరి—(ఆగి, వెనక్కి తిరిగి) ఏమిటి బాబూ?

సారంగధరుడు—అమ్మగారి దర్శనానికీ, ప్రత్యేకంగా కారణంయేమీ లేదు. ఒక్కమాటు దర్శనం చేసుకుని బయటికి వెడదామనుకున్నానంతే.

గౌరి—సరే బాబూ!

సారంగధరుడు—సుబుద్ధి అయ్యవారు కనపడి, వాహ్యాళికి వెళ్లడం తటస్థపడితే నేను రావడం కొంచెం ఆలస్యం కావచ్చు. కనక, వేళ కాగానే అమ్మగారిని ముందు భోజనం చెయ్యమని మనవిచెయ్యి.

గౌరి—అలాగే బాబూ. (వెళ్లిపోతుంది)

సారంగధరుడు—ఏమిటిదీ? దినదినమూ దయచేస్తున్నారా? దయచేసి యిక్కణ్ణుంచి వేంచెయ్యలేకపోతున్నారా? బాబయ్యగారు వేటకి వేంచేసినప్పణ్ణుంచీనా యిది? కారణం? అమ్మగారి పాదాల దగ్గిర కింద కూచుని,

విన్న, యేదో మాట్లాడుతూ వుండినవారు వారే అయివుంటారా? ఆవిన యానికి హేతువు? ఈనడమంత్రపు కల్లోలం తటస్థించి వుండకపోతే సావిత్రీ అమ్మవారిని కాక, అమ్మగారినే పూజించుకుంటూ వుందు రేమో వారు? అభ్యాదరాలు చూసుకని, సవతి అయినా అంత మురిసిపోతూ వుండిన అమ్మగారు, ఆమె కోడలే అయితే యెంత పొంగిపోతూవుండేవారో! (విసుగ్గా) ఊః! ఇదంతా గతజలసేతుబంధనమూ, అసంభవప్రతీక్షానూ. (నాలు గడుగులు వేసి, అంతలో ఆగి) బుల్లిబాబయ్యగారు రేపాటికే మొగ సాలకి వేంచేసి వుంటారేమోనే?......చూస్తాం.

వెళ్లిపోతాడు.

పద్దెనిమిదో రంగం

రాజరాజు నగరికి వెనకా, పశ్చిమప్రాకారానికి చేరి వున్న పూలతోట. అయిదుగడియల పొద్దు వేళ, సారంగధరుడు. మన స్తిమితం కోసం నడయా డుతూ వుంటాడు. స్నానం చేసి, పట్టుచీర ధరించి, పువ్వులకోసం వచ్చి, చిలక ఆతోటలోనే తిరుగుతూవుంటుంది. ఇద్దరూ వొక గొజ్జంగిచెట్టు దగ్గిర తారసపడతారు. ఆగొజ్జంగిచెట్టు చిటాచివర వొక పెద్దపుష్పం వుంటుంది. అది చూసి, ముగ్ధ అయి, పూలసజ్జ వొకచోట వుంచి, చిలక అది అందుకో డానికి రెండుమూడుమాట్లు సుతారంగా యెగురుతుంది. అసమయాన వస్తాడు సారంగధరుడు వెనకవేపుకి చిలకనుచూచి మొదట చకితుడయి, తరవాత ఆమె కేసి చూస్తూ నుంచుంటాడు.

సారంగధరుడు—(చూసిచూసి) ఏమీ, పుష్పం అందుకోటం లేదూ!

అదిపని చకితా, లజ్జితా అయి, నింపాదిగా సారంగధరుడి కేసి తిరిగి, యథాపూర్వంగా నమస్కరించి సాకూతంగా చూస్తూ వుంటుంది చిలక.

సారంగధరుడు—(ఒకసారి [illegible] చూసి, పటువు తెచ్చుకుని) పుష్పం అందుకోటం లేదూ!

చిలక—అందుకోలేమో. చివరికి అందుకుంటుంది మహాప్రభూ. మొదట కొంచెం శ్రమ అంతే.

సారంగధరుడు—కొంచెమేమిటి చాలా శ్రమపడ్డావు పాపం.

చిలక—మా అమ్మ శ్రమయేనట నా శ్రమ యేపాటిది మహాప్రభూ!

సారంగధరుడు—అవునవును. మీ అమ్మగారి శ్రమా గొప్పదే, నీ శ్రమా గొప్పదే, అందుకు తగ్గట్టు పుష్పమున్నూ గొప్పదే.

చిలక—గొప్పది కనకనే నన్ను లక్ష్యపెట్టడం లేదు మహాప్రభూ అది. (మళ్లీ సాకూతంగా చూస్తుంది)

సారంగధరుడు—ముళ్లడొంకలో యిరుక్కుపోయి వున్నది కదా, దానిమీద నీకంత ఆగ్రహం ధర్మమేనా?

చిలక—దాని పుట్టుకే ముళ్లడొంకలో కదా మహాప్రభూ, అది అంత కొమ్మెక్కి కూచోడం యేమి వింత!

సారంగధరుడు—పోనీ, నేను కొమ్మ వంచుతాను. నువ్వు పుష్పం అందుకో. (వంచుతాడు)

చిలక—(ఆకొమ్మ అందుకుని) ప్రభువులు మా శ్రమలో పాలుపుచ్చుకోడం చూస్తే, (కీగంట చూస్తూ) సావిత్రీఅమ్మవారు, మా అమ్మని తప్పకుండా. అనుగ్రహిస్తారని—(పువ్వు చిదిమి పరీక్షిస్తూ) ఇంత పెద్ద పుష్పం నేనెక్కడా చూడలేదు. మహాప్రభూ! ఈసంగతి వింటే మా అమ్మ పొంగిపోతారు. (సజ్జలో వుంచుతుంది)

సారంగధరుడు—(పరిశీలించి) ఆవొక్క పుష్పమే వుంది, చెట్టంతా గాలించినా మరి లేవు.

చిలక—ఇంకేంచమన్నా, సజ్జ నిండిపోయింది. చాలు మహాప్రభూ!

సారంగధరుడు—కావలసిందే అది కదా!

చిలక—అవును మహాప్రభూ!

సారంగధరుడు—మరి వెళ్లు.

చిలక—నేను వెళ్లి, మా అమ్మగారికి స్నానం చేయించి, పూజలో కూర్చోబెట్టి, మళ్లీ వస్తా నిప్పటికి సెలవిప్పించండి మహాప్రభూ!

సారంగధరుడు—ఇంకా స్నానం కాలేదా!

చిలక—నేనిలా వచ్చాను కదా, స్నానం యెలా అవుతుంది మహాప్రభూ? ఇదిగో వెడతాను, ఇక్కడే కదా నగరు—

చిత్రాంగి మేడమీద నుంచుని కనపడుతుంది.

చిలక—(చిత్రాంగిని చూపిస్తూ సారంగధరుడితో) అదుగో మా అమ్మ—

చకితుడై సారంగధరుడలా చూస్తాడు.

చిలక—నాకోసం కనిపెట్టుకుని వున్నారు సెలవు మహాప్రభూ!

జవాబుకోసం చూడకుండానే, మళ్లీ నమస్కరించి, సజ్జ అందుకుని బయలుదేరి, వొక పూవుటీరం మాటుచేసుకుని వుండి, సారంగధరుడి యింగితం కనిపెడుతూ వుంటుంది చిలక.

సారంగధరుడు—(ఒకమాటు నాలుగు వేపులా పరకాయించి, మళ్లీ చిత్రాంగికేసి చూస్తూ) ఎవర్ని చూస్తున్నట్టూ? ఆచూపుల్లో యేమి వున్నదో తెలుసుకోవా లంటే దూరం అయిపోయిందే, యేమిటి దారి? శరత్కాల ధవళ మేఘంలో మెరుపు మెరిసినట్టు, తెల్లని అనమున్నత సౌధాగ్రాన ఆ బంగరుబొమ్మ మిలమిల మెరిసిపోతున్నది. మా తెల్లనాటి పాపికొండల సంఘటన నాతానస్పునా నేటి యీదూరదర్శనం నాచూపులనూ కలిచేస్తున్నాయి నిలవరించుకోడం యెలాగా? (గుండెలు పిసుక్కుంటూ) దావానలం మళ్లీ రేగుతోం, దిక్కడ వుండగూడదు.

సారంగధరుడు వడిగా వెళ్ళిపోతాడు. తల వంకించి "దారికి వస్తున్నారు" అనుకుంటూ చిలక వెళ్ళిపోతుంది.

పంధొమ్మిదో రంగం

ఆపూలతోటలోనే మరొకచోట. నాలుగు గడియల పొద్దుంది. చిత్రాంగి నగరికి మరికొంచెం దగ్గరగా, సారంగధరుడు, పాలరాతి అరుగుమీద కూచునీ, సుబుద్ధి అరుగు ఆనుకునుంచునీ వుంటారు. ఇద్దరూ దిగాలుపడిపోయిన్నీ వుంటారు.

సారంగధరుడు—రెండు మాసాల కిందట పుస్కూతునక. ఇవాళ పొట్ట పండు. రోగం కాని రోగం భట్టారకులవారిని పీల్చేసింది.

సుబుద్ధి—మనోరోగాన్ని మించిన రోగం ఏముంటి మహాప్రభూ! ప్రతిభావంతులనే అది అలుముకుంటే యిక చెప్పడానికేం వుంది?

సారంగధరుడు—మతి చలించినా జీవించి వుంటే, వారికి అవస్థే అయినా, వారిమీద ప్రాణాలుంచుకుని వున్నవారి కదొక సంతోషం; కాని, ఆ అదృష్టమయినా తక్కదన్నట్టు చెబుతున్నారు మీరు.

సుబుద్ధి—చిత్తం, నారాయణభట్టుగారు వ్యవహారం అంతా పూటల్లో వుందని నిర్ధారణ చేసి కుమిలిపోతున్నారు. భీమకవిగారు "ఈశ్వరుడు లేడా? భట్టారకులవారి తపస్సంతా వ్యర్థమే అయిపోతుందా" అని ధైర్యంగానే వున్నారు; కాని మ్యానాయనగారు మాత్రం—(అర్థోక్తి)

సారంగధరుడు—వారే అలా అయితే యింకెక్కడి ఆశలూ? (కళ్లు తుడుచుకుని) తండ్రి తరవాత అంతటివారు. ఇప్పు డంతకంటే యెక్కువ

సా: కాని వారు—నన్ను—విడిచి—(దుఃఖోద్రేకంవల్ల యిక మాట్లాడలేక రెండు చేతులా మొగం కప్పుకుంటాడు)

సుబుద్ధి—(నిర్విణ్ణుండయి) ప్రభూ!

సారంగధరుడు—(మాట్లాడలేడు)

సుబుద్ధి—(అతని చేతులు పట్టుకోబోతూ) మహాప్రభూ!

సారంగధరుడు—(తన చేతులు తీసేసుకుంటూ) ఆ.

సుబుద్ధి—తమరే యిలా అయితే—(అర్ధోక్తి)

సారంగధరుడు—(కళ్లు తుడుచుకుంటూ) కాకుండా వుండడం యెలాగా? ఈవ్యాధి నెమ్మదిస్తుందనీ, కొద్ది దినాల్లోనే వారు నాకు చిత్త శాంతి అనుగ్రహిస్తారనీ ఆశిస్తూ కాలం నెట్టుకుంటూ వచ్చాను. ఇప్పుడేమి దారి?

సుబుద్ధి—తమకే తామే ధైర్యం చెప్పుకోవాలి. నేను చెప్పగలవాణ్ణా తమకు?

సారంగధరుడు—(సుబుద్ధికేసి వో క్షణమాటు అసంతృప్తిగా చూసి కొంచెం ఆవేశంతో) మీరు నాకు అంతరంగికులని అనుకున్నాను; కాని నా స్థితిగతులయినా మీరు గుర్తించలేదన్నమాట. నాయాతన మీకు అర్థమే కాలేదన్నమాట.

సుబుద్ధి—(పరితాపంతో) అయింది మహాప్రభూ, అర్థం అయింది. అంచేతనే తమర్ని చూస్తే నామనస్సు చెదిరిపోతోంది. మరొకటి తలుచుకుంటే నాకడుపే తరుక్కుపోతోంది.

సారంగధరుడు—(ఆదుర్దాగా) అదేమిటీ? మరేమి కొత్త విపత్తువచ్చిందీ?

సుబుద్ధి—కొత్తది కాదు మహాప్రభూ, పాతదే; నేనిప్పటికి కళ్లు తెరిచాను.

సారంగధరుడు—(చకితుడై) పాతదా?

సుబుద్ధి—అవును. పోల్నాడు రాజపుత్రికా తమరూ వుమ్మడిగా పందిని పొడిచినప్పుడు నాకది హఠాత్తుగా స్ఫురించింది; కాని యీపది దినాలూ "అవునా కాదా" అన్న విచికిత్సలో గడిచిపోయాయి. ఇప్పటి తమ అవస్థ చూశాటప్పటి కవునని నిశ్చయబుద్ధి కలిగి, నానరాలు బిగుసుకుపోతున్నాయి. (సారంగధరుడి కాళ్లదగ్గిర కూలబడి) క్షమించమని

ప్రార్థించడానికయినా నాకు యోగ్యత లేదు. నేనపరాధిని కృతఘ్నుణ్ణి. పాపాత్ముణ్ణి.

సారంగధరుడు—(సుబుద్ధిని లేవదీస్తూ) తప్పు తప్పు, మీరిలా చెయ్యడం ధర్మమా. నాకు శ్రేయస్కరమా!

సుబుద్ధి—(దోసిలి వొగ్గి) మహాప్రభూ! నాయెడల తమ భావం అలాంటిదే: కాని నేను తమ శ్రేయస్సు కాలరాసేసిన కిరాతుణ్ణి. నా అపరాధం దావానలమై కీలుకీలునా వ్యాపించి, నన్ను నిలువునా కాల్చేస్తోంది. నేనది భరించలేకుండా వున్నాను.

సారంగధరుడు—(సుబుద్ధి చేతులు పట్టుకుని) మనస్సు కుదుటపరుచుకోండి. మీరు నాయెడల చేసిన అపరాధం యేమిటి?

సుబుద్ధి—అపరాధం కాదు, ద్రోహం మహాప్రభూ! అదయినా అంతా యింతా కాదు, ఈ దుస్థితి కంతకీ కారణం నేను మహాప్రభూ!

సారంగధరుడు—ఈ దుస్థితి అంటే?

సుబుద్ధి—తమ దుస్థితికి—అమ్మగారి దుస్థితికి—నన్నయభట్టారకుల వారి దుస్థితికి—మహారాజులుంగారి దుస్థితికి—రాజ్యచాళుక్యసామ్రాజ్యానికే నామూలాన తీరని దుస్థితి యేర్పడింది. ఈ యెరుక నన్ను భస్మం చేసేస్తోంది.

సారంగధరుడు—మీ ఆందోళన నేను చూడలేకుండా వున్నాను. నా మనస్సు పరిపరి విధాల పోతోంది, అదేదో త్వరగా తేల్చండి.

సుబుద్ధి—(గాఢమైన పరితాపంతో) చెప్పడానికేంవుంది మహాప్రభూ? ఏ మొగంపెట్టుకుని చెప్పను మహాప్రభూ? ఇంతవరకూ వచ్చాక చెప్పిమాత్రం యేమి ప్రయోజనం మహాప్రభూ?

సారంగధరుడు—స్స! మహాదేవా! (అని మొగం తిప్పుకుంటూ సుబుద్ధి చేతులు వదిలేసి వొక్క అడుగు వెనక్కి వేస్తాడు)

సుబుద్ధి—(కంగారుపడుతూ దోసిలి వొగ్గి) మొగం చెల్లక మనవిచేసుకోలేకపోతున్నాను. మనస్సు రాయిచేసుకుని యిప్పుడు మనవిచేసుకుంటాను, క్షమించి ఆలకించండి మహాప్రభూ!

సారంగధరుడు—(సుబుద్ధికేసి మెల్లిగా మొగం తిప్పుకుంటాడు).

సుబుద్ధి—ఆనేనా......? మహారాణీ [illegible] కొండవల్లోను......? ప్రొద్దువేట ముగిశాక, [illegible] గుర్రాన్ని [illegible] దయచెయ్యవలసిం దని జక్కులడివి మంత్రి[illegible] ప్రీతితో ఆహ్వానించారు.

సారంగధరుడు—అవును, ఆహ్వానించారు.

సుబుద్ధి—చిత్రాంగీదేవమ్మగారి విషయమై [illegible] చకితకటాక్షాలూ ఉన్నప్పటికి కన్పడే ప్రీతి వెనుకొనున్నాయి. ఆహ్వానం వినగానే తమరు త్వరగా [illegible] అడుగున్నా వేశారు; కాని తమర్ని నేను వారించాను.

సారంగధరుడు—మీరు వారించడం నిజమే. అయితే?

సుబుద్ధి—అనవసరంగా వారించాను. ప్రతిభావంతులైన తమ[illegible] కళ్లు కప్పివు. [illegible] దూరాలోచన చెయ్యలేక అవివేకినై వారించాను.

సారంగధరుడు—అయితే యేమిటి! పరమార్థం చెప్పండి.

సుబుద్ధి—అప్పుడే [illegible] నగరానికి వెళ్లివుంటే [illegible] తత్క్షణంలో నా [illegible] పోయి వుండును.

సారంగధరుడు—(మనస్సులో నొచ్చుకున్నట్టు బాధపడుతూ మొగం పక్కకి తిప్పుకొంటాడు)

సుబుద్ధి—అప్పుడు నేను తమర్ని వారించి వుండకపోతే, తరవాత, మహారాజులుంగారూ ఇంత దుస్సాహసం చెయ్యడానికి—(అర్ధోక్తి)

సారంగధరుడు—(గభీమని సుబుద్ధి చేతులు పట్టుకుని) చాలు. ఇక మాట్లాడవద్దు.

సుబుద్ధి—నాతప్పు విన్నవించుకోకుండా—(అర్ధోక్తి)

సారంగధరుడు—వద్దంటున్నాను. ఇప్పుడంతకంటే పెద్దతప్పు చేస్తున్నారు మీరు, ఇక అవూ సెత్తవద్దు.

సుబుద్ధి—(నిర్విణ్ణుడయి వూరుకుంటాడు)

సారంగధరుడు—ఒక్క క్షణ మయినా మీరిక యిక్కడ వుండవద్దు, భట్టారకులవారి సన్నిధికే వేంచెయ్యండి. వారి స్థితిగతు లన్నీ పరిశీలించి, అపాయం వచ్చేటట్టుంటే, రాత్రి భోజనానంతరం దయచెయ్యండి, మనం వుభయులమూ కలిసి వెడదాం.

సుబుద్ధి—ఒక్క మనవి,

సారంగధరుడు—అగత్యం లేదు.

సుబుద్ధి—ఈస్థితిలో తమర్ని విడిచి—(అర్ధోక్తి)

సారంగధరుడు—(దృఢంగా) మాట్లాడవద్దన్నాను. వెళ్ళమంటు న్నాను. నంచోవద్దంటున్నాను.

సుబుద్ధి—(స్తబ్ధుడయి హీనస్వరంతో) సెలవు. (కాళ్ళీడ్చుకుంటూ వెళ్ళిపోతాడు)

సారంగధరుడు—(చూసి చూసి) తేలిపోయింది. అదే దీని కంతకీమూలం. నాశ్రేయస్సు కోగారే గాని సుబుద్ధిఅయ్యవా రది సాధించలేకపో యారు. వారి అవిమృశ్య కారిత మాభవిష్యత్తును చిక్కుపరిచేసింది. మా ఆశా సౌధానికి చిచ్చుపెట్టేసింది. మానిండు జీవితాలను దగ్ధపటలమే చేసేసింది.

మరి, నావివేకం అంతా యేమయిపోయిందీ? నాస్వాతంత్ర్యనిరతి యెక్కడికి పోయిందీ! మాట చెప్పగలదే గాని, మంత్రి కొడుకు చెయ్యి పట్టుకుని చేయించగలడా?

పడిపోయిన్నీ ఘూర్ణిల్లుతూనే వుండిన అపులిని కాల్చేసిన చిత్రాంగి ఆచూపులు, ఇటు మళ్ళుతూనే ముగ్ధమోహనా లయి నన్నెంత అర్థించలేదూ? ఆచూపుల్లో యెంత మమత—ఎంత ఆశ—ఎంతజాలి—చివరి కెంత విషాదం పొంగిపోలేదు?

అప్పుడు నే నెందు కంధు ణ్ణయిపోయానూ? బధిరు ణ్ణెందు కయిపో యానూ? అభావదశకే యెందు కగ్గమయిపోయానూ?

మాదేళ్ళుగా భావించుకుంటూనే వున్నానే? స్మరించుకుంటూనూ వున్నానే? మననం చేసుకుంటూనూ వున్నానే? ధ్యానించుకుటూనూవున్నానే? కలలు కనుక్కుంటూనూ వున్నానే? రవిలి, రాజి, కమిలి, కుమిలి, బుగ్గ అయిపోతున్నానే?

మరి, మట్టిముద్దలాగ జీవచ్ఛవా న్నయిపోయా నేమీ? ఆమెకోసం ప్రయత్నమే చెయ్యలేకపోయా నేమీ? పోనీ, అన్నాళ్ళనుంచి గుచ్చిగుచ్చి

అడుగుతూ వున్న అమ్మగారికి సూచనగా అయినా అందించలేకపోయా నేమీ?

ఇదంతా సిగ్గా, వినయమా, క్లైబ్యమా? తాను కోరిన పురుషుడు తన్ను కోరుతూ వుండిన్నీ యిలా దేబె అయిపోయి వున్నట్టు తెలిస్తే ఏయువతి సహించగలదూ?

అయితే, నేను తనని కోరుతూ వున్నట్టామెకి గుర్తేమిటి?

కాకపోతే, ఆమె క్రీవతం యేమిటీ? నాయనగారిని దూరంగా వుంచడానికే కాకపోతే ఆమె క్రీవతం యెందుకూ? ఇప్పటికీ తన హృదయం నామీదే లగ్నమయి వుండకపోతే నాయనగారిని దూరంగా వుంచవలసిన అగత్యం యేమిటీ?

నాయనగారంటే విరక్తా? అమ్మగారంటే భక్తా? నాయనగారియెడల ధర్తృభావం యేపాటి వుండినా రాత్రివేళా, వుభయసంధ్యల్లోనూ దర్శనం నిషేధించడం యేమిటీ? అమ్మగారియెడల సపత్నిభావమే వుంటే ఆపాదసేవ లేమనుకోనూ?

చిలక చూపుల్లోనూ, మాటల్లోనూ సాకూతమదనలేఖ ల్లేవూ? ఒక్కక్షణంకిందట చిలక అన్నమాటల్లో—"దాని పుట్టుకే ముళ్లడొంకలో కదా" అన్నిమాటలో నాస్థాణుత్వానికి నిరసనభావం లేదూ?

వ్రతం సంగతి అంత వివరంగా చెప్పినా అర్థం చేసుకోని నన్ను చిలక నిరసించడంలో అధర్మ మేమున్నదీ?...(మళ్లీ చిత్రాంగి నగరికేసి చూసి) అదిగో చిత్రాంగి, యింకా అక్కడే వుంది. ఇలాగే చూస్తోంది. అయితే, యెవర్ని వుద్దేశించి ఆచూపులు? (అటూ యిటూ చూచి) ఆచూపులు పడుతున్న యిక్కడ, నేను కాక మరి పిట్ట అయినా లేదే!

సందేహం లేదు. నన్నే చూస్తోం దామె. నామీదే వుంది ఆమె చూపు. నేనే వున్నా నామె స్నిగ్ధహృదయంలో.

నాయనగారు లేనేలేరు.

జక్కులదీవి రాజపుత్రిక—చిత్రాంగి నాసొత్తు కాని నాచిత్రాంగి—నాహృదయేశ్వరి పరుల పాలయిపోయింది. నన్నాథకింద కట్టి నాకంతం పెన

వేసుకుని వున్న నా భాగ్యదేవతను పరులు లాగేసుకున్నారు.

ఛీ! ఎంత సిగ్గులచేటు!

అయితే, పిడిచేతులతో పెల్లూరాలను పడగొట్టానే? ఒడిగుద్దులతో పెద్దపులులను కూల్చానే? నా హృదయేశ్వరిని దక్కించుకోలేని నా బలపరాక్రమా లెందుకు కాల్చనా?

చళుక్యయువరాజు జీవితేశ్వరే అపహృత అయిపోయిందే, మరెవరి భార్య క్షేమంగా వుండగలదూ!

యువరాజుగా వుండే యింత పందితనం కనపరిచానే, జనులు, తమ మహారాజుగా నన్నంగీకరిస్తారా? సామ్రాజ్యలక్ష్మి నన్ను కడగంట నయినా చూస్తుందా?

నేను మానవంతుణ్ణేనా! నేను రాచకుటుంబంలోనే పుట్టానా! జగదేకవీరులైన పాండుమహారాజులుంగారి దివ్యరక్తమే నా రక్తనాళాల్లో ప్రవహిస్తోందా?

శత్రువులు, నిండుసభలో, తమ పట్టపురాణిని కట్టుబట్టలు వొలుస్తూ వుంటే పాండవులు అనాథలై చూస్తూ వూరుకున్నారు. ఆపోలికే నాకూ వచ్చింది; కాని, తరవాత, వారు తమ వైరం తీర్చుకున్నారే? తమ పట్టమహిషి హృదయశల్యం తొలగించుకున్నారే? ఆపోలిక సైతం నాకెందుకు పట్టదూ?

ఇప్పుడే నా సొత్తు నేనెందుకు స్వాధీనపరుచుకోగూడదూ! నాచిత్రాంగిని తెచ్చుకుంటే నన్నెవ డడ్డుకోగలడూ? (మళ్లీ చిత్రాంగి నగరికేసి చూసి) అదిగో చిలక అక్కడ చేరుతుంది. ఇద్దరూ ఏదో చెప్పుకుంటున్నారు. ఇద్దరూ—అదిగో నాకేసే చూస్తున్నారు. అనుసరించి, చిలక చేసన్న చేస్తోంది. అదిగో, నమ్రురాలై చిత్రాంగి దోసిలి వొగ్గుతోంది. (మహోద్వేగంతో) చిత్రాంగి నాసొత్తు, చిత్రాంగి నాహృదయేశ్వరి. చిత్రాంగి నాప్రాణం, ఇదే నాచిత్రాంగిని నేను తెచ్చుకుంటాను.

రంయి మని సారంగధరుడు ఒక్క అడుగు వేస్తాడు. వెంటనే వొక పావురంవచ్చి అతనిమీద వాలుతుంది. ఆగిపోయి దాన్ని అతను చేతుల్లోకి తీసుకుంటాడు.

(పావురంతో) ఇప్పు డెందుకు వచ్చావూ? అన్నట్టు నువ్వు చిత్రాంగి పావురంతో జతకట్టుకున్నావు కాదూ? చిత్రాంగి నిన్నెప్పు డేనా ముద్దు పెట్టుకుందా? చిత్రాంగి నామాట యెప్పుడేనా తెస్తుందా? చిత్రాంగి నన్ను తలుచుకుంటోందా? చిత్రాంగి నన్ను నమ్ముకునే వుందా? చిత్రాంగి నాకోసమే యిక్కడికి వచ్చిందా? చిత్రాంగి నాహృదయేశ్వరేనా? నన్ను చిత్రాంగి నగరికి వెళ్లమంటావా?

నాపావురమా! నాప్రాణమా! ఇదిగో నిన్ను విడిచివేడుతున్నాను. నువ్వు చిత్రాంగి నగరికి వెళతావా, నేనూ వెళతాను. నువ్వు మరోదారి పడతావా, నేను గోదావరి పడతాను. (పావురం విడిచిపెట్టి, చూసి ఆత్రంగా) ఆ! ఆ! చిత్రాంగి సాసాత్తు. చిత్రాంగి నాహృదయేశ్వరి. చిత్రాంగి నాకోసమే వచ్చింది. చిత్రాంగి నాకోసమే యెదురుచూస్తోంది. కనకనే నాపావురం చిత్రాంగి చేతుల్లో వాలింది. నేను చిత్రాంగి పాదాలమీద వాల్తాను.

దూసుకుగా వెళ్లిపోతాను.

ఇరవయ్యోరంగం

చిత్రాంగి నగరు. రెండు గడియల పొద్దే వుంది. మండువా తెరపిలోనుంచి పగటి చరమదీప్తి, గాజుకుప్పెలలోనుంచి సుగంధదీపికల ప్రారంభ తేజస్సూ వచ్చి మిళితమై హాలు కంతటికీ విలక్షణశోభ కూరుస్తున్నాయి. డాబా దిగివచ్చి చిలకా చిత్రాంగీ పడమటివేపు లోగుమ్మంలో నుంచుని మహోత్సాహంతో యెదురుచూస్తున్నారు. సారంగధరుడి రాక విన్నవించడానికి జక్కులదీవి పరిచారికలు అంచెలుగా నుంచుని వున్నారు. వసారా మెట్ల దగ్గిరికి వెళ్లి వార్త లందుకుని వచ్చి చెబుతూ, మళ్లీ వాటికోసం మెట్లదగ్గిరికి వెడుతూ, రుక్కు, మెరుపుతీగలాగ సంచరిస్తోంది.

రుక్కు—(వడిగా వచ్చి) దొడ్డిగుమ్మంకేసి మళ్ళారు. (వెళ్ళిపోతుంది)

చిత్రాంగి—(చిలకతో) బాగుంది. కదూ?

చిలక—చెప్పి పంపినట్టు గ్రహించుకున్నారు, సామాన్యులా తల్లీ వారు!

రుక్కు—(మళ్ళీవచ్చి) గుమ్మందాటి లోపల ప్రవేశించారు. మనవాళ్ళందరూ పుష్పాలు చల్లి, వరాసగా సాష్టాంగవందనం చేస్తూ వుండగా, చిరునవ్వుతో శిరసావహిస్తూ శరవేగంతో దయచేస్తున్నారు. (వెళ్ళిపోతుంది)

చిత్రాంగి—(ఏదో చెప్పబోయి, గభీమని చిలక జబ్బలు పట్టుకుని, అంతలో సిగ్గుపడి వూరుకుంటుంది)

చిలక—సిగ్గెందుకు తల్లీ? ఇన్నాళ్లు బాధపెట్టినందుకు ముందు వారే చేతులెత్తి—(అర్థోక్తి)

చిత్రాంగి—(చిలక నోరు మూస్తూ) అయ్యో, అయ్యో!

రుక్కు—(మళ్ళీ వచ్చి మెట్లమీద అడుగుపెట్టారు. (వెళ్ళిపోతుంది)

చిత్రాంగి—(అమ్మయ్యా! అన్నట్టు పెదవులు కదుపుతూ గుండెల మీద చేతులు వేసుకుంటుంది)

చిలక—ఎన్నడో మీ హృదయపీఠమే అధిష్ఠించారు వారు, ఇప్పుడు మెట్లెక్కడం అబ్బురమా అమ్మా?

చిత్రాంగి—(సిగ్గుతో చిలక బుగ్గమీద ఇట్టే అంటుంది)

రుక్కు—(మళ్ళీ వచ్చి) మధ్య మెట్లమీద నుంచుని యేదో ఆలోచించుకుంటున్నారు. ఎందుకో పరితాపపడుతున్నట్టుంది మొగం. (వెళ్ళిపోతుంది)

చిలకా చిత్రాంగీ మెరుపుకొట్టినట్టయి దిగాలుపడిపోతారు.

చిలక—(తేరుకుని, చిత్రాంగి వీపు నిమురుతూ) అతిసాహసకార్యం కదూ తల్లీ యిదీ? ఒక్క క్షణం. ఈపాటికి మళ్లీ—(అర్థోక్తి)

రుక్కు—(మళ్లీ వచ్చి) మళ్లీ బయలుదేరారు. మెల్లిగా అడుగు వేస్తున్నారు. (వెళ్ళిపోతుంది)

చిత్రాంగీ చిలకా పొంగిపోతారు. చిత్రాంగి చిలక చేతులు పట్టుకుని గునుస్తుంది.

చిలక — సమయానికి సిగ్గుపడతావు. సుమండీ. భక్తం.

రుమ్మ — (మళ్లీ వచ్చి) దయ—చే—శా—రు. (వెనక్కి వెనక్కి తగ్గుతూ రెండోపక్కకి వెళ్లిపోతుంది)

సారంగధరుడు ఎదటికి వస్తాడు; కాని మళ్లీ పరితాపపడుతున్నట్టుయి. వొక్క క్షణానికి తేరుకొని మొగం యెత్తి చూస్తాడు. చిత్రాంగి విభ్రమవిలోకనాలు పరుప్తుంది. చిలక పాదాభివందనం చేస్తుంది.

చిలక — (దోసిలి వొగ్గి) స్వాతివాన కోరి ముత్యపుచిప్పల్లాగా, చంద్రోదయం కోరి చకోరాల్లాగా నిరీక్షించుకుంటూ వున్నాము. దయచెయ్యండి మహాప్రభూ!

సారంగధరుడు — (చిత్రాంగికేసి చూస్తూ వూరుకుంటాడు)

చిలక — పద్మసరోవరంలో పూలతెప్పమీద విహరిస్తూ, దుర్దాంతమైన గాలివిసురున నడిసముద్రంలో పడిపోయాము; కాని సావిత్రీఅమ్మవారిని కొలుచుకుంటూ ఆగాలిని శాంతచెయ్యక, ఆమహాసముద్రం వుత్తరించి, చివరకివాళ, వొడ్డే కాదు, ఏనుగే యెక్కగలిగాము. మహాప్రభూ! తమరు నుంచుని వుంటే మాకళ్లు చూడలేవు. మాహృదయాలు—(అర్ధోక్తి)

సారంగధరుడు — (నుంచునే వుండి దోసిలి వొగ్గి) అపరాధిని. క్షమించ కోరుతున్నాను.

చిలక — ఆమాటకి వస్తే, యిప్పుడిక్కడ అపరాధులు కానివారెవరు మహాప్రభూ? ఒకరి హృదయం వొకరికి విప్పి చెప్పుకోడం కంటే క్షమాభిక్ష యేం వుంది మహాప్రభూ? (చిత్రాంగితో) మూడేళ్లుగా కలలు కనుక్కుంటూ వున్న పెన్నిధి యిన్నాళ్లకి చేజిక్కింది, స్వాగతం నివేదించుకోండి తల్లీ!

చిత్రాంగి మళ్లీ విభ్రమవిలోకనాలు పరుపుతుంది. చిలక మళ్లీ "దయచెయ్యండి మహాప్రభూ!" అంటుంది. సారంగధరుడు ఒక ఆసనం అధిరోహిస్తాడు.

సారంగధరుడు—(చిత్రాంగితో) నేటి [illegible]క్రమించినట్టున్నదే. ఇంకా పూజ ప్రారంభించలేదేమీ?

చిత్రాంగి—(చిలకకేసి చూస్తుంది)

చిలక—మనవిచేసుకుంటున్నాను మహాప్రభూ! ఇవాళ పూజావిధానం మార్చవలసివుంది. కారణం హఠాత్తుగా ఆపత్తితం రావడంవల్ల అందుకు తగ్గ సన్నాహాలు ముందు చేసుకోవలసివుంది మహాప్రభూ!

సారంగధరుడు—మార్పా?

చిలక—అవును మహాప్రభూ!

సారంగధరుడు చిత్రాంగికేసి చూస్తాడు. చిత్రాంగి ఓర చూపులు చూస్తుంది.

సారంగధరుడు—కేమిటో అడగవచ్చునా?

చిత్రాంగి—(చిలకకేసి చూస్తుంది)

చిలక—అబలలమూ, ఆపన్నలమూ కదా, తీవ్రపరీక్షధర్మమా మహాప్రభూ!

సారంగధరుడు—(చిత్రాంగికేసి చూస్తూ) ఆపన్నత కేమి వచ్చిందీ?

చిత్రాంగి—(మొగం వంచుకుని, కొంచెం నిష్ఠురస్వరంతో) అంతానూ. తక్కువేం జరిగిందీ?

చిలక—మానోటనే వినాలని వుంటే—(అర్థోక్తి)

సారంగధరుడు—బోధపడలేదు. అంచేత అడగవలసివచ్చింది.

చిత్రాంగి—(మొగం వంచుకుని) అనుభవానికే వచ్చింది కదా, బోధపడకపోవడం సంభవమేనా?

సారంగధరుడు—(చకితుడై చిత్రాంగికేసి చూస్తాడు)

చిలక—(చిత్రాంగితో) మనస్సు చెదిరిపోయీ, హృదయం వ్యధితమయిపోయీ అనుభూతం కూడా గుర్తుతగిలివుండకపోవచ్చు. కనక, తల్లీ, నేను మనవిచేసుకుంటాను. (సారంగధరుడితో) మహాప్రభూ! మూడేళ్లనాడు...! పాపికొండల్లో......! జ్ఞాపకం......?—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు కళ్ళు మూసుకొని బాధపడతాడు. చిత్రాంగి, సారంగధరుణ్ణి విడిచి చిలకనీ, చిలకని విడిచి సారంగధరుణ్ణీ ఆత్రంగా చూస్తూ వుంటుంది. ఒక్క క్షణం అయినాక, మెల్లిగా మొహం ఎత్తుతూ, సారంగధరుడు చిత్రాంగికేసి చూస్తాడు. దానిమీద, పొడిచినట్టు కాగా, కళ్ళుమూసుకుని చిత్రాంగి బాధపడుతుంది.

చిలక—నాటికి నాడు. ముసుగు తియ్యనారు. ఇంకాంటే నిండు హృదయ స్థానాలను ఎలవంతాన వేరుచేసి వాటి మధ్య ముక్కోణం చెయ్యనారు. శాసనము వాటిని చూసుకుని నేటికి నేను, మహారాజులుంగారు మా అమ్మని చెరపట్టినాని ఉపహాస్తుంటె—(అర్ధోక్తి)

సారంగధరుడు—(చకితుడై) చెరపట్టినాని కా!

చిలక—అవును, కనుపించినిదా యిది మహాప్రభూ! చూచినప్పు—చూస్తూ వుండినప్పు చూస్తున్నా సహించాను నికాధిపతుల పచిత మేనా మహాప్రభూ?

సారంగధరుడు—(చిత్రాంగికేసి చూస్తాడు)

చిత్రాంగి—(మొహం వంచుకుని, కాలి బొటనవేలితో నేల రాస్తూ కొంచెం నవ్వుతూ) నన్ను పరీక్షించడానికే యీ ఔదాసీన్యం అయితే—(అర్ధోక్తి)

చిలక—అది మా పని మన్ననే. కాపరీక్షలో నెగ్గలేకపోతే ప్రాణా లయినా యిచ్చెయ్యడానికి మేము సిద్ధమే. ఇంతకీ: మా అమ్మ అసాధారణ మేధాసంపన్నురాలు కనక గానీ, లేకపోతే, మహారాజులుంగారు—(అర్ధోక్తి)

సారంగధరుడు—(చిలకతో) నన్ను కీకారణ్యంలోకి తీసుకు వెళుతున్నావు

చిత్రాంగి—(మొహం వంచుకుని దీనంగా) నేనున్నదే అక్కడ.

సారంగధరుడు—(చిత్రాంగితో) కాదు, రాజమహేంద్రపురదుర్గంలో—మహారాణీపదవిలో—(గంభీరంగా చూస్తాడు)

చిత్రాంగి—(మొగం వంచుకుని, ఓరచూపులు చూస్తూ కొంటెం కరుగ్గా) కాదు కాదు, రాజమహేంద్రపురసింహాసనంలోనే— కాని కారాగృహంలో— చీకటికొట్టులో— చావుబతుకుల సంధిసమయంలో—(అలాగే చూస్తూ వుంటుంది)

సారంగధరుడు—(చిలకతో) వింతగా వుంది.

చిలక—ఉన్నదే అది మహాప్రభూ! లేకపోతే పాపం మనస్సు మారించడం యేమిటి, మరొకరు దేహం హరించడానికి సిద్ధపడి పన్నుతూ—(అర్థోక్తి)

సారంగధరుడు—చిత్రంగా? ఇంకా పన్నుతుం వుండేదా!

చిత్రాంగి—(ఓరచూపులు చూస్తూ మళ్ళీ కొంటెం కరుగ్గా) కాక సాహసించడానికి ఎన్ని వేల గుండె ఉండాలి!

సారంగధరుడు—(చిలకకేసి చూస్తాడు)

చిలక—(తల వంకిస్తూ) వైభవాలకే గాని శౌర్యసాహసాలకా, మహాప్రభూ, జక్కులదీవివారి సామంతత? మా అమ్మ, ఇప్పుడు, జక్కులదీవికి బదులు రాజమహేంద్రపురంలో వున్నారు. ఇంతే భేదం.

సారంగధరుడు—అయితే, యెందుకు దయచేసినట్టూ?

చిత్రాంగి—మరో దారి లేక.

సారంగధరుడు—(చిలకకేసి చూస్తాడు)

చిలక—వింత యేముందీ మహాప్రభూ! గర్వించుకోతగ్గవారు శ్రద్ధ చెయ్యడంవల్ల, మనసు మార్చుకోలేక, కోరి దయచేశారు మా అమ్మ. సూచిభేద్యమైన గాఢాంధకారంలో వొక్క ఆశాకిరణం గోచరించగా, దాన్ని నమ్ముకుని, అది సాధించుకోడానికి స్వయంగా దయచేశారు మా అమ్మ.

సారంగధరుడు—వివాహం—(అర్థోక్తి)

చిలక—ఇక కావాలి మహాప్రభూ!

సారంగధరుడు—శాబయ్యగారు—(అర్థోక్తి)

చిత్రాంగి—(రంగుపూలు చూస్తూ నిరసనగా) సత్యభామాదేవమ్మ గారిని ఆశించిన శతధన్వుడే పునర్జన్మ.

సారంగధరుడు—(చకితుడై చిలకకేసి చూస్తాడు)

చిలక—ఉన్న మన్నట్టు విన్నవించాను మా అమ్మ.

సారంగధరుడు—(చిత్రాంగితో) అయితే. కత్తికి—(అర్థోక్తి)

చిత్రాంగి—(కచ్చితంగా) అది సమరాహ్వానం.

సారంగధరుడు—(చకితుడై మళ్ళీ చిలకకేసి చూస్తాడు)

చిలక—(మందహాసం చేస్తూ, వినోదంగా) సరిగా అర్థం చేసుకోండి మహాప్రభూ! రాజమహేంద్రపురాధీశ్వరులు సమరాహ్వానం చేశారు. జుక్కలదీవి యువరాజపదవిలో వున్నవారు దానికి అంగీకరించారు. దాని మీద, వారు, కత్తి దూశారు, మీరు పూలనంపె నవ్వారు విభీషికలకు జంకే దెవరు? అయితే, యెవరి ఆయుధం వారిదీ, యెవరి ధైర్యం వారిదీ, యెవరి భావం వారిదీ, యెవరి నమ్మకం వారిదీ. ఎవరి కెవరు తీసి పోతారూ!

సారంగధరుడు—పూర్వాపరసందర్భాలు—(అర్థోక్తి)

చిలక—చక్కంగా అతికాయి, లోకేమిటి మహాప్రభూ?

సారంగధరుడు అపనమ్మకం కనపరుస్తాడు. చిత్రాంగి చిలక కేసి చురుగ్గా చూస్తుంది.

చిలక—(చిత్రాంగి యింగితం గ్రహించి, సరే అన్నట్టు తల పంకించి, అలవోకగా నవ్వి చిత్రాంగితో) ఉపోద్ఘాతం కావ్యాన్ని మించిపోయింది, పైగా, జటిలత యెక్కువయి కావ్యం కూడా ప్రౌఢైక వేద్యం అయిపోయింది. అంచేత యీతటపటాయింపు. కనక యిక వ్యాఖ్యానం చేస్తాను తల్లీ!

(సారంగధరుడితో గంభీరంగా) మహాప్రభూ! —(దోసిలి వొగ్గి) మూడేళ్ల ప్రతిజ్ఞ అడవిగాసిన వెన్నెల అయిపోయింది; కాని, ధైర్యం మాత్రం సన్నగిల్లిపోలేదు. ఈస్థితిలో, చిత్రపటంకోసం రాయబారం వచ్చింది. దాంతో ప్రాణాలు లేచివచ్చాయి; కాని పెన్నిధి లభించిం దని పొంగి పోగా, పెనుభూతం యెదు రయింది. మనస్సు నిలవరించుకుని ఆలోచించగా అదే కార్యసాధనకు ఒక సోపానంగా కనపడింది. వెంటనే సకలమూ నిశ్చ

యుంచుకుని, ఆయువాసాల గిడాపు పెట్టుకుని హేమికప్పుడే ప్రవేశించాము. మహారాజులుంగారికి విసిరికొడుతూ కలంగిత్తి సెయ్యడమే మనప్రయోజనం. ఈసంకులసమరంలో సావిత్రీగౌరీవ్రతమే మాకు రక్షణకవచం. నాలుగేసీ అయిదేసీ దినాల కొకప్పుడైనా మహారాజులుంగారు కీసగిలలో ప్రవేశించ డాని కనుజ్ఞ. అదేనా సుదినసరలగ్నంలో. అప్పుడేనా గిడిలో తలుపుల్నాటుకు మాఅమ్మా, తలుపు కివతల నేను పక్కగా మహారాజులుంగారూనూ. ఒక్క తెరమాత్రమే తక్కువ. సంతోషంపడుతూ, కిటికీసుటూలో ఉష్ప్, మహారాజు మాఅమ్మ మొగం ప్రత్యక్షంగా చూసి ఎరుగను. మాఅమ్మ కంఠస్వరం అయినా ఎరుగను. మాశ్వస్వం నెరిగావి, మాఅమ్మ మాటలు అనువదిస్తు న్నట్టు నటిస్తూ చిలవలూ పలవలూ పెంచి సమయోచితంగా మహారాజులుం గారికి ప్రత్యుత్తరం చెప్పడం నేను. మహారాజులుంగారి ఏవేవో మాటలు. క్షేమ సమాచారాలకూ, లోకాభిరామాయణానికీ మాత్రమే సంబంధించి వుండా లని కఠినసియమం అయినట్టు కట్టడి. దీంతో ఎంతెంత సిమత్స్పహపడిపో వాలో అంతా సిమత్స్పహపడిపోయి. ఎంత విసిగిపోవాలో అంతా విసిగి పోయి, ఎంత కుంగిపోవాలో అంతా కుంగిన్నిపోయారు వారు. లేకపోతే మహారాజులుంగారి కిప్పుడు మహారణ్యాలలో విహారం యేమిటి మహాప్రభూ? లేకపోతే, నాట్యాని కని వంక పెట్టి కొత్తభోగంపిల్లని వెంట పెట్టుకు వెళ్లడం యేమిటి మహాప్రభూ!

సారంగధరుడు—(చకితు డవుతాడు)

చిలక—లోకం కోడయి కూస్తూ వుండగా యీసంగతి లేషను తెలవక పోవడం యేమిటి మహాప్రభూ?

సారంగధరుడు—(నిర్విణ్ణు డయి మొగం వంచుకుంటాడు)

చిలక—నేను అతిశయోక్తులు ప్రయోగిస్తున్నా నని తమ రనుకోవద్దు. లోకం యేమీ యెరగదు గాని, మాకు మేమూ, మహారాజులుంగారికి మహారాజులుంగారూ కూడా యిది చావుబతుకుల సంరంభంగా భావించు కుంటున్నాము. మాకు మేమయి చెప్పుకోడం కాదు గాని, యీగడువు

లోపున వచ్చిన పని కాకపోతుంటా, ప్రతిమా మిథ్య మాఆమ్మా మిథ్య జగత్తే మిథ్య అన్నంత అసిదాభావంగా నడుచుకుంటున్నారు మీరు.

సకలనీతివిశారదా' సుబుద్ధి అయ్యగారి తెలివితేటలకి మంత్రాంగానికి ప్రతిగా పెద్దమెత్తు ఉద్యోగం అయింది. మహారాజుగారి సుస్వంకల్పం సంకల్పం చేసెయ్యడానికే మాఆమ్మ యీమహాసాటకం ఆడవలసివచ్చింది.

మహామంత్రియ్యగారి కుట్రలు తిప్పికొట్టి చేసి, మహోన్నతమైన రాగంతో— ప్రేమ సామ్రాజ్యంతో కలిపి తీసుకొస్తున్న సామ ఉద్యముల తేటతెల్లాదియాలకూ నిక్కమైన సంఘటనాన్ని చూడానికే నేనన్ని తిప్పలు పడవలసివచ్చింది.

మహాప్రభూ! మనస్సు కరిచేసుకోండి. లోకవృత్తం పరీక్షించుకోండి. ప్రేమప్రవృత్తి గుర్తించుకోండి. ప్రాణికోటికి ప్రేమకంటే సుఖకరమైన దేముందిమహాప్రభూ! ప్రాణికోటికి ప్రేమకంటే ఉత్తమసామ్రాజ్యం యేమి వుంది మహాప్రభూ? ప్రాణికోటికి ప్రేమానుభూతికంటే జీవిత సాఫల్యం యేమి వుంది మహాప్రభూ? ఆ ప్రేమకు అడ్డేమిటి మహాప్రభూ? ఆ ప్రేమకు విఘాతం కలిగించగలవారెవరు మహాప్రభూ? ఆ ప్రేమను జయించగలవారెవరు మహాప్రభూ? ఆ ప్రేమ అనుభవించని బతుకేమి బతుకు మహాప్రభూ? ఆ ప్రేమకు [illegible] మైన మార్గం యేమి వున్నది మహాప్రభూ!

పురుషసింహా! బాలామనఃపాంచాలా! త్రికరణయా తమ రూపమే భావించుకుంటూ, తమ పాదాలే ధ్యానించుకుంటూ, తమ పేరే స్మరించుకుంటూ, తమ హృదయమే ప్రాప్యంగా తమ అనుగ్రహమే ఆశించుకుంటూ. మూడేళ్లనాటి తమ చల్లని చూపే ఆధారకంగా నిద్రాహారాలు పరిత్యజించి, పంచాగ్నిమధ్యంలో ఘోరతపస్సు చేస్తూ మాతల్లి—అదుగో తమ యెదుట —తమ పాదాల సన్నిధిని—(అర్థోక్తి)

గభీ మని ముందుకి వచ్చి, చిత్రాంగి, సారంగధరుడి యెదట మోకరిల్లుతుంది. తటాలున యివతలకి వచ్చి, చిలక, తలుపు చేరవేస్తుంది. సరిగా, యీసమయాన, కంగారుపడుతూ రుక్కు-

తొంగిచూస్తుంది. చకితై అయి "ఏమిటి?" అన్నట్లు సైగ చేస్తూ చిలక రుక్కు దగ్గిరకి వెడుతుంది.

రుక్కు—(మెల్లిగా) మహారాజు ఇప్పుడే వేటనుంచి దయచేశారు.

చిలక—(నిర్విణ్ణ అయి) ఆ!.....ఇక్కడికే రాలేదు కదా?

రుక్కు—ఇప్పటివరకూ లేదు...ఇక వస్తే?

చిలక—(ఆలోచించి ఆజ్ఞాస్వరంతో) రుక్కూ లమ్మి సరిచారికలందరూ కత్తులు దూసి సిద్ధంగా వుండాలి. సెలవు పొందకుండా రాణీగారి మేడపైకి వచ్చాడా ఎవళ్ళ కంటబడితే వాళ్ళే కత్తి వేయితే నరికి పారేయాలి. ఫో! వెళ్ళు.

ఇద్దరూ చెరో పక్కకీ వెళ్ళిపోతారు.

ఇరవై వొకటో రంగం

రత్నాంగి నగరు. నాలుగ్ఘళ్ళ రాత్రి అయింది. అప్పుడే భోజనం చేసివచ్చి రత్నాంగి దక్షిణపు వసారాలో పచారు చేస్తూ వుంటుంది. కూడా కూడా తిరుగుతూ, గౌరి, రత్నాంగి కొక్కొక్కటే తమలపాకు చిలక అందిస్తూ వుంటుంది. పంజరంలో వున్న చిలక "బాబయ్య, బాబయ్య" అని పలికి, కళ్లు మూసుకుంటుంది.

రత్నాంగి—(పంజరంకేసి చూస్తూ గౌరితో) ఏమిటే అంటుందీ చిలక?

గౌరి—మహారాజులుంగారు వేటనుంచి దయచేశారుట అమ్మా! ఆమాట కామోసు.

రత్నాంగి—ఎంతసేపయిందిట?

గౌరి—ఇప్పుడిప్పుడే నగరిలో ప్రవేశించారుట.

రత్నాంగి—మనకి దర్శనం అవుతుందా ?

గౌరి—అది వెనకటిరోజుల్లో మాట. వార్త వస్తే తెల్లసం తప్పు. దర్శనం కోరడం కూడా మనకి క్షేమకరం కాదు.

రత్నాంగి—అవును, నువ్వు బాగా చెప్పావు.....అయితే. నాలుగు దినాల కిందటే కదూ వేంచేశారు. ఈమాటు ఇంత త్వరగా దయచేశారేం చెప్మా !

గౌరి—ఇప్పుడలాంటివి అమ్మగారి సెలవు—(అర్థోక్తి)

రత్నాంగి—వేటకి. వేంచెయ్యాలని అంటావా. త్వరగా దయచెయ్యాలని అంటావా ?

గౌరి—(చిరునవ్వు నవ్వి ఊరుకుంటుంది)

రత్నాంగి—ఏం, మాట్లాడవేం ?

గౌరి—తెలిసిందమ్మా. ఒకదాని కొకటి ముక్కుముడు.

రత్నాంగి—పోనీ, నర్తకివర్గాల్లో కలిసిన కొత్తపిల్ల సంగతి ఏమైనా తెలిసిందా !

గౌరి—తెలిసిందమ్మా ! ఆపిల్ల అన్నపూర్ణ ద్వారా వచ్చిందట. ద్రాక్షారామం దగ్గిర ఏదో ఊరనీ. మొన్న మొన్ననే పదహారేళ్లు నిండాయనీ, రూపంలోనూ విద్యలోనూ కూడా రంభా ఊర్వశీ—ఆపాటి దనీ, వొక వెలుగు వెలిగేదే అనీ—(అర్థోక్తి)

రత్నాంగి—ఏమి వెలుగో. పసిపిల్ల పాపం. దాని నాట్యారంభానికి మహారణ్యాలలోనా సుముహూర్తం ?

గౌరి—ప్రభువులు తలుచుకుంటే దేని కడ్డు తల్లీ ?

రత్నాంగి—అంటే. వారు మహారణ్యాలకు వేంచేసిన కారణం మేకాళ్లను సంహరించడాని క్కాదన్న మాటా ?

గౌరి—మహారణ్యాలలో వినోదాలూ, నగరంలో వేటా—(అర్థోక్తి)

రత్నాంగి—సెబాస్ ! మంచి సారస్యం తీశావు. అయితే, మేకాలెవరో నగరంలో ?

గౌరి—ఇప్పుడలాంటివి అమ్మగారికంటే మేకం మరెవ రున్నారమ్మా ?

రత్నాంగి—అప్పుడప్పుడు పాపం. (జాలిగా) ఎంత కష్టాలు—ఎంత చురకలు—ఎంత నమ్రత—ఎంత కలుషాలోచనం—ఎంత పశ్చాత్తాపం—పాపం ఆమె బహుశ వచ్చేదాకా అయిపోయింది. అసలు అక్కర్లేదు—(ఆత్మోక్తి)

గౌరి—ఇక్కడ్డిపోయారు పాపం. కోపం వచ్చినా తొందరగాయినా అమ్మే ఆమెను తలుచుకుని చాలింతెంత ఆశలు పోగొట్టారో?

రత్నాంగి—ఆశలంటే పోతాయి గాని, అప్పట్లో వెక్కివెక్కిపడుతూ అబ్బాయిని తలచుకుని ఆమె ఆశలు పోలేదా, ఇప్పుడు తలుచుకుని అబ్బాయి ఆశలు పోలేదా! కాని, ఆమెనీ అబ్బాయిని కలిపేదా మహానుభావుడు ఒక్కడున్నాడో—(ఆత్మోక్తి)

ద్వారంలోనుంచి పరిచారిక—

సుబుద్ధి అయ్యగారు వచ్చి వేచివున్నా రమ్మా!

రత్నాంగి—ఏమన్నావూ?

ద్వారంలోనుంచి పరిచారిక—

సుబుద్ధి అయ్యగారు వచ్చి వేచివున్నా రమ్మా!

రత్నాంగి—రప్పించు. (గౌరితో) తోడితేవే.

గౌరి ద్వారందాకా వెళ్ళి మళ్ళి సుబుద్ధితో వస్తుంది.

రత్నాంగి—ఏం బాబూ?

సుబుద్ధి—అబ్బాయిగారి కోసం వచ్చా నమ్మా!

రత్నాంగి—నాయన మీకోసమే బయలుదేరాడు బాబూ!

సుబుద్ధి—కనపడలే దండీ అమ్మా!

రత్నాంగి—(గౌరికేసి చూస్తుంది)

గౌరి—బుల్లిబాబయ్య దర్శనానికి వెళ్ళివుంటా రమ్మా!

రత్నాంగి—(సుబుద్ధికేసి చూస్తుంది)

సుబుద్ధి—సేనకళ్ళాంచే వస్తున్నా నండీ!

రత్నాంగి—మహారాజా జిప్పుడే దయచేశారుట. వారి దర్శనానికి వెళ్లి వున్నాడేమో.

గౌరి—అలాగే అయివుంటుం దమ్మా!

సుబుద్ధి—కావచ్చు నమ్మా!

రత్నాంగి—ఇంకా భోజనం కాలేదు, త్వరగానే రావచ్చు, మీరు—(ఆర్థోక్తి)

సుబుద్ధి—కింద వేచి వుంటా నమ్మా!

రత్నాంగి—మీభోజనం అయిందా?

సుబుద్ధి—ఇంకా కాలేదు. నేనిప్పుడు భట్టారకులవారి దగ్గిరనుంచి వస్తున్నా నండి.

రత్నాంగి—(జాలిగా) ఎంతమహారోగం వొంటు బట్టిందీవారికీ? ఎదట నుంచుని మాట్లాడుతూ వుంటే, మాబాబయ్యగారి యెదట వున్నట్టుం డేది. బతికి బట్టకట్టి మళ్లీ వారిక్కడి కెప్పుడు దయచేస్తారో నేనెప్పుడు సేవించు కుంటానో!

సుబుద్ధి—ఇక లాభం లేదండీ అమ్మా!

రత్నాంగి—(విచారంతో) అదేం బాబూ?

సుబుద్ధి—ఈ రాత్రి గడవదండీ!

రత్నాంగి—శివశివా! శివశివా! అంత ముంచుకు వచ్చిందా?

సుబుద్ధి—యువరాజులుంగారి దర్శనంకోసం అటుమటించిపోతున్నా తమ్మా వారు.

రత్నాంగి—అయ్యో, అయ్యో, ఎలాగా తండ్రీ? (గౌరితో) నానాయనకి వారి చూపు లందవు కాబోలు, నేం చేతునే?

గౌరి—(సుబుద్ధితో) ఈసంగతి మహారాజులుంగారికి తెలిసిందో లేదో, తమ రందచేయించండి బాబయ్యా!

సుబుద్ధి—నేను కాదు, మాబాబయ్యగారు విన్నవించుకుంటారు మహారాజులుంగారితోటి.

రత్నాంగి—ఈలోపున యిక్కడికి వస్తే అబ్బాయిని వెంటనే పంపి స్తాను, మీరు పదండి బాబూ, అక్కడే వుండండి.

సుబుద్ధి—చిత్తం అమ్మా!

రత్నాంగి—సోమిదేవమ్మగారిని వొక కంటితో కనిపెడుతూ వుండండేం బాబూ!

సుబుద్ధి—చిత్తం అమ్మా!

రత్నాంగి—(గౌరితో) చూడూ, నువ్వు వెళ్లి అమ్మగారిని కనిపెట్టు కుని వుండూ. అమ్మాయిగా రమ్మాయిగా రంటూ నన్ను గుచ్చి కౌగిలించు కుంటేనే కాని వుండలే దామె. (కళ్లు తుడుచుకుంటూ) ఆమె పసుపుకుంకు మలకే లోటు రావాలా?

సుబుద్ధి—సెలవు, అమ్మా!

రత్నాంగి—మంచిది బాబూ! (గౌరితో) నువ్వు కూడా పద! (సుబుద్ధితో) చూడండీ! ఎప్పటి స్థితి అప్పుడు నాకు తెలియపరుస్తూ వుం డాలి సుమండీ బాబూ!

సుబుద్ధి—చిత్తం అమ్మా!

తలో వేపుకీ వెళ్లిపోతారు.

ఇరవైరెండోరంగం

చిత్రాంగి నగరు. నాలుగ్ఘళ్లరాత్రి అయింది. సారంగధరుడికోసం వచ్చి సుబుద్ధి రత్నాంగితో మాట్లాడుతూ వుండిన సమయం అది. ఇక్కడ, వాళ్లో, సారంగధరుడు వొక ఆసనంమీద కూచునీ, చిత్రాంగి, అతని యెదట, తగినంత దూరాన నుంచునీ వున్నారు. చిలక చేరవేసిన తలుపు అలాగే వుంది.

సారంగధరుడు—(చిత్రాంగితో) అసాధారణపరిస్థితుల్లో నేనిక్కడికి బయలుదేరాను. వచ్చిన్నీ మళ్ళీ అసాధారణపరిస్థితుల్లోనే పడిపోయాను.

చిత్రాంగి—(తల పంకించి వూరుకుంటుంది)

సారంగధరుడు—మెట్లమీద అడుగుపెట్టాను; కాని, నన్నెవరో దిగలాగేస్తూన్నట్టయింది. చిలక చెప్పిందివిన్నాను, సరి, అంతా పూర్వపక్షమే అయిపోయింది.

చిత్రాంగి—(తల పంకించి వూరుకుంటుంది)

సారంగధరుడు—చివరికి, నేను, యథాస్థితికి వచ్చేశాను.

చిత్రాంగి—(గంభీరంగా చూస్తూ) అంటే?

సారంగధరుడు—(జంకుకనబరుస్తూ) తమకీ మాబాబయ్యగారికీవివాహం జరిగిపోయినట్టే స్పష్టం అయింది.

చిత్రాంగి—(తల పంకించి వూరుకుంటుంది)

సారంగధరుడు—అంతఃపురానికి అంతఃపురం అంతా—రాజమహేంద్రపురానికి రాజమహేంద్రపురం అంతా—సామ్రాజ్యానికిన్నీ సామ్రాజ్యం అంతా తమర్ని మా బాబయ్యగారి రెండో భార్యగా గుర్తించి వుంది.

చిత్రాంగి—మరి తమర్ని?

సారంగధరుడు—(మొగం వంచుకుంటాడు)

చిత్రాంగి—(చూసి చూసి, తల పంకించి) అయితే, తమరది నమ్మారా?

సారంగధరుడు—(మొగం పైకెత్తి, కొంచెం బెదురుగా) చిత్తం, నమ్మాను.

చిత్రాంగి—ఇప్పటికిన్నీ—(అర్థోక్తి)

సారంగధరుడు—(మొగం వంచుకుని) నమ్ముతూనే వున్నాను.

వల్లమాలిన రోషం వచ్చి చిత్రాంగి వొణికిపోతుంది. ఏమంటుందో అని సారంగధరుడు కిందుగా పక్కచూపులు చూస్తాడు.

చిత్రాంగి—(రోషం దిగమింగుకుని, అప్పటికీ కొంచెం కటువుగానే) అయితే, వివాహం అన్నారే, దాని కారణం?

సారంగధరుడు—(పక్కకి చూస్తూ) బాబయ్యగారి కోరికా, సంకల్పమూ, దృఢదీక్షా, తీవ్రప్రయత్నమూ—(చిత్రాంగిని చూస్తూ) చివరికి కార్యసిద్ధిన్నీ.

చిత్రాంగి—వాటికి కారణం?

సారంగధరుడు—(మొగం వంచుకుంటాడు)

చిత్రాంగి—(చూసి చూసి, తల పంకించుకుని) పోనీ, పాపికొండల్లో—పులివేటలో, మనం కలుసుకున్నప్పుడు—తమ మనస్సు—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి) చలించింది. హృదయమున్నూ తమయెడల అనురక్తమయింది.

చిత్రాంగి—తరవాత—మరే సుందరిమీద నయినా—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి) నామనస్సు చలించలేదు. హృదయమున్నూ అనురక్తం కాలేదు.

చిత్రాంగి—చిత్రపటాలు—కోరినప్పుడు—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి) నాచూపు తమమీదే వుంది.

చిత్రాంగి—అంటే యీమూడేళ్లలోనూ—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి) తమ రూపపటం నాహృదయఫలకంమీద వొకనాటికంటే వొకనాడు స్థిరపడిపోయింది.

చిత్రాంగి—(నిలవతీస్తూ) దానిమీద తమ రేమి చేశారూ?

సారంగధరుడు—(ఒక్కమాటు చిత్రాంగికేసి చూసి మళ్లీ మొగం వంచుకుంటాడు)

చిత్రాంగి—(చూసి చూసి, తల పంకించుకుని) అయితే, యింతకీ, తమయెడల నాహృదయం—(ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి) గాఢంగా అనురక్తం అయిం దని నాడే తెలుసుకున్నాను.

చిత్రాంగి—తరవాత, నామనస్సు ఏమయినా (మారినట్టు—ప్రశ్నార్థకంగా చూస్తుంది)

సారంగధరుడు—(మొగం వంచుకునేవుండి) లేదు, లేదు నాకలాంటి సందేహం కలిగే సన్నివేశా లేమీ కనపడలేదు. పైగా, తమ చిత్రమే మొదట వచ్చిం దన్న వార్త విని, మారాయబారుల పరముఖంగా కాక—తమ తండ్రిగారు—స్వయంగానే అంచెగుర్రాల మీద పంపారన్న సంగతిన్నీ విని, తమ హృదయమే కాక, తమ తండ్రిగారి ఉత్కంఠా తెలుసుకుని పొంగిపోయాను.

చిత్రాంగి—(కరుగ్గా) పొంగిపోయి!

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—(హేళనగా) సుబుద్ధి అయ్యవారి సెలవు కాలేదా?

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—(నిరసనగా) సిగ్గు ముంచుకు వచ్చిందా?

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు.)

చిత్రాంగి—నామనస్సు మారలే దని తెలిసినప్పుడు పొంగిపోయినట్టే, తమ భార్యని తమ తండ్రిగారు ఆక్రమించు కోడానికి ప్రయత్నించడం తెలిసినప్పుడున్నూ (పళ్లు కొరుకుతూ) పొంగిపోయారు, కదూ?

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—(నిక్కచ్చిగా) మరి— తమరు—ఇప్పు డెందుకు దయచేసినట్టూ?

సారంగధరుడు—(ఒక్కమాటు చిత్రాంగికేసి చూసి మళ్ళీ మొగం వంచుకుంటాడు)

చిత్రాంగి—(నిరసనగా) ప్రేమించీ, నమ్మీ, ఆశించీ, వచ్చీ, పడిగాపులు పడివుండీ—చివరికి అనుగ్రహించబడ్డట్టు భ్రమపడీ పొంగిపోయిన యువతి యెడల, మనసుపడివున్న క్షత్రియవీరుడు చూపించవలసిన పురుషకారం

యిలాంటిదే కాదూ? (కోపంగా) జక్కులదీవి రాజవంశం అంటే—
(అర్థోక్తి)

సారంగధరుడు—(ఆత్రంగా) వద్దు, వద్దు, నాకలాంటి భావం ఎంతమాత్రమూలేదు. నేనంత క్షుద్రహృదయుణ్ణని తమరు భావించవద్దు. నేను తమకుమారుణ్ణి.

చిత్రాంగి—(రోషంతో, చెయ్యిజాడిస్తూ) కావు. ఎంతమాత్రమూ కావు.

సారంగధరుడు—(మొగం వంచుకుని వూరుకుంటాడు)

చిత్రాంగి—భార్య అంటే యేమిటో, తల్లి అంటే యేమిటో, నువ్వెరగవు.

సారంగధరుడు—(మొలకట్టున వున్న కటారి వొరతో కూడా తీసి, చిత్రాంగి పాదాల దగ్గిర వుంచి, లేచి నుంచుని, తర్జనితో కటారి చూపిస్తూ) దాంతో—(తన గుండెలు చూపిస్తూ) ఇక్కడ చీల్చి చిత్తగిస్తే—(అర్థోక్తి)

చిత్రాంగి—పనిలేదు. (ఆకటారి అందుకుని) నీకు హృదయమే వుంటే అది యిదివరకే బద్దలయిపోయి వుండేది.

సారంగధరుడు—(మొగం వంచుకుని వూరుకుంటాడు)

చిత్రాంగి—నాయెడల మాతృభావం చూపించడాని కయినా నీకు సత్తా చాలదు.

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—కుమారుడు ఉనుకోడాని కయినా యోగ్యత లేని మనిషిని పతిగా వరించి, గంపెడాశతో అక్కణ్ణుంచి యిక్కడికి రావడం నాదే బుద్ధితక్కువ.

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—నన్ను తల్లిగానే భావించి వుంటే, యిన్నాళ్లకా, నీతండ్రి వూళ్లో నేనప్పుడా, పెలవుపొందకుండానా, దొంగపోటుగానా రావడం

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—నీపక్షంగా చూస్తే నీతండ్రి చేసిం దేమీ తప్పు కాదు? కాని నేనే మోసపోయాను.

సారంగధరుడు—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

చిత్రాంగి—తన కొడుకే తనకి భార్య—తన భార్యే తనకి తల్లి— ఆహా! ఏమి తండ్రీకొడుకులూ?

సారంగధరుడు—(మొంగ వంచుకునే వుండి ఛ్రాసుకుంటాడు)

చిత్రాంగి—మహా శౌర్యసాహసాలు వున్నవాడిలాగ— (చూపిస్తూ) కటారి చేత్రున లాగి నాపాదాల దగ్గిర వుంచావే, తల తిరిగిపోయే దారుణాలు జరుగుతుండగా యెలాగ మూసిపెట్టుకుని వుండగలిగావూ ?

సారంగధరుడు—(ఏదో చెప్పబోయి మొగం పైకెత్తి, తటాలున మళ్ళీ వంచుకుంటాడు)

చిత్రాంగి—నీతో మాటాడ్డమే కాదు, నీయెదట నుంచోడం కూడా ఆడదానికి పరువుతక్కువ. పూర్వజన్మలో యెంతో పాపం చేసుకుంటేగాని ఆడది నీవంటివాణ్ణి కనదు. (గుమ్మంకేసి చూస్తూ) చిలకా!

తెరలో

"తల్లీ!"

చిత్రాంగి—తలుపు తియ్యి.

తలుపు తీసి, చిలక, వొక పక్కగా నుంచుంటుంది.

చిత్రాంగి—(గుమ్మంకేసిచూపిస్తూ, సారంగధరుడితో) వెళ్లు. వెళ్లిపో!.

కాళ్లీడ్చుకుంటూ సారంగధరుడు బయలుదేరతాడు. కూడా వచ్చి, చిలక దగ్గిర నుంచుని, చిత్రాంగి, సారంగధరుడికేసి తీవ్రంగా చూస్తూ వుంటుంది.

చిలక—(సారంగధరుడికేసి చూస్తూ, హేళనగా) ఏ—మి—టి—టి?

చిత్రాంగి—(ఏవగింపుగానూ, రోషంతోనూ సారంగధరుడికేసి చూస్తూ) నే నమ్మనిట.

చిలక—(కళ్లూ, మూతీ తిప్పుకుంటూ, సారంగధరుడికేసి చూస్తూ) అయితే, వుగ్గూ పాలూ పుచ్చుకోడానికి వచ్చారటనా ?

పిడుగుపడ్డట్టయి, వేలు కొరుక్కుని, సారంగధరుడు గబగబా వెళ్ళిపోతాడు. కనపడ్డంతసేపూ చిలకా చిత్రాంగీ అతని కేసే కోపంగా చూస్తారు.

చిత్రాంగి—తేలిపోయింది.

చిలక—రాజూ వచ్చాడు.

చిత్రాంగి—(చకిత అయి) ఎప్పుడు?

చిలక—మిమ్మల్నిద్దర్నీ విడిచి నేనివతలికి వచ్చాను, రుక్కు వార్త చెప్పింది.

చిత్రాంగి—(సాలోచనగా పక్కకి చూస్తూ) సమయానికే వచ్చాడు; కాని ఆరావడం రావడం యిక్కడికే వస్తే యెంత బాగుండునూ?

చిలక—ఇది తెలవదా, యిక రాడా?

చిత్రాంగి—(మళ్ళీ సాలోచనగా పక్కకే చూస్తూ) కాదు. మంచి సమయం దాటిపోయింది. (చేతనున్న కటారి చూసుకుంటూ) దీనికి విని యోగం లేకపోయింది.

చిలక—(కటారి పుచ్చుకొని) ఇదెలా వచ్చింది తల్లీ?

చిత్రాంగి—నేను తన తల్లి నని రాసివుందిట తన హృదయంమీద. చీల్చి చూసుకో మని—(అర్ధోక్తి)

చిలక—వోస్! కనక కనక యిలాంటి కొడుకునే కనాలి.

చిత్రాంగి—(సాలోచనగా పక్కకి చూస్తూ వుంటుంది)

చిలక—మరి ముందు చెయ్యవలసింది?

చిత్రాంగి—(ఒక్క క్షణం అలాగే వుండి, తరవాత చిలకతో) నేను చెయ్యవలసింది నాకూ తెలుసు, నీకూ తెలుసు. మరి నీమాట?

చిలక—మీదారివేరూ నాదారి వేరూనా తల్లీ? ఎంతమాటా? మీకు సుఖమూ లేక, మీరూ లేక నేనుండి యేమి చెయ్యనూ!

తెరలో

"చిలకా!"

చిలక—(చిత్రాంగికేసి చూస్తూ) ఆ!

చిత్రాంగి— రమ్మను.

చిలక—(గుమ్మంకేసి చూస్తూ) రావచ్చు.

రుక్కు ఖడ్గపాణి అయి వస్తుంది.

రుక్కు— మహారాజా, మహారుద్రయ్యగారూ—(ఆర్తోక్తి)

చిత్రాంగి—వచ్చారూ? (చిలకతో) ఆనేడిలో వస్తేనా?

చిలక—ఇప్పుడు మాత్రం యేమి ముంచిపోయింది తల్లీ? ముందు నాటకం కానిచ్చే తరవాత ఆపని చెయ్యవచ్చు. (రుక్కుతో) ఎక్కడున్నారే?

చిలక—కిందే వున్నారు.

చిత్రాంగి—(రుక్కు చేత వున్న ఖడ్గం అప్పుడు గుర్తించి, చకిత అయి చిలకతో) అదేమిటే?

చిలక—మీయిద్దరికీ అనుకూల్యం కలుగుతుం దనీ, అసమయాన రాజు వస్తాడేమో ననీ సెలవు లేకుండా వస్తే నరికెయ్య మనీ—(ఆర్తోక్తి)

చిత్రాంగి—అదే లేకపోయింది: కాని మంచి యేర్పాటే చేశావు.

చిలక—మరి యిప్పుడు రాజు మాట?

చిత్రాంగి—(రుక్కుతో) అవతల వుండు:

రుక్కు వెళ్లిపోతుంది.

చిత్రాంగి—(సాలోచనగా) వచ్చీ రావడంతోటే రాజుని పొడిచెయ్యడం—లేకపోతే—తికమకలుగా సమాధానాలు చెప్పి, మనస్సు పాడుచేసి, తన్మూలంగా కల్లోలాలు పెంచడం—వీలు తప్పివచ్చినప్పుడు మనమున్నా—(చిలకకేసి చూస్తుంది.)

చిలక—చివరి ఆలోచనే బాగుంది. అలా చేస్తే, తండ్రి కొడుకునో, కొడుకు తండ్రినో కడతేర్చుకుంటారు. ఈచిచ్చు మనతో పోనివ్వగూడదు.

చిత్రాంగి—ముసిలాడిప్పుడు అసందర్భంగా మాట్లాడితే?

చిలక—పొడిచేసి పొడిచేసుకుందాం.

చిత్రాంగి—(ఆలోచించి) కల్లోలాలు పెరిగేటట్టే చూడు. రప్పించు.

చిలక—(గుమ్మంకేసి చూస్తూ) రావచ్చు.

రుక్కు—(వచ్చి) ఏం సెలవు అమ్మా?

చిలక—ముందు కత్తులు దింపెయ్యండి. తరవాత తీసుకురా.

రుక్కు—మంచిది. (బయలుదేరుతుంది)

చిత్రాంగి—(రుక్కుతో) చూడమ్మా, ఇక వంగివంగి దండాలక్కర్లేదు. ఎక్కడివాళ్లే నక్కడ తప్పుకోమను.

రుక్కు—(చిలకకేసి చూస్తుంది)

చిలక—నువ్వు మాత్రం యథాపూర్వమే.

రుక్కు వెళ్లిపోతుంది.

చిలక—(చిత్రాంగిని పొదివి పట్టుకుని) తలుపుచాటుకి నడండి తల్లీ!

చిత్రాంగి—ముసిలాడి కింకా మర్యాదా చెయ్యాలంటావా?

చిలక—ముసిలాడి క్కాదు, అది మనకే మర్యాద. ఇదివరకి లేంది మీరిప్పుడు ఎందుకు రాజు కళ్లబడాలీ?

చిత్రాంగి—మాటల సందర్భంలో అవసరం వస్తుందేమో?

చిలక—అప్పుడు భద్రకాళీ అవతారం తాల్చి ప్రత్యక్షం కావడం.

చిత్రాంగి తలుపు చాటునా, చిలక ద్వారంలోనూ నుంచుంటారు. ఇంతలో రాజూ మహారుద్రయ్యా వస్తారు. రాజు ధుమ ధుమ లాడుతూ వుంటాడు. చిలక, చూసి, మొగం వంచుకుని, వూరుకుంటుంది. చిత్రాంగి చెవు లోరచేసుకుంటుంది. ప్రత్యుత్థానాదికం లేకపోయినందుకు అసంతృప్తులై రాజూ మహారుద్రయ్యా మొగమొగాలు చూసుకుంటారు.

రాజరాజు—(చూసిచూసి చిలకతో) పూజ అప్పుడే అయిపోయిందా, లేక, యివాళ—

ప్రశ్నార్థకంగా చూస్తూ రాజు ఇంతమాత్రమే అడిగి వూరుకుంటాడు. చిలక, నిర్లక్ష్యంగా చూసి వూరుకుంటుంది.

దానిమీద, రాజూ మహారుద్రయ్యా వొకమాటు చురుగ్గా చూసుకుంటారు.

రాజరాజు—ఇంకా ప్రారంభం కాలేదా?

చిలక—లేదు.

రాజరాజు—కారణం?

చిలక—ఉంది.

రాజరాజు—మేము వినతలుచుకున్నాము.

చిలక—(ఒకమాటు చిత్రాంగికేసి చూసి రాజుతో) మేము చెప్పతలుచుకోలేదు.

రాజు మహారుద్రయ్యకేసి చూస్తాడు. మహారుద్రయ్య ఏదో గొణుగుతాడు.

రాజరాజు—ఇక్కడికి సారంగధరుడు వచ్చాడుట?

చిలక—(చిత్రాంగికేసి చూసి, రాజుతో) అవును, వచ్చారు.

రాజరాజు—ఏడీ?

చిలక—వెళ్లిపోయారు.

రాజరాజు—వచ్చి యెంతసేపయిందీ?

చిలక—మూడు గడియలు కావచ్చు.

రాజరాజు—వెళ్లి!

చిలక—(లెక్క నటిస్తూ) అరగడియ కాబోతోంది.

రాజరాజు—వచ్చి యేంచేశాడూ?

చిలక—(చిత్రాంగికేసి చూసి రాజుతో) ఉన్నారు.

రాజరాజు—(కళవళపడి, ఒక్కమాటు మహారుద్రయ్యకేసిన్నీ చూసి) ఉండి యేం చేశాడూ?

చిలక—(చిత్రాంగికేసి చూసి రాజుతో వెటకారంగా) వెళ్లిపోయారు.

మండిపడితూ రాజు మహారుద్రయ్యకేసి చూస్తాడు. వెంటనే "తమ రుండండి" అంటూ మహారుద్రయ్య ముందుకి వస్తాడు.

మహారుద్రయ్య—(చిత్రాంగినిఉద్దేశించిగుమ్మంకేసి చూస్తూ) అమ్మా! తమరు—చిన్నవారు—(అర్ధోక్తి)

చిత్రాంగి—(రోషంతో) నీపెద్దతనం మాత్రం యేమి వుండిందీ? నా అంతఃపురంలో నీకేమి పనీ?

రాజు నిర్విణ్ణు డవుతాడు. బుర్రవంచుకుని మహారుద్రయ్య వెనక్కి వెళ్లిపోతాడు.

రాజరాజు—(చిత్రాంగిని ఉద్దేశించి గుమ్మంకేసి చూస్తూ కటువుగా) నీ అంతఃపురంలో సారంగధరుడికి మాత్రం యేమి పనీ?

చిలక—(ఒకమాటు చిత్రాంగికేసి చూసి రాజుతో) ఒకరి వ్యూహాలూ, వొకరి వుద్దేశాలూ, వొకరి సంకల్పాలూ, వొకరి ప్రయత్నాలూ, వొకరి పనులూ మరొకరినా అడగడం?

రాజు చిలకకేసి తీక్ష్ణంగా చూస్తాడు. చిలక రాజుకేసి అలవోకగా చూస్తుంది. మహారుద్రయ్య, వెనకవాటున, రాజు చెవి దగ్గిరగా నోరు పెట్టి "ఇప్పుడు కాదు, దయచెయ్యండి మహాప్రభూ" అంటాడు. రాజు చిలకకేసి చూసి చూసి, తల పంకించి, మహారుద్రయ్యతో వెళ్ళిపోతాడు. చిలక, ఆయిద్దరి మీదా మెటికలు విరుస్తుంది. చిత్రాంగి యివతలికి వస్తుంది.

చిత్రాంగి—అంటుకున్నట్టేనా?

చిలక—ఇక భగ్గు మనడమే తరవాయి.

చిత్రాంగి—అనక? మూల నున్న వాళ్ళని ముందు కీడిస్తే వూరికేపోతుందా?

చిలక—ఊరికే పోనిస్తామా?

చిత్రాంగి—(ఆలోచించి) చిలకా!

చిలక—తల్లీ!

చిత్రాంగి—(గంభీరంగా) నేనూకొండంత ఆశపెట్టుకున్నాను. నువ్వూ కొండంత ఆశపెట్టుకున్నావు.

చిలక—సెలవిప్పించం డమ్మా!

చిత్రాంగి—కాని, యిక్కడమూ వొక్కనోమే నోచుకున్నాము.

చిలక—సెలవిప్పించం డమ్మా!

చిత్రాంగి—వస్తా నుండు. (లోపలికి వెళ్లి తన కటారి తీసుకువచ్చి) నాకు నృత్యవిద్యా, ధనుర్విద్యా తీక్ష్ణంగా నేర్పావు. లోకజ్ఞానం కలిగించావు. కంటికి రెప్పలాగ కాపాడావు. నీడలాగ అనుసరించావు. ఇన్నింటికీ, చివరికి, నీకు నేను సమర్పించుకోగలిగిన గురుదక్షిణ యిదీ. (కటారి యిస్తుంది)

చిలక—(నమ్రురాలై దోసిలి వొగ్గి అందుకుని కళ్లకద్దుకుంటూ) మహాప్రసాదం. అమ్మా! నన్ను ఆత్మవతుగా భావించారు. ఇంతకంటే నాకు గురుదక్షిణ యేమిటీ? మన్నన మాత్రం యేమున్నదీ?

చిత్రాంగి—వెర్రితల్లివి నువ్వు, ఎప్పటి కప్పుడే, యెక్కడి కక్కడికే సంతోషించావు. మరి ఆకటారి యిలా తే.

చిలక సారంగధరుడి కటారి యిస్తుంది

చిత్రాంగి—నేను చళుక్యయువరాజుని వరించాను. నాహృదయంలో మరొకడికి చోటు లేదు.

చిలక—అవును తల్లీ!

చిత్రాంగి—ఆమనిషి దగ్గిర నేననుకున్న యోగ్యత లేకపోయింది. (కటారి వొరతీసి చూసి) దీనికి మాత్రం వుండవలసిన యోగ్యత—(అర్థోక్తి)

చిలక—(గభీమని చిత్రాంగి చెయ్యి పట్టుకుని కంగారుగా చూస్తుంది)

చిత్రాంగి—ముసిలాడు మళ్లీ రాకుండానూ—మరోమాటు మాడ్చెయ్యకుండానూ తొందరపడతానా, చెయ్యివదులు. అప్పుడేనా నువ్వూ నేనూ వొక్కమాటే—(కటారి వొరలో పెట్టేస్తుంది)

చిలక—అందు కడ్డేమిటీ? చెయ్యవలసిందే అదీ. ముందు మనం కొన్ని సంగతులు పరిష్కరించుకోవలసివుంది. మనవాళ్లకి కర్తవ్యం చెప్పవలసిన్నీ వుంది. కడసారం మీరు సావిత్రీఅమ్మవారిని కొలుచుకోవలసిన్నీ వుంది, రండి

చిలక చిత్రాంగిని చెయ్యి పట్టుకుని లోపలికి నడిపించుకు వెడుతుంది.

ఇరవై మూడో రంగం

రాజరాజు నగరు.

జాము రాత్రి అయింది. పచారుచేస్తూ రాజు మహోగ్రుడై వున్నాడు. చేతులు కట్టుకుని మహారుద్రయ్య వొక పక్కగా నుంచుని వుంటాడు.

రాజరాజు—"వెళ్లాను, వచ్చేశాను" అని యితగాడా? "వచ్చారు, వెళ్ళిపోయారు" అని ఆనెరజాణలా? ఎన్ని విధాల అడిగినా వొక్కటే మాటా? ఇది యివాళే ప్రారంభం అయి వుంటే వుభయులకూ ఇంత ఐక కంఠ్యం సాధ్యంటండీ?

మహారుద్రయ్య—(చూస్తూ వూరుకుంటాడు)

రాజరాజు—తానే వివాహం చేసుకుంటా నని ఆదిలోనే పట్టుపట్ట గూడదూ? ఆపాపికొండల సంఘటనే నిజ మయితే, మనం ప్రయత్నాలు ప్రారంభించేదాకా యెలాగ మణిగివుండిందీ?

మహారుద్రయ్య—(చూస్తూ వూరుకుంటాడు)

రాజరాజు—ఇంత దారుణప్పని — యింత ద్రోహప్పని — యింతనీచప్పని మరేమయినా వుండిటండీ? అప్పు డలా వూరుకున్న అబ్బాయి, వొకరి ప్రోద్బలంలేకుండా యిప్పు డిలా చెయ్యడమున్నా సంభవంటండీ?

మహారుద్రయ్య—ఈసందేహం నాకు మొదట్లోనే తట్టింది. ఎవరి ప్రోద్బలంఉండినా ఎవరిప్రోద్బలం లేకపోయినా నర్మసచివుడు ఆసుబుద్ధి ప్రోద్బలం మాత్రం—(అర్ధోక్తి)

రాజరాజు—తమ్ముడి ప్రోద్బలం లేదంటారా మీరు? చిట్టివీరన్నగారి కిది తెలిసివుండ దంటారా?

మహారుద్రయ్య—నేను జక్కులదీవి వెళ్లి రామభద్రరాజులుంగారిని నిర్బంధించివచ్చినట్లు గుర్తించగలిగిన ప్రధానమంత్రిగారి కిది తెలిసివుండ దంటే నేను నమ్మను; కాని—(అర్థోక్తి)

రాజరాజు—తల్లికూడా—(అర్థోక్తి)

మహారుద్రయ్య—(దోసిలియొగ్గి) అంతమాట అనవద్దు మహాప్రభూ! తక్కినవారి నెవరి నేమన్నా—(అర్థోక్తి)

రాజరాజు—తక్కినవాళ్ళని మాత్రం అని ప్రయోజనం?

మహారుద్రయ్య—అదీ నేను మనవిచేసుకునేది. జరిగిపోయిన దానికి హేతువులూ, వివరాలూ యేమయినా కావచ్చు. వాటివల్ల మన కేమీ ప్రయోజనం లేదు. ఇక చెయ్యవలసింది చూసుకోవాలి.

రాజరాజు—ఉప్పుపాతర వెయ్యడమే మాతృద్రోహికి—(అర్థోక్తి)

మహారుద్రయ్య—(చెవులు మూసుకుని మొగం వంచుకుంటూ) శివశివా! శివశివా!

రాజరాజు—(చకితుడై మహారుద్రయ్యకేసి తీక్ష్ణంగా చూస్తాడు)

మహారుద్రయ్య—దయతలచవలసిందని నేను ప్రార్థించను; కాని—(అర్థోక్తి)

రాజరాజు—పోనీ, శిరచ్ఛేదం, ఏమంటారు మీరు?

మహారుద్రయ్య—వినలేను మహాప్రభూ!

రాజరాజు—(మళ్లీ చకితుడై) అదేమిటండీ?

మహారుద్రయ్య—అదేమిటీ అంటే, తమకి తెలవని దేమి వున్నదీ? నేను మనవిచేసుకోవలసిన అగత్యమువున్నా యేమిటీ? నిజానికి, ధర్మాని కిన్ని మార్గాలు లేవు. తన్నిర్వహణం కూడా నిక్కచ్చిగానే చెయ్యవలసివుంది: కాని దానికి విశేషవిధు లున్నాయి.

రాజరాజు—అవి మాత్రం నాకు తెలియవు. అంతే కాదూ?

మహారుద్రయ్య—ఎంతమాటా?

రాజరాజు—మరి మీరు నిర్వచించే, విశేషవిధు లేమిటండీ?

మహారుద్రయ్య—మనవిచేసుకుంటున్నాను. ఇది యేలినవారి అత్మవృత్తం. ఆపైని, యిటు స్వచ్ఛంద మైన లోకం. అటు అవిచ్ఛిన్న మైన వంశం.

రాజరాజు—(ప్రశ్న కోరుకుతూ) వంశం! ఇలాంటి నీమడివల్లనా వంశాభివృద్ధి కోరుకోవలసింది?

మహారుద్రయ్య—తప్పితే మరో మార్గం ఏదీ?

రాజరాజు—(ఉద్రిక్తుడై మాటరాక కొంచెంసేపు చూసి చూసి) మీరేమంటారండీ?

మహారుద్రయ్య—(దోసిలియొగ్గి) ముందు, చాలా దూరం ఆలోచించవలసిం దని మహేలినవారిని ప్రార్థించుకుంటున్నాను.

రాజరాజు—తరవాత?

మహారుద్రయ్య—మరేముందీ? తరవాత శిక్ష విధించడమే.

రాజరాజు—అయితే, మీరు విధించమనే శిక్ష యేమిటీ?

మహారుద్రయ్య—విన్నవించుకుంటాను. (గంభీరంగా చూసి చూసి) మహాప్రభూ! మరి చిత్రాంగీదేవమ్మ గారి సంగతి—(అర్థోక్తి)

రాజరాజు—(దురుసుగా) అది వేరే సంగతి.

మహారుద్రయ్య—నేను కాదనను. అయితే, దాంతోపాటు "ద్రోహం జరిగిందా లేదా" -అన్నది కూడా వేరే సంగతే. ఇక వున్నదల్లా యేమిటంటే? ద్రోహమే జరిగివుంటే, దానికి అబ్బాయిగారొక్కరే బాధ్యులు కారు.

రాజరాజు—అయితే?

మహారుద్రయ్య—అది నిర్ధారణ అయిపోయింది కనక, యిప్పుడూ, ద్రోహం జరిగిందా లేదా అన్న విచారణ. ఇది అవశ్యమూ చెయ్యవలసిందే; కాని యేటు నిర్ధరించడమూ మనకి సాధ్యం కాదు. సర్వమూ (అంజలిబంధం పైకెత్తి) అమార్కండేయస్వామికే యెరుక. ఎంచేత నంటే? చిన్నరాణీ గారి వ్రతం—(అర్థోక్తి)

రాజరాజు—(ఆత్రంగా) ఇప్పుడా వ్రతం మాట యెందుకండీ?

మహారుద్రయ్య—ఇప్పుడే కా, వప్పుడే విన్నవించుకున్నాను, నేను ఆవ్రతం అంగీకరించవద్దని.

రాజరాజు—(తేల్చేస్తూ) సరే: ఆవ్రతం సంగతి యేమిటి?

మహారుద్రయ్య—చిన్నరాణీగారి వ్రతం సంగతి యోచిస్తే ద్రోహం జరిగి వుండవచ్చు, అబ్బాయిగారి శీలనైశిత్యం గుర్తిస్తే జరిగివుండకా పోవచ్చు.

రాజరాజు—(వెటకారంగా తల యెగరవేసుకుంటూ) ఓహో! అదా మీయెత్తు?

మహారుద్రయ్య—తమ రాగ్రహిస్తే నేను తాళుకోలేను; కాని నామనవి పూర్తి కాకుండా—(అర్థోక్తి)

రాజరాజు—అలాగే కానివ్వండీ చూతాం.

మహారుద్రయ్య—చిత్తం. వెళ్లినట్టు మీరూ అంగీకరిస్తారు. వచ్చినట్టు వారూ అంగీకరిస్తారు. అయితే, పూజాసమయాన—(అర్థోక్తి)

రాజరాజు—ఆ, మీరూ గుర్తించారా అదీ! పోతుటీగ అయినా చూడకూడ దని నియమం కదా, అందువల్లనే నేను దూరంగా వుండవలసి వస్తోంది కదా, మరి అబ్బాయి యెలా వెళ్లగలిగాడూ?

మహారుద్రయ్య—అబ్బాయి యెలా వెళ్లగలిగారూ అంటే అతకడం లేదు, మహాప్రభూ, వారెలా రానిచ్చారూ?

రాజరాజు—(తెల్లపోతాడు)

మహారుద్రయ్య—అంటే, నావిన్నపం అంతర్యానికి తెచ్చుకోగోరుతున్నాను. దీనివల్ల బాధ్యత యెవరిమీద—(అర్థోక్తి)

రాజరాజు—(కంగారుపడి) ఊ, ఊ, కాలహరణం చెయ్యక మీకు తోచిన శిక్ష యేమిటో తొరగా చెప్పండీ!

మహారుద్రయ్య—మనవిచేసుకుంటున్నాను. ఇలాగ, పూర్వాపరసందర్భాలు పరిశీలిస్తే, శిక్షా విధించాలి. ఆశిక్ష ఉభయతారకంగానూ వుండాలి.

రాజరాజు—ఊహూ!

మహారుద్రయ్య—నాబుద్ధికి తోచిం దేమి టంటే? బతికుండగా కళ్లబడకుండా వుండేటట్టూ, మళ్లీ రాజమహేంద్రపురం ప్రవేశించకుండా వుండే

ట్టూ, ఈప్రాంతమే మరిచిపోయేటట్టూ కట్టడి చేసి, దూరస్థ మైన యేమండలానికో అధిపత్యం—(అర్థోక్తి)

రాజరాజు—(మండిపడి పళ్లుకొరుకుతూ) మండలాధిపత్యం ట మండలాధిపత్యం?

మహారుద్రయ్య—(మొగం వంచుకుంటాడు)

రాజరాజు—నంచున్న పాళంగా సామ్రాజ్యాధిపత్యమే సమర్పించుకో వద్దూ?

మహారుద్రయ్య—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

రాజరాజు—ఈవిషయం మీరింత తేలికగా భావిస్తా రనుకోలేదు. నేను.

మహారుద్రయ్య—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

రాజరాజు—మీరింత అసందర్భంగా ఆలోచన చెబుతా రని కూడా నేననుకోలేదు.

మహారుద్రయ్య—(మొగం వంచుకునే వుండి వూరుకుంటాడు)

రాజరాజు—ఇది నలుగురికీ తెలిస్తే నాస్థితి యెంత రసాభాస అయిపోతుందో—(అర్థోక్తి)

తెరలో

" మహాప్రభూ !

రాజరాజు—(ద్వారంకేసి చూస్తూ) ఏమిటది ?

మహారుద్రయ్య—(చూసి) చిట్టి మహాప్రభూ !

రాజరాజు—ఎందుకుట ?

మహారుద్రయ్య—చిట్టీ !

చిట్టి వస్తుంది. "ఎందుకూ ?" అన్నట్టు రాజూ, మహారుద్రయ్యా ఆత్రంగా చూస్తారు.

చిట్టి—దర్శనం కోరి మహామంత్రిగారు వేచివున్నారు మహాప్రభూ !

మహారుద్రయ్య—(చకితు డవుతాడు)

రాజరాజు—(చకితుడై, వొక్క—మాటు మహారుద్రయ్యకేసి చురుగ్గా చూసి, సూక్ష్మంగా చిట్టితో) ఇప్పు డెంతమాత్రమూ వీలు లేదని చెప్పు. నువ్వు మళ్లీ యీవార్త తేవద్దు, వెళ్లిపో.

చిట్టి వెళ్లిపోతుంది.

మహారుద్రయ్య—(నసుగ్గా) సంగతేమిటో—(అర్థోక్తి)

రాజరాజు—(కటువుగా) ఏమిటోనా? ఇంకా మీకు బోధపడలేదూ?

మహారుద్రయ్య—(మెల్లిగా) లేదు మహాప్రభూ!

రాజరాజు—సంగతంతా అప్పుడే అందరికీ తెలిసిపోయిం దన్నమాట.

మహారుద్రయ్య—(చూసి వూరుకుంటాడు)

రాజరాజు—మల్లప్ప, ద్రోహిని పట్టి తీసుకురావడం కూడా అందరూ చూశా రన్నమాట.

మహారుద్రయ్య—(చూసి వూరుకుంటాడు)

రాజరాజు—మీరేమో యీపాటు లింత చక్క—గా వున్నా యన్నమాట.

మహారుద్రయ్య—(మొగం వంచుకుని వూరుకుంటాడు)

రాజరాజు—చిట్టిసీతన్నగారు ద్రోహిని విడుదల చేయించడానికి వచ్చా రన్నమాట. ఇక తమ్ముడూ వస్తా డన్నమాట. తరవాత మహారాణీ కూడా —(అర్థోక్తి)

మహారుద్రయ్య—(దోసిలి వొగ్గి నమ్రుడై) అపరాధిని.

రాజరాజు—ఇప్పుడు మీ అపరాధనివేదనలతోటీ, క్షమాభిక్షతోటీ యేమి ప్రయోజనమూ? నేను మీమీద ఆగ్రహపడుతూ కూచుంటే మాత్రం యేమి ప్రయోజనమూ? (చూసిచూసి) ఇప్పు డయినా నేను చెప్పినట్టు చేస్తారా చెయ్యరా?

మహారుద్రయ్య—(దోసిలి వొగ్గి) నాకు తోచింది విన్నవించుకున్నానే గాని నేనెప్పుడూ, తమ ఆజ్ఞ జవదాటి యెరగను, సెలవిప్పించండి మహాప్రభూ!

రాజరాజు—ఇక విచారణతో పనిలేదు.

మహారుద్రయ్య—చిత్తం మహాప్రభూ!

రాజరాజు—ఇది రెండోకంటివాడికి తెలవకూడదు.

మహాపాత్రయ్య—చిత్తం మహాప్రభూ!

రాజరాజు—నువ్వు చెప్పిన్న పోటుగాడు—ఇవాళ రాత్రికల్లా ఆ ద్రోహిని కోట దాటించాలి.

మహాపాత్రయ్య—అట్లాగే నిర్వహిస్తాను మహాప్రభూ!

రాజరాజు—రెండో జాడ దాటకుండా పని జరిగిపోవాలి.

మహాపాత్రయ్య—చిత్తం, సెలవిప్పించండి మహాప్రభూ!

రాజరాజు—(పక్కకి చూస్తూ, పళ్ళుకొరుకుతూ), మహాద్రోహి కాళ్లూ చేతులూ తెగ్గొట్టించండి.

మహాపాత్రయ్య—(తల వంచుకుంటాడు)

రాజరాజు—(తీక్షణంగా చూస్తూ, కఠినంగా) వెళ్ళండి................ వెళ్ళిపొండి.

తల వంచుకుని మహాపాత్రయ్య వెళ్ళిపోతాడు.

రాజరాజు—(గుమ్మంకేసి చూస్తూ) చిట్టీ!

చిట్టి—(వచ్చి) ఏమి సెలవు మహాప్రభూ!

రాజరాజు—ఇప్పుడేదివి రాణీగారి నగరి వార్తలన్నీ మనకి అక్షరాలా తెలవాలి.

చిట్టి—ఏర్పాటు చేస్తాను మహాప్రభూ!

రాజరాజు—ఇంకా నుంచున్నావు.

చిట్టి—లేదు, వెళ్ళిపోతూను మహాప్రభూ!

ముందుగా చిట్టి వచ్చినదారినే వెళ్ళిపోతుంది. తరవాత, రాజు, రెండో వేపుగా వెడతాడు.

ఇరవై నాలుగో రంగం

గాడాల చెరువ ప్రాంగణ్యం.

రాత్రి జాముస్సుర అయింది. తన పరివారంతో విజయాదిత్యుడూ, సుబుద్ధీ ఒక వైపునుంచీ, తన పరివారంతో మహారుద్రయ్య ఒక వైపు నుంచీ వచ్చి తారసపడ తారు. పుచ్చపువ్వు లాగ వెన్నెల.

మహారుద్రయ్య—(నిదానించి చూస్తూ) ఎవరు, విజయాదిత్యులవారా?

విజయాదిత్యుడు—(కరుగ్గా) ఔను.

మహారుద్రయ్య—(తల పంకించి నిర్లక్ష్యంగా) ఎందాకా?

విజయాదిత్యుడు—(నిరసనగా) తమకోసమే!

మహారుద్రయ్య—(తల పంకించుకుంటూ) ఓహో! పనేమిటీ?

విజయాదిత్యుడు—(వెటకారంగా) తమ పాదాలు సేవించుకోడమూ, తమవల్ల సర్వనాశనం పొందడమూను. మరేం పనీ మాకు?

మహారుద్రయ్య—(నిర్లక్ష్యంగా) ప్చ్........ఇవాళ హఠాత్తుగా వివేకోదయం అయింది కామోసు. (ఒక్కమాటు సుబుద్ధికేసి చూసి మళ్ళీ విజయాదిత్యుడితో) ఈధోరణీ అలాగే వుంది. మరి విశేషం యేమిటీ?

సుబుద్ధి—(విజయాదిత్యుడితో) తమరుండండి మహాప్రభూ!

విజయాదిత్యుడు—(మహారుద్రయ్యతో) ప్రభువులకు దురాలోచనలు చెప్పి, దురాశలు పుట్టించి, దుస్సంకల్పాలు చేయించి,—(తీక్ష్ణంగా చూస్తాడు)

మహారుద్రయ్య—(కరుగ్గా) దుష్టమైన ఆజ్ఞలు పొంది, నానా దురవస్థలకూ పాల్పడి,—(తల పంకించుకుంటాడు)

విజయాదిత్యుడు—ప్రభువులను కీలుబొమ్మలగా చేసి,—

మహారుద్రయ్య—ఆ కోవలోనే చేరిన తమరు—(అర్ధోక్తి)

సుబుద్ధి—(విజయాదిత్యుడితో) తమ రుండండి మహాప్రభూ! (మహారుద్రయ్యతో, కరుగ్గా) సారంగధరులవారి నేమి చేశారూ మహారుద్రయ్యగారూ, మీరు?

మహారుద్రయ్య—(సుబుద్ధికేసి కన్ను గీటుతూ, విజయాదిత్యుడితో హేళనగా) వెలిదేశీవాళ్లు గూడా ప్రభువులను కీలుబొమ్మలుగా చేసి—(వికటంగా నవ్వుతాడు)

సుబుద్ధి—నేను సహించలేను, తమ రుండండి మహాప్రభూ! (మహారుద్రయ్యతో) ఏమి, సారంగధరులవారి నేమి చేశారూ మహారుద్రయ్యగారూ మీరూ!

విజయాదిత్యుడు—నేనూ అమాటే అడుగుతున్నాను. అబ్బాయి నేమి చేశారూ మీరూ?

మహారుద్రయ్య—(నిర్లక్ష్యంగా) ఆజ్ఞాపించడానికయినా, ఏమి చేశావనడగడానికయినా పైని సార్వభౌములున్నారు, శుకానువాదం చేస్తూ తమ రెవరూ, మధ్యని, యిలా కలగజేసుకోడానికి?

విజయాదిత్యుడు—(పళ్లు కొరుకుతూ) నేనా? (సుబుద్ధికేసి చూస్తాడు)

సుబుద్ధి—నేనుండగా తమ కెందుకూ శ్రమ? (మహారుద్రయ్యతో) ఇలా చూడండీ, సారంగధరులవార నేమి చేశారూ మీరు?

మహారుద్రయ్య—(సుబుద్ధితో హేళనగా) "మహాగజాః పలాయంతే మశకానాం తు కా గతిః!" దోమగా! నోరు సమాళించుకుని తప్పుకో. (విజయాదిత్యుడితో) సార్వభౌముల పరివారాన్ని ఆటంకపరుస్తున్నారు తమరు. దీనివల్ల చాలా చిక్కు లున్నాయి. ఇప్పుడయినా మర్యాదగా తప్పుకోండి,

విజయాదిత్యుడు—మీరు కదిలారంటే మాటతక్కదు, యోచించుకోండి.

మహారుద్రయ్య—యోచన! నాడే అయిపోయింది. రాజసేవలో ప్రవేశించడం వైభవాల కాశించి కాదు, ప్రాణాలకు తెగించీ. తమరూ వొకప్పుడు ప్రభుత్వం చెలాయించి వుండినారు. కనక, తమకున్నా సేవకులు

ఆజ్ఞానువర్తు లయి వుండా లనివుంటే మంచి మర్యాదగా తప్పుకోండి. తమ సందేహాలు తీర్చుకోడం యిక్కడ కాదు. ప్రభు సన్నిధిని.

సుబుద్ధి—(విజయాదిత్యుడితో) కాలహరణం తప్ప మరేమీ ప్రయోజనం లేదు, సెల విప్పించండి మహాప్రభూ ! (మహారుద్రయ్యతో రూక్షంగా) ఇక్కడ సుఖపథానం చేద్దా మంటే సాగదు. (కత్తి దూసి) యువరాజులుంగారి సంగతి చెప్పిమరీ కదులు.

మహారుద్రయ్య—(వికటాట్టహాసం చేసి సుబుద్ధితో) కుర్రకుంకా ! కాలికిందికి చాలవు. (విజయాదిత్యుడితో) ఇక సహించను.

విజయాదిత్యుడు—(కత్తి దూసి) కాసుకో.

మహారుద్రయ్య—ఓహ్ ! (వెనకనున్న తనవారి కేసి చూసి) మీ రెవరూ కలగజేసుకోనక్కరలేదు. (విజయాదిత్యుడి పరివారంతో) పెళ్లాం బిడ్డలమీద ఆశలు వదులుకుంటే మీరూ కత్తులు దుయ్యవచ్చు. (కత్తి దూసి సింహనాదం చేస్తాడు)

సుబుద్ధి—(అపవారించి, విజయాదిత్యుడితో) జట్టులో మల్లప్ప లేడు, జంకకండి మహాప్రభూ !

విజయాదిత్యుడు—(సింహనాదం చేసి పరవళ్లు తొక్కుతాడు)

సుబుద్ధి—(మహారుద్రయ్యతో) సమతలానికి రా.

మహారుద్రయ్య—(వికటంగా) సమతలం ? (పళ్లు కొరుకుతూ) చేత కాకపోతేనూ. (విజయాదిత్యుడికేసి తీక్ష్ణంగా చూస్తూ) హరహర మహాదేవ

మహారుద్రయ్య విజయాదిత్యుడి మీది కురుకుతాడు. ఇద్దరూ పోరుతూ సమతలానికి దారితీస్తారు.

సుబుద్ధి—(కంఠం నొక్కుకుని తమ పరివారంతో) మల్లప్ప లేడు కమ్ముకోండి.

సుబుద్ధీ, విజయాదిత్యుడి పరివారమూ సింహనాదాలు చేసుకుంటూ మహారుద్రయ్యమీద పడడానికి వెళ్ళిపోతారు. అది చూసి ఈసంగతి ప్రభువుతో చెప్పడాని కొకడు నగరానికి

దారితియ్యగా తక్కిన మహారుద్రయ్య జట్టు, వారిమీద పడుతుంది.

ఇ ర వై అ యి దో రం గం

రాజరాజు నగరికీ చిత్రాంగి నగరికీ మధ్య. రాత్రి రెండో జాము ముగిసింది. రాజు చిత్రాంగి నగరికి వెడుతూ వుంటాడు. శరవేగాన వచ్చి వొక భృత్యుడు నమ్రుడవుతాడు.

బేతాళుడు—శరణు శరణు మహాప్రభూ!

రాజరాజు—ఎవ రదీ?

బేతాళుడు—నేను బొంగరాల బేతాళుణ్ణి మహాప్రభూ!

రాజరాజు—ఆ, ఏమిరా?

బేతాళుడు—(ఏడుపుమొగం పెట్టుకుని అంతా అయిపోయిం దన్నట్టు చేతులు తేలవేసుకుంటాడు)

రాజరాజు—(విసుగ్గా) ఏమయిందిరా?

బేతాళుడు—నారాయణభట్టుగారు నన్ను తరిమి పంపారు దేవరా!

రాజరాజు—(ఆత్రంగా) ఏమిటి సంగతి?

బేతాళుడు—(దుఃఖంతో) నన్నయభట్టారకులవారు—కైలాసానికి—(అర్ధోక్తి)

రాజరాజు—(నెత్తికొట్టుకుంటూ) శివశివా! శివశివా!

బేతాళుడు—నగరం అంతా దుఃఖం ఆవరించేసింది మహాప్రభూ! మా శేళ్ల వృద్ధులు కూడా యెన్నడూ యింతటి దుఃఖం యెరగమనీ, యుగాలు

గడిచినా యిది తరిగేది కాదనీ, సామ్రాజ్యానికంతకీ వెలుగు తెచ్చే మహాకవి ఆ కాలదుర్మరణం—(అర్ధోక్తి)

రాజరాజు—నిజమే. సామ్రాజ్యానికే కాదు, జాతికే సభ్యత సంఘటించే వాఙ్మయనిర్మాత భట్టారకులవారు. నా తొందరపాటువల్ల మొదటి వాఙ్మయనిర్మాతనే చిన్నచూపు చూసిన జాతి అయిపోయింది మనది.

బేతాళుడు—మమ్మేలినవారి వేగంగా వెలిసిన యీమహానగరంలో, ఆదిలోనే యిలాంటి దారుణప్పని జరగడంవల్ల ఎంతెంతలేసి వాఙ్మయనిర్మాతలూ కూడా, యిక్కడ, ఆలజడి యెరగని బతుకు బతకడం సిద్ధించ దేమో అని గోలపెట్టేస్తున్నారు రాజాధిరాజా!

రాజరాజు—ఎంత పని జరిగిపోయిందిరా? ......ఉరుకుపరుగులతో కొండలు దొలిచేసి కూలంకషంగా ప్రవహించే అఖండగోదావరి నా రాజధాని దగ్గిరే చీలిపోయింది. నా ప్రయత్నంవల్లనే ప్రసన్నగంభీరంగా బలపడుతున్న ఆంధ్రవాఙ్మయసామ్రాజ్యం నాతరంలోనే కంటకితం అయిపోయింది. నా రాజమహేంద్రపురవాసులకు, మహాకవులను పూజించుకోలేని నాపోలికే వచ్చిపోతుం దేమో కటా యేమి గతి?

బేతాళుడు—చిత్తం మహాప్రభూ, చూస్తూ చూస్తూ మహాకవిని కోలుపోయాం. మనం బతికి వుండి ప్రయోజనం యేమిటి అని కూడా పౌరులు (అర్ధోక్తి)

రాజరాజు—అవును. పౌరులు, తిరుగుబాటు చేసి అయినా నన్ను మంచి వారికి మళ్లించివుండగూడదూ! గతజలసేతుబంధనం లాగ శవం చుట్టూ మూగి యిప్పుడెంత కొట్టుకుంటే యేమి లాభమూ?

బేతాళుడు—ఆమూకలోనుంచి నేనిలా రావడమే కష్టం అయిపోయింది, భట్టారకులవారి భవనమూ, ఆవీధివాడా కూడా యిసక వేస్తే రాలకుండా—(అర్ధోక్తి)

రాజరాజు—(నిట్టూర్పు విడిచి) నాతిరస్కారమే వుండిపోయింది, మహానుభావా, నీ కేమి లోటూ? ఆదిలో నీహృదయం అధిష్ఠించగలిగిన నాకు, ఇవాళ, నీపాదాల కింద అయినా చోటు లేదు కదా!

బేతాళుడు—మండపంలో చోటు చాలక, జనం కోరిక చొప్పున శవాన్ని, ముంగిట వున్న చంద్రకాంత వేదికమీద వుంచారు మహాప్రభూ! సోమిదేవమ్మగారు, మాటలేకుండా, శవం పక్కని నిర్జీవప్రతిమ అయి కూలబడిపోయి వున్నారు దీనజనశరణ్యా!

రాజరాజు—(కళ్లు మూసుకుని అంజలిబద్ధం పైకెత్తి) తల్లీ! నీకిలాంటి గతికల్పించిన కృతఘ్నుణ్ణి నేనూ!

బేతాళుడు—అమ్మగారికి వూపిరాడడానికీ, జనానికి భట్టారకులవారి మొగంకనపడడానికీ, శరపరంపరలుగా కురిసిపోతూవున్న పువ్వులూ పువ్వుల దండలూ తప్పించలేక నారాయణభట్టుగారూ, పావులూరిమల్లన్నగారూ పొట్టుపొట్టయిపోతున్నారు రాజాధిరాజా!

రాజరాజు—ప్రయత్నమే కాని భట్టారకులవారి మహానుభావం యెత్తునా పుష్పాలెవరు సమర్పించగలరూ? ఏమయినా ఆపుష్పరాశిలో సగంవంతు నాదయివుండవలసింది; కాని చేతులారా ఆమహాభాగ్యం నేనే పోగొట్టుకున్నాను.

బేతాళుడు—ఆంధ్రమహాభారతమూ, ఆమహాగ్రంథం లిఖించిన నారాయణభట్టుగారి పసిడిగంటమూ, భట్టారకులవారి వ్యాసపీఠా వుంచడానికి దగ్గిర వుండి, చీదమయ్యగారు వూలపాలకీ సిద్ధంచేయిస్తున్నారు మహాప్రభూ!

రాజరాజు—(అదిరిపడి, ఆదుర్దాగా) అ దెందుకురా?

బేతాళుడు—భట్టారకులవారితో కూడా కోటిలింగాలకు తీసుకువెడతారు మహాప్రభూ!

రాజరాజు—(ఆత్రంగా, తీసుకువెళ్ళి?

బేతాళుడు—కపాలమోక్షం అయిందాకా శ్మశానంలో వుంచి, తరవాత మార్కండేయస్వామి ఆలయానికి తీసుకువచ్చి, మహారుద్రాభిషేకం చేయించి, స్వామి సన్నిధిని వుంచుతారు మహాప్రభూ!

రాజరాజు—(గుండెలమీద చేతులు వేసుకుని నిట్టూర్పు విడుస్తూ) అమ్మయ్యా! సంగం వూపిరితో నైనా రాజరాజు ఆకల్పాంతమూ నిలిచిపోతాడు, భయం లేదు.

భేతాళుడు—నగరంలో వున్న స్త్రీ లందరూ—అసూర్యంపశ్యలు కూడా ఇక్కడికి వచ్చేశారు మహారాజా! కుంకుమబొట్టుంచీ, హారతులిచ్చీ, పాదాభివందనాలు చేసుకునీ, సోమిదేవమ్మగారిని కడసారం సేవించుకోడాని కాత్రపడుతున్న ఆపేరంటాళ్లు పువ్వులగుట్టలు దాటలేకా, పూలదండల డొంకలు తప్పించుకోలేకా తూలిపోతున్నారు జగత్ప్రభూ!

రాజరాజు—సోమిదేవమ్మగారంటే స్త్రీల కందరికీ దేవీభావనే కదా, ఆశ్చర్యం యేమిటి? ముఖ్యంగా మహారాణికి, పార్వతీఅమ్మవారంటూ, సోమిదేవమ్మగారిటూను. అలాంటి సోమిదేవమ్మగారి నీలాంటి స్థితికి తెచ్చి, మహారాణికిన్నీ అపచారం చేసినవాణ్ణయిపోయాను నేను.

భేతాళుడు—మహారాణీవారు, శవానికి స్నానం చేయించడానికయిదు కావళ్ల పన్నీరూ, మీద చిలకరించడానికి అయిదు గిండ్లతో అయిదు విధాల సుగంధతైలాలూ, మీద కప్పడానికి క్షీరాబ్ధిపట్టుతాపితాలూ పంపించారు మహాప్రభూ!

రాజరాజు—హరహరా! మహారాణీ మిత్రమూ, మహారాజు శత్రువూనా? ఎంత వ్యత్యాసమూ? అయితే, నాకున్నూ వార్త ముందే యెందుకు వచ్చింది కాదురా?

భేతాళుడు—రాకేం మహాప్రభూ! మరణచిహ్నాలు గుర్తించి యేలినవారితో మనవిచేసుకోడానికి మహామంత్రులవారే యిక్కడికి వేంచేశారు; కాని, దర్శనం దొరక్క—(అర్ధోక్తి)

రాజరాజు—(నెత్తి కొట్టుకుంటూ) శివా! శివా! అందుకా వారి రాక? (పశ్చాత్తాపపడుతూ) ఎంత పని జరిగిందీ? ఎంత భ్రాంతిపడ్డానూ? ఎలాంటి పుణ్యకాలం దాటపెట్టుకున్నానూ?

భేతాళుడు—చివరి గడియల్లో అబ్బాయిగారి దర్శనం అయినా దొరకుతుందేమో అని—(అర్ధోక్తి)

రాజరాజు—(మాట మరిపిస్తూ) సరే సరే నువ్వు వెళ్లు. వెళ్లి అక్కడే వుండిపోయి నారాయణభట్టుగారి ఆజ్ఞలు పాలిస్తూ వుండు. సర్వమూ

సలక్షణంగా జరగాలని, ఏలోపమూ రాగూడదని పనీ నారాయణభట్టు గారితో నామాటలుగా విన్నవించు.

వేతాళుడు—చిత్తం మహాప్రభూ!

రాజరాజు—చాళుక్యసామ్రాజ్యం నన్నయభట్టారకుల వారి సాయంతో రుణపడి వుంది. అది యుక్తమార్గాన తీర్చుకోడానికి అవకాశాలు తప్పిపోయాయి. అయినమూ యీలోపమూ యిప్పుడయినా తీర్చుకోవలసి వుంది కనక—సాధ్యమైనంత త్వరగానే—తెల్లవారకముందే నేనూ వస్తాను, కాని యీలోపున— భట్టారకుల వారికి సకలరాజలాంఛనాలూ చెల్లించవలసిందని చిట్టిపేరన్న గారితో—(అర్థోక్తి)

వేతాళుడు—వారిప్పుడక్కడ లేరు మహాప్రభూ!

రాజరాజు—మరెక్కడున్నారయా!

• వేతాళుడు—తెలవదు దేవరా! వారెక్కడికి వెంచేశారో యెవరూ చెప్పలేకుండా వున్నారండి.

రాజరాజు—అదేమిరా!

వేతాళుడు—వైద్యులు, భట్టారకుల వారిని భూశయనం చేయించవలసిందే అంటున్నారు. భగోపీనాథులు దర్భశయ్య సిద్ధంచేస్తున్నారు. ఆసవయాన యింటి భృత్యుడు వచ్చి యేదో వార్త చెప్పగా గుర్రం యెక్కి వాయువేగమనోవేగాలతో—(అర్థోక్తి)

రాజరాజు—(చకితుడై) ఆ!......పోనీ, తమ్ముడితో చెప్పు.

వేతాళుడు—వారి జాడా—(అర్థోక్తి)

రాజరాజు—అయ్యో! ఏమయినట్టురా!

వేతాళుడు—ఎవరూ చెప్పలేకుండా వున్నారు మహాప్రభూ! మహారుద్రయ్యగారు కూడా అక్కడ లేరండి. తక్కిన ఆరుగురు మంత్రులూ మాత్రమే అక్కడ కనిపెట్టుకుని వున్నారండి.

రాజరాజు—పోనీ, వారితోనే చెప్పు. వారి సందర్శి అక్కడే వుండి పొమ్మను. చూడూ, సర్వసేనాధిపతిగారిని—(అర్థోక్తి)

వేతాళుడు—వారున్నూ యిప్పుడక్కడ లేరు మహాప్రభూ!

రాజరాజు—(ఆత్రంగా) ఎప్పుడంటే?

బేతాళుడు—భట్టారకులవారికి భూశయనం చేయించిదాకా అక్కడే వున్నానండీ నాను. శవంమీద పువ్వులు కూడా ముందుగా వారే చల్లారండి. కాని, తెనాలి జరగవలసిన తంతువిషయమై నారాయణభట్టుగారితోనూ, భీమకవిగారితోనూ మంతనాలు చేస్తూ వుండగా, మహారాష్ట్ర, జగ్గరాజుగారూ, తిరునారెడ్డిగారూ, పుష్పనారాయణింగారూ శరభారాయణింగారూ బేతినీడుగారూ ఆత్రంగా వచ్చి వారిని తోడుకుపోయారు మహాప్రభూ!

రాజరాజు—ఇవతల సరస్వతీపునరవతారం తనువు చాలించిన సమయానే అవతల మరేదో ముసిరిందా వారి కందరికీ?

బేతాళుడు—చిత్రం మహాప్రభూ, అది చూసి అంగనవా సకలూ లయిపోయారండి. అక్కడ వుండిన పెద్ద లంతా భట్టారకులవారి స్థితి చూసీ యిది చూసీ—(అర్థోక్తి)

రాజరాజు—సరే, నువ్వు వెళ్లు. నిల్లు, నారాయణభట్టుగారితోటీ, మల్లన్నగారితోటీ—అయితే భీమకవిగారక్కడే వున్నారు కాదూ?

బేతాళుడు—ఉన్నారు మహాప్రభూ. (జంకుతూ) అయితే,—నుమ్మెలినసాక—కటాక్షిస్తే—(నాన్చేస్తాడు)

రాజరాజు—సరే, చెప్పు.

బేతాళుడు—పూర్తిగా వీరభద్రావతారం దాల్చి—(అర్థోక్తి)

రాజరాజు—కాక మరేం? నన్నయభట్టారకులవారు తలిపిసుగూ, భీమకవిగారు చిచ్చరపిడుగూనూ. ఆగ్రహం వస్తే వారి యెదట యెవరు నిలవగలరూ? అయితే, వారేమి సెలవిచ్చారూ?

బేతాళుడు—నోటి మాటలుగా ఏమీ సెలవివ్వలేదండి. ఉపవృత్తగం మాత్రం—

నమ్రుడై, ఉత్తరం దోసిట వుంచుకుని భృత్యుడు చేతులు చాపుతాడు. రాజు, మునివేళ్లతో అది పుచ్చుకుని, విప్పి, కళ్లు చికిలించుకుంటూ చూస్తాడు.

బేతాళుడు—పండువెన్నెలే గాని వెలుగు చాలదు, దీపం తెస్తాను మహాప్రభూ?

రాజరాజు—అక్కర్లేదు దక్కర్లేదు. నేను భట్టారకులవారి గుండెలు చీల్చేశాను. ఆగుండెలలో నుంచి వుబికిన వేడినెత్తుటితోటే భీమకవికి దీవుత్తరం రాశాను. భట్టారకులవారి ధర్మజ్యోతి అంతర్లీనంగా, కెంపుల దండల్లా వున్నాయి అక్షరసంపత్తులు, ఇంకెందుకు దీపం!

బేతాళుడు—చిత్రం, చిత్రం.

రాజరాజు—(కళ్లు చికిలించుకుంటూ)

“రాజా, నువ్వింత మూర్ఖుడవనీ, యింత మూఢుడవనీ నేనెప్పుడూ అనుకోలేదు”

“నువ్వు గోముఖవ్యాఘ్రానవని కూడా నేనెన్నడూ అనుకోలేదు”

“వేదమూర్తీ, షట్కర్మనిరతుడూ, ధర్మతత్త్వజ్ఞుడూ, తపశ్శాలీ, అలౌకికచరితుడూ, నిష్కలబ్రాహ్మణుడూ, వాగనుశాసనుడూ, సత్యవాక్కూ, మహాకవీ అయిన నన్నయభట్టారకుని మృతికి కారణం కావడంకంటే నువ్వు చెయ్యగల అకృత్యం యింకొకటి లేదు”

“ఏపది సంవత్సరాలపాటో మిసమిసలు చూపగల జవరాలికోసం ఘోరమైన అధర్మానికి వొడిగట్టడమే కాకుండా, ధృవతార లాగ యుగయుగాంతరాలు మెరిసిపోగల మహాభారతం—నీవంశచరిత్రను గడ్డిపరకవతుగా చూసుకున్నావు. నిన్ను అనవలసింది కూడా యేమీ లేదు”

“అయితే, ఎంతెంతలేసి చక్రవర్తులనూ కూడా ఉదాసీనంగా చూడగల అవిచ్ఛిన్నమైన లోకం వుంది. పాండవోత్తముల ధర్మేతిహాసం దానికి కావాలి; కాగా, శేషభారతం యెన్నటికయినా పూర్తిగా ఆంధ్రీకృతం కాకపోదు. అది కూడా రసవంతమూ ప్రామాణికమున్నూ కాకపోదు; కాని, నన్నయభట్టారకుని వంటి కవి యిక పుట్టబోడు. నన్నయభట్టారకుని రచన వంటి రచన కూడా యిక, ఆంధ్రవాఙ్మయంలో వెలయబోదు”

“శేషభారతంలో నీనామరూపాలే వుండవు”

"అపిచ. ఒంటిపువ్వులా వెలిగే దీపం కొండెక్కితే, సుధాధవళ కాంతు లీనే రాజుకున్నె నలుపే. క్షుద్రమే. అలాగే, నన్నుపాయ్యని సాహచర్యం వుండేంది కనక, నేటివరకూ జగజ్జేగీయమానమై వెలిగిన నీజీవితం, అది వుండ బోదు కనక, యిక, ప్రాకృతుని వ్యర్థజీవితం పాటిదే, క్షుద్రమే"

"ఇంతకీ; ఎవరెన్ని అన్నా, యిప్పుడు నీకేమీ వినాపడదు. కనాప డదు; కాని, నీకొడుకు భైరాగుల్లో కలిసిపోతాడు, తప్పదు. నీపట్టమహిషి దుఃఖదేవత అయిపోతుంది, నమ్ము. నీనవోఢ నిన్ను లక్ష్యపెట్టదు. ఈసడి స్తుంది, తిరస్కరిస్తుంది, ధిక్కరిస్తుంది, నీఆశలు నిరాశలు చేసి తనదారి తాను చూసుకుంటుంది, చూసుకో. నీమనశ్శక్తులికి ప్రేరణమైన మహారు ద్రయ్య దిక్కుమాలిన చావు చస్తాడు, తెలుసుకో. నీరాచరికానికి అంత రాయం యేర్పడుతుంది, పరకాయించుకో"

"తెలుసుకోగలిగితే నీకీ దుర్గతి చాలు. నాసశ్శక్తిన్ని వ్యర్థం చేసుకుని నీవు సంఘటించవలసిన నికృష్టత యింతకు మించింది మరి లేదు ఫో"

"వేములవాడ భీమకవి"

(కొంతసేపు దిగ్భ్రాంతుడై వుండి) విశ్వత్పర్వతం సకవిశిఖరంగా కుంగి పోయింది. అమూల్యజాతిరత్నా లన్నీ పాతాళంపా లయిపోయాయి. వంశచరిత్ర అధ్వాన్నం—(నిరాశాదుఃఖంగా) వంశమే అంతమయిపోయే టట్టుంది, యిక వంశచరిత్ర యెక్కడ?............చిట్టివీరన్నగారూ, తమ్ముడూ, సర్వసేనాధిపతీ, పషవాళ్లూ యేమయినట్టు? భట్టారకుల మాట వినకవపోడం—శుష్కపాండిత్యమే కాని భావుకత లేని మహారుద్రయ్య గారి సాచివ్యమే యింతకీ కారణం అయిందా?.........చిత్రాంగి వర్తమానం యేమిటో, యెందుకో చూసుకుని, తరవాత యేసంగతి అయి నానూ.

రాజు, కాళ్లీడ్చుకుంటూ చిత్రాంగి మేడకేసి వెళ్లిపోతాడు.

ఇరవై ఆరో రంగం

చిత్రాంగి నగరు.

గదిలో, తలుపోరగా చిత్రాంగి. గుమ్మంలో, మొలకట్టున్న చిత్రాంగి కటారితో చిలక. ఇవతల వొక పక్కగా రాజు.

రాజరాజు—(పళ్లు కొరుకుతూ) వ్రతమూ గితమూ యిక పనికిరావు.

చిలక—(నిర్లక్ష్యంగా చూస్తూ తల పంకించి వూగుతుంటుంది)

రాజరాజు—కూతలుపుచాటులూ, యీ వేషాలూ యిక సాగనివ్వను.

చిలక చిత్రాంగికేసి చూస్తుంది, సారంగధరుని కటారి కుడిచేత వుంచుకుని, చురచుర చూస్తూ, ఆకొన్న ఆడపులిలాగ యివతలికి వచ్చి, చిత్రాంగి "బరిమీద చూడా లని వుందా?" అని గద్దిస్తూ అడిగి, తోక తొక్కిన ఆడతాచులాగ రాజు ఎదట నిటారుగా నుంచుంటుంది. చకితుడై, రాజు, ఒక్క అడుగు వెనక్కి వేస్తాడు.

చిలక—(చిత్రాంగిని చూపిస్తూ) ఏం, జంకేందుకూ, చక్కంగా చూడవచ్చునే!

రాజరాజు—(చిత్రాంగిని ఎగాదిగా చూస్తాడు)

చిత్రాంగి—(రూక్షంగా చూస్తుంది)

చిలక—(రాజుతో) కష్టం కాదు నీవి, గాజుబిళ్లలు. ఎందుకా వ్యర్థ ప్రయాస?

రాజరాజు—(చిలకని రూక్షంగా చూస్తూ) ఆ!

చిత్రాంగి—(వికటంగా నవ్వి) ఇంకా నయమేనూ. కోపమున నే చేసుకున్నావే ?

రాజరాజు—(వాసి మూసి) ఎవరికీ కోపము ?

చిత్రాంగి—(మొహమ్ము కోపంతో చిత్రాంగి నగరకేసి చూపిస్తూ) ఆమహా యిల్లాలు చిత్రాంగి పేరుపెట్టుకున్న గారికి.

రాజరాజు—మన—నీకు ?

చిత్రాంగి—పతి—(అని స్ఫుటంగా చెప్పి, ఒక్క క్షణం ఆగి) అనుకుంటూ వచ్చాను; కాని, కోపము కయినా కనికరించలేకపోయాను. విరక్తిపుంచ.

రాజరాజు—(కోపంగానూ, దిగులుగానూ) ఏమన్నావు ?

చిత్రాంగి—నేనన్నది బోధపడడానికి నువ్వింకో జన్మ యెత్తాలి, అదిగో, నీకోసముకుని మృత్యువు తొంగిచూస్తోంది, చూడు, ముందు రక్షించుకో.

రాజరాజు—(అభావవ్యక్తులు పరుపుతూ) ద్రోహం—(అర్థోక్తి)

చిత్రాంగి—ద్రోహం! నీదీ ద్రోహం. కోతిపిల్లకు చెం పెట్టదలిచావు, ఇల్లాలికి కనుపుచిమ్ము తెచ్చి పెట్టావు, నీదీ క్రౌర్యం; నీదీ దౌష్ట్యం!

రాజరాజు—(తన కటారి పిడి పట్టుకుని పళ్లు పటపట్లాడిస్తూ) మర్యాదాతిక్రమణం చేస్తున్నావు, జాగ్రత్త.

చిలక—(పళ్లు కొరుకుతూ) మర్యాదట! ఎలా వుంటుందో యెరుగుదునా? (కటారి చూసి) తియ్యి కటారి.

చిత్రాంగి—(కటారి చూసి యెత్తి చూపిస్తూ) ఒక్క పోటుకి చాలవు; కాని, నిన్ను తాకరాదు నువ్వు ఖండాలుడివి.

రాజరాజు—(ఆత్రంగా) ఆ! ఆ! అది సారంగధరుడిది.

చిత్రాంగి—ఔను, సద సారంగధరుడిదే. అతని చేతులతో నీగుండెల్లో గుచ్చవలసింది; కాని, నేను తన సవతితల్లి నని తన హృదయంమీద రాసి వుందిట. చీల్చి చూసుకోమని—(అర్థోక్తి)

రాజరాజు—(నెత్తి కొట్టుకుంటూ) శివశివా! శివశివా!

చిలక—ఆమాట వుచ్చరించడానికి నీకర్హత లేదు, చాలించు.

చిత్రాంగి—మరి—(తన గుండెలు చూపిస్తూ) ఇక్కడ యేమి రాసి వుందో తెలుసా? నువ్వు పతితుడవనీ, నీకొడుకు అనఘుడనీ—పాపీ! చూసుకో.

"చిలకా" అని పిలుస్తూ చిత్రాంగి "స్వామీ" అంటూ చిలకా పొదువుకుని పడిపోతాను. "అ, ఆ" అని ఆత్రపడుతూ, చిత్రాంగిని పట్టుకోబోతూ రాజు పరుగెత్తాడు.

చిలక—చండాలుడా, నా అమ్మని చంపావు. అమ్మా, కటారి తీసేసుకోండి.

కటారి తీసుకుని హీనస్వరంతో "శివ—శి—వా" అంటూ చిత్రాంగి మెడలు వాల్చేస్తుంది. చిలక, రాజుతో "స్వామీ! వృట్టికట్టుకు వూరేగు" అని, తానున్నూ కటారి తీసేసుకుని హీనస్వరంతో "శివ—శి—వా" అంటూ మెడలు వాల్చేస్తుంది.

రాజరాజు—(ఒక్క క్షణం పిచ్చిచూపులు చూసి) నాయనా సారంగధరా, సారంగధరా! (అంటూ దురుసుగా వెళ్ళిపోతాడు)

ఇరవై ఏడో రంగం

రాజరాజు నగరి ముందరి బయలు.

రాజు చిత్రాంగి నగరినుంచి వస్తూ వుంటాడు. పరుగుపరుగున వచ్చి వీరశరభన్న అనే భృత్యుడు నమ్రుడవుతాడు.

వీరశరభన్న—శరణు శరణు మహాప్రభూ!

రాజరాజు—(దుఃఖార్ద్రకంఠంతో) ఆ, ఎవర దీ?

వీరశరభన్న—నేను వీరశరభన్నని మహాప్రభూ!

రాజరాజు—నువ్వు మహారుద్రయ్యగారితో వెళ్ళావు కాదూ?

వీరశరభన్న—చిత్తం మహాప్రభూ! కాని మేము తిరిగి వస్తూవుండగా తమ్ముడుగారూ, సుబుద్ధిఅయ్యవారూ మూకతో వచ్చి ఆటకాయించారు మహారాజా!

రాజరాజు—(విస్తుడై) ఆటకాయించి?

వీరశరభన్న—కలపటాం అయిపోయింది—(అర్థోక్తి)

రాజరాజు—(విసుగ్గా) ఏమయిందిరా చివరికి?

వీరశరభన్న—కాళ్లు తెగి, చేతులు తెగి, ముక్కు తెగి, చెవులు తెగి, జుట్టు తెగి, పేగులు తెగి, తలకాయ యెగిరిపోయి, తమ్ముడిగారి చేతిలో మహారుద్రయ్యగారు దిక్కుమాలిన చావు చచ్చిపోయారు మహాప్రభూ!

రాజరాజు—(మండిపడుతూ) ఆ. తమ్ముడి పొగరూ!

వీరశరభన్న—సుబుద్ధిఅయ్యవారు—(అర్థోక్తి)

రాజరాజు—(విచారంగా) అబ్బాయి మాట యేమిటిరా!

వీరశరభన్న—(అటూ యిటూ చూసి, వంగి, మెల్లిగా) కాళ్లూ చేతులూ—(అర్థోక్తి)

రాజరాజు—శివశివా! (కూలబడి) బతికివున్నట్టేనా?

వీరశరభన్న—మాటా చూపూ లేకుండా పడిపోయివున్నారు, మందు మాట చెప్పడం—(అర్థోక్తి)

రాజరాజు—చెప్పడం గిప్పడం అలా వుంచి—(వుద్రేకంగా లేచి) ముందు పంచకళ్యాణి పూన్పించు. తరవాత సంస్థానవైద్యుల సందర్శ—(అర్థోక్తి)

“శరణు శరణు మహాప్రభూ” అంటూ మరో భృత్యుడు వచ్చి నమ్రుడవుతాడు.

రాజరాజు—నువ్వెవరు?

యల్లమందప్ప—నేను యల్లమందప్ప—(అర్థోక్తి)

రాజరాజు—సరే, యేమిటి నీకంగారు? తొరగా.

యల్లమంచప్ప—వల్లమాంద [illegible] తో తమ్ముడుగారు [illegible] వస్తున్నారు మహాప్రభూ!

రాజరాజు—(ఆవేశంతో) ఏమన్నావు?

యల్లమంచప్ప—కోట [illegible] మహాప్రభూ!

రాజరాజు—(ఉగ్రుడై) [illegible]!

యల్లమంచప్ప—నగరములోనికి వచ్చేస్తున్నారు [illegible]

రాజరాజు—వచ్చి? వెనకటిలాగే [illegible] [illegible] [illegible] [illegible] న్నాడా? హా! హా! ఇప్పుడెక్కడున్నాడు?

యల్లమంచప్ప—[illegible] [illegible] గారిల ఆక్రమించుకున్నారంట. ఇప్పుడు బొక్కసం—(ఆక్రోశ్)

రాజరాజు—ఆక్రమించుకుంటున్నాడా? (సింహనాదం చేసి పరవళ్లు తొక్కుతూ చేయి లప్పళించుకుని) కొడుకు లేని రాజరాజుకి తమ్ముడు మాత్రం యెందుకూ, పూర్తిగా వొక్కపోటుకి చాలడు. (జలదరింపు నటించి) ఏమీ, పరికికల్లు లేని నాకు నేడీ కలత యేమిటి?

తెరలో రణగొణధ్వని

రాజరాజు—(బలహీనపడిపోయినట్టు కటారి దూరంగా విసిరి) ఏమిది? భీమకవిగారి నిశితవాక్కులు నానరాలు పంగతీసేస్తున్నాయా? (రెండు చేతులూ యెగరవేసుకుంటూ, అంతకంతకు స్వరం హెచ్చిస్తూ) హరమహాదేవ! హరమహాదేవ! హరమహాదేవ...కిల్లల్లల్లా—ద్రోహీ! ఎదటికిరా. (పరవళ్లుతొక్కుతూ రభసంగా వెళ్ళిపోతాడు)

అ యి పో యిం ది

lean. D
re pencil